ISBN : 978-93-5382-674-1

धनञ्जयविरचितम्

दशरूपकम्

(सावलोकम्)

डा. भोळाशङ्करव्यासरचितचन्द्रकलाहिन्दीव्याख्यानस्यान्ध्रानुवादसहितम्

आन्ध्रानुवादकः सम्पादकश्च

डा. पठान् वलि साहेब्

श्रीवेङ्कटेश्वरवेदविश्वविद्यालयः, तिरुपति

प्रकाशकः

वनमालीप्रकाशनम्

नेह्रूनगरम्

तिरुपति - ५१७ ५०१

आन्ध्रप्रदेशः

२०१९

धनञ्जयविरचितं **दशरूपकम्**

अवलोकसहितम्

डा. भोलाशङ्करव्यासरचितचन्द्रकलाहिन्दीव्याख्यानस्यान्ध्रानुवादसहितम्

आन्ध्रानुवादकः सम्पादकश्च : **डा. पठान् वलि साहेब्**

संस्कृतातिथ्यध्यापकः

श्रीवेङ्कटेश्वरवेदविश्वविद्यालयः, तिरुपतिः

प्रथममुद्रणम् : २०१९

प्रतिलिपयः : ५००

मूल्यम् : रू.१५०/-

ISBN : 978-93-5382-674-1

Barcode :

प्रकाशकः : **वनमालीप्रकाशनम्**
नेहूनगरम्, तिरुपति - ५१७ ५०१, आन्ध्रप्रदेशः। भारतदेशः।

प्राप्तिसङ्केतः : **श्रीमान् पठान् नासर् वलि खान्**
गृहसंख्या - १-३५, तिन्त्रिणीवनम्
जिल्लापरिषत् उन्नतपाठशालायाः पार्श्वे
वैदनग्रामः, बल्लिकुरवमण्डलम्
प्रकाशम् जिल्ला, आन्ध्रप्रदेशः - ५२३३०३

डा. पठान् महम्मद् वलि खान्
गृहसङ्ख्या - ४-४-५४२, रामकृष्णडीलक्स् समीपे,
नेहूनगरम्, तिरुपति - ५१७ ५०१, आन्ध्रप्रदेशः।
दूरवाणी - ८८८५१६१८५०
Email: mahammadvalipathan@gmail.com

टङ्कणं पुटनिर्माणञ्च : **पठान् महम्मद् वलि खान्**, वैदनग्रामः, बल्लिकुरवमण्डलम्,
प्रकाशम् जिल्ला, आन्ध्रप्रदेशः - ५२३ ३०३

मुद्रणालयः : प्रजाशक्तिदैनिकमुद्रणालयः, रेणिगुण्टमार्गः, तिरुपति।
दूरवाणी - ०८७७-२२१९९७, १९९८

ISBN : 978-93-5382-674-1

Dhanañjaya Viracitam

DAŚARŪPAKAM

(Sāvalokam)

Dr. Bhoḷāśaṅkaravyāsaracitacandrakalāhindīvyākhyānasya
Āndhrānuvādasahitam

Translator and Editor

Dr. PATAN VALI SAHEB

Guest Lecturer in Sanskrit

Sri Venkateswara Vedic University, Tirupati

Publisher

VANAMALI PUBLICATIONS

TIRUPATI - 517 501

Andhra Pradesh

2019

Śrī Dhanañjaya Viracitam DAŚARŪPAKAM

Avalokasahitam

Dr. Bhoḷāśaṅkaravyāsaracita Candrakalā Hindīvyākhyānasya Āndhrānuvādasahitam

Translator & Editor : **Dr. PATAN VALI SAHEB**
Guest Lecturer in Sanskrit
Sri Venkateswara Vedic University, Tirupati - 517 502

First Edition : **2019**

Copies : **500**

Price : **Rs.150/-**

ISBN : **978-93-5382-674-1**

Barcode :

9 789353 826741 >

Published by : **VANAMALI PUBLICATIONS**
Tirupati - 517 501 A.P. INDIA

Available Address : **Sri Pathan Nasar Vali Khan**
Door No. 1-35, Chinta Topu
Beside Z.P. High School,
VAIDANA VILLAGE & POST
Ballikurava Mandal, Prakasam District, A.P.

PIN - 517503. Mobile: **8885161850**
Email: mahammadvalipathan@gmail.com

Pathan Mahammad Vali Khan
S/o Pathan Nasar Vali Khan
Door No. 4-4-542/H4,
Near Ramakrishna Delux Circle,
Nehru Nagar, Tirupati - 517 501 A.P. INDIA

DTP & Page Setting :

Pathan Mahammad Vali, Vaidana Post, Ballikurava Mandal,
Prakasam District, Pin - 523303

Printed at : Praja Sakti Daily Printing Press, Tirupati. PH: 0877-2271997, 1998

ధనఞ్జయవిరచితమ్

దశరూపకమ్

(సావలోకమ్)

డా॥ భోళాశఙ్కరవ్యాసరచించిన **"చన్ద్రకళా"** హిన్దీవ్యాఖ్యకు ఆన్ధ్రానువాదముతో

సమ్పాదకులు మరియు ఆన్ధ్రానువాదకులు

డా॥ పఠాన్ వలి సాహెబ్

అధ్యాపకులు

శ్రీవేఙ్కటేశ్వరవేదవిశ్వవిద్యాలయము. తిరుపతి

ప్రకాశకులు

వనమాలీప్రకాశనమ్

నెహ్రూనగర్, తిరుపతి

ఆంధ్రప్రదేశ్ – 517501

2019

ధనఞ్జయవిరచితమ్ **దశరూపకమ్** (సావలోకమ్)
డా॥ భోళాశఙ్కరవ్యాసరచించిన **"చన్ద్రకళా"** హిన్దీవ్యాఖ్యకు ఆన్ధ్రానువాదముతో

సమ్పాదకులు మరియు ఆన్ధ్రానువాదకులు :

డా॥ పఠాన్ వలి సాహెబ్
అధ్యాపకులు, శ్రీవేఙ్కటేశ్వరవేదవిశ్వవిద్యాలయము, తిరుపతి

ప్రథమముద్రణమ్	:	**2019**
ప్రతులు	:	**500**
మూల్యమ్	:	**Rs.300/-**
ISBN	:	**978-93-5382-674-1**
Barcode	:	9 789353 826741 >

ప్రకాశకులు : **వనమాలీప్రకాశనమ్**, నెహ్రూనగర్, తిరుపతి. ఆంధ్రప్రదేశ్ – 517501

గ్రంథప్రాప్తిస్థానమ్ :

1. శ్రీ పఠాన్ నాసర్ వలి ఖాన్
గృహసంఖ్య – 1–35, చింతతోపు
జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రక్కన
వైదన గ్రామము, బల్లికురవమండలము, ప్రకాశమ్ జిల్లా,
ఆంధ్రప్రదేశ్ – 523303
Mobile: **8885161850**
Email: mahammadvalipathan@gmail.com

2. డా॥ పఠాన్ మహమ్మద్ వలి ఖాన్
గృహసంఖ్య – 4-10-S3-85
నాగాలమ్మగుడి ఎదురు, నెహ్రూనగర్
రామకృష్ణడీలక్స్ సర్కిల్ దగ్గర
తిరుపతి – 517 501, ఆంధ్రప్రదేశ్, భారత్

డి.టి.పి. **&** పుటనిర్మాణము **:**
డా॥ పఠాన్ మహమ్మద్ వలి ఖాన్, తిరుపతి

ముద్రణము : **ప్రజాశక్తిదైనికముద్రణాలయము**, రేణిగుంటరోడ్, తిరుపతి.
ఫోన్. 0877-2271997, 1998

ముందుమాట

నాట్యశాస్త్రచరిత్రలో ధనంజయుని **'దశరూపకము'** ఒక మహత్త్వపూర్ణమైన గ్రంథము. భరతముని నాట్యశాస్త్రము యొక్క రూపకసిద్ధాంతాలను సంక్షిప్తంగానూ మరియు సర్వాంగీణంగానూ విశ్లేషించుట ఈ గ్రంథము యొక్క ప్రత్యేకత. ఈ గ్రంథము తరువాత వచ్చినటువంటి **ప్రతాపరుద్రీయము, ఏకావళీ, సాహిత్యదర్పణము, నాట్యదర్పణము, రసమంజరీ** వంటి నాట్యశాస్త్ర-రసశాస్త్రగ్రంథాలకు ఉపజీవ్యముగా ఉన్నది. ఆంగ్లభాషలో హాస్ మహాశయుడు దీనికి అనువాదాన్ని ప్రకాశింపజేసెను. కానీ ఆ అనువాదము కేవలము ధనంజయుని కారికలపైనే కలదు. ధనంజయుని కారికలు స్వతంత్రములుగా అపూర్ణములు. ధనికుని **అవలోకము** లేకుండా అవి పరతంత్రములే. అవలోకముతోకూడిన దశరూపకము యొక్క అధ్యయనముచేతనే నాట్యశాస్త్రమునకు అవసరమైన జ్ఞానము కలుగుతుంది.

దశరూపకము మాకు పాఠ్యగ్రంథము. దీనికి ఇతరభాషలలో వ్యాఖ్యానాలు లభించుచున్నాయి. కానీ ఆంధ్రభాషలో దీనికి వ్యాఖ్యానము లేదు. సంస్కృతంలో ఎమ్.ఏ. చదివే విద్యార్థులకు ఉపకరించవచ్చు అను ఉద్దేశముతో అవలోకసహితమైన దశరూపకకారికలకు డా. భోళాశంకరవ్యాస్ రచించిన **చంద్రకళా** అను పేరుగల హిందీవ్యాఖ్యను ఆంధ్రానువాదము గావించాలని నిర్ణయించాను.

ఈ అనువాదకార్యములో ముందుగా డా॥ భోళాశంకరవ్యాస్ గారి **భూమిక** (13-63 పేజీల) ను ఆంధ్రానువాదము చేసినాను. ఆ తరువాత దశరూపకపు ప్రథమప్రకాశము యొక్క హిందీవ్యాఖ్యను అనువాదము గావించినాను. వృత్తిభాగము యొక్క శాస్త్రార్థస్థలాలను స్పష్టంగా తెలియజేయుటకు భావాన్ని స్పష్టపరచితిని. ఇటువంటి స్థలాలలో పునరుక్తిదోషాన్ని భావించక, అక్కడక్కడా ఒకేభావాన్ని రెండు-మూడు విధాలుగా తెలియజేసితిని. దీనివలన తెలుగు పాఠకులు సంస్కృత సాహిత్యపు శాస్త్రార్థప్రణాళిని చక్కగా అర్థం చేసుకోగలరు.

ఉదాహరణల వ్యాఖ్యలో రెండు శైలీలు కనిపిస్తాయి. కొన్నిస్థలాలలో పద్యములకు శాబ్దిక అనువాదాన్నే చేసితిని. కొన్నిస్థలాలలో పద్యము యొక్క భావాన్ని స్వతంత్రంగా స్పష్టపరచుచూ పద్యాన్ని వ్యాఖ్యానించితిని. ఈ శైలీ భేదవిషయాన్ని దృష్టియందుంచుకునే చేసితిని. కానీ ఉదాహరణానువాదములో వాటి భావాలను తెలియజేయుటకు విశేషంగా సహాయము పొందినాను. అటువంటి స్థలాలలోనే వీటిని ప్రయోగించితిని.

ఈ అనువాదాన్నే పండిత సమూహము ముందుంచుచూ, ఇది దోషరహితమని చెప్పుటలేదు. తన వస్తువు ఎవరికి చెడ్డదనిపిస్తుంది? నాకు ఈ గ్రంథంలో చాలా దోషాలు కనిపించుటలేదు. ఒకవేళ దోషాలు కనిపించినచో తెలియజేసిన యెడల భావిసంస్కరణలో వాటిని తొలగించగలనని సాహిత్యశాస్త్ర పండితులకు మనవి చేయుచూ విన్నవించుచున్నాను.

అట్లే ఈ సందర్భంలో ఎవరి నిరంతరవెన్నుదన్నుతో నేను బి.ఎ. సంస్కృతము, ఎం.ఎ. సంస్కృతము కోర్సులను పూర్తిచేసి, రాష్ట్రియసంస్కృతవిద్యాపీఠములో శిక్షాశాస్త్రిప్రవేశపరీక్షయందు 25 వ ర్యాంకు పొంది, శిక్షాశాస్త్రిని విజయవంతంగా మే 2003 నాటికి పూర్తిచేసుకున్నానో, ప్రోత్సాహముతో, కృపాకటాక్షవీక్షణలతో ఈ

సంస్కృతరంగములో ఈ పాటి జ్ఞానినైతినో అటువంటి మా ప్రియతమగురుదేవులైన **డా॥ శ్రిష్టి లక్ష్మీకుమారశర్మ గారికి** మరియు వారి ధర్మపత్ని **శ్రీమతి శర్వాణీ అమ్మవారికి** నా కృతజ్ఞతాపూర్వకసాష్టాంగప్రణామాలను, అభివందనసుమలను వారి పాదాలకర్పించుచున్నాను.

ఆచార్య సన్నిధానం సుదర్శనశర్మగారు, ఆచార్య కె. రాజగోపాలన్ గార్లను స్మరించుకుంటూ భావికాలంలో ఇటువంటి అనువాదకార్యములు ఆ భగవంతుడు నాచే చేయించగలడని అందులకు పండితులందరి సహకారము లభించగలదని ఆశిస్తున్నాను.

ఇట్లు
విద్వజ్జనవిధేయుడు

(పఠాన్ వలి సాహెబ్)

कृतज्ञतानिवेदनम्

अहं श्रीवेङ्कटेश्वरवेदविश्वविद्यालये आधुनिकविद्याविभागे (Modern Course) **आचार्य संस्कृतम् (M.A. Sanskrit)** कक्ष्यायाम् जून् मासस्य २०१४-१५ विद्यावत्सरे प्रविष्टवती। एवं वेदविश्वविद्यालये मोड्रन् कोर्सेस् (आधुनिकविद्याः) कल्पयित्वा मादृशच्छात्राणामपि संस्कृतविभागे आचार्यकक्षायां पठनावकाशं दत्तवद्भ्यः तदानीन्तनकुलपतिवर्येभ्यः, इदानीन्तनराष्ट्रियसंस्कृत-विद्यापीठीयाचार्येभ्यः वेदादिशास्त्रेषु प्रवरेभ्यः **आचार्य सन्निधानं सुदर्शनशर्ममहाभागेभ्यः** सर्वादौ कार्तज्ञ्यपूर्वकं सुमाञ्जलिं समर्पयामि।

अथ येषां निदेशेनायं विश्वविद्यालयः स्वदैनिकादिविशिष्टकार्येषु मग्नो भवति तेभ्यः मीमांसा-न्याय-वेदान्तशास्त्रेषु कुशलेभ्यः वेदविश्वविद्यालयस्य कुलपतिभ्यः **आचार्य का.इ. देवनाथन् महोदयेभ्यः** हार्दाः प्रणतिततीः समर्पयामि।

एवमस्य वेदविश्वविद्यालयस्य कुलसचिवेभ्य 'महामहोपाध्याय' **आचार्य गुल्लपल्लि श्रीराम कृष्णमूर्तिमहोदयेभ्यः**, मोड्रन् विभागस्य शैक्षिकसङ्कायप्रमुखत्वेन कार्यभारं निर्वहद्भ्यः **ब्रह्मश्री अग्निहोत्रं श्रीनिवासाचार्युलुमहोदयेभ्यः च** मदीयान् हार्दान् धन्यवादान् आविष्करोमि। आधुनिकविद्या-विभागस्याध्यक्षेभ्यः **डा. टि. उमेशभट्टमहोदयेभ्यः** धन्यवादान् वितनोमि।

अथाचार्यकक्ष्यायाः चतुर्थषण्मासिक(IV Semester)परीक्षासु पञ्चमपत्रान्तर्गततया परियोजनाकार्य (Project Work)रूपेण एकः लघुशोधप्रबन्धः विश्वविद्यालयाय समर्पणीयो वर्तते। तदनुसृत्य मया **'दशरूपकचन्द्रकलाहिन्दीव्याख्यानस्यान्ध्रानुवादः (प्रथमप्रकाशः)'** इत्ययं शीर्षकमुद्दिश्य **डा. पठान् वलि साहेब् (पठान् महम्मद् वलि खान्)**महोदयानां मार्गदर्शने लघुशोधप्रबन्धः सज्जीकृतः। एतैः महाभागैः आशीर्षकं लघुशोधप्रबन्धसमर्पणपर्यन्तमतीवसाहाय्यमाचरितम्। अत एभ्यः अहं मदीयं हार्दं कार्तज्ञ्यं विनिवेदयामि।

एवम् मम संस्कृतभाषाया अभ्यासः गुरूणाम् अध्यापनेनैव सञ्जातः। अतः मदीये आचार्यस्तरे नानापत्राध्यापकेभ्यः **डा. के.टि.वि. राघवन्महोदयेभ्यः, डा. अमरमहोदयेभ्यः,** अर्थसङ्ग्रहादि-पत्राध्यापकेभ्यः **डा. के.यल्. पवनमहोदयेभ्यः, डा. वि. पवनकुमारमहोदयेभ्यः, लक्ष्मीश्रीकान्त-महोदयेभ्यः** च सन्दर्भेऽस्मिन् मदीयकार्तज्ञ्यम् आविष्करोमि। मह्यं हिन्दीभाषातः आन्ध्रानुवादसमये अत्यन्तमुपकृतवतीभ्यः **डा. यम्. रजनीमहाभागाभ्यः** धन्यवादान् सुमान् अर्पयामि।

आचार्यस्तरे सर्वाष्षाण्मासिकपरीक्षाः निर्वहणेन, अङ्कपत्रादिवितरणेन चास्माकम् बहूपकर्तृभ्यः परीक्षानियन्त्रणाधिकारिभ्यः **ब्रह्मश्री पुरुषोत्तमाचार्युलुमहोदयेभ्यः**, तद्विभागीयेभ्यः **श्रीमती सि. विद्यामहाभागाभ्यः, श्रीमती ललितामहाभागाभ्यश्च** मदीयान् हार्दान् धन्यवादान् समर्पयामि।

एवं प्राक्तनछात्रावाससंरक्षिकाभ्यः **डा. उषाशर्मामहाभागाभ्यः**, इदानीन्तनछात्रावाससंरक्षिकाभ्यः **डा. सि. वि. सुलोचनामहोदयाभ्यः** सन्दर्भेऽस्मिन् नमस्कारपूर्वकं हार्दं कार्तज्ञ्यं वितनोमि।

अपि च शोधप्रबन्धनिर्माणे मह्यं ग्रन्थालयपुस्तकादि वितरणेनात्यन्तसाहाय्यम् आचरितवतीभ्यः **श्रीमति शैलजामहोदयाभ्यः**, **सुनीतामहोदयाभ्यः** च मदीयां कार्तज्ञ्यभावनां प्रकटयामि।

एवमस्य शोधनिबन्धस्य सज्जीकरणे प्रत्यक्षतया उत परोक्षतया सहकर्तृभ्यः अधिकारिभ्यः एवमध्यापक-अध्यापकेतरेभ्यः सर्वेभ्यः मम श्रेयोऽभिलाषिभ्यः च हार्दान् धन्यवादान् आविष्कृत्य, विरमामि विस्तरात्।

इति शम् ।।

इत्थम्
विद्वज्जनाश्रया

सिन्धुश्री के.बि.
अनुसन्धात्री
आचार्यच्छात्रा, २०१४-१६
श्रीवेङ्कटेश्वरवेदविश्वविद्यालयः
तिरुपति - ५१७ ५०२
Hall Ticket No. : **114310102**

విషయసూచీ



ఉపోద్ఘాతము

1. సంస్కృతనాటకోత్పత్తి /వికాసము :

మానవునిలో స్వభావముచేతనే అనుకరణవృత్తి లభించుచున్నది. పరిపక్వతలేని పిల్లల చైతన్యములో కూడా ఇది బీజంగా కనిపించుచున్నది. మానవునిలోనే కాదు, ఇతర పశువులలో కూడా విశేషంగా కోతులలో మనము ఈ అనుకరణ పద్ధతిని అర్థం చేసుకోవచ్చును.

లండన్ మ్యూజియంలోని చింపాంజీలు మనవలె కుర్చీ-టేబుల్లపై కూర్చుని కప్పులో టీ తాగుతాయి. మరియు ఒకానొక చింపాంజీ వెలుగుచూ ఉన్న సిగరెట్టును అలవాటున్న వ్యక్తివలె ధూమపానాన్ని కూడా చేయటం చూడవచ్చును. అట్లే, మానవవికాసము లేని స్థితిలో కూడా అనుకరణానికి చెందిన చిహ్నాలు కనిపిస్తున్నాయి. పిల్లలలోనేకాక పెద్దలలోకూడా ఇతరుల హావభావాలు మొదలగువాటిని అనుకరించటం చూస్తున్నాము. ఎందుకిలా అనుకరించటం?

అనుకరణకున్న ప్రధాన లక్ష్యము ఆనందాన్ని పొందటం. మనస్సును ఉల్లాస పరచటమే దీని ప్రయోజనము. నవయువకులు వృద్ధుల చేష్టలను అనుకరించి వాళ్ళ మనస్సులను ఆహ్లాదపరుచుచున్నారు. మనస్సును చలింపజేయు వస్తువులో మనకు ఏకాగ్రత ఉంటుంది. అట్లే కొన్ని క్షణాలవరకు మనము మనోల్లాసంలో భ్రమిస్తుంటాము. అప్పుడు ఆ విషయం తప్ప ఇతర విషయాలతో విడివడి ఉంటాం. ఇదంతా సాధారణ మనోవినోదవిషయము.

కావ్యరసాస్వాదాన్ని నూటికి నూరుశాతం, ఇటువంటి సాధారణ మనోల్లాసపోటీలో లెక్కించలేము. ఎందువలననగా, మనస్సునుల్లాసపరచటమే కాక అక్కడ ఒక మహత్త్వపూర్ణమైన ప్రత్యేకత కలదు. కావ్యంలోనూ, కళలలోనూ అనుకరణాన్ని మూలకారణంగా తలచటం ఉచితం కాదు. ఫలితంగా పాశ్చాత్య దార్శనికుడైన అరిస్టాటిల్, కళను అనుకరణంగానే తలచెను. నాటకకళ పర్యంతము అనుకరణ స్పష్టంగా కనిపించును. ధనంజయుని యొక్క దశరూపకములో నాట్యము లేక రూపకము యొక్క నిర్వచనములో ఈ విషయము స్పష్టంగా తెలియుచున్నది.

अवस्थानुकृतिर्नाट्यं रूपकं तत्समारोपात्। అని.

కావ్యము, లలితకళలు, విశేషంగా నాటకాలు మానవ-మానవేతర ప్రకృతిని అనుకరించి ఆనందాన్ని లేక రసోద్బోధను చేయుచున్నవి. అవి కేవలం బాహ్యప్రకృతినే అనుకరించుటలేదు. కానీ మానవుని ఆంతరికప్రకృతిని, అతని మనోభావాలను కూడా అనుకరించుచున్నవి.

ఒక నిపుణుడైన శిల్పి లేక చిత్రకారుడు కేవలం ఒక సుందరి అవయవాల సౌందర్యాన్నే చిత్రించి సజీవత్వాన్ని అనుకరించుటలేదు. కానీ ఆమె ముఖమండలము, నేత్రములు మొదలగువాటి గుర్తులను చెక్కుట లేక చిత్రించుటద్వారా ఆమె మనోగతభావాలను తెలియజేయుటలో సమర్థుడగుచున్నాడు. నైపుణ్యం పొందిన ఏవిధంగా అయితే తన పాత్రల బాహ్యరూపాన్ని వర్ణించాడో అదేవిధంగా మనోగతమైన రాగాదులను కూడా చక్కగా వర్ణించుచున్నాడు. నాటకకారుడు పాత్రల యొక్క ఆభ్యంతరప్రకృతిని సుందరాసుందరంగా, మార్మికంగా ఎప్పుడైతే అభివ్యక్తిపరుచునో, అప్పుడే నాటకము యొక్క విజయము కూడా గుర్తించబడుతుంది.

భారతీయ అలంకారశాస్త్రంలో రససిద్ధాంతము యొక్క గొప్పతనం దీనినే తెలియజేయుచున్నది, మరియు దృశ్య-కావ్య క్షేత్రంలో రసానికి ఆత్మరూపముగానే ప్రతిష్ఠవున్నదని భరతమునికి చాలా ముందుగానే నందికేశ్వరుడు లేక ఇతర ఆచార్యులద్వారా నిర్ణయించబడినది.

నేటి వైజ్ఞానికులు కావ్యోద్భవవిషయంలో చాలా అనేక కొత్త విషయాలను వెలికితీసినారు. వారు ఇలా చెప్పుచున్నారు - ఆదిమ సభ్యతగల మానవులలో ప్రకృతి యొక్క రహస్యాత్మక తత్త్వముల వైపు జిజ్ఞాసాభావం ఎక్కువగా ఉండేది. వారు ఆ రహస్యతత్త్వాన్ని తెలుసుకొనుటకు మిక్కిలి ప్రయత్నముజేసిరి. ఈ జిజ్ఞాసావృత్తి ఆ మానవులలో ఒక అద్భుతమైన ధారణశక్తిని ఉత్పన్నం చేస్తుంది. ఆ ధారణాశక్తిని సమాజశాస్త్రీయకావ్య-సంగీతాలకు మాత్రమే గాక భాషావికాసంలో కూడా ఒక మహత్తర తత్త్వంగా అంగీకరించుచున్నారు.

ఈ మాయవలన ప్రకృతిని తన వశములో ఉంచుకొనే ప్రయత్నములో నృత్యము, గీతము మరియు ఉత్సవముగా 2వ కర్మకాండ పద్ధతియొక్క ప్రయోగము ఆదిమసభ్యజాతి ప్రజలలో చూడవచ్చును. ఆధునిక సమాజపరిశోధకులు ఈ ఉత్సవములలో నాటకము యొక్క బీజములు, బీజాన్వేషణ చేసే ప్రయత్నంలో ఉన్నారు.

భారతీయ పరంపరానుసారము నాట్యశాస్త్రంలో ఎలా చెప్పబడినదో, అట్లే నాటకోత్పత్తి త్రేతాయుగంలో బ్రహ్మద్వారా కూడా చేయబడినది. సత్యయుగంలోని ప్రజలకు ఏదో ఒక మనోరంజనసాధనము యొక్క ఆవశ్యకత లేకుండెను. కానీ త్రేతాయుగంలో దేవతలు బ్రహ్మదగ్గరకు వెళ్ళిరి మరియు ఆతనిని ఇలా ప్రార్థించిరి. బ్రహ్మగారు రచించిన వేదాలు శూద్రులద్వారా కూడా అనుకరింపదగినవిగా ఉండాలి.. ఎందువలననగా శూద్రుల కొరకు నిఃశ్రేయసమైన ఏ సాధనమూ లేకుండెను. వేదాధ్యయనము శూద్రులకొరకు నిషిద్ధమైయుండెను. అందువలన బ్రహ్మగారు ఋక్-యజుస్-సామ-అథర్వ వేదాలనుండి పంచమవేదమైన నాట్యవేదాన్ని రచించిరి. దీనిలో నాలుగు అంగాలు కలవు. అవి 1. పాఠ్యము, 2. గీతము, 3. అభినయము, 4. రసము. ఈ నాలుగు తత్త్వాలను బ్రహ్మ క్రమంగా ఈ పైనున్న నాలుగు వేదాలనుండి గ్రహించెను.

ఆ తరువాత బ్రహ్మ విశ్వకర్తను ఒక నాట్యగృహాన్ని నిర్మించాలని ఆదేశించెను. అట్లే భరతమునిని ఈ కళాపోషణకై దీనిని అధ్యాపనము గావించమని పలికెను. బ్రహ్మ భరతమునికి వందమంది శిష్యులను మరియు అప్సరసలను కూడా దీనికొరకు పంపెను. ఎందుకంటే భరతముని వారికి నాట్యకళ యొక్క వ్యావహారికవిద్యను అందించుటకు పలికెను. ఈ పనిలో శివ-పార్వతులు కూడా పాల్గొనిరి. శివుడు నాట్యంలో తాండవనృత్యాన్ని, పార్వతి లాస్యనృత్యాన్ని సమావేశపరచిరి.

నాట్యవేదము యొక్క వికాసవిషయంలో ఈ కల్పన ఒక మాటను ఖచ్చితంగా బలపరచుచున్నది. అది ఏమిటనగా, భరతుని నాట్యశాస్త్రరచనకు పూర్వమే భారతీయనాటకము మరియు రంగమంచములు పూర్ణంగా వికసించినవి. కానీ భరతుని నాట్యశాస్త్రం ఎప్పుడు రాయబడినది? అను ప్రశ్నకు సమాధానాన్ని అన్వేషించాలి. భరతుని నాట్యశాస్త్రరచనాకాలాన్ని మరియు మహత్తును ముందు తెలియజేయగలము. ఇక్కడ మనం తెలుసుకోవలసినది ఏమిటంటే, భారతీయపరంపర నాటకములను దైవీ ఉత్పత్తిగా తలచుచున్నారు.

నాటకములలోని అనేక తత్త్వములలో రెండు తత్త్వములు మిక్కిలి ప్రసిద్ధములు. అవి 1. సంవాదతత్త్వము, 2. అభినయతత్త్వము.

1. సంవాదముగల తత్త్వమును మనము భారతీయప్రాచీనసాహిత్య మైన ఋగ్వేదంలో చూడవచ్చును. ఈ విధంగా నాటకములకు బీజము వేదాలలో దొరుకుచున్నది.

ఋగ్వేదంలో సుమారు పదిహేను సంవాదసూక్తములు ఇలావున్నాయి :-

१. इन्द्र-मरुत् - १.१६५, १.१७०
२. विश्वामित्र-नदी - ३.३३
३. पुरूरव-ऊर्वशी - १०.९५
४. यम-यमी - १०.१०

ఇవి సంవాదములలో ప్రముఖములైనవి. అట్లే ఇతర సంవాదముల ఉల్లేఖము కూడా చేయబడినది.

అవి :- **१. इन्द्र-इन्द्राणी**
२. वृषा-कपि - १०.८६
३. अगस्त्य-लोपामुद्रा - १.१७९

ఈ సంవాదముల ఆధారంగా మాక్స్ ముల్లర్ - 'ఈ సూక్తముల పాఠము యజ్ఞసమయంలో ఈవిధంగా ఉండి ఉండవచ్చును. వేర్వేరు ఋత్విక్కులు ఇతరపాత్రగల (మరుత్, ఇంద్రుడు) సంవాదమంత్రములను స్తుతిస్తూ ఉండేవారు' అని తన అభిప్రాయాన్ని తెలియజేసెను. ప్రొ.సిల్వాన్ మహాశయులు మాక్స్ ముల్లర్ మతాన్ని బలపరుచుచూ ఋగ్వేదకాలంలో అభినయమున్నదని అంగీకరించిరి. వారి అభిప్రాయానుసారం, ఋగ్వేదకాలంలో దేవతల రూపంలో, యజ్ఞాదుల సమయములో నాట్యాభినయము ఖచ్చితంగా ఉండవచ్చును. (2.కీథ్, సంస్కృత్ డ్రామా, పృ. 15-16) లెవి మరియు మాక్స్ ముల్లర్లు మాత్రమేగాక శ్రోయెలర్ మరియు హర్తేల్ కూడా ఈ అభిప్రాయానికి చెందినవారే.

ఋగ్వేదసూక్తాలలో అభినయము మరియు సంవాదతత్త్వములు కలవు. అవి నాటకములకు బీజములు. హర్తేల్ మతానుసారం, వైదికసూక్తములు గేయరూపంలో ప్రచలితమైయున్నాయి. అందువలన విభిన్న వక్తల యొక్క భేదాన్ని చూపటం ఒక గాయకుని లేక పాఠకునిద్వారా గానీ శక్యముకాదు. అందువలన ఇటువంటి సూక్తములను, వేటిలో ఒకటికంటే ఎక్కువ వక్తలుంటారో, అనేక పాఠకులద్వారా చదవటం అసంభవమేమీ కాదు. ఈ విధంగా ఈ సూక్తములు నాట్యకళకు ప్రారంభరూపములుగా చెప్పబడుచున్నవి.

శ్రోయేదర్ మహాశయుడు ఋగ్వేదమునుండీ కొన్ని సూక్తాలను ప్రస్తుతించుచున్నాడు. వాటిలో నాటకము యొక్క ఆదిమ రూపము తలచబడుచున్నది మరియు గేయము, అభినయము అను ఈ రెండు తత్వాలను అక్కడ వెతకవచ్చును. ఋగ్వేదము యొక్క మండూకసూక్తము 7.102 విషయంలో వారు ఇలా తెలియజేయు చున్నారు, **'బ్రాహ్మణప్రజలు, కప్పలతో నిండిన చెరువులో నిలబడి ఈ సూక్తాన్ని స్తుతించెవారు కాబోలు'** అని. ఋగ్వేదము యొక్క 9వ మండలము, 112వ సూక్తమైన సోమసూక్తవిషయంలో కూడా వారిది ఇదే అభిప్రాయము. కానీ ఈ రెండు మతాలు నిస్సారములైనవి.

డా. కీథ్ మహాశయుడు ఈ రెండు మతాలను ఖండించెను. వీరు ఈ సంవాదములను నాటకీయ సంవాదములుగా తలచక కర్మకాండ, పౌరహిత్యములకు చెందిన సంవాదములుగా తలచుచున్నారు.

వస్తుతః, కర్మకాండీయ పరంపరను నాటకీయమని తలచుట ఉచితము కాదు. దానితో పాటు శ్రోయేదర్ మొదలగు పండితుల అభిప్రాయము - సూక్తములు గానం చేయబడుచున్నవని పలుకుట కూడా సమంజసము కాదు. గేయతత్త్వములైన వాటికొరకు సామవేదమంత్రాలు కలవు. ఋగ్వేదమంత్రాలకు ఉద్గీథము గాక, శంసనము ఉండును.

మొత్తం మీద ఋగ్వేదపు ఈ సంవాదాలలో నాటకముల యొక్క బీజములున్నవి. కానీ వీటిని నాటకము యొక్క స్థాపనాపన్నములని తలచుట సముచితము కాదని చెప్పవచ్చును. ప్రొ. శ్రోయేదర్ మొదలగువారి మతాలను ఇతర పండితులు కూడా ఖండించిరి. శ్రీ. సీతారామ్ జి చతుర్వేది, తన అభినవనాట్యశాస్త్రంలో నాటకము స్వయంగా ఒక యజ్ఞము. అందువలన దీనిని ఋగ్వేదపు ఆ సూక్తముల యొక్క ఆధారంగా తలచి, ఇతర యజ్ఞములకు అంగములుగా ఎలా భావిస్తారు ?

శ్రోయేదర్ మొదలగువారు - నాటకము, నృత్యము, సంవాదము వీటన్నిటినీ ఒకటిగానే భావిస్తున్నారు. కోరా నృత్యము లేక కోరా సంవాదము ఎప్పటికీ నాట్యము కాజాలదు. ఎందువలననగా, నాట్యంలో- 1. సాత్త్వికము, 2. ఆంగికము, 3. వాచికము, 4. ఆహార్యము అను నాలుగు అభినయములు కలవు. వీటిద్వారా రసస్పృష్టి చేయబడును. వారు తన మతాన్ని ప్రదర్శించునపుడు ఈ విషయాన్ని కూడా తెలిపినారు. ఏమిటనగా, యూరప్ పండితులు ప్రతియొక్క స్థానముపై వికాసవాదసిద్ధాంతాన్ని బలపరచుచున్నారు మరియు భారతీయ నాటకముల యొక్క పరంపరాధ్యయనము కూడా దీనిపైనే ఆధారపడియున్నది. ఇలా చేయడం ఉచితం కాదు. ఏది ఏమైనప్పటికీ ఋగ్వేదము యొక్క సంవాదాలలో నాటకము యొక్క బీజమున్నదని తలచుటలో ఏ సందేహము లేదు.

నృత్యాన్ని నాటకము యొక్క పూర్వరూపంగా తలచేవారిలో మ్యాక్ డోనెల్ ఒకరు. అతని కల్పనానుసారం సంస్కృతము యొక్క నట-నాటకశబ్దములు 'నట' ధాతువు నుండి వెలువడినది. ఈ ధాతువు సంస్కృతము యొక్క నృత్ ధాతువు యొక్క ప్రాకృతము లేక దేశీరూపమవుతుంది. కానీ, ఈ మతము సరియైనది కాదు. సంస్కృతంలో **'నట-అవస్పన్దనే, నృతి - గాత్రవిక్షేపే।'** అను రెండు భిన్నధాతువులు కలవు. అప్పుడు నాట్యము, నృత్యము, నృత్తము ఈ మూడు శబ్దములకు అర్థములు కూడా వేర్వేరుగా ఉండును. దశరూపకకారుడైన ధనంజయుడు వాక్యార్థమయమైన అభినయము ద్వారా రసస్పృష్టి చేయుటను నాట్యమని తలచెను.

वाक्यार्थाभिनयं रसाश्रयं नाट्यम् ।

ఈ విధంగా కేవలం శబ్దార్థము, అభినయముచేసి భావమును ప్రదర్శించుటను నృత్యమంటారు. తాల-లయాలతో పాటు, హస్త-పాదముల సంచలనాన్ని నృత్తము అంటారు. దశరూపకకారుడైన ధనంజయుడు - నాట్యము, నృత్యము, నృత్తము ఇవి మూడూ భిన్నములని పేర్కొనెను.

अन्यद्भावाश्रयं नृत्यं, नृत्तं ताललयाश्रयम् । అని.

మరొక విషయమేమిటనగా, నృత్యమును - శాస్త్రీయ మార్గమని, నృత్తమును - దేశీ అని పిలిచెదరు. ఇవి రెండూ కూడా నాటకానికి ఉపస్కారకములగుచున్నవి. ఈ విషయాన్ని దశరూపకకారుడు ఇలా తెలియజేసెను.

मधुरोद्धत भेदेन तद्वयं द्विधं पुनः ।
लास्यताण्डवरूपेण नाटकाद्युपकारकम् ।।

దశరూపకకారుని ప్రమాణానుసారం మ్యాక్డోనెల్ యొక్క నృత్యమును మరియు నాట్యమును ఒక్కటిగా తలచేవారు ధారాశాయి అగుచున్నారు.

మరియొక మతము ప్రొ. పిశేల్ మహాశయునిది. ఇతడు భారతీయనాటకాల ఉత్పత్తిని తోలుబొమ్మల నృత్యమునుండి సంభవించెనని తలచెను. ఇతను ఈ విషయాన్ని మిక్కిలి విస్తారంగా తెలిపెను. ఏమిటనగా, యూనాన దేశంలో ప్రాచీన నాటకాలకు మునుపు తోలుబొమ్మలాట ఉండేది కాదు. అందువలన అక్కడి నాటకాలను తోలుబొమ్మలాటనుండి నాటకలేర్పడ్డాయని తలచుట కుదరదు. కానీ, భారతదేశంలో తోలుబొమ్మలాట చాలా ప్రాచీనమైనది.

1. మహాభారతంలో తోలుబొమ్మలాట వర్ణన లభించుచున్నది.

2. కథాసరిత్సాగరంలో కూడా ఈ తోలుబొమ్మలాట గురించి వర్ణన కలదు.

ప్రొ. పిశేల్ మహాశయుడు భారతీయనాటకాలలోని సూత్రధారుని పేరును కూడా ఈ తోలుబొమ్మలాటలతో కలపాలని చూసెను. వారి అభిప్రాయానుసారం తోలుబొమ్మలాటను ఆడించేటప్పుడు, ఆడించేవ్యక్తి వాటి సూత్రాలను(దారాలను) వెనుకనుండి పట్టుకుని ఆడిస్తూవుండును. కనుక అతడు సూత్రధారునిగా పిలువబడుచున్నాడు మరియు ఇదే పేరు నాటకప్రయోక్తకు కూడా ఇవ్వబడినది.

డా. పిశేల్ యొక్క ఈ మతాన్ని, రెండవ పాశ్చాత్యపండితులైన రిజ్వే మహాశయుడు ఖండించెను. సూత్రధారశబ్దమునకు డా.పిశేల్ మహాశయుని వ్యుత్పత్తిని ఖండించుచూ, సూత్రధారుడనగా నాటకము యొక్క కథావస్తువు, నాయకుడు, రసము మొదలగువాటిని సూత్రములో సంక్షిప్తంగా వర్ణించువాడు కనుక సూత్రధారుడని పిలువబడుచున్నాడు. సూత్రములను పట్టుకొనుటవలన సూత్రధారుడు కాదు.

శారదాతనయుడు తన భావప్రకాశము అను గ్రంథంలోఈ సూత్రధార శబ్దానికి వ్యుత్పత్తిని చెప్పెను.

सूत्रयन् काव्यनिक्षिप्तवस्तु-नेतृ-कथारसान् ।
नान्दी श्लोकेन नान्द्यन्ते सूत्रधार इति स्तुतः ।।

డా. పిశేల్ మహాశయుని రెండవ అభిప్రాయాన్ని కూడా ఉంచారు. నాటకముల యొక్క వికాసము ఛాయా నాటకముల నుండి సంభవించినదని ఈ మతాన్ని డా. పి.వి. కాణే మహాశయుడు కూడా సమర్థించెను. సంస్కృతంలో కొన్ని ఛాయానాటకాలు లభించుచున్నవి. వాటిలో దూతాంగదము మిక్కలి ప్రసిద్ధము. ఛాయానాటకాలలో తెరవెనుక వాస్తవికనటుల ద్వారా అభినయము చూపబడును. సామాజికులు తెరమీద వాటిని ఛాయలుగానే చూచెదరు. దూతాంగదము మొదలగు సంస్కృతము యొక్క 2-4 ఛాయానాటకాలను ఆధారంగా చేసుకొని భారతీయనాటకాలు వికసించాయని చెప్పటమంత ఉచితం కాదు.

కొంతమంది పండితులు వీరపూజ లేక ఇంద్రధ్వజోత్సవము వంటి ఉత్సవాలలో నాటక వికాసాన్ని అంగీకరిస్తున్నారు. కానీ ఇది ఉచితము కాదు. సంస్కృతము యొక్క అనేక నాటకాలలో వీరరసము కనిపించుట లేదు. అప్పుడు వాటిని పూజార్పణములని ఎలా పిలువగలము? యూనాని నాటకములవలె భారతీయ నాటకములు ధార్మిక ఉత్సవాలనుండియే వికసించలేదు. కొంతమంది పండితులు భారతీయనాటకాలను యూనాని నాటకముల యొక్క కానుకగా చెప్పుచున్నారు. వారు ఇలా కూడా చెప్పుచున్నారు. ఏమిటనగా, సంస్కృతనాటకములలో తెరకొరకు ప్రయుక్తమైన **'యవనికా'** శబ్దము యవన-శబ్దమునుండి తయారైనది. అది యూనాని కొరకు

ప్రయుక్తమగుచున్నది. కనుక ఈ శబ్దముతో భారతీయనాటకాలు యునాని-గ్రీక్ నాటకాలకు ఋణపడినట్టు తెలియుచున్నది. కానీ ఈ కల్పన చాలా సత్యదూరమైనది. గ్రీక్ నాటకాలైతే విశాలమైదానంలో జరుగుతాయి. కానీ అక్కడ ఏ రకమైన తెర (యవనికా) ఉండదు. అయితే, భారతీయ నాటకాలలోని యవనికుని యవన-శబ్దంతో జోడించి, గ్రీక్ నాటకాలతో ఏ సంబంధమూ లేనట్లుగా తెలియుచున్నది. ఈ మతవ్యవస్థాపకుడైన వెబర్ మహాశయున్ని డా. కీథ్ మహాశయుడు ఖండించెను. భారతములోని ప్రతి యొక్క సాహిత్యమునకు కళాత్మక మరియు శాస్త్రీయసంవృద్ధికి, ప్రతి యొక్క దానికి గ్రీకులబీజాన్ని అన్వేషించటం పాశ్చాత్య పండితుల ప్రముఖమైన, కానీ నిస్సారమైన లక్ష్యముగా ఉంటున్నది.

వేదాల తరువాత రామాయణము మరియు మహాభారతములలో నాటకాల సంకేతము కనిపించుచున్నది. ఏ.బి. కీథ్ మహాశయుని మతానుసారము రామాయణము మరియు మహాభారతములలోని నటశబ్దాధారంగా ఆ కాలంలో నాటకాలున్నట్లు అంగీకరించుటలేదు. రామాయణములో నట మరియు నాటక శబ్దాల ప్రయోగము కనిపించుచున్నది. రామాయణ ఆరంభంలో, అయోధ్యావర్ణనలో వాల్మీకి మహర్షి - **(वधूनाटकसंघ । संयुक्ताम्)** నాటకసమూహము మరియు వేశ్యాసమూహమున్నదని తెలియజేసెను. రాముని పట్టాభిషేక సమయంలో కూడా నటులు, నర్తకులు, గాయకులు మొదలగువారు వచ్చివున్నట్లు, తమతమ కళా నైపుణ్యాలతో ప్రజలను ప్రసన్నులను చేసినట్లు రామాయణంలో రాయబడినది.

नट-नर्तकसङ्घानां गायकानां च गायताम्।
यतः कर्णसुखा वाचः शुश्राव जनता ततः ।।

మహాభారతంలో నటశైలూషా మొదలగు శబ్దాల ప్రయోగము కలదు. మరియు మహాభారతంలోని హరివంశపర్వము యొక్క 91-97 అధ్యాయముల వరకు నాటకమాడబడినట్లు సంకేతము లభించుచున్నది. వజ్రనాభుడను రాక్షసుని వధించుటకు శ్రీకృష్ణుడు మరియు యాదవులు, కపటనటుల వేశధారణ చేసి ఆ పురంలో ప్రవేశించి రామాయణనాటకాన్ని ప్రదర్శించిరి. రామాయణనాటకమేకాక ఇతరమైన కౌబేర-రంభాభిసార నాటకాన్ని కూడా వీరు ప్రదర్శించిరి. నాటకాభినయము చాలా సుందరంగా ఉన్నది. దైత్యులు, వారి పత్నులు సువర్ణాభరణాలను తీసి నటులకిచ్చిరి. ఆ తరువాత ప్రద్యుమ్నుడు వజ్రనాభుని వధించెను. వజ్రనాభుని పుత్రికయైన ప్రభావతితో వివాహమాడెను. ఈ కథవలన తెలియునదేమనగా, మహాభారతకాలంలో నాటకము యొక్క సర్వాంగీణ వికాసమున్నది. ఇందులో సందేహము లేదు.

డా. ఏ.బి. కీథ్ మహాశయుడు హరివంశము మరియు హరివంశేతరమైన మహాభారతముల యొక్క రచనాకాలంలో చాలా వ్యత్యాసమున్నదని తలచెను. మహాభారతంలో ఎక్కడ కూడా నాటకమున్నదని, ఆడబడినదని సంకేతము లభించుట లేదు. ఎంతవరకైతే హరివంశము యొక్క ప్రశ్న వస్తుందో, అంతవరకు అది తరువాత కాలంలో ప్రక్షిప్తము చేసివుండవచ్చును. హరివంశము యొక్క ఈ నాటకముగల కథకు అంతటి మాహాత్మ్యము లేదు. ఎందువలననగా, హరివంశరచనాకాలము అనిశ్చితము. డా. ఏ.బి. కీథ్ మహాశయుడు 2 లేక 3వ శతాబ్దాలకు పూర్వరచన అని చెప్పుటకు రాజీపడుటలేదు.

రామాయణ-మహాభారతముల తరువాత బౌద్ధ-జైన గ్రంథములలో మరియు వాత్స్యాయనుని కామసూత్రములలో కూడా నాటకముల మరియు నటుల సంకేతములు లభించుచున్నది. క్రీ.శ. 2వ శతాబ్దమునకు

చాలాకాలము ముందు భారతములో నాటకముల యొక్క ఉనికిని తలచని (అంగీకరించని) పాశ్చాత్య పండితుల ముందు వాత్స్యాయనుని అర్థశాస్త్రంలో క్రింది వాక్యాలను చూడవచ్చును -

कुशीलवा ाागन्तवः प्रेषणकमेषां दद्युः । द्वितीयेऽहनि तेभ्यः पूजानियतं लभेरन्। तदो यथाश्राद्धमेषां दर्शनमुत्सर्गो वा । व्यसनोत्सवेषु चैषां परस्परस्यैककार्यता । (का.सू. १, ४ २८-३१)

అనగా బయటనుండి వచ్చిన నటుడు ముందరి రోజు నాగరీకులకు నాటకమును చూపించి అతడు తన పైకమును రెండవరోజు తీసుకోవాలి. ఒకవేళ ప్రజలు మరళా చూడాలని కోరినచో చూడవచ్చును, లేనిచో నటులకు వీడ్కోలు చెప్పవచ్చును. నగర లేక ఆగంతుక నటులిద్దరూ పరస్పరము కష్ట-సుఖాలలో, పరస్పర సహాయోగం చేసుకోవాలి.

పాణిని అష్టాధ్యాయి సూత్రములు - నటసూత్రాల ఉల్లేఖము ః-

దానికంటే కూడా చాలా పూర్వము పాణిని యొక్క అష్టాధ్యాయి సూత్రములలోని శిలాలీ మరియు కృశాశ్వుల నటసూత్రాల యొక్క ఉల్లేఖము కన్పించుచున్నది.

पाराशर्यशिलालिभ्यां भिक्षु-नटसूत्रयोः (४.३.११०)

कर्मन्दकृशाश्वादिनिः (४.३.११०)

దీనివలన శిలాలీ, కృశాశ్వుడు అను ఇద్దరు ఆచార్యుల నటసూత్రముల గురించి తెలియుచున్నది. డా.ఏ.బి. కీథ్, ప్రొ. సిల్వన్-లెవిలు పై రెండు శబ్దములలో వ్యంగ్యార్థాన్ని తలచి ఇవి రెండు నాట్యాచార్యుల పేర్లు అని అంగీకరించటంలో మతైక్యము చూపుట లేదు.

లెవిమతానుసారం శిలాలీ పదానికి అర్థము -

1. ఎవరు శిలనే పాన్పుగా లేక శయ్యగా కలిగి యున్నారో అతడు 'శిలాలీ' అని, లేక

2. ఎవరి వద్ద ఏ వస్తువూ నిదురించుటకు లేదో అతడు 'శిలాలీ' అని.

అట్లే, కృశాశ్వ పదానికి అర్థము -

1. ఎవరి గుఱ్ఱములు కృశించినవో / బక్కచిక్కినవో/ సన్నగావున్నవో, అతడు కృశాశ్వుడు అని భావము.

కానీ, ఇటువంటి అర్థమును వెలికి తీయుట కల్పితము అని తెలియుచున్నది. కీథ్ మహాశయుడు ఈ విషయాన్ని కూడా తెలియజేయుచున్నాడు. ఏమిటనగా నటశబ్దము పాణిని అష్టాధ్యాయిలో లభించుటవలన, ఆటబొమ్మ-నృత్యాదులకు బలము చేకూరుచున్నది. పాణినికాలాన్ని వారు క్రీ.పూ. 4వ శతాబ్దంగా చెప్పుచున్నారు. పాణిని అష్టాధ్యాయిలో నాటకశబ్దము లేకపోవుటను ఆ కాలంలో భారతీయనాటకములు లేవని ఏ.బి. కీథ్ తన Sanskrit Drama అను గ్రంథంలోని 2వ పరిచ్ఛేదము, 28వ పేజీలో తెలియజేసెను. కానీ నటసూత్రశబ్దము వాస్తవంగా ఏదో ఒక సైద్ధాంతికసూత్రాలను తెలియజేయుచున్నది. ఆ సూత్రాలలో నటులకొరకు క్రియా-ప్రక్రియల, కళా-కౌశలముల వివేచన ఉండివుండవచ్చును. అందువలన శిలాలీ లేక కృశాశ్వ శబ్దములకు సిల్వాన్ లెవి మహాశయునివలె వ్యతిరేకార్థాన్ని స్వీకకరించటం, లేక కీథ్ మహాశయునివలె నటశబ్దము నాటక శబ్దము యొక్క పర్యాయశబ్దమని తెలియజేయటంలో పక్షపాతశూన్యము కనిపించుటలేదు. మహాభాష్యకారుడైన పతంజలి 1. కంసవధ, 2. బలిబంధనము అను 2 కథలతో సంబంధించిన నాటకాలను పేర్కొనెను. మహాభాష్యకారుడైన

పతంజలి కాలము నిశ్చితమే. ఈ పతంజలి శృంగవంశరాజైన అగ్నిమిత్రుని పురోహితుడు మరియు గురువు. వారు ఇలా వ్రాయుచున్నారు - కంసుడు మొదట మరణించెను. అట్లే బలియొక్క బంధనము కూడా అతీతకాలంలో అయినది. కానీ ఈ నటుడు వర్తమానకాలంలో కూడా మా కళ్ళముందు కంసుని వధించుచున్నాడు. ఎట్లైతే బలిని బంధించినారో -

इह तु कथं वर्तमानकालता कंसं घातयति बलिं बन्धयतीति चिरहते कंसे चिरबद्धे च बलौ। अत्रापि युक्ता। कथम् । ये तावदेते शोभनिका (शौभिका) नामैते प्रत्यक्षं कंसं घातयन्ति, प्रत्यक्षं च बलिं बन्धयन्तीति।

ప్రొ. వెబర్ మరియు ప్రొ. ల్యూడర్స్ మహాశయులు పతంజలి యొక్క ఈ స్పష్టసంకేతాన్ని కూడా అర్థం లేకుండా మన ముందుంచుచున్నారు. వెబర్ మతానుసారము, పతంజలి యొక్క ఈ సంకేతమునకు బొమ్మలాటలో కంసవధ మరియు బలిబంధనమైనది.

ల్యూడర్స్ మతానుసారం శోభనికా లేక శౌభికా శబ్దము ఈ మాటకు స్పష్టమైన ప్రమాణంగా వున్నది. అదేమిటనగా, ఈ నటులు ఏ సంవాదము లేకుండానే కంసవధ లేక బలిబంధనముల అనుకరణ చేసేవారు.

ఆ తరువాత సాహిత్యంలో సంవాదప్రయోక్తలకొరకు గ్రాంథికశబ్దప్రయోగము లభించినది. ఈ లాగుడుతనము మరియు గజనిమీలితత్వము ఎందులకు? పతంజలి తన భాష్యంలో, నాట్యాభినయము గురించి స్పష్టంగా సంకేతింపజేసెను కదా!

ఏది ఏమైనప్పటికీ, మహాభాష్యకారుడైన పతంజలికి పూర్వుడైన భాసునినుండి 20వ శతాబ్దపు కొన్ని సంస్కృతనాటకములవరకు ఒక ఎడతెగని పరంపర కన్పించుచున్నది. దానిలో కొంతమంది గ్రీకునాటకీయ బీజాలను వెతకటం దురాగ్రహమే అగును. సంస్కృతసాహిత్యము యొక్క నాటకాంగములు మిక్కిలి సమృద్ధములు. మాత్ర-గణము రెండిటి దృష్టిలో, విశ్వనాటకసాహిత్యంలో దానికి విశిష్ట స్థానము గలదు. సంస్కృతంలో వేలకొలదిగా ఒకదానికి మించిన సుందరనాటకాన్ని వ్రాసినారు. అందులో అసంఖ్యాక నాటకములు కూడా అంధకారంలో పడిపోయినాయి. వాటిలోకూడా కొన్ని నాటకాలకు సంకేతము ఏదో ఒక అలంకార మరియు నాట్యశాస్త్రగ్రంథంలో ఇవ్వబడిన ఉదాహరణలో లభించుచున్నది.

చాలా నాటకాలు ఇప్పుడిప్పుడే అంధకారమునుండి ప్రకాశములోనికి వచ్చినాయి. భాసుని నాటకములే క్రీ.శ. 1913 కంటే ముందు ప్రజలకు పరిచయములేవు. మహామహోపాధ్యాయ టి. గణపతిశాస్త్రిగారు భాసనాటక చక్రం అని 13 నాటకాలను 1913లో ప్రచురించిరి. భాసుడు, కాళిదాసు, శూద్రకుడు, అశ్వఘోషుడు, భవభూతి, మురారి, విశాఖదత్తుడు, భట్టనారాయణుడు, రాజశేఖరుడు, జయదేవుడు మొదలగు ప్రముఖ నాటకకారులేకాక జయదేవుని తరువాత వచ్చిన (1250-1950) వేలకొలది నాటకకారులు గలరు. వీరంతా సుందరమైన, కళాపూర్ణమైన నాటకాలను వ్రాశారు. ఇంకొక విషయమేమిటనగా, జయదేవోత్తర కాలికులైన నాటకకారులలో చాలామంది నాట్యసిద్ధాంతాలను లేక ప్రక్రియలను తమ నాటకాలలో సామంజస్యంగా నిర్వహించలేకపోయారు. నాటకీయసిద్ధాంతాల లేక ప్రక్రియల సామంజస్యమును మనము చివరగా జయదేవుని యొక్క ప్రసన్నరాఘవ నాటకంలో చూడవచ్చును.

భావమేమిటనగా, నేటి నాటకాలన్నీ రంగమంచముపై ప్రదర్శించుటకు కుదరదు. కానీ చాలా నాటకాల పరిస్థితి ఇలానే ఉన్నది. భాణ-రూపకాల ఆధిక్యముచేత నాటకసాహిత్యము పలురకాలుగా క్షయము పొందుచున్నది.

నేటి ప్రసిద్ధనాటకకారులలో వామనభట్టుడు, బాణుడు, శేషశ్రీకృష్ణుడు, మధురదాసుడు, యువరాజు, రామవర్మ మొదలగువారు కలరు. వీరు క్రమంగా, పార్వతీపరిణయము, కంసవధ, వృషభానుజా నాటికా, అనంగ విజయభాణము మొదలగు రూపకాలను రచించిరి. సంస్కృతభాష యొక్క ఈ విశాలనాట్యసాహిత్య సముద్రమునుండి కొన్ని రత్నాలను తీసి వాటి గొప్పతనాన్ని చూపటం మిక్కిలి కష్టము. కాళిదాసు, శూద్రకుడు, భవభూతుల కవిత్రయము సమస్త సంస్కృతనాటకకారులకు తలమాణికములు (మూర్ధన్యభూతులు). అట్లే సంస్కృతప్రాచీన పరంపర యొక్క పండితుడైన మురారి భవభూతికంటే గొప్పవాడిగా తెలియుచున్నది -

१. मुरारिपदचिन्तायां भवभूतेस्तु का कथा।

२. भवभूतिमनादृत्य मुरारिमुररीकुरु।

కానీ, భవభూతివంటి రాగాత్మకమైన ఉద్భావన మురారిలో ఎక్కడ? అక్కడైతే శాస్త్రీయపాండిత్యమే విశేషమైనది. కాళిదాసుని స్థానము పదిలము మరియు అతని అభిజ్ఞానశాకుంతలము సమగ్రరూపకము, సమగ్రకావ్య సాహిత్యము యొక్క సారము. ఈ విషయాన్ని ప్రాచీన పండితులు ముక్తకంఠంగా అంగీకరించిరి.

काव्येषु नाटकं रम्यं तत्र रम्यं शकुन्तला।
तत्रापि च चतुर्थोऽङ्कस्तत्र श्लोकचतुष्टयम्।।

సంస్కృతపు ఈ విశాలము, సుందరమైన నాట్యసాహిత్యము యొక్క సంవృద్ధికి శ్రేయస్సు కొంత పరిమితి వరకు భరతుని నాట్యశాస్త్రము వంటి నాటకసిద్ధాంతగ్రంథాలకు, లక్షణగ్రంథాలకు ఇవ్వాలి. స్వయంగా కాళిదాసు కూడా భరతమునియొక్క నాటకీయ సిద్ధాంతాలనుండి మార్గదర్శమును పొందియుండవచ్చును.

-0-

2. నాట్యశాస్త్రము యొక్క సంక్షిప్త ఇతిహాసము :-

సంస్కృతసాహిత్యంలో లక్షణగ్రంథాలకు, లక్ష్యగ్రంథాలకు దగ్గరి సంబంధముగలదు. ఇవి రెండు పరస్పర సహకారంతో ఉండి సాహిత్యసంపదవృద్ధిలో సహాయము చేయుచున్నవి.

ఒకవేళ సాహిత్యపు మొదటి లక్ష్యగ్రంథములు కావ్య-నాటకాదులుగానే ఉన్నవి. కానీ, అవి ఎక్కడైతే లక్షణగ్రంథములను ప్రోత్సహిస్తారో అక్కడ వాటిద్వారా నియంత్రితములౌతాయి కూడా. లక్ష్యగ్రంథములలో రచయితలయొక్క స్వేచ్ఛ కనిపించుచున్నది. వారి స్వేచ్ఛను నియంత్రించుటకు లక్షణగ్రంథాల రచన గావింపబడినది. ఈ లక్షణగ్రంథాలు కూడా స్వయంగా తమ పూర్వీకుల లక్ష్యగ్రంథాలయొక్క విశేషతలను వారికి ఆదర్శంగా తలచి వ్రాయబడినవి మరియు వాటిని భావికావ్యము లేక నాటకములకు గీటురాయిగా ఉద్ఘోషణ చేయబడినది. వాల్మీకి-వ్యాస మొదలగు కవుల కావ్యాలే భామహునకు అలంకారాలను విభజించుటకు మార్గము లభించినది. లేనిచో, రామాయణ-మహాభారతములు లేక ఇతర పూర్వకవుల కావ్యాలు లేనిచో భామహునికి కవితాకామినియొక్క ఈ సౌందర్య విధాయకములైన ఉపకరణముల గురించి తెలుసుకోవటం అసంభవం అయ్యేది కదా!

అరిస్టాటిల్ (అరస్తూ) పొయెటిక్ హేతోరికాలకు అప్పుడే జన్మనివ్వగలడు, ఎప్పుడైతే తనముందు ఒకవైపు హోమర్ యొక్క Iliad Odessa and Sophocles యొక్క నాటకము మరియు తత్కాలీన గ్రీకు పండితుల భాషణాశైలులు ప్రచలితమైయుండేవి. ఈ లక్ష్యముల కొరతతో లక్షణముల స్థాపన ఎలా కాగలదు? చక్కగా ఇదే ప్రశ్న సంస్కృతనాట్యశాస్త్ర విషయంలో అన్వయించబడుతుంది.

సంస్కృతభాషయొక్క నాట్యశాస్త్రము - సంస్కృత నాటక సాహిత్యాభివృద్ధికి సాక్షిగా ఉన్నది. నేటికీ 1500 సంవత్సరాల కన్నా మిక్కిలి పూర్వము వ్రాయబడిన భరతుని నాట్యశాస్త్రము ఈ విషయాన్ని బలపరచుచున్నది. ఏమిటనగా, భరతునికి పూర్వమే అనేక ప్రౌఢనాటకములు వ్రాయబడివున్నవి. అవి కాలగర్భంలో కలిసిపోయినవి మరియు మనకు భాసుడే అందరికంటే పూర్వుడైన సంస్కృతనాటకకారుడని మనము తెలుసుకొనుచున్నాము.

ఆరంభంలో నాట్యశాస్త్రము మరియు అలంకారశాస్త్రము భిన్నములైనవి. రాజశేఖరుని కావ్యమీమాంసలో దీనిని చక్కగా ఉల్లేఖించెను. ఇంతేగాక రసముయొక్క వివేచన నాట్యశాస్త్ర గ్రంథానికి అంగముగా ఉండెను. అలంకారశాస్త్రంలో దీని ప్రవేశము మొదట నిషిద్ధమైనది. తరువాత, రసము గౌణస్థానాన్ని ఆక్రమించినది. శ్రవ్యకావ్యములో, రసమునకు గౌరవము ఇచ్చుటలో నాట్యశాస్త్రము మరియు అలంకారశాస్త్రగ్రంథముల మధ్య పెద్ద వివాదమే కలదు. ఫలితంగా, పరవర్తి అలంకారశాస్త్ర గ్రంథంలో రసానికి స్థానము కల్పించబడినది. ఇక్కడ మనము నాట్యశాస్త్రచరిత్రను గురించి చెప్పునప్పుడు శుద్ధ అలంకారశాస్త్రలేఖకులను పేర్కొనుట అంత సముచితంగా ఉండదు.

1. భరతముని :-

భరతమునియొక్క నాట్యశాస్త్ర గ్రంథము మిక్కిలి ప్రాచీనమైనది. ఇది కేవలము నాట్యశాస్త్రముపైనేగాక అలంకారశాస్త్రము, సంగీతము, నృత్యము, నాటకములయొక్క అన్ని భేదాలను తెలియజేయు ప్రాచీన మార్గదర్శక గ్రంథము. భరతమునియొక్క పేరు పాచీన గ్రంథాలలో మరియు అతని తరువాత గ్రంథాలలో రెండు రకాలుగా లభించుచున్నది. అది - 1. వృద్ధ లేక ఆదిభరతుడు, 2. కేవలము భరతుడు అని. నాట్యశాస్త్రమను పేరుతో రెండు గ్రంథాలు లభించుచున్నవి. అవి - 1. నాట్యవేదాగమము, 2. నాట్యశాస్త్రము. మొదటిదానికే **'ద్వాదశసాహస్రీ'** అని, రెండవదానికే **'షడ్సాహస్రీ'** అనికూడా పేర్లుగలవు. శారదాతనయుని మతానుసారం షడ్సాహస్రీ అను నాట్యశాస్త్ర గ్రంథము, మొదటిదైన నాట్యవేదాగమనానికే సంక్షిప్తరూపమని తెలియుచున్నది. ఎట్లనగా

एवं द्वादशसाहस्रैः श्लोकैरेकं तदर्धतः।
षड्भिः श्लोकसहस्रैर्यो नाट्यवेदस्य संग्रहः।। (भावप्रकाशः)

నాట్యశాస్త్రగ్రంథ రచయిత అయిన భరతమునియొక్క కాలము ఏమిటి అను విషయంలో పండితులకు విభిన్నాభిప్రాయాలు కలవు. ఆ పండితులలో -

1. కొంతమంది నాట్యశాస్త్రగ్రంథ రచనాకాలాన్ని క్రీ.పూ. 2వ శతాబ్దంగా తలచుచున్నారు.
2. మరికొందరు దానికంటే పూర్వమని తలచుచున్నారు.
3. ఇతరులు, క్రీ.శ. 2 లేక 3వ శతాబ్దమని తలచుచున్నారు.
4. కొంతమంది, క్రీ.శ.3 లేక 4వ శతాబ్దమని తలచుచున్నారు.
5. కానీ నాట్యశాస్త్రము ఆ కాలానికి చెందినది కాదు. డా.ఎస్.కె.డే మతానుసారం నాట్యశాస్త్రంలలోని సంగీత అధ్యాయము క్రీ.శ.4వ శతాబ్దపు రచన. కానీ నాట్యశాస్త్రంలో అనేక పరివర్తనలు చోటుచేసుకొని వుండవచ్చును మరియు లభించుచున్న గ్రంథము 8వ శతాబ్దముయొక్క చివరి కాలంలో సంస్కరించినదై వుండవచ్చును.

ఏది ఏమైనప్పటికీ, భరతుడే మిక్కిలి ప్రాచీన, అలంకార-రస, మరియు నాట్యశాస్త్రవేత్త. అతని గ్రంథము మనకిప్పుడు లభించుచున్నది. భరతుని విషయంలో కొన్ని బాహ్య, ఆభ్యంతర ప్రమాణాలు లభించుచున్నవి. అవి అతని కాలనిర్ధారణలో కొంత సహాయంగా ఉండవచ్చును. మొదటగా, బాహ్య ప్రమాణాలను పరిశీలించెదము. అట్లైనచో, కాళిదాసుయొక్క సమయము కూడా మతభేదాలతో ఉన్నది. ఎక్కువమంది పండితులు అతని కాలాన్ని 4వ శతాబ్దంగా అంగీకరించిరి. కాళిదాసుయొక్క విక్రమోర్వశీయం నాటకంలో ఒకచోట స్పష్టంగా భరతమునిని పేర్కొనుట లభించుచున్నది. పేర్కొనుటయే కాక, కాళిదాసు కాలానికే భరతముని మిక్కిలి ప్రసిద్ధుడయ్యెను. కాళిదాసు (విక్రమోర్వశీయనాటకంలో) ఇంద్రుని సమక్షంలో భరతునియొక్క నాటకమును అభినయించమని సూచించుచున్నాడు. తాత్పర్యమేమిటనగా, నాట్యాచార్యుడైన భరతుడు కాళిదాసుకంటే ముందే పౌరాణికవ్యక్తిత్వాన్ని ధరించియుండెను. వారు, స్వయంగా బ్రహ్మనుండి నాట్యవేదాన్ని అభ్యసించిరి. నాట్యశాస్త్ర గ్రంథముయొక్క మొదటి అధ్యాయంలో లభించుచున్న నాటకోత్పత్తి సంఘటనయొక్క సూక్ష్మసంకేతమును కాళిదాసు ఈ శ్లోకంలో పేర్కొనెను.

मुनिना भरतेन यः प्रयोगो भवतीष्वष्टरसाश्रयो निबद्धः।
ललिताभिनयं तमद्य भर्ता मरुतां द्रष्टुमनाः स लोकपालः।।

విక్రమోర్వశీయ నాటకంలోని మొదటి అంకముయొక్క శ్లోకము ఇది. నాట్యశాస్త్రగ్రంథము లోపల కొన్ని స్థలములు ఇలా కలవు. వాటివలన ఆ గ్రంథముయొక్క ప్రాచీనతను మరింత బలపరచుచున్నవి. నాట్యశాస్త్రంలో, ఐంద్రవ్యాకరణము మరియు యాస్కుని ఉద్ధరణలు కలవు. కానీ, పాణిని మహర్షియొక్క ఉద్ధరణలు లేవు. అందువలన, నాట్యశాస్త్రము ఆ కాలానికి చెందిన రచన. అప్పుడు ఐంద్రవ్యాకరణము యొక్క మహత్త్వమును పాణినీయవ్యాకరణము అంతగా క్షీణింపజేయలేకపోయెను. నాట్యశాస్త్రగ్రంథముయొక్క అనేక ప్రాచీనములైన సూత్రములు, శ్లోకముల ఉద్ధరణలు లభించుచున్నవి.

अत्रानुवंश्ये आर्ये भवतः। तत्र श्लोकः आदि।

భాషా లేక విషయప్రతిపాదనదృష్టితో కూడా భరతుని నాట్యశాస్త్రగ్రంథము ప్రాచీనతను తెలియజేయు చున్నది. ఫలితంగా, భరతుడు కూడా భరతముని పేరుతో ప్రసిద్ధుడైనాడు. భరతుని నాట్యశాస్త్రము అక్కడక్కడా సూత్రశైలీ పరంపరను ఆశ్రయించినది. వ్యాఖ్యాకారులు భరతముని రచనను అనేక స్థలాలలో సూత్రములు అని మరియు అతనిని సూత్రకారుడని పేర్కొన్నారు.

1. నాన్యదేవుడు భరతునికై **సూత్రకృత్** అనే శబ్దాన్ని ప్రయోగించెను -

कला नामानि सूत्रकृदुक्तानि यथा -

2. అభినవగుప్తుడుకూడా భరతుని నాట్యగ్రంథాన్ని భరతసూత్రముగా పేర్కొనెను -

षट्त्रिंशकं भरतसूत्रमिदं विवृण्वन् .....। అని.

భరతుని నాట్యశాస్త్రము కాళిదాసునకు సుమారు 200 సంవత్సరముల పూర్వపు రచనగా అనుమానించ వచ్చును. అప్పుడు భరతుని నాట్యశాస్త్ర రచనాకాలము క్రీ.శ. 2వ శతాబ్దము అని చెప్పవచ్చును.

భరతుని నాట్యశాస్త్రగ్రంథంలో 37 అధ్యాయాలు కలవు. భరతుని నాట్యశాస్త్రంలో ప్రాచీన వ్యాఖ్యాకారులు 36 అధ్యాయములుగానే అభిప్రాయపడుచున్నారు. అభినవగుప్తుడుకూడా నాట్యశాస్త్రాన్ని షట్త్రింశకమ్ (36

అధ్యాయాలు) కలదిగానే అభినవభారతిలో పేర్కొనెను. కానీ ఆపై అభినవగుప్తుడు 37వ అధ్యాయముపైననే భారతి వ్రాయుచున్నాడు. వెంటనే ఈ అధ్యాయానికి వేరుగా మంగళాచరణము చేసెను. దీనినిబట్టి తెలియునదేమనగా, అభినవగుప్తుడు పరంపరనుబట్టి 36 అధ్యాయాలకు వ్యాఖ్యానం చేసెను. అంతేగాక నాట్యశాస్త్రము యొక్క ఉత్తర-దక్షిణదేశాలలో లభించుచున్న ప్రాచీనహస్తప్రతులలో కూడా ఈ భేదము లభించుచున్నది. ఉత్తరదేశప్రతులలో 36 లేక 37 అధ్యాయాలు లభించుచున్నవి. లేక 36వ అధ్యాయంలో 37వ అధ్యాయం లభించుచున్నది.

దీనికి కారణమేమిటనగా, కొంతమంది పండితుల అనుసారము 36వ అధ్యాయాన్ని 2 అధ్యాయములుగా విభజించటం అభినవభారతీ వ్యాఖ్యాకారుడైన అభినవగుప్తపాదాచార్యులకే అభీష్టముగా ఉండెను. కానీ, 36 అధ్యాయాలుగల ప్రాచీనపరంపరను సర్వథాభంగముచేయుటకు వారికి ఇష్టం లేదు. అభినవగుప్తపాదాచార్యులు తమ శైవసిద్ధాంతాలను నాట్యశాస్త్రముయొక్క 36 అధ్యాయాలతో జోడించి శైవము యొక్క 36 తత్త్వాలను సంకేతించుచున్నట్లు తెలియుచున్నది. ఈ 36 తత్త్వాలకంటే పరంగా ఉన్న అనుత్తరము అను 37వ తత్త్వమును సంకేతించుటకు 37వ అధ్యాయాన్ని రచించినట్లు భావించవచ్చును. 37వ అధ్యాయముయొక్క అభినవభారతీ వ్యాఖ్యానములోని మంగళాచరణము దీనిని తెలియజేయుచున్నది.

आकाङ्क्षाणां प्रशमनविधेः पूर्वभावावधीनां
धाराप्राप्तस्तुतिगुरुगिरां गुह्यतत्त्वप्रतिष्ठा ।
ऊर्ध्वादन्यः परभुवि न वा यत्समानं चकास्ति
प्रौढानन्तं तदहमधुनानुत्तरं धाम वन्दे ।।

1. నాట్యశాస్త్రముయొక్క ప్రథమాధ్యాయంలో నాటకము లేక నాట్యవేదముయొక్క ఉత్పత్తిని వర్ణించారు. ఆ తరువాత రంగభూమి, రంగమంచములయొక్క భేదాలు, రంగమంచముయొక్క విభిన్న అంగాలు - రంగశీర్షము, రంగమధ్యము, రంగపృష్ఠము, మత్తవారణి మరియు ప్రేక్షకులు కూర్చొనుస్థలములను విశదంగా వర్ణించెను.
2. 4,5 - అధ్యాయాలలో పూర్వరంగ విధానమును వర్ణించెను. ఆ తరువాత, భరతుడు 4 రకాల అభినయాలను క్రమంగా వర్ణించెను. అభినయము నాట్యశాస్త్రంలో 4 రకాలు. అవి - 1. సాత్త్విక, 2. ఆంగిక 3. వాచిక, 4. ఆహార్య అభినయములు.
3. 6-7 అధ్యాయాలలో సాత్త్వికాభినయచర్చ కలదు. దీనిలోనే అంతర్గతంగా భావాభివ్యక్తి గలదు. రస-భావ-విభావ-అనుభావ-సంచారీభావముల విచారమును ఇక్కడే భరతముని గావించెను.
4. ఆపై 6 అధ్యాయలలో (8 నుంచి 13) ఆంగిక అభినయాన్ని వివేచించెను.
5. 14వ అధ్యాయమునుండి 20వ అధ్యాయము వరకు వాచిక అభినయమును, ఆ తరువాత ఆహార్యాభి-నయమును వివేచించెను. భరతుని ఈ విభజన ఆధారంగానే నాట్యశాస్త్రము ముందుకు వెళ్ళింది.

భరతుని నాట్యశాస్త్రవిషయంలో మరియొక విషయమేమిటంటే, కొంతమంది పండితుల అభిప్రాయానుసారము నాట్యశాస్త్ర రచయిత భరతుడు కాక భరతుని ఒకానొక శిష్యుడు వ్రాసెనని తలచుచున్నారు. ఈ అభిప్రాయము అభినవగుప్తుల సమయంలో కూడా ప్రచారంలో ఉన్నది. అభినవగుప్తుడు ఈ అభిప్రాయాన్ని విభేదించి ముక్తకంఠముతో ఖండించెను మరియు నాట్యశాస్త్రగ్రంథరచన భరతమునిదే అని ధృవీకరించెను. తన ఖండనమును ఉపసంహరించుచూ అభినవగుప్తపాదాచార్యులు 'భారతీ' అను వ్యాఖ్యలో ఇట్లు వ్రాసెను -

एतेन सदाशिव-ब्रह्म-भरतमतत्रयविवेचनेन ब्रह्ममतसारताप्रतिपादनाय मतत्रयी- सारासारविवेचनं तद्ग्रन्थखण्डप्रक्षेपेण विहितमिदं शास्त्रम्, न तु मुनिरचितमिति यदाहुर्नास्तिक- धुर्योपाध्यायास्तत्-प्रत्युक्तम्।

భరతుని నాట్యశాస్త్రము లేక నాట్యసూత్రములపై ఏ టీకలు, ఏ వ్యాఖ్యలు వ్రాయబడివున్నవో అవి నాట్యశాస్త్రపు వికాసములో సహాయపడినవి. వీటిలో చాలా దొరుకుటలేదు.

1. భరతటీకా, 2. హర్షుడు వ్రాసిన వార్తికములు, 3. శాక్యాచార్యులైన రాహులకుడు వ్రాసిన కారికలు, 4. మాతృగుప్తుడు వ్రాసిన టీకా, 5. కీర్తిధరుడు వ్రాసిన టీకా ఇవన్నీ దొరుకుటలేదు. వీరి ఉద్ధరణలు లేక అభిప్రాయాలు కొన్ని అభినవగుప్తుడు వ్రాసిన అభినవభారతీ వ్యాఖ్యలో లభించుచున్నవి.

భరతుని ప్రసిద్ధ రససూత్రము - **విభావానుభావవ్యభిచారిసంయోగాత్ రసనిష్పత్తిః ।** అను దానిని వ్యాఖ్యానించుటలో - 1. లోల్లటుడు, 2. శంకుకుడు, 3. భట్టనాయకుడు, 4. అభినవగుప్తుడు ప్రసిద్ధులు. అభినవగుప్తుడైతే - అభినవభారతీ వ్యాఖ్యానము వ్రాసెను. అయితే లోల్లటుడు, శంకుకుడు, భట్టనాయకుడు కూడా భరతుని నాట్యశాస్త్రముపై ఏవైనా వ్యాఖ్యానాలు రచించినారా?

-0-

2. లోల్లటుడు :-

అభినవగుప్తుడు తన అభినవభారతిలో భట్టలోల్లటుని మతమును పేర్కొనెను. కనుక లోల్లటుడు భరతుని నాట్యశాస్త్రముపై ఏదో ఒక వ్యాఖ్యానము రచించివుండవచ్చును. అది లభించుటలేదు. లోల్లటుడే మొట్టమొదట భరతుని రససిద్ధాంతముపై వ్యాఖ్యానము చేసెను.

భరతుని రససిద్ధాంతమైన **విభావానుభావవ్యభిచారిసంయోగాత్ రసనిష్పత్తిః॥** అనుదానికి వ్యాఖ్యానము చేయునప్పుడు 1. సంయోగాత్ అను పదమునకు కార్య-కారణ-భావరూప సంబంధము వలన అని, 2. నిష్పత్తి అను పదమునకు ఉత్పత్తి అను అర్థములను స్వీకరించెను. వారు, రసస్థితిని (రస ఉనికిని) రామాది అనుకార్య పాత్రలలో అంగీకరించెను. అంతేగాని నటులలో, సహృదయులలో అంగీకరించలేదు. ఈ లోల్లటుడు మీమాంసకుడు మరియు అభిధావాది. ఇతడు అభిధాశక్తినే సమస్తకావ్యార్థముల సాధనగా తలచెను. వీరి మతానుసారము, శబ్దముయొక్క ప్రతి అర్థజ్ఞానము అభిధావ్యాపారముచేతనే తెలియజేయబడుతుంది. ఎట్లైతే బాణము ఒంటరిగానే కవచాన్ని భేదించి శరీరములో దిగబడి ప్రాణాలను అపహరించుచున్నదో, అట్లే ఒకే అభిధా వ్యాపారము చేతనే శబ్దముయొక్క ప్రతియొక్క అర్థము తెలియబడుచున్నది. మమ్మటుడు ఇతని మతాన్ని ఈవిధంగా వ్యక్తపరచెను-

सोऽयमिषोरिव दीर्घदीर्घतरोऽभिधाव्यापारः ।

లోల్లటుని మతప్రభావము కొంతదూరము దశరూపకకారుడైన ధనంజయునిపై మరియు అవలోకకారుడైన ధనికునిపైన కూడా కనిపించుచున్నది. లోల్లటుని సమయము తెలియుటలేదు. కానీ లోల్లటుని కాలము వ్యంజనావాద-ధ్వనివాదములు ఉదయించిన తరువాత అని నిశ్చయంగా చెప్పవచ్చును. ఒకవేళ ధ్వనికారుడు, ఆనందవర్ధనుని కంటే భిన్నుడైనట్లైతే అప్పుడు లోల్లటుడు ధ్వనికార-ఆనందవర్ధనుల మధ్యసమయంలో జన్మించివుండవచ్చును. లేనిచో, లోల్లటుడు ఆనందవర్ధనుని సమకాలీనుడై ఉండవచ్చును. ఈ విధంగా లోల్లటుని సమయం క్రీ.శ. 9వ శతాబ్దముగా భావించవచ్చును. ఎట్లనగా లోల్లటనామముతోనే అతడు కాశ్మీరపండితునిగా స్పష్టమగుచున్నది కదా!

3. శంకుకుడు :-

అభినవగుప్తుడు తన అభినవభారతిలో శంకుకుని మతాన్ని కూడా పేర్కొనెను. శంకుకుడు కూడా భరతుని నాట్యశాస్త్రముపై ఏదో ఒక వ్యాఖ్యానము వ్రాసివుండవచ్చును. శంకుకుడు వ్రాసిన భరతుని రససూత్ర వ్యాఖానమునకు అనుమితివాదము అను పేరుతో ప్రసిద్ధమైనది. ఇతను నైయాయికుడు మరియు ఇతడు విభావాదిసాధనముల రస-రూప సాధ్యముల మధ్యలో అనుమాప్యభావాన్ని, అనుమాపకభావాన్ని కల్పించెను. ఈవిధంగా ఇతడు రసమును అనుమేయంగా లేక అనుమితిగమ్యంగా తలచెను. ఇంతేగాక మరియొక కల్పనను కూడా ఇతను చేసెను. అది ఏమిటనగా, చిత్రతురగాదిన్యాయము. ఈ కల్పనబట్టి, నటుడు నిజమైన రాముడు మొదలైనవారు కాదు. అతడు చిత్రములో లిఖించిన గుర్రమువలె రాముడైయున్నాడు. ఈ కల్పనను దశరూపకకారుడు కూడా స్వీకరించెను.

శంకుకుడు సహృదయులలో లేదా సామాజికులలో రసస్థితిని అంగీకరించెను. ఏవిధముగా అయితే గుర్రపు చిత్రమును చూచి ఎటువంటి అనుభవము కలుగుచున్నదో, అటువంటి అనుభవం సహృదయులలో లేదా సామాజికులలో కలుగును అని చెప్పెను. శంకుకుడే అందరికంటే ముందుగా లోల్లటుని వాదాన్ని మరియు సహృదయులలో రసానుభావాన్ని అంగీకరించని సిద్ధాంతమును ఖండించెను. శంకుకుడు కూడా కాశ్మీర దేశీయుడే. ఇతడు లోల్లటుని సమకాలీనుడై ఉండవచ్చును. రాజతరంగిణి గ్రంథసారము శంకుకుడు భువనాభ్యుదయం అనే కావ్యం రచించెను, మరియు ఇతడు కాశ్మీర రాజైన అజితాపీడుని పరిపాలనా కాలంలో ఉండెను.

अथ मम्मोत्पलकयोरुदभूद्दारुणो रणः ।
रुद्रप्रवाहा यत्रासीद् वितस्ता सुभटैर्हतैः ।।
कविर्बुधमनः सिन्धुशशाङ्कः शङ्कुकाभिधः ।
यमुद्दिश्याकरोत्काव्यं भुवनाभ्युदयाभिधम् ।। राज.तं. ४, ७०३-४

ఈ శంకుకుని శార్ఙధరపద్ధతి మరియు సూక్తిముక్తావళి గ్రంథాలలో ఈ శ్రీశంకుకుడు మయూర పుత్రునిగా పేర్కొనబడినాడు, మరియు క్రింది పద్యము అతని పేరుతో ఉద్ధృతమైనది.

दुर्वाराः स्मरमार्गणाः प्रियतमो दूरे मनोऽप्युत्सुकं
गाढं प्रेम नवं वयोऽतिकठिनाः प्राणाः कुलं निर्मलम् ।
स्त्रीत्वं धैर्यविरोधि मन्मथसुहृत् कालः कृतान्तोऽक्षमो
नो सख्य ।तुराः कथं नु विरहस्सोढव्य इत्थं शठः ।।

ఆ మయూరుడు సూర్యశతకమును రచించిన రచయితేనా? అట్లైనచో శంకుకుడు 7వ శతాబ్దానికి దరిదాపున ఉండవచ్చును. కానీ నాట్యశాస్త్రవ్యాఖ్యాకారుడైన శంకుకుని ఆ కాలానికి చెందినవానిగా చెప్పటంలో భిన్నాభిప్రాయము కలదు. స్పష్టంగా తెలియునదేమనగా ఇద్దరు శంకుకులు కలరు, ఒక్కరు కాదు. భరతుని నాట్యశాస్త్రవ్యాఖ్యాకారుడు అనుమితివాదాన్ని ప్రతిష్ఠించిన మరియు భువనాభ్యుదయ కావ్యాన్ని రచించిన రచయిత అయిన శంకుకుడు ఒక్కడే. అతనిని మనము 9వ శతాబ్దపువానిగా తలచుచున్నాము.

-0-

4. భట్టనాయకుడు :-

భరతుని రససూత్రాన్ని వ్యాఖ్యానించిన 3వ వ్యాఖ్యాకారుడు భట్టనాయకుడు. ఇతని మతాన్ని విశదంగా అభినవగుప్తాచార్యులు ఉల్లేఖించిరి. అభినవగుప్తుడు, జయరథుడు, మహిమభట్టు, మరియు రుయ్యకులు భట్టనాయకుని మతాన్ని పేర్కొన్నారు. వెంటనే వీరు భట్టనాయకుని రచన అయిన హృదయదర్పణాన్ని కూడా నిర్దేశించారు. భట్టనాయకునియొక్క హృదయదర్పణము అనునది స్వతంత్రగ్రంథమా? లేక భరతుని నాట్యశాస్త్రము యొక్క వ్యాఖ్యానమా? ఈ విషయముపై 2 అభిప్రాయాలు కలవు.

డా. ఎస్.కె. డే అభిప్రయానుసారము హృదయదర్పణము ఒక టీక కాకుండగా అది అలంకార శాస్త్రమునకు ఒక స్వతంత్రగ్రంథమై ఉన్నది. ఈ హృదయదర్పణము దొరుకుటలేదు. కానీ వినిపించుచున్నది. దీనియొక్క ఒకానొక ప్రతి దక్షిణదేశంలో ఉండెను. మరియు దీనివలన తెలియునది ఏమనగా, ఇది నాట్యశాస్త్రముయొక్క టీకా. కానీ, ఇప్పుడు ఆ ప్రతి కూడా లభించుటలేదు. భట్టనాయకుడు కూడా లోల్లట, శంకుక, మహిమభట్ట, కుంతకులవలెనే అభిధావాదియే. వీరు వ్యంజనావృత్తి లేక ధ్వనివంటి కల్పనలను అంగీకరించరు. భట్టనాయకుడు ఆనందవర్ధనుని సమకాలీనుడే. అందువలన భట్టనాయకుడు కూడా ఆనందవర్ధనుని ఆశ్రయదాత అయిన కాశ్మీరరాజు అవంతివర్మయొక్క (క్రీ.శ.855 - 884) రాజ్యకవి. భట్టనాయకుడు రససంబంధంలో భుక్తివాద సిద్ధాంతాన్ని పోషించెను.

ఇతడు కావ్యములో భావకత్వము మరియు భోజకత్వము అను 2 వ్యాపారాలను పోషించెను. దీనిపై భట్టనాయకుడు భరతుని రససూత్రంలోని 1. సంయోగాత్ పదమునకు భావ్య-భావక సంబంధము వలన అని, 2. నిష్పత్తి పదమునకు భుక్తి (ఆస్వాదము) అని అర్థమును గ్రహించెను. భట్టనాయకుడు రసస్థితి సహృదయునిలో సంపూర్ణంగా సిద్ధించుచున్నదని చెప్పెను. ఇతడే సాధారణీకరణసిద్ధాంతమునకు మొట్టమొదటి ప్రవర్తకుడు. ఈతని మతాన్ని విస్తారంగా అభినవగుప్తుడు తన వ్యాఖ్యలో పేర్కొనెను. భట్టనాయకుడు సాంఖ్యమతానుయాయి. ఇతడు తన రససంబంధసిద్ధాంతంలో సాంఖ్యదర్శనమునే ఆశ్రయించెను. ధనంజయుడు లేక ధనికమతాల అనుసారము భట్టనాయకుని ప్రభావమును మనము చక్కగా చూడవచ్చును.

-0-

5. అభినవగుప్త పాదాచార్యులు :-

అభినవగుప్తపాదాచార్యులు ఒకవైపు ధ్వనిసంప్రదాయ స్థాపకులైతే, మరోవైపు భరతుని నాట్యశాస్త్రము యొక్క ప్రసిద్ధ ఆచార్యులు. ఇది కాకుండా అభినవగుప్తునకు 3వ వ్యక్తిత్వము కూడా కలదు. అది ఏమిటనగా వారు శైవదర్శనంలో ప్రసిద్ధ ఆచార్యులు. అభినవగుప్తుడు ధ్వనివాదము లేక నాట్యశాస్త్రాలపై ఏదో ఒక స్వతంత్ర గ్రంథాన్ని వ్రాయక వ్యాఖ్యానాలు వ్రాసినారు. ఆనందవర్ధనుని ధ్వన్యాలోకముపై వారు లోచనము అను పేరుతో వ్యాఖ్యానమును మరియు భరతుని నాట్యశాస్త్రముపై అభినవభారతి అను అమూల్య వ్యాఖ్యాన గ్రంథములను వ్రాసిరి. ఇవి 2 వ్యాఖ్యానగ్రంథాలే అయినప్పటికినీ వీటియొక్క గొప్పతనమువలన మూలగ్రంథాలకు ఏమీ తక్కువకావు. పండిత సమాజంలో ఈ 2 గ్రంథాలూ (టీకలూ) అలంకార మరియు రసశాస్త్రములకు మూర్ధన్య గ్రంథములు.

ఇవియేగాక అభినవగుప్తపాదాచార్యులు తంత్రశాస్త్రములో, శైవాగమములో అనేక గ్రంథాలను వ్రాసిరి. వీరియొక్క తంత్రాలోకము, ఈశ్వరప్రత్యభిజ్ఞాకారికపై వ్రాసిన విమర్శినీ అను టీకా మిక్కిలి ప్రసిద్ధము. అభివగుప్తపాదాచార్యులు క్రీ.శ. 1015 లో చివరి రచన చేసిరి. ఇంతేగాక అభినవగుప్తుడు అలంకారశాస్త్రంలో మరియొక (3వ) గ్రంథరచన చేసినట్టు కూడా తెలియుచున్నది. అభినవగుప్తుని మొత్తం గ్రంథాలు సుమారు 40 నుంచి 41 ఉండవచ్చును.

ఈ 3వ సాహిత్యశాస్త్రరచన ఏమిటనగా కావ్యకౌతుకవివరణము అనునది. అది ఇప్పుడు లభించుటలేదు. అభినవగుప్తుని యొక్క గురువు, తండ్రి, కులము మరియు సమయముల గురించి స్వయంగా అభినవగుప్తుడే తన రచనలలో తెలియజేసెను. అభినవగుప్తుడి తండ్రి నరసింహగుప్తుడు లేక చుఖులకుడు.

१. तस्यात्मज ाुखुलकेति प्रसिद्ध ान्द्रावदातधिषणो नरसिंहगुप्तः ।
यं सर्वशास्त्ररसमज्ञनशुभ्रचित्तं माहेश्वरी परमलङ्कुरुते स्म भक्तिः ।

వారి గురువు భట్టేందురాజు మరియు భట్టతౌతుడు. ఈ విషయాన్ని వారు ధ్వన్యాలోకంలో -

भट्टेन्दुराजचरणाब्जकृताधिवासहृद्यश्रुतोऽभिनवगुप्तपदाभिदोऽहम् ।। అని తెలియజేసినారు.

వీరి తండ్రి శైవాగమంలో ప్రకాండ పండితుడు మరియు శివభక్తుడు కూడా. ఇతని గురువైన భట్టేందురాజు కవి కూడా. ఎందువలననగా, అభినవగుప్తుడు తన అభినవభారతిలో వారి పద్యాలనుద్ధరించిరి. భట్టతౌతుడు ప్రసిద్ధమీమాంసకుడని తెలియుచున్నది.

అందువలన అభినవగుప్తుడు వారినుండి మీమాంసాశాస్త్రాన్ని చదివిరి. సాహిత్యశాస్త్రము యొక్క అధ్యయనమును అభినవగుప్తుడు భట్టేందురాజునుండే జేసిరి. అభినవగుప్తపాదాచార్యులు ఒకవైపు శైవదార్శనికులు, రెండవవైపు సాహిత్యశాస్త్రంలో వ్యంజనావాది మరియు ధ్వనివాది. అందువలన వారి రససిద్ధాంతము శైవదర్శనముపై మరియు వ్యంజనావాదముపై ఆధారపడి స్థాపించబడినది.

వీరు రసమును వ్యంగ్యంగా తలచుచున్నారు, మరియు భరతసూత్రము యొక్క 1. సంయోగాత్ పదమునకు వ్యంగ్య-వ్యంజక-భావరూపాత్ అని, 2. నిష్పత్తి పదమునకు అభివ్యక్తి అను అర్థములు చెప్పుచున్నారు. వీరు రసయునికిని సహృదయునిలో అంగీకరించిరి. రసదశను శైవులయొక్క విమర్శదశతో పోల్చినట్లుగా తెలియుచున్నది.

ధనంజయ లేక ధనికులకు అభినవగుప్తుని సిద్ధాంతముల గురించి తెలుసో లేక తెలియదో నిశ్చయంగా చెప్పలేము. ఎందువలననగా, వీరిద్దరూ అభినవగుప్తుని సమకాలికులే. కానీ వీరికి ఆనందవర్ధనుని అభివ్యక్తివాద మతము లేక రససంబంధమతము పూర్తిగా తెలుసును. దానిని అభినవగుప్తునికంటే ముందే రసమునకు వ్యంగ్యత్వస్థాపనను చేసినారు. అప్పుడే వీరు దశరూపకమును కారికలలో మరియు అవలోకవృత్తిలో వ్యంజనావంటి చివరి వృత్తికల్పనను మరియు రసముయొక్క వ్యంగ్యత్వమును ధైర్యముగా విరోధించిరి.

రసమునకు చర్వణ మరియు నిష్పత్తిమతమునకు భిన్నమైన అభినవగుప్తుడు కొత్త మతాన్ని స్థాపించెను. అతడు శాంతరసాన్ని స్థాపించెను. భరతుని నాట్యశాస్త్రములో ఎనిమిదే రసాలు కలవు. కానీ భరతుని ఆధారంగానే అభినవగుప్తుడు తన అభినవభారతిలో శాంతరసమువంటి 9వ రసమును స్థాపించెను. అది అభినవగుప్తుని శైవదర్శన సిద్ధాంతమునకు మిక్కిలి అభీష్టము.

ధనంజయుడు లేక ధనికుడు శాంతమువంటి నవమ రసమునకు నాట్యములో స్థానమివ్వలేదు. అభినవగుప్తుని సమయము 10వ శతాబ్దముయొక్క చివరి భాగము మరియు 11వ శతాబ్దముయొక్క పూర్వభాగము. అభినవగుప్తునియొక్క ఈశ్వరప్రత్యభిజ్ఞావిమర్శినీ అను గ్రంథముయొక్క రచన క్రీ.శ.1015లో జరిగినది. స్వయంగా అభినవగుప్తుడే దీనిని ఇలా నిర్దేశించుచున్నాడు -

इति नवतितमेऽशे वत्सरान्ते युगांशे,
तिथिशशिजलधिस्थे मार्गशीर्षावसाने ।
जगति विहितबोधामीश्वरप्रत्यभिज्ञां
व्यवृणुत परिपूर्णां प्रेरितश्शम्भुपादैः ।।

ఈ పద్యానుసారము ఈ రచన కలిసంవత్సరం 4090 లోనూ క్రీ.శ. 1015 సంవత్సరములోను అయినది.

అభినవగుప్తుని రససిద్ధాంతము మమ్మటాచార్యుని నుండి జగన్నాథపండితరాజు వరకు గౌరవింపబడినది. సంస్కృతముయొక్క అలంకారనాట్యశాస్త్రంలో అభినవగుప్తపాదాచార్యుల గణన మొదటి శ్రేణి ఆచార్యులలో ఉంటుంది.

-0-

6. ధనంజయుడు :-

1. ప్రస్తుతగ్రంథమైన దశరూపకముయొక్క రచయిత ధనంజయుడు. ఇతడు విష్ణుపుత్రుడు. ఇతడు మాలవదేశాన్ని పాలించిన, పరమారవంశానికి చెందిన ముంజరాజు (ద్వితీయవాక్పతిరాజు) యొక్క రాజకవి.
2. ఈతని సమయము క్రీ.శ. 974 - 995 అని తెలియుచున్నది.
3. ధనంజయుడు తన తండ్రి లేక ఆశ్రయదాతలను తన గ్రంథాంతములో నిర్దేశించెను -

 विष्णोः सुतेनापि धनञ्जयेन विद्वन्मनोरागनिबन्धहेतुः ।
 आविष्कृतं मुञ्जमहीशगोष्ठीवैदग्ध्यभाजा दशरूपकमेतत् ।।

4. ధనంజయుని దశరూపకపు కారికలు భరతుని నాట్యశాస్త్ర సిద్ధాంతాలకే సంక్షిప్తరూపములు. ఈ కారణం చేతనే ఒకటి లేక రెండు స్థానాలలో చేసిన మార్పులకు మినహాయించి ఈ 2 గ్రంథాలలో పెద్దగా తేడాలేదు. ఆ రెండు స్థలాలేమిటనగా 1. నాయికాభేదవిషయము. 2. శృంగారవిషయము. ఇవి తప్ప ధనంజయుడు భరతుని నాట్యశాస్త్రాన్నే ఆశ్రయించెను.
5. అట్లే ధనంజయుడు - ఆంగిక, వాచిక, ఆహార్య, అభినయముల విస్తృతవర్ణన చేయలేదు. వాటి వర్ణన నాట్యశాస్త్రంలో విశదంగా ఉన్నది.
6. ధనంజయుని ప్రధాన లక్ష్యము కూడా - వస్తు, నేతా, రసములను విశ్లేషించుట మరియు రూపకములయొక్క ప్రధాన దశభేదములను వర్ణించుటవరకే పరిమితమైనది. ధనంజయునికి కూడా ఇదియే అభీష్టము. ఎందువలననగా, అతని లక్ష్యము కేవలము - **नाट्यानां किन्तु किञ्चित् प्रगुणरचनया लक्षणं संक्षिपामि ।** అనియే ఉన్నది. ఇతని నాటక, రససంబంధమైన ఇతర మతాల విశద వివేచన ముందు పేజీలలో ఇవ్వబోవుచున్నాము.

7. ధనంజయుని దశరూపకమునకు మరియు ఈతని (సోదరుని) అనుజునిద్వారా దశరూపక కారికలపై వ్రాయబడిన అవలోకవృత్తికి మిక్కిలి మహత్తు కలదు.

8. ధనంజయ-ధనికుల వస్తువిభాగము, 5 అర్థప్రకృతులు, 5 అవస్థలు, 5 సంధులు మరియు సంధ్యంగముల విభాజనము, వాటి సహకారుల వర్ణన, రస-రససాధనముల విశ్లేషణముల ప్రభావము అనంతర అలంకారగ్రంథాలపై లేక నాట్యశాస్త్రగ్రంథాలపై స్పష్టంగా కనిపించుచున్నది.

1. విద్యానాథునియొక్క ప్రతాపరుద్రీయములోని నాయక-నాయికాభేద వివరణ దీనికి స్పష్టమైన ఉదాహరణ.

2. విశ్వనాథుని సాహిత్యదర్పణములోని తృతీయపరిచ్ఛేదములోగల నాయక-నాయికాభేదవివరణ మరియు ఆరవ పరిచ్ఛేదములోని దృశ్యకావ్యవివేచనలు దశరూపకమునుండే ప్రభావితమైనాయి.

3. ఇంతేగాక భానుదత్తుని - రసమంజరీ, రసతరంగిణీ, భావమిశ్రుని - రససరసి మొదలయినవి రసము లేక నాయికాభేదాల గ్రంథములుకూడా ఈ దశరూపకగ్రంథమునుండే ప్రభావితములైనాయి.

4. 13వ శతాబ్దములో గుణచంద్ర-రామచంద్రులచే వ్రాయబడిన నాట్యశాస్త్రగ్రంథమైన నాట్యదర్పణము కూడా దశరూపకగ్రంథమును ఆధారంగా చేసుకొని నిర్మించబడినదే.

5. దశరూపకముపై ధనికుడు, బహురూపభట్టుడు, నృసింహభట్టుడు, క్షోణీధరమిశ్రుడు మరియు కూరవిరాముడు వ్యాఖ్యానాలు రచించిరి. వీటిలో ధనికునిచే రచింపబడిన **అవలోకము** అనెడి వృత్తి మిక్కిలి ప్రసిద్ధమైనది.

-0-

7. ధనికుడు :-

1. ఇతడు దశరూపకకారికలపై అవలోకమనెడి వృత్తిని వ్రాసెను. ఈతడు దశరూపకకారికల కర్త అయిన ధనంజయుని అనుజుడు. ఈతడు విష్ణుపుత్రుడు అని అవలోకవృత్తియందలి దశరూపక ప్రతిప్రకాశము యొక్క చివరగల పుష్పికవలన తెలియుచున్నది -

इति श्रीविष्णुसूनोर्धनिकस्य कृतौ दशरूपावलोके रसविचारे नाम चतुर्थः प्रकाशः समाप्तः।। అని.

2. కొంతమంది పండితుల అనుసారము దశరూపకముయొక్క (కారికా మరియు వృత్తి) భాగములను ఒక్కరే రచించినారని అభిప్రాయపడుచున్నారు. అనేక అలంకార గ్రంథాలలో దశరూపక రచయితగా ధనికునిగానే పేర్కొనుచున్నారు. దీనికి కారణం కారికాకారులు మరియు వృత్తికారులు, అభిన్నులు అనే భ్రాంతి ప్రచారంలో ఉండటమే. అవలోకంలో ఇటువంటి స్థలములు చాలా కలవు. వాటన్నింటివలన కారికాకారులు మరియు వృత్తికారులు ఇద్దరూ వేర్వేరు వ్యక్తులు అని స్పష్టంగా తెలియుచున్నది. ధనికుని మతాలవిశేషవివేచనము మనము ముందు వివేచించెదము.

3. అట్లే ధనికుడు పూర్తిగా అభిధావాది మరియు వ్యంజనా విరోధి. ఈతడు రససంబంధంలో భట్టనాయకుని మతాన్ని అంగీకరించుచున్నాడు. ఆతని మతంలో లోల్లట-శ్రీశంకుకమతాలను కొద్దిగా కలుపుచున్నాడు. ఈతడు శాంతరసమునకు నాటకములో స్థానాన్ని ఇచ్చుటలేదు. ఈతని సిద్ధాంతాలను ముందు పరిశీలించెదము.

4. ధనికుడు అవలోకమే కాక సాహిత్యశాస్త్రంలో కావ్యనిర్ణయము అను మరియొక గ్రంథాన్ని కూడా రచించెను. ధనికుడు తన అవలోక వృత్తియొక్క 4వ ప్రకాశలో స్వయంగా ఈ గ్రంథాన్ని ప్రస్తావించుచూ 7 కారికలను ఉద్ధరించెను. యథావోచామ కావ్యనిర్ణయే- కనుక ఈ గ్రంథము కారికలలో ఉన్నదని తెలియుచున్నది. ధనికుడు స్వయంగా కవి కూడా. వారు అక్కడక్కడా ఉదాహరణలుగా తమ పద్యాలను కూడా ఉద్ధరించిరి.

-0-

8. విశ్వనాథుడు :-

సాహిత్యదర్పణాకారుడైన విశ్వనాథమహాపాత్రుడు అలంకారశాస్త్రకారులలో ప్రముఖాచార్యులుగా తెలియుచున్నది. సాహిత్యదర్పణంలో వీరు నాట్యశాస్త్రసంబంధ మతాలను కూడా ప్రస్తావించిరి. వీరి గ్రంథము యొక్క 6వ పరిచ్ఛేదము దృశ్యకావ్యాలను వివేచించుచున్నది. ఇతను వ్యంజనావాది మరియు రసవిషయంలో ఈతని సిద్ధాంతము అభినవగుప్తమతపు నీడయే. వీరు 10వ రసంగా వాత్సల్యరసాన్ని స్థాపించిరి.

విశ్వనాథుని సమయము 14వ శతాబ్దము అని తెలియుచున్నది. ఎందువలననగా, సాహిత్యదర్పణంలో ఉదాహరించబడిన పద్యాలలో అల్లావుద్దీన్ ఖిల్జీయొక్క వర్ణన లభించుచున్నది.

सन्धौ सर्वस्वहरणं विग्रहे प्राणनिग्रहः ।
अलावुद्दीननृपतौ न सन्धिर्न च विग्रहः ।। అని.

ఈ విశ్వనాథుడు మహాకవియైన చంద్రశేఖరుని పుత్రుడు. ఈ చంద్రశేఖరుడు, కలింగరాజుయొక్క సాంధివిగ్రహికుడు. విశ్వనాథుడు సాహిత్యదర్పణమే కాక, అనేక కావ్యనాటకాదులను రచించినట్లు సాహిత్యదర్పణంలో పేర్కొనుటవలన తెలియుచున్నది.

-0-

9. రామచంద్ర-గుణచంద్రులు రచించిన నాట్యదర్పణము :-

1. నాట్యదర్పణముయొక్క రచయితలయిన వీరిద్దరూ హేమచంద్రాచార్యుని శిష్యులు.
2. వీరి సమయము 12వ శతాబ్దంగా తెలియుచున్నది.
3. నాట్యదర్పణమునకు నాట్యశాస్త్రగ్రంథాలలో ఒకదృష్టితో గొప్పమహత్తు కలదు. అవి ఏమిటనగా, నాట్యదర్పణంలో అనేక ప్రాచీనములైన మరియు అనుపలభ్య కావ్యములు, నాటకముల ఉద్ధరణలు లభించుచున్నవి. విశాఖదేవుడు లేక విశాఖదత్తుడు రచించిన దేవీచంద్రగుప్తమువంటి అనేక మహత్వపూర్ణ, అనుపలబ్ధ నాటకములు ఉన్నట్లు ఈ గ్రంథమువలననే తెలియుచున్నది.
4. రామచంద్రుడు సుమారుగా 100 గ్రంథములను రచించెను. వాటిలో చాలా నాటకాలు, కావ్యగ్రంథాలు కలవు. రామచంద్రుని 3 లేక 4 గ్రంథాలు ప్రకాశింపబడినవి. నాట్యదర్పణముయొక్క ప్రకాశనమును గాయిక్వాడ్ ఓరియెంటల్ సీరీస్ వారు చేసిరి.
5. 13-14 శతాబ్దాల తరువాత వేలకొలదిగా సంస్కృతనాటకములు వ్రాయబడినవి అని కానీ, వాటిలో ఏ గ్రంథము కూడా నాట్యశాస్త్రగ్రంథముపై వ్రాయలేదు. దీనికి కారణమేమి? నాటకము లేక దృశ్యకావ్యము

రంగమంచము యొక్క వస్తువు. నాటకము కేవలం చదువుటకు కుదరదు. యవనులు (గ్రీకులు) భారతదేశంలోకి ప్రవేశించిన తరువాత భారతీయకళకు విఘాతమేర్పడినది. విశేషంగా సంస్కృతదృశ్య కావ్యాలకు రంగమంచములకు మిక్కిలి నష్టము వాటిల్లినది. వెంటనే కవులప్రవృత్తి కూడా పాండిత్య ప్రదర్శన లేక జటిలతవైపు వెళ్ళక మెల్లమెల్లగా రంగమంచమునకు దూరమైనది.

6. దీని బీజాన్ని మురారియొక్క అనర్ఘరాఘవములో చూడవచ్చును. మరొకవైపు రంగమంచముపై దృష్టినిలిపే నాటకాలలోనుండి కూడా నాట్యశాస్త్రములో వర్ణించిన పంచసంధుల, అంగముల నిర్వహణసుడిలో అనేక స్వతంత్రగ్రంథరచనలలో ఇవి బాధకాలుగా మారాయి. భట్టనారాయణుని వేణీసంహారము, హర్షుని రత్నావళిలలో ఈ సంధ్యంగములు పూర్తిగా నిర్వహింపబడటం చూడవచ్చును. మరొక విషయమేమిటనగా, ఈ నిర్వహణ హర్షుని రత్నావళీ నాటిక సౌందర్యాన్ని క్షీణింపజేయలేదు.

7. ఆపై సంప్రదాయవాదులైన భారతీయ పండితులు, కవులు భరతుని లేక అభినవగుప్తుని నాట్యశాస్త్ర సంబంధమైన రససిద్ధాంతమును అంగీకరించిరి. ఇతర పండితులు వాటిని అధ్యయనము చేయుచూ, మననము చేయుచూ, వివేచించుచూ ఉన్నారు. ఇక నాట్యశాస్త్రములో లేక రసశాస్త్రములో కొత్తకల్పనలు, కొత్తభావనలు, కొత్తవిచారాలు చూపాలనే దృష్టే లేకుండా పోయింది. ఫలితంగా, కొత్తగ్రంథాల రచన జరుగలేదు.

8. అభినవభారతి తరువాత నాట్యశాస్త్రగ్రంథములు లేవు. ఉన్నప్పటికీ అవి భరతుని నాట్యశాస్త్రగ్రంథ సంక్షేపములే. లేక దశరూపకము యొక్క ప్రతిలిపియే. అటువంటి సంక్షిప్తగ్రంథమే. రససిద్ధాంతములో దశరూపకకారులు అభినవగుప్తునే అనుసరించిరి. ఇటువంటి గ్రంథాలు 1, 2 లేక 3 మాత్రమే కలవు.

-0-

3. ధనంజయుని కారికలు /ధనికుని అవలోకవృత్తి (దశరూపకము యొక్క సంక్షిప్త సమాచారము) :-

1. దశరూపకము కారికలలో వ్రాయబడిన గ్రంథము. ధనంజయుడు ఈ కారికలను రచించిన కర్త. ఈ దశరూపకగ్రంథము యొక్క అవలోకము అను పేరుగల వృత్తికి రచయిత ధనికుడు.

2. దశరూపకము 4 ప్రకాశాలలో విభజించబడినది.

   1. దీని మొదటి ప్రకాశలో రూపకముల వర్ణన, కథావస్తువు, (వస్తువు)యొక్క 64 సంధ్యంగముల వర్ణన, అర్థోపక్షేపముల వర్ణన కలదు.

   2. రెండవ ప్రకాశలో నాయక-నాయికాభేదాలు, వారి గుణాలు, చేష్టలు, వారి సహచర నాయక- నాయికల వర్ణన కలవు. ఇదే ప్రకాశలో నాటకీయ వృత్తులవర్ణన కూడా కనిపించుచున్నది.

   3. మూడవ ప్రకాశలో దశరూపకములలోని ప్రసిద్ధరూపకభేదమైన నాటకము యొక్క విశ్లేషణ విశదంగానూ, సలక్షణంగానూ కలదు. ఆ తరువాత 9 రూపకాల లక్షణాలను నిర్దేశించినారు.

   4. నాల్గవ ప్రకాశలో రసవివేచన కలదు. ఇందులో వరుసగా కారికలు - 68, 72, 76, 84 కలవు. ఈ లెక్కింపులో చివరి 2 పద్యములైన ప్రశస్తిపద్యములు విడిచిపెట్టబడినవి. కారికాభాగములో 7 పద్యాలను విడిచిపెట్టి మిగిలిన అన్ని పద్యాలు (కారికలు) అనుష్టుప్ ఛందస్సులో కలవు.

3. ధనికుడు వ్రాసిన వృత్తి గద్యములో కలదు. ఈ వృత్తిభాగములో లక్షణాలకు ఉదాహరణలుగా అనేక కావ్య-నాటకాలనుండి పద్యాలను స్వీకరించారు. ఒకవేళ అవలోకవృత్తి లేనిచో, దశరూపకకారికలు అపూర్ణములే అవుతాయి. అందువలననే దశరూపకముయొక్క అవలోకవృత్తికి గొప్ప ప్రాధాన్యము కలదు.

ఇక్కడ అవలోక సహితమైన దశరూపకముయొక్క స్వరూపాన్ని సంక్షిప్తంగా చూపెదము.

1. ప్రథమ ప్రకాశ :-

ఆరంభములో మంగళాచరణము తరువాత కారికాకారుడు - 'దశరూపకము భరతుని నాట్యశాస్త్రము యొక్క సంక్షిప్తరూపమే' అని దశరూపకగ్రంథరచనకు ఉద్దేశమును చూపినారు. ఆ తరువాత దశరూపకకారుడు రూపకములలో రసమే ప్రధానవస్తువు అనే అభిప్రాయాన్ని నిర్దేశించెను. రూపకముల ఫలమువలె ఈ దశరూపకానికి కూడా ఫలము రసమే అని సిద్ధించుచున్నది.

భారతీయశాస్త్రపరంపరలో - 1. ప్రవృత్తి, 2. ప్రయోజనము, 3. జ్ఞానవిషయత్వం 4. అనుబంధత్వం అని 4 అనుబంధాలను అంగీకరించుచున్నారు. వీటినే అనుబంధచతుష్టయము అనుచున్నారు. అవి ఏమిటనగా - 1. విషయము, 2. అధికారి, 3. సంబంధము, 4. ప్రయోజనము. దశరూపకకారుడు వీటిని ఆరంభములోనే వివేచించెను.

1. దశరూపకముయొక్క విషయము ఏమిటి?
2. ఈ విషయ అధ్యయమునకు అధికారి ఎవరు?
3. ఈ గ్రంథమునకు విషయముతోగల సంబంధమేమిటి?
4. ఈ గ్రంథరచనకుగల ప్రయోజనమేమి?

సమాధానములు :-

1. ప్రథమ ప్రకాశయొక్క 4వ కారికలో ధనంజయుడు ఈ గ్రంథముయొక్క విషయము నాట్యవేదము. ఆ నాట్యవేదముయొక్క రచనలో బ్రహ్మదేవుడు, శివ-పార్వతులు యోగదానము చేసిరి. ఆ నాట్యవేదముయొక్క ప్రయోగరచనను భరతముని చేసెను. ఇటువంటి దివ్యము, విశాలము అయిన సంక్షేపరూపమే ఈ దశరూపక గ్రంథముయొక్క విషయము.

2. నాట్యశాస్త్రమునకు సంక్షిప్తరూపమును ఇచ్చుట ధనంజయునకు అభీష్టమైన ప్రయోజనము.

उद्धृत्योद्धृत्य सारं यमखिलनिगमान्नाट्यवेदं विरिञ्चि-
श्चक्रे यस्य प्रयोगं मुनिरपि भरतस्ताण्डवं नीलकण्ठः ।
शर्वाणी लास्यमस्य प्रतिपदमपरं लक्ष्म कः कर्तुमीष्टे ?
नाट्यानां किन्तु किञ्चित् प्रगुणरचनया लक्षणं संक्षिपामि ।।

3. ఆ తరువాత కారికలో ధనంజయుడు 'పండితులందరూ భరతుని నాట్యశాస్త్రాన్నే చదువుతారు. కానీ, మందబుద్ధి కలవారు ఆ నాట్యశాస్త్రాన్ని అందుకోలేరు. కనుక అటువంటి వారికొరకే నాట్యవేదాన్ని సంక్షిప్తంగా రచించుచున్నాను' అని తన దశరూపకగ్రంథపఠనానికి అధికారిని తెలిజేయుచున్నాడు -

व्याकीर्णो मन्दबुद्धीनां जायते मतिबिभ्रमः।
तस्यार्थतत्पदैरेव संक्षिप्य क्रियतेञ्जसा।।

4. ఆపై కాస్త ముందుకు వెళ్ళి ధనంజయుడు నాట్యవేద-దశరూపకముల సంబంధాన్ని నిర్వహించుచూ వాటి ప్రయోజనంగా ఆనందాస్వాదాన్ని తెలియజేసెను.

అనుబంధ చతుష్టయములను తెలియజేసిన తరువాత కారికాకారుడు ప్రస్తుతవిషయము వైపు కొనసాగెను. ఆరంభములో నాట్యము, రూపము, రూపకముల పరిభాషలను ఇచ్చెను. మరియు రూపకముల 10 భేదాలను నామమాత్రంగా తెలియజేసెను. వాటి లక్షణాలను 3వ ప్రకాశలో ఇచ్చెను. ఆ తరువాత నృత్యము, నృత్తముల పరంపరాభేదములను తెలియజేసెను. ఎందువలననగా ఇవి రూపకములయొక్క అంతర్గతంగా ప్రయోగించబడుతూ వుంటాయి. మరియు రూపకములకు ఉపకారములు లేక శోభాదాయకములు. ఆ తరువాత రూపకములయొక్క 3 భేదకములైన - 1. వస్తు, 2. నేతా (నాయకుడు), 3. రసములను నిర్దేశించి వస్తువుయొక్క వివేచనను ఆరంభించెను.

వస్తువుయొక్క 1. ఆధికారికము, 2. ప్రాసంగికము అను రెండు భేదాలను చూపి పతాకయొక్క ప్రసంగములో పతాకాస్థానకము వర్ణించెను. మరలా వస్తువుయొక్క భేదములను మరియు దాని 5 అర్థప్రకృతులను, 5 అవస్థలను, 5 సంధులను, 64 సంధ్యంగములను సలక్షణంగా వర్ణించెను. తరువాత విష్కంభము, ప్రవేశకము, చూలికా, అంకాస్యము, అంకావతారము అను 5 అర్థోపక్షేపములను నిర్దేశించెను.

2. ద్వితీయప్రకాశ :-

1. రెండవ ప్రకాశలో రూపకముల 2వ భేదకమైన నేతృ (నాయక) వివేచన కలదు. నాయకుని గుణాలను పేర్కొన్న తరువాత నాయకుని చతుర్విధ భేదాలైన - 1. ధీరోదాత్తుడు, 2. ధీరశాంతుడు, 3. ధీరలలితుడు, 4. ధీరోద్ధతుల లక్షణములను ప్రస్తావించెను.
2. ఆ తరువాత పతాకానాయకుడు, పీఠమర్దుడు మరియు ఇతర నాయక సహచరుల వర్ణన చేసెను.
3. ఆ తరువాత నాయకుని సాత్విక గుణాలను సలక్షణంగా వర్ణించెను.
4. నాయకుని తరువాత నాయికా వివేచన లభించుచున్నది. నాయికాయొక్క 13 భేదాలను సలక్షణంగా వర్ణించుచూ అవస్థానురూపంగా స్వాధీనభర్తృక మొదలగు అష్టవిధ (8) భేదాలను కూడా సలక్షణంగా వర్ణించెను.
5. ఆపై నాయికయొక్క - 1. శారీరక, 2. అయత్నజ, 3. స్వభావజ అను 20 అలంకారముల వర్ణన కలదు.
6. ఆ తరువాత నాయక పరిచ్ఛేద వర్ణన చేసి అతడి వ్యాపారమనే నాలుగు (4) నాట్యవృత్తులయిన 1. కైశికీ, 2. సాత్వతీ, 3. ఆరభటీ, 4. భారతీలను నిర్దేశించెను. ప్రసంగవశాత్తు మొదటి 3 వృత్తులయొక్క అంగములను సలక్షణంగా వర్ణించెను.
7. ఆ తరువాత, ఏ పాత్ర ఎవరెవరిని ఏ విధంగా సంబోధించాలి అని ఉల్లేఖించెను.

3. తృతీయప్రకాశ :-

1. మూడవ ప్రకాశలో కావ్యముయొక్క స్థాపన (లేక ప్రస్తావన) ప్రకారములను వర్ణించెను.
2. ఇక్కడే భారతీ వృత్తియొక్క మరియు దాని అంగములయొక్క వర్ణన కలదు.
3. ఆపైన 1. కథోద్ఘాతము, 2. ప్రవృత్తకము, 3. అవలగితములను ప్రస్తావన యొక్క 3 భేదాలను నిర్దేశించెను.
4. ఆ తరువాత 13 వీథ్యంగములను వర్ణించెను.
5. ఈ ప్రకాశములోనే రూపకముల ప్రకరణాది అన్యభేదాల లక్షణములను చూపెను.

4. చతుర్థప్రకాశ :-

1. దశరూపకముయొక్క నాల్గవ ప్రకాశమునకు గొప్ప మహత్త్వము కలదు. ఈ ప్రకాశలో రసవివేచన కలదు. రసముయొక్క నిర్వచనమును చూపిన తరువాత, దానియొక్క సాధనాలైన - విభావ, అనుభావ, సాత్త్వికభావ, వ్యభిచారీభావములను విస్తారంగా వర్ణించెను. అవలోకకారుడైన ధనికుడు వాటికి చక్కని ఉదాహరణలను ఇచ్చి స్పష్టపరచెను.
2. ఆ తరువాత స్థాయీభావముయొక్క స్వరూపవర్ణన కలదు. ఇక్కడే వృత్తికారుడు (రస, భావ) విరోధముల సంబంధంలో తన మతాన్ని స్థాపించెను. ఆ తరువాత 8 భావాలను, 8 రసములను పేర్కొనుచూ శమము అను స్థాయీభావము నాట్యములో ఉండదని ఖండించెను.
3. ఈ ప్రసంగములో రసమునకు వ్యంగ్యత్వము కలదని ధ్వనివాదిసిద్ధాంతమును విమర్శించుచూ ఖండించెను. ధ్వనికారుని మతమును ఉదాహరించి వృత్తికారుడు ఆతని వ్యంజనావృత్తి కల మతములను ఖండించెను. ఆ తరువాత వ్యంగ్యార్థమువంటి ఏ వస్తువూ లేనేలేదు, అది అంతా తాత్పర్యార్థమే అని సిద్ధాంతీకరించెను. ఇక్కడే అతడు రసముయొక్క భావనావాది సిద్ధాంతముపై ఆసక్తిని తెలియజేసెను మరియు విభావాదులను - భావకము అని, రసమును - భావ్యము అని తలచెను.
4. రసముయొక్క స్వరూపమును, భేదాలను వివేచించిన తరువాత గ్రంథము పరిసమాప్తమగుచున్నది.

-0-

4. రూపకము, దాని భేదములు మరియు రూపక భేదక తత్త్వములు :-

4.1. రూపకము :

ఆంగ్లభాషలో 'డ్రామా' (Drama) అను పదాన్ని ఏ అర్థంలో ప్రయోగించుచున్నామో అదే అర్థంలో సంస్కృత సాహిత్యంలో **'రూపకము'** అను పదము ప్రయోగించబడుచున్నది. అట్లే ఈ ఆంగ్లపదము యొక్క అర్థము నాటకము అనే శబ్దము ద్వారానే ఎక్కువగా వ్యవహరించబడుచున్నది. కానీ నాటకము రూపకాలలో ఒక భేదము మాత్రమే. నాటకము 10 రూపకరకాలలో ఒకటి. ఈ **'నాటకము'** అను భేదము రూపకాలలో ప్రధానమైనది మరియు మొదటిది.

కావ్యమును వివేచించునపుడు, కావ్యము 2 రకాలు. అవి - 1. దృశ్యకావ్యము, 2. శ్రవ్యకావ్యము అని.

1. శ్రవ్యకావ్యము వినుటకు లేక చదువుటకు తగిన వస్తువు. దీనిలో శ్రవణేంద్రియముచే బుద్ధి హృదయముల సంబంధము ఆ కావ్యముతో సంభవిస్తుంది.

2. రెండవదైన దృశ్యకావ్యము ముఖ్యంగా దర్శన వస్తువు. అట్లే ఇక్కడ కూడా పాత్రల సంభాషణలలో శ్రవణేంద్రియసంపర్కము కలదు. శ్రవ్యకావ్యమునకు రంగమంచమేదీ ఉండదు. అది చదువుకొనుటకు, వినిపించుటకు మాత్రమే. కానీ దృశ్యకావ్యమునకు రంగమంచము అవసరము. దానియొక్క లక్ష్యము అభినయము ద్వారా సామాజికులకు మనోరంజనము, రసోద్బోధము కలిగించటమే. ఈ దృశ్యకావ్యమునకే రూపకము అని పేరు. నటునిపై ఆయా రామాది పాత్రలయొక్క ఆరోపము చేయబడుతుంది కనుక దీనికి రూపకము అను పేరు వచ్చింది.

रूपकं तत्समारोपात् नटे रामादि अवस्थारोपेण वर्तमानत्वात् रूपकम्, मुखचन्द्रादिवत् ।

ఉదాహరణకు - భరత్ మిలాప్, రామరాజ్ అను చలనచిత్రములో ఒకే నటుడైన ప్రేమ్ అదీప్ పై రామునియొక్క ఆరోపము చేయబడినది.

4.2. రూపకము, దాని భేదములు :

ముఖ్యంగా రూపకములు 10 రకాలు. అట్లే రూపకాలకు చెందిన ఉపరూపకములు 18 రకాలు. వీటిని భరత-విశ్వనాథులు పేర్కొన్నారు. కానీ ధనంజయ-ధనికులు ఉపరూపకములను వర్ణించలేదు. మరొక విషయమేమిటనగా 3వ ప్రకాశంలో ప్రసంగవశాత్తు ఉపరూపకముల ప్రముఖభేదమైన నాటిక యొక్క వివేచన లభించుచున్నది. ప్రకరణిక, మణిక, హల్లీశ, శ్రీగదిత, రాసక మొదలగు అనేక భేదములు రూపకముల అవాంతరభేదములే. కొన్ని భేదములు కావ్యమునకు సంబంధించనవిగాక సంగీత-నృత్యకళలకు చెందినవి.

4.3. రూపక భేదక తత్త్వములు :

రూపకముల ఈ 10 భేదములు 1. వస్తు, 2. నేతా, 3. రసముల ఆధారముపై చేయబడినవి.

वस्तुनेतारसस्तेषां भेदकः ।

నాయకుడు (నాయకుని స్వభావము) దానిలో ప్రతిపాద్యములైన రసములతో ఆ రూపకము ఇతర రూపకాలతో వేరగుచున్నది. ఈ విధంగా ఈ 10 రూపకాలలోని ప్రతి ఒక్కటీ (మరొకదానితో) పరస్పరము 'వస్తు, నేతా, రసములు' అను భేదములచే వేరగుచున్నవి. ఆ 10 రూపకములు ఇవి :-

1. నాటకము, 2. ప్రకరణము, 3. భాణము, 4. వ్యాయోగము, 5. సమవకారము, 6. డిమము, 7. ఈహామృగము, 8. అంకము, 9. వీథీ, 10. ప్రహసనము - అనునవి.

नाटकं सप्रकरणं भाणः प्रहसनं डिमः ।
व्यायोगसमवकारौ वीथ्यंकेहामृगा इति ।। रूपकाणि दश ।।

దశరూపకకారుడైన ధనంజయుడు మొదటగా రూపకాల 3 భేదకాలైన - వస్తు, నేతా, రసాలను వివేచించి ఆ తరువాత ప్రతిరూపకము యొక్క వివేచన చేయుచున్నాడు. ఈ 3 భేదకములు రూపకముల 3 తత్త్వములుగా తెలియుచున్నవి.

అరిస్టాటిల్ కూడా రూపకమునకు ముఖ్యంగా ట్రాజెడీకి 6 అంగములను అంగీకరించెను. అరిస్టాటిల్ మతానుసారము రూపకముయొక్క 6 అంగములు - 1. ఇతివృత్తము, 2. ఆచారము, 3. వర్ణనశైలి, 4. విచారము, 5. దృశ్యము, 6. గీతము - అనునవి.

కొంతమంది పండితులు వీటిని తత్త్వములుగా అంగీకరించుటలేదు, పైగా వీటిని భేదకములుగానే తలచుచున్నారు. ఏ రూపకానికైనా - కథ, సంవాదము, రంగనిర్దేశము అను 3 తత్త్వాలు కలవు అని వారి అభిప్రాయము. ఈ 3 తత్త్వాలలోనే అరిస్టాటిల్ యొక్క రూపకములోని షడంగాలు అంతర్భవించుచున్నవి. ఇక్కడ మేము భేదకములనే వర్ణించుటకు ఇష్టపడుచున్నాము.

4.3.1. కథావస్తువు లేక ఇతివృత్తము :-

రూపకములయొక్క మొదటి భేదకము వస్తువు. దీనినే కథా, ఇతివృత్తము, కథావస్తువు (Plot) మొదలగు పేర్లతో కూడా పిలుస్తూవుంటారు. వస్తువు 2 రకాలు - 1. ఆధికారిక కథావస్తువు, 2. ప్రాసంగిక కథావస్తువు అని.

ఆధికారిక కథావస్తువుని మూలవస్తువు అని, ప్రాసంగిక కథావస్తువుని గౌణ వస్తువు అని అంటారు.

ఈ ఆధికారికకథావస్తువుతో అధికారనాయకునకు ఫలస్వామిత్వము లేక ఫలము పొందే యోగ్యతతో సంబంధము ఉండుటవలన ఆధికారిక కథావస్తువు అని పిలువబడుతుంది.

ఆధికారిక వస్తువు రూపకముయొక్క నాయకుని ఫలప్రాప్తితో సంబంధించి ఉంటుంది. ఆ వస్తువు నాయకుని జీవనముతో సంబంధించి ఉంటుంది. అది నిశ్చితమైన లక్ష్యము వైపునకు పయణిస్తూ ఉంటుంది.

ప్రాసంగిక వస్తువు ఈ మహానదిలో చేరి దాని ప్రవాహములో తన స్వరూపాన్ని కోల్పోతుంది. అట్లే ఆధికారిక కథావస్తువుయొక్క, ఫలప్రాప్తికి, లక్ష్యసాధనకు సహకరించే ఉపనదులవలె, పిల్ల కాలువల వలె ఈ ప్రాసంగిక కథావస్తువు ఉంటుంది.

ఉదాహరణకు, రామాయణ కథావస్తువులో రామచంద్రుని కథ ఆధికారిక కథావస్తువు. అట్లే సుగ్రీవ-శబరీల కథ ప్రాసంగిక కథావస్తువు.

ప్రాసంగిక వస్తువు కూడా 2 రకాలు. అవి 1. పతాకా, 2. ప్రకరీ. ఏ కథ కావ్యములో లేక రూపకములో సమాంతరంగా జరుగుతూ ఉంటుందో (సానుబంధంగా ఉంటుందో) దానిని పతాకా అంటారు. ఈ పతాకాకథావస్తువునకు నాయకుడు వేరుగా ఉంటాడు. అతడు ఆధికారిక కథావస్తువులోని నాయకునకు మిత్రుడై ఉంటాడు. అట్లే అతనిలో ఆధికారిక కథావస్తువులోని నాయకుని యొక్క గుణాలలో కొన్ని గుణాలు తక్కువగా ఉంటాయి. ఈతనిని పతాకానాయకుడు అంటారు. ఉదాహరణకు, రామాయణమహాకావ్యములోని సుగ్రీవుడు, మాలతీ-మాధవ నాటకములోని మకరందుడు పతాకానాయకులు. వీరికి చెందిన కథ పతాకా.

ఏ కావ్యంలో లేక రూపకంలో కథ కొద్దిదూరం నడచి తర్వాత ఆగిపోతుందో, అది ప్రకరీ అను పేరుగల ప్రాసంగిక కథావస్తువు అవుతుంది.

రామాయణ మహాకావ్యంలో శబరీ వృత్తాంతము ప్రకరీ అవుతుంది. పతాకా మరియు ప్రకరీలు ఆధికారిక కథావస్తువుయొక్క ప్రవాహములోనే కలుస్తాయి. సుగ్రీవ-శబరీల వృత్తాంతములు రామకథను ముందుకు నడిపించుటలో సహకరిస్తూ ఉంటాయి.

ఈ ఇతివృత్తము యొక్క మూలము గురించి మరియు ప్రకృతి గురించి కూడా నాట్యశాస్త్రగ్రంథంలో తెలియజేశారు. ఇతివృత్తము మౌలికంగా 3 రకాలు - 1. ప్రఖ్యాతము, 2. ఉత్పాద్యము, 3. మిశ్రము అని.

4.3.1.1. ప్రఖ్యాతేతివృత్తము ః-

ప్రఖ్యాతమైన ఇతివృత్తము రామాయణ-మహాభారత-పురాణ-బృహత్కథాదుల ఐతిహాసిక గ్రంథాలపై ఆధారపడి ఉంటుంది. ఈ విధమైన ఇతివృత్తము ప్రసిద్ధకథతో సంబంధించి ఉంటుంది.

ఉదాహరణకు - భవభూతి యొక్క ఉత్తరరామచరితము, మరియు మురారి యొక్క అనర్ఘరాఘవముల కథావస్తువు రామాయణమునుండి స్వీకరింపబడినవి. కాలిదాసు యొక్క అభిజ్ఞానశాకుంతల కథావస్తువు మహాభారతము మరియు పద్మపురాణముల నుండి స్వీకరింపబడినది. భాసుని యొక్క స్వప్నవాసవదత్తము, ప్రతిజ్ఞాయౌగంధ రాయణము; విశాఖదత్తుని యొక్క ముద్రారాక్షసముల కథావస్తువు కూడా ఐతిహాసిక ఇతివృత్తానికి చెందినవే. వీటి యొక్క మూలకథ - గుణాఢ్యుని బృహత్కథనుండి స్వీకరింపబడినది.

రూపకములలోని నాటకానికి ఇతివృత్తము ప్రఖ్యాతమై ఉండవలెను అను నియమము కలదు. ఈ దశరూపకకారుడైన ధనంజయుడు ఇతివృత్త విషయంలో వ్రాస్తూ ఇలా చెప్పెను -

इत्याद्यशेषमिह वस्तुविभेदजातं, रामायणादि च विभाव्य बृहत्कथाञ्च ।
आसूत्रयेत्तदनु नेतृरसानुगुणेया-ञ्चित्रां कथामुचितचारुकाः प्रपञ्चैः ।।

ప్రఖ్యాతమైన ఇతివృత్త నిర్వహణలో కవికి లేక నాటకకారునకు మిక్కిలి జాగరూకత అవసరము. అతడు కథ యొక్క ప్రసిద్ధ ఇతివృత్తములో తన కల్పననుసరించి పరిణామాలతో మూలకథ యొక్క వాస్తవికతను మార్చలేడు. ఇలా చేయటం వలన సామాజికులకు దుఃఖము కలుగును.

ఉదాహరణకు బెంగాల్ కవి మైకేల్ మధుసూదనదత్తుని యొక్క **'మేఘనాదవధ'** రూపకములో మేఘనాదుని ఉన్నతమైన ఆదర్శవ్యక్తిగా చిత్రీకరించుట ప్రఖ్యాతేతివృత్తాన్ని వంచిచటమే అవుతుంది. ఇటువంటి పరిణామాలతో కథ యొక్క ప్రఖ్యాత తత్త్వము నాశనమౌతుంది.

తాత్పర్యమేమిటనగా, కవి ప్రఖ్యాత ఇతివృత్తములో ఎటువంటి మార్పులూ చేయకూడదు అని కాదు. ఒకవేళ ప్రఖ్యాతేతివృత్తములో నాయకుని గుణాలకు, అతని ధీరోదాత్తత్వములో ఇబ్బంది ఉన్నట్లైతే అప్పుడటువంటి దశలో రసానికి ఉన్న అనౌచిత్య దోషాన్ని తొలగించుటకు ఆ కథాభాగాన్ని కవి స్వతంత్రంగా మార్పులు చేయవచ్చును.

ఉదాహరణకు అభిజ్ఞానశాకుంతల నాటకములో, వివాహము చేసుకున్న తరువాత కూడా శకుంతలను దుష్యంతుడు మరచిపోయే సంఘటన పద్మపురాణంలో కలదు. అప్పుడక్కడ దుర్వాసుని శాపవృత్తాంతము లేదు. అందువలన ఈ సంఘటనచే దుష్యంతుని యొక్క కాముకత్వము స్పష్టంగా తెలియజేయుచూ అతని చరితను క్రిందికి పడవేయుచున్నది. అప్పుడు కాళిదాసు దుష్యంతుని ధీరోదాత్తత్వాన్ని రక్షించుటకు దుర్వాస శాపవృత్తాంతాన్ని కల్పించెను.

विचिन्तयन्ती यमनन्यमानसा तपोधनं वेत्सि न मामुपस्थितम् ।
स्मरिष्यति त्वां न स बोधितोऽपि सन् कथां प्रमत्तः प्रथमं कृतामिव ।।

- (शाकुन्तले, चतुर्थोऽङ्कः)

ఇదేవిధంగా భవభూతి కూడా తన మహావీరచరిత నాటకంలో రామభద్రుని (రామచంద్రుని) ధీరోదాత్తత్వాన్ని రక్షించుటకు వాలివధ యొక్క ప్రసిద్ధ సంఘటనలో మార్పును చేసెను. ప్రసిద్ధ కథ ఏమిటనగా, రాముడు

వాలిని మోసంతో వధించెను అని. కానీ ఇక్కడ రసానుకూలత లేదు. రాముని ఉదాత్తచరితకు ఔచిత్యము కాదు. అందువలన భవభూతి వాలియే స్వయంగా రామచంద్రునితో యుద్ధానికి వచ్చి రామునిచే చంపబడినట్లు కల్పించెను.

4.3.1.2. ఉత్పాద్యేతివృత్తము :-

ఉత్పాద్య ఇతివృత్తము అనగా కవి స్వయంగా కల్పించినదని అర్థము.

उत्पाद्यं कवि कल्पितम् ।

ఇటువంటి ఇతివృత్త ప్రయోగము అనేక రకాల రూపకములలో కనిపించుచున్నది.

ఉదాహరణకు - ప్రకరణ-భాణ-ప్రహసనముల ఇతివృత్తము కల్పితమే.

శూద్రకుని మృచ్ఛకటికము, భవభూతి యొక్క మాలతీమాధవం మొదలగు కథావస్తువులు ఉత్పాద్యములే.

4.3.1.3. మిశ్రేతివృత్తము :-

మిశ్ర ఇతివృత్తము యొక్క పృష్ఠభూమి ప్రఖ్యాతమే అవుతుంది. కానీ దానిలో ఎక్కువ శాతం కల్పితం కూడా కలదు.

4.3.1.4. అర్థప్రకృతులు, అవస్థలు, సంధులు :

రూపకము యొక్క సమస్తమైన ఇతివృత్తాన్ని మనము కొన్ని స్థితులలో ఇలా విభజించు కొనవచ్చును. ఇతివృత్తాన్ని 5 అర్థప్రకృతులుగాను, 5 అవస్థలుగాను, 5 సంధులుగాను విభజించుకొనవలెను.

అర్థప్రకృతులు	+	అవస్థలు	=	సంధులు
బీజము	+	ఆరంభము	=	ముఖసంధి
బిందువు	+	యత్నము	=	ప్రతిముఖసంధి
పతాకా	+	ప్రాప్త్యాశా	=	గర్భసంధి
ప్రకరీ	+	నియతాప్తి	=	అవమర్శసంధి లేక విమర్శసంధి
కార్యము	+	ఫలాగమము	=	ఉపసంహృతి లేక నిర్వహణసంధి

4.3.1.4.1. అర్థప్రకృతులు :

అర్థప్రకృతులు రూపకాల ఇతివృత్తము యొక్క 5 తత్త్వములు. మొత్తం నాటకీయ ఇతివృత్తము ఈ 5 తత్త్వాలలో విభజించబడినది. అవి :-

1. బీజము :-

వృక్షము యొక్క బీజమువలె ఈ తత్త్వము కలదు. అది అంకురించి, నాయకుని కార్యము లేక ఫలము వైపునకు కొనసాగుతూ ఉంటుంది.

2. బిందువు :-

నీటిలో పడిన తైల బిందువువలె ఎప్పుడు బీజము వ్యాపించునో అప్పుడు బిందువు అను స్థితిని పొందును. ఈ దశలో ఇతివృత్తము యొక్క బీజము వ్యాపించి వ్యక్తమౌతూ ఉంటుంది.

3. పతాకా :-

పతాకా అంతర్గతంగా పతాకా అను పేరుగల ప్రాసంగిక ఇతివృత్తము మరియు ప్రకరీలో రెండవదైన ప్రాసంగిక వస్తువు ఉంటాయి.

4.3.1.4.2. అవస్థలు :

అవస్థలు నాటకీయ ఇతివృత్తము యొక్క గతిని తెలియజేస్తూ ఉంటాయి. మానవుని జీవితము ఒక సరళరేఖ వలె తన లక్ష్యాన్ని చేరుకొనలేదు. అతని జీవనరేఖ వంకర టింకరగా ఉండి తన జీవన లక్ష్యాన్ని చేరుకుంటుంది. మానవుని జీవితము సంఘర్షతో కూడివున్నది. ఈ సంఘర్షయే అతనికి చైతన్యపరుచుచున్నది. సంఘర్షలో కష్టాలను అధిగమించి వాటిపై విజయాన్ని పొందుతాడు. ఆశా మరియు ఉల్లాసములతో ముందుకు సాగుతాడు. విశ్వాసియైన భారతీయుడు మోక్షమువంటి పరమానందస్థితిని చివరికి పొందుతాడు.

భారతీయుడు నిరశావాది కాదు. సంఘర్షలకు అతడు భయపడడు. సంఘర్షలు అతనిని పరీక్షించేవే. ఒకవేళ వాటివలన అతడు నిరాశను, దుఃఖాన్ని కూడా పొందిననూ అవి క్షణికములే అవుతాయి. ఆ దుఃఖపు నల్లని తెరవెనుక సుఖము, ఆశా, ఉల్లాసము, ఆనందముల దివ్యప్రకాశము దాగివుంటుంది. భావము ఏమిటనగా, భారతీయులకు ఈ విషయంలో సంపూర్ణవిశ్వాసము కలదు. ఏమిటనగా వారి జీవితసంఘర్షల విఘ్నాలపై ఖచ్చితమైన విజయము వారికి లభిస్తుంది. అతడు ఆతని లక్ష్యసాధనలో, ఉద్దేశ్యప్రాప్తిలో సఫలుడవుతాడు. ఇందులో ఇసుమంతైనా సందేహము లేదు. భారతీయునకు తన జీవితపు ఫలాగమములో పూర్తి విశ్వాసము కలదు. మానవ జీవితము యొక్క లక్ష్యమే ధర్మార్థకామమోక్షములను చతుర్వర్గముల ఫలప్రాప్తి.

పాశ్చాత్యులవలె భారతీయులు నిరాశావాదులు కారు. మరొక విషయమేమిటనగా, కొందరిలో నిరాశావాది సిద్ధాంతము అంకురించిననూ ఆశావాదుల ప్రభావప్రవాహములో అది కొట్టుకుపోవుచున్నది.

కావ్యము లేక నాటకముయొక్క ఇతివృత్తము అనునది మానవజీవితపు ప్రతిబింబమే అవుతున్నది. నాటకము మానవప్రకృతికి దర్పణము. భారతీయ సంస్కృతనాటకసాహిత్యంలో భారతీయుల మానవజీవితము సంపూర్ణంగా ప్రతిబింబించుచున్నది. మరొక ఆశ్చర్యకరమైన విషయమేమిటనగా సార్వదేశికమైన, సార్వకాలికమైన మానవజీవితపు శాశ్వత విలువలు కూడా ప్రదర్శింపబడినవి.

భారతీయుల ఆశావాది దృష్టి కారణంగానే నాటకములోని నాయకునకు ఫలప్రాప్తి ఆవశ్యకమగుచున్నది. నాటకము యొక్క నాయకుడు సంఘర్షలను, విఘ్నాలను అధిగమిస్తాడు. మార్గాన్ని సుగమం చేయుచూ అతి కష్టంతో ముందుకు సాగుతూ తన లక్ష్యాన్ని చేరుకుంటాడు. ఫలితంగా ఇక్కడ ఇతివృత్తమునకు ముగింపు నాయకుని యొక్క సాఫల్యత వలననే ఫలప్రాప్తి సంభవిస్తుంది. ఫలాభావము మరియు అతని విఫలత్వములో కాదు. ఈ కారణం చేతనే నిరాశావాదులైన గ్రీకులవలె భరతుడు దుఃఖాంత (Tragedy) నాటకములకు జన్మనివ్వలేదు. భారతీయ నాటకాలలోని ఇతివృత్తము నిత్యమూ సుఖాంతమే. ఇక్కడి సమస్త నాటకము ఉల్లాసాంతము లేక సుఖాంతము (Comedies). కానీ, గ్రీకు దేశపు ట్రాజెడీల (దుఃఖాతముల) మహత్తునకు ఇక్కడ కొదువ లేదు.

భారతీయ నాటకము వాస్తవంగా 'కామెడీస్' అను అర్థములో స్వీకరించబడదు. కామెడీ అనగా వ్యంగ్యాత్మక ప్రహసనంలో అంతర్భవించును. ఈ కోవలోకి భారతీయరూపకాలలోని భాణము లేక ప్రహసనములు వస్తాయి.

ట్రాజెడీ కోవలోకి మహాపురుషుల ఉదాత్తమైన చరిత అంతర్భవించును. ఈ మహాపురుషులు విరుద్ధశక్తులపై విజయాన్ని పొందరు. ఫలితంగా వారి కరుణా దృష్టి చూపబడుతుంది. నిరాశావాదులకు ఇటువంటి పరిణామము అవసరము.

మరొక విషయమేమిటనగా, ఈ మహాపురుషుల చరితలో ఇటువంటి కొద్దిపాటి లోపాలు తప్పక చిత్రించబడతాయి. అవి వారిని అసాఫల్యము వైపు తీసుకుపోతాయి. షేక్స్పియర్ యొక్క హామ్లేట్, మ్యాక్-బెత్‌లు గొప్పమహాపురుషులు. కానీ వారి చరితలో కొద్దిపాటి లోపాలు కలవు. ఆ లోపాలు వారిని మరణం వైపునకు తీసుకువెళ్తాయి. నాటకాంతంలో సామాజికుని హృదయంలో ఆ మహాపురుషుల జీవతంలోని దైవగత దురవస్థపై దయ కలుగుతుంది. వారి పట్ల సామాన్యుడు సహానుభూతిని పొందుతాడు. మరొకవైపు అది జీవితపు నిరాశతో కూడిన వాతావరణపు విశ్వాసాన్ని పెంచుతుంది. చివరికి భాగ్యవాదిగా మారుతాడు. గ్రీకుల యొక్క దుఃఖాంతపు నాటకాలు దైవలీలగా మనకు గోచరిస్తాయి.

సంస్కృతపు సుఖాంతనాటకము పురుషార్థాన్ని సాధించేవిగా కనిపిస్తాయి. కానీ దీని భావమేమిటనగా, సంస్కృత నాటకాలలో సంఘర్షలు లేక విఘ్నాలను చిత్రించడంలో పెద్ద ప్రయత్నము అవసరం లేదు. కానీ వాటిని అణచటంలో సంస్కృత నాటకకారులు కుశల ప్రయత్నము చేసెదరు. వారి నాటకాలలో నాయకుడు ఆ సంఘర్షలు లేక విఘ్నాలపై విజయాన్ని సాధించి సఫలుడవుతాడు. ఈ కారణం చేతనే సంస్కృత నాటకాలలో గ్రీకుల దుఃఖాంతతత్త్వము కూడా కలదు. ఈ కారణం చేతనే కొందరు సంస్కృత నాటకాలను వట్టి సుఖాంతములు అని కాకుండా సుఖోన్ముఖ-దుఃఖపరకములు (Tragic comedy)గా భావించుచున్నారు. ఈ విశ్లేషణచే తెలియునది ఏమనగా, రూపకాల ఇతివృత్తముపై పంచావస్థలలో భారతీయదృష్టితో ఫలాగమమునకు గొప్ప మహత్త్వము కలదు.

1. నాటకీయ కథావస్తువు యొక్క మొదటి అవస్థ ఆరంభము. ఈ అవస్థాంతర్గతంగా నాయకునిలో ఏదో ఒక వస్తుప్రాప్తి యొక్క కోరిక ఉంటుంది. ఈ విషయాన్ని ఇతరపాత్ర తెలియజేయును.
2. రెండవ అవస్థ ప్రయత్నము. నాయకుడు ఆ లక్ష్యాన్ని పొందుటకు ప్రయత్నశీలుడౌతాడు.
3. మూడవ అవస్థ ప్రాప్త్యాశా. దీనిలో విఘ్నాదులను విచారించిన తరువాత నాయకునికి లక్ష్యప్రాప్తి యొక్క సంభావన కలుగుతుంది.
4. నాల్గవ అవస్థ నియతాప్తి. దీనిలో నాయకునికి లక్ష్యప్రాప్తిపై పూర్తి నమ్మకం కలుగుతుంది.
5. ఐదవ అవస్థలో నాయకుడు ఫలప్రాప్తివరకు చేరుతాడు.

-0-

1. ఉదాహరణకు అభిజ్ఞానశాకుంతల నాటకంలో **అసంశయం క్షత్రపరిగ్రహ క్షమా।** మొదలగు మాటల ద్వారా రాజులో శకుంతలా ప్రాప్తి యొక్క కోరికతో **ఆరంభావస్థ** వ్యక్తమైనది.
2. ఆ తరువాత నాయకుడైన దుష్యంతుడు ఆమెను పొందుటకు 2వ, 3వ అంకాలలో ప్రయత్నశీలుడగును. ఇదియే **ప్రయత్నము** అను పేరుగల 2వ అవస్థ.
3. నాల్గవ అంకంలో దూర్వాసుని క్రోధము విఘ్నరూపములో వచ్చును. కానీ, అక్కడే ఆతని క్రోధము శాంతించినదని తెలుసుకున్నాము. మరియు సామాజికునికి, నాయకుడైన దుష్యంతునకు శకుంతలాప్రాప్తి

యొక్క సంభావన కలుగుతుంది. ఇదియే **ప్రాప్త్యాశా** అను పేరుగల 3వ అవస్థ.

4. ఆరవ అంకంలో అంగుళీయకము మరలా లభించుట వలన శకుంతలాప్రాప్తి నియతమగును. ఆమె ప్రాప్తి తదుపరి అంకంలో కల్గును. అందువలన ఇక్కడ **నియతప్తి** అను పేరుగల అవస్థ ఉన్నది.
5. ఏడవ అంకంలో నాయకుడైన దుష్యంతునకు నాయిక అయిన శకుంతలకు కలయిక జరిగినది. నాయకునకు ఫలప్రాప్తి సంభవించినది. కనుక ఇక్కడ **ఫలాగమము** అను పేరుగల అవస్థ ఉన్నది.

-0-

4.3.1.4.3. పంచసంధులు :-

అర్థప్రకృతులు మరియు అవస్థలకంటే నాటకకథావస్తువులో **పంచసంధులు** కూడా ఉంటాయి. ఈ సంధులు 5-అర్థప్రకృతుల మరియు 5-అవస్థల మిశ్రణముచే ఏర్పడుచున్నవి. అందువలననే వీటికి సంధులని పేరు.

अर्थः प्रकृतयः पञ्च पञ्चावस्था समन्विताः ।
यथासंख्येन जायन्ते मुखाद्याः पञ्च सन्धयः।। (दशरूपकम्-प्रथमप्रकाश-कारिका-२२)

పైన పేర్కొన్న అర్థప్రకృతుల, అవస్థల మరియు సంధుల నామనిర్దేశము వలన వీటికి క్రమముగా పరస్పర సంబంధము కలదని తెలియుచున్నది.

1. బీజ-ఆరంభముల కలయికచే - ముఖసంధి,
2. బిందు-ప్రయత్నముల కలయికచే - ప్రతిముఖసంధి,
3. పతాకా-ప్రాప్త్యాశల కలయికచే - గర్భసంధి,
4. ప్రకరీ-నియతాప్తుల కలయికచే - విమర్శసంధి,
5. కార్య-ఫలాగమముల కలయికచే - ఉపసంహృతిసంధి లేక నిర్వహణసంధులు ఏర్పడుచున్నవి.

-0-

1. మొదటి ఉదాహరణ :-

1. అభిజ్ఞానశాకుంతల నాటకంలో ప్రథమాంకము నుండి ద్వితీయాంకములో సేనాపతి వెళ్ళునంతవరకు మరియు దుశ్యంతుడు - **विश्रामं लभतामिदञ्च शिथिलज्याबन्धमस्मद्धनुः ।** అనునంతవరకూ ముఖసంధి కలదు.
2. ఆ తరువాత తృతీయాంకము వరకు ప్రతిముఖసంధి కలదు.
3. చతుర్థాంకము నుండి ఐదవ అంకములోని గౌతమీ-శకుంతల యొక్క అవగుంఠనము తొలగించు వరకు గర్భసంధి కలదు.
4. ఐదవ అంకము యొక్క శేషాంశము మొదలుకొని ఆరవ అంకము మొత్తంలో విమర్శసంధి ఉన్నది.
5. ఆ తరువాత ఏడవ అంకంలో నిర్వహణసంధి లభించుచున్నది.

-0-

2. రెండవ ఉదాహరణ :-

1. రత్నావళీ నాటికలో ప్రథమాంకమునుండి ద్వితీయాంకములో రత్నావళీ (సాగరికా) వత్సరాజైన ఉదయనుని చిత్రము నిర్మించువరకు ముఖసంధి అగుచున్నది.
2. రెండవ అంకము యొక్క శేషభాగములో ప్రతిముఖసంధి కలదు.
3. మూడవ అంకములో గర్భసంధి కలదు.
4. చతుర్థాంకములో అగ్నికాండ ఘటన వరకు విమర్శసంధి ఉన్నది.
5. ఆపై నిర్వహణసంధి కలదు.

ఈ 5 సంధులను 64 సంధ్యంగములుగా విభజించినారు. ఈ సంధ్యంగముల విభాగ విషయములో పండితులకు రెండు అభిప్రాయాలు కలవు. కొంతమంది వీటిని జటిలంగాను, అనావశ్యకముగాను తలచుచున్నారు.


డా.ఏ.బి. కీథ్ మతానుసారం నాటకీయ ఇతివృత్త దృష్టితో ఈ విభజనకు వాస్తవిక విలువ ఏమీ లేదు. (Keith's Sanskrit Drama; pg-299)

రుద్రటుని మతానుసారం, ప్రతి ఒక్క సంధ్యంగమును ఆ సంధిలోనే ప్రయోగించాలి. కానీ ఇతర పండితుల అభిప్రాయానుసారం సంధ్యంగాలకు ఈ నియమనిర్ధారణ సరిగా లేదు. నాటకాదులలో ఈ 64 సంధ్యంగాలను తప్పక ప్రయోగించాలి అనుట కూడా ఉచితము కాదు.

భట్టనారాయణుని వేణీసంహారనాటకంలో నాటకీయనియమాలు లభించుచున్నవి. భట్టనారాయణుడు 64 సంధ్యంగాలను పూర్తిగా నిర్వహించుటకు ప్రయత్నించెను. ఈ ప్రయత్నముచే వేణీసంహార ద్వితీయాంకములో భానుమతీ-దుర్యోధనుల ప్రేమాలాపన బలవంతంగా రచించినట్లైనది. ఇది కావ్యము యొక్క రసోత్పత్తిలో అవరోధము కల్గించడమే గాక దుర్యోధనుని చరిత్రను ప్రస్తుతీకరించుటలో కూడా వివాదమునకు గురిచేసినది.

కథావస్తువు యొక్క విభాగ విషయంలో డా.ఏ.బి. కీథ్ మతానుసారం ఎప్పటిదాకా సంధుల ప్రశ్న కలదో, వాటి యొక్క విభజన ఈ కారణంగా సముచితమే. ఏమిటనగా వీటిలో నాటకీయ సంఘర్షణపై ప్రభావము చూపును. నాయకుడు ఎట్లా విఘ్నాలపై విజయాన్ని పొంది, ఫలప్రాప్తి వైపు కొనసాగుతాడో అనునది ఈ విభజన యొక్క లక్ష్యము. కానీ, అర్థప్రకృతుల కల్పన వ్యర్థమని తోయుచున్నది.

సంధుల యొక్క కల్పన చేసిన తరువాత అర్థప్రకృతుల విభజన అనావశ్యకము. ఆపై పంచసంధులను, పంచ అర్థప్రకృతులను, పంచ అవస్థలతో క్రమంగా కలుపుట దోషపూర్ణము. పంచసంధులు నాటకకథావస్తువులో విశేషంగా ఆవశ్యకము. ఎందువలననగా దానికి పంచసంధి సమన్వితత్వము తప్పక వుండాలి. చాలా రూపకాలు పంచసంధులతో కూడివున్నాయి. కొన్నింటిలో పంచసంధులు కాకుండా 4 లేక 3 సంధులు మాత్రమే లభించుచున్నవి. నాటకములోని ఈ పంచసంధుల గతిని ఒక రేఖా చిత్రముద్వారా తెలుసుకొనవచ్చును.



కథావస్తువు యొక్క విభాగవిచారము చేయబడినది.

-0-

4.3.1.5. అర్థోపక్షేపకములు :-

దృశ్యకావ్యము రంగమంచముపై ప్రదర్శింపబడును. ఆ దృశ్యకావ్యంలో రంగమంచము యొక్క ఆవశ్యకతానుసారం దృశ్యములను నియోగించుకోవాలి.

1. కథాసూత్రాలలో కొన్ని దృశ్యములను రంగమంచముపై ప్రదర్శించకూడదు, కొన్నే చూపాలి. ఎందువలననగా సమయము ముఖ్యమైనది. మరియు కొన్ని విషయాలు దర్శకులపై (ప్రేక్షకులపై) చెడు ప్రభావాన్ని చూపుతాయి.
2. కొన్ని కథాసూత్రాలు ఇలా కూడా ఉంటాయి. అవి కథను నిర్వహించుటలో అత్యావశ్యకములు. కానీ వాటిని రంగమంచముపై ప్రదర్శించాల్సిన అవసరమైతే ఉండదు.

ఈ విధంగా కథాసూత్రాలు 2 రకాలు. అవి - 1. దృశ్యకథావస్తువులు, 2. సూచ్యకథావస్తువులు అని.

దృశ్యకథాసూత్రాలు రంగమంచముపై ప్రదర్శించబడతాయి, వాటి యొక్క అభినయము కూడా చేయబడతాయి. కానీ సూచ్యకథాసూత్రాలు, పాత్రల సంభాషణద్వారానే సూచింపబడతాయి. ఈ సూచనజేసే పాత్రలు తరచుగా అప్రధాన పాత్రలైవుంటాయి. అప్పుడప్పుడూ సూచ్యకథాసూత్రాల సూచన నేపథ్యమునుండి కూడా ఇవ్వబడుతుంది. ఈ కథాసూత్రాల సూచనా విధానాన్ని అర్థోపక్షేపకములని పిలుస్తారు. ఎందువలననగా ఇవి సూచ్యార్థాన్ని ఆక్షిప్తము చేయుచున్నవి.

ఈ అర్థోపక్షేపకములు 5 రకాలు. అవి - **1. విష్కంభకము, 2. ప్రవేశకము, 3. చూలికా, 4. అంకాస్యము, 5. అంకావతారము.** ఈ 5 అర్థోపక్షేపకాలలో - విష్కంభకము మరియు ప్రవేశకములకు గొప్ప ప్రాధాన్యము కలదు. వీటి ప్రయోగము నాటకాలలో ఎక్కువగా చూడవచ్చును. ఈ రెండింటి యొక్క విచారాన్ని తరువాత చేసెదము. ముందుగా చూలికాది 3 అర్థోపక్షేపకముల గురించి తెలుసుకుందాము.

1. విష్కంభకము :-

విష్కంభకము మరియు ప్రవేశకములలో కూడా విష్కంభకమునకు మిక్కిలి ప్రాధాన్యత కలదు. ప్రవేశకము విష్కంభకము యొక్క 2వ రూపంగా చెప్పవచ్చును. దీనిలో నీచపాత్రల ప్రయోగము ఉంటుంది, మరియు దీని ప్రయోగము ప్రథమాంకారంభంలో ఉండదు. **విష్కంభకము** అను అర్థోపక్షేపకములో 2 పాత్రలుంటాయి. ఈ 2 పాత్రలు గౌణములు లేక అప్రధానములై ఉంటాయి. కానీ 2 పాత్రలలో ఒక పాత్ర ఉన్నత కులానికి చెందినదై ఉండును. విష్కంభకము ద్వారా భూతకాలానికి లేక భవిష్యత్కాలంలో జరుగబోవు ఘటన తెలియజేయబడుతుంది. దీని యొక్క ప్రయోగము ఎక్కడైనా ఉండవచ్చును. విష్కంభకము ఇప్పటివరకు నాటకాదుల ఆరంభములోను, ప్రథమాంకారంభములో కూడాను ప్రయుక్తమై ఉన్నది. ఈ విధంగా విష్కంభక ప్రయోగము భవభూతి యొక్క మాలతీమాధవ నాటకంలో చూడవచ్చును.

విష్కంభకము 2 రకాలు. అవి - **1. శుద్ధవిష్కంభకము, 2. మిశ్రవిష్కంభకము.**

1. శుద్ధవిష్కంభకము యొక్క పాత్రలన్ని మధ్యశ్రేణి పాత్రలు, మరియు వారు సంస్కృతభాషను ప్రయోగిస్తారు.
2. మిశ్రవిష్కంభకములో మధ్యమ మరియు నిమ్నశ్రేణి పాత్రలు ఇద్దరూ ఉంటారు. వీరి భాష ప్రాకృతంలో కూడా ప్రయోగంలో ఉంటుంది.

అభిజ్ఞానశాకుంతల నాటకంలోని 4వ అంకారంభములో శుద్ధవిష్కంభకము లభించుచున్నది. దానిలో, కణ్వమహర్షి యొక్క ఒకానొక శిష్యుడు వచ్చి కణ్వమహర్షులు తిరిగివచ్చుచున్నారని మనకు తెలియజేయును.

2. ప్రవేశకము :-

ప్రవేశకము కూడా విష్కంభకము వలె సూచకవస్తువే. దీనిలో పాత్రలన్నీ కూడా నిమ్నశ్రేణికి చెందినవే. వీరు ప్రాకృతభాషను ప్రయోగిస్తారు. ప్రవేశకము యొక్క ప్రయోగము నాటకారంభములో ఎప్పుడూ ఉండదు. ఈ ప్రవేశకము ఎల్లప్పుడూ 2 అంకముల మధ్యలో ప్రయోగింపబడుతుంది.

అభిజ్ఞానశాకుంతల నాటకంలోని 6వ అంకానికి ముందు ప్రవేశకము యొక్క ప్రయోగము లభించుచున్నది.

3. చూలికా :-

చూలికలో సూచ్యమైన సూచ్యార్థము యొక్క సూచన నేపథ్యము లేక యవనిక లోపలినుండీ ఇవ్వబడుతుంది.

4. అంకాస్యము :-

ఎక్కడ అంకము చివరిలో ఒకానొక మాట యొక్క సూచన ఇవ్వబడుతుందో, దానివలన తరువాతి అంకము ప్రారంభమవుతుందో దానిని అంకాస్యము అంటారు.

5. అంకావతారము :-

ఇందులో ముందరి అంకమునకు చెందిన పాత్ర ముందు అంకము యొక్క అర్థాన్ని విచ్ఛిన్నము చేయకుండానే 2వ అంకములో ప్రవేశించును. దీనిని అంకావతారము అంటారు.

అంకాస్యము లేక అంకావతారములలో పాత్రల సంవాదము ద్వారా సూచ్యార్థము యొక్క సూచన ఇవ్వబడుతుంది.

-0-

4.3.1.6. పతాకాస్థానకము :-

ఈ విధంగా పతాకాస్థానకమును కూడా అర్థము చేసుకోవాలి. నాటకకారుడు సంభాషణలో లేక సంఘటనలో ఇటువంటి రచన చేస్తాడు. అటువంటి రచనలవలన భావికథావస్తువు లేక సంఘటన యొక్క సూచన లభించును. దశరూపకకారుడైన ధనంజయుడు పతాకా స్థానకమునకు 2 భేదాలను అంగీకరించెను. అవి - **1. అన్యోక్తి రూపము, 2. సమాసోక్తి రూపము.**

1. అన్యోక్తి పతాకాస్థానకము :-

రత్నావళీ నాటికలో రత్నావళి నుండి రాజు వీడ్కోలు తీసుకొను సందర్భములో నేపథ్యము నుండి **ప్రాప్తో2స్మి పద్మనయనే సమయో మమైష ..... కరః కరోతి।** అనుటవలన ఉదయనుని ద్వారా సాగరిక యొక్క భావి ఆశ్వాసన సూచింపబడుచున్నది. ఇది అన్యోక్తి పద్ధతిగల పతాకాస్థానకము.

అన్యోక్తి పద్ధతిగల పతాకాస్థానకములో ప్రస్తుత ఇతివృత్తము, అప్రస్తుత ఇతివృత్తము రెండూ ఒక్కటి అవుతాయి. అనగా అవి తుల్యేతివృత్తములు అవుతాయి. ప్రస్తుతము ఉదయన-సాగరికా వ్యాపారముల వ్యంజన (సూచనా), అప్రస్తుతము. దినకర-పద్మినీ వ్యాపారముల ద్వారా చేయింపబడినది.

2. సమాసోక్తి పతాకాస్థానకము :-

రత్నావళిలోనే 1, 2 చోట్ల సమాసోక్తి అనెడి పతాకాస్థానకము కూడా లభించుచున్నది. సమాసోక్తి అను పతాకాస్థానకములో ప్రస్తుత మరియు అప్రస్తుత పక్షములలో, విశేషణల సామ్యము ఉంటుంది. కనుక, ఇది తుల్య విశేషణము అవుతుంది.

రత్నావళిలో మొగ్గలతో నిండిన ఉద్యానలతను చూచినపుడు ఉదయనుని ఉక్తి - **ఉద్దమోత్కలికాం విపాణ్డురరుచం ప్రారబ్ధజృమ్భక్షణాత్ .... దేవ్యాః కరిష్యామ్యహమ్॥** అని కలదు. ఇలా అనుటచే భావిసాగరికా దర్శనంతో కల్గిన దేవీకోపము యొక్క సూచన ఇవ్వబడినది. ఇక్కడి లతయొక్క విశేషణాలు, అప్రస్తుత కామవిదగ్ధ అయిన నాయికలో కూడా అన్వితములు అగుచున్నవి.

4.3.1.7. సంవాదము (Dialogue) :

పాశ్చాత్య పండితుల వలె భారతీయ నాట్యశాస్త్ర పండితులు సంవాదమును (Dialogue) పృథక్తత్త్వంగా అంగీకరించరు. దీని భావమేమిటనగా, దీనిపై చర్చించరు. వస్తుతః వీరు ఈ సంవాదమును వస్తువుతో పాటే చర్చిస్తారు. మరియు కథావస్తువునకే సంవాదము అంగముగా భావిస్తారు. పాత్రల సంవాదము అనేక రకాలుగా తెలియుచున్నది. అవి **1. ప్రకాశము, 2. స్వగతము, 3. అపవారితము, 4. జనాంతికము** అనునవి.

1. ప్రకాశము :- ఏ మాటను అన్ని పాత్రలు వినగలుగుతారో అది అని అర్థము. అనగా, సర్వశ్రావ్యము ప్రకాశము.

2. స్వగతము :- రంగమంచముపై ఇతర పాత్రలు వినుటకు ఇష్టముకానిది స్వగతము.

3. అపవారితము :- అపవారితము మరియు జనాంతికములు రంగమంచము పైనున్న కొన్ని పాత్రలే వినుటకు అభీష్టములైనవి. అపవారితంలో, ఒకే పాత్రకే తన మాటలు వినిపించాలని కోరుకుంటారు.

4. జనాంతికము :- జనాంతికములో ఇద్దరు పాత్రలు పరస్పరము రహస్య సంవాదన చేస్తూవుంటారు.

సామాజికునికి ఇవన్ని సంవాదములూ సర్వశ్రావ్యములే అవుతాయి. వీటన్నిటికంటే భిన్నంగా అప్పుడప్పుడూ నేపథ్యమునుండి ఆకాశ భాషిత ప్రయోగము కూడా చేయబడుతుంది.

-0-

4.3.2. నేతా (నాయకుడు) మరియు ఇతర పాత్రలు :-

రూపకాలకు 2వ భేదకము నేతా. నేతృ శబ్దముతో పాటు నాయకుని సర్వ పరికరములు వస్తాయి. అవి ముఖ్యంగా - నాయికా, నాయకుని మిత్రుడు, నాయిక సఖులు మొదలగువారు, ప్రతినాయకుడు మరియు ఆతని మిత్రులందరూ నాయకుని అంగములుగా తలచబడతారు.

4.3.2.1. నేతా (నాయకుడు) :

ఎవరిలో వినీతత్వాది అనేక గుణములుంటాయో అతడే నాటకాదుల కథకు నాయకుడు కాగలడు. నాయక గుణాల కొరకు దశరూపక ద్వితీయప్రకాశములోని మొదటి 2 కారికలను చూడవలెను.

నాయకుడు నాట్యశస్త్రంలో 4 రకాలుగా చెప్పబడినాడు. ఈ భేదాన్ని నాయకుని స్వభావాధారంగా చేయబడినది. ఈ 4 రకాల నాయకుడు ధీరుడు అయ్యున్నా తన తన స్వభావాన్నిబట్టి విశేష గుణాలను కల్గియుంటాడు.

నాయకుని చతుర్విధ భేదాలు - 1. ధీరలలితుడు, 2. ధీరప్రశాంతుడు, 3. ధీరోదాత్తుడు, 4. ధీరోద్ధతుడు అనునవి. వీరికి క్రమంగా 1. వత్సరాజైన ఉదయనుడు, 2. చారుదత్తుడు, 3. రాముడు, 4. భీమసేనుడు ఉదాహరణలుగా చెప్పవచ్చును.

1. ధీరలలితుడు :-

ఇతడు తన రాజ్యపాలనాభారముతో లేక ఇతర ఆలోచనలతో ముక్తుడవుతాడు. ఇతడు సంగీతము, నృత్యము, చిత్రము మొదలగు కళలపట్ల ప్రేమ మరియు రసికుడవుతాడు. ప్రేమ ఈతనికి ఆరాధ్యము. ఇతడు భోగవిలాసములో మునిగి తేలుతుంటాడు. మరియు ఈతడు అనేక పత్నులను కల్గియుంటాడు. ధీరలలిత నాయకుడు ఎక్కువగా రాజై ఉంటాడు. ఆతడి రాజ్యకార్యభారమును మంత్రి మొదలగు వారికి అప్పజెప్పును. అతడు అంతఃపుర నాలుగు గోడలమధ్య రాసలీలలను కొనసాగిస్తూంటాడు. ఇక్కడే అతడు నూతన సుందరీమణుల పట్ల తన ప్రేమను చూపుటలో నిమగ్నమవుతాడు. తన ఈ వ్యాపారంలో మహారాణి వలన నిత్యమూ భయపడుతూంటాడు మరియు అనుమానంతో సంచరిస్తూంటాడు.

భాసుని ప్రతిజ్ఞాయౌగంధరాయణంలోనూ, హర్షవర్ధనుని రత్నావళీనాటికలోనూ వత్సరాజైన ఉదయనుడు ఇటువంటి ధీరలలిత నాయకుడవుతాడు. రత్నావళీ మరియు ప్రియదర్శికా నాటికల నాయకుడు ఈ అన్ని గుణాలతో కూడియున్నాడు.

2. ధీరప్రశాంతుడు :-

ధీరప్రశాంత నాయకుడు ధీరలలిత నాయకుని స్వభావముకంటే మిక్కిలి భిన్నుడు. కులదృష్టితో అతడు శాంతస్వభావము కలవాడవుతాడు. శాంతస్వభావము ఎక్కువగా బ్రాహ్మణ, వైశ్యలలో కనిపించుచుండును. అందువలన ధీరప్రశాంతనాయకుడు బ్రాహ్మణుడు లేక వైశ్యుడవుతాడు. చారుదత్తుడు లేక మాధవుని వలె ఈతడు కళాప్రియుడవుతాడు.

రూపకాలలోని ప్రకరణనాయకుడు తరచుగా ధీరప్రశాంతుడే అవుతాడు. శూద్రకుని మృచ్ఛకటికము అను ప్రకరణమునకు నాయకుడు చారుదత్తుడు మరియు భవభూతి యొక్క మాలతీ-మాధవము అను ప్రకరణమునకు నాయకుడు మాధవుడు. వీరిద్దరూ ధీరప్రశాంతులే. ఇద్దరూ బ్రాహ్మణులే.

కొందరి మతానుసారము యుధిష్ఠిరుడు (ధర్మరాజు), బుద్ధుడు, జీమూతవాహనుడు మొదలగువారు కూడా శాంతస్వభావము కలవారు కనుక ఈ కోవలోకే వస్తారు. కానీ దశరూపకానికి అవలోకవృత్తికారుడైన ధనికుడు ఈ కొందరి మతాన్ని చక్కగా ఖండించెను. ఈతని మతానుసారము వీరంతా ధీరోదాత్తులే.

3. ధీరోదాత్తుడు :-

ధీరోదాత్తస్వభావముగల నాయకుడు కూడా తరచుగా రాజు లేక రాజకులోత్పన్నుడై ఉంటాడు. అతడు నిరభిమాని, అత్యంత గంభీరుడు, స్థిరచిత్తుడు, అవికత్థనుడు అయివుంటాడు. ఏ వ్రతాన్ని అతడు ధరించునో దానిని విడిచిపెట్టడు. ధీరోదాత్తనాయకుడు అన్ని ఆదర్శనాయకగుణాలతో కూడి ఉంటాడు. రూపకాలలోని నాటకానికి నాయకునిగా ఇటువంటి స్వభావముగల వ్యక్తియే ఎన్నుకోబడతాడు.

ఉత్తరరామచరితనాటకంలోని నాయకుడైన రామచంద్రుడు, అభిజ్ఞానశాకుంతల నాటకంలోని నాయకుడైన దుష్యంతుడు ఈ ధీరోదాత్తనాయకగుణాలతో కూడివున్నవారే.

4. ధీరోద్ధతుడు :-

ధీరోద్ధతనాయకుడు గర్విష్ఠి, ఈర్ష్యాపూర్ణుడు, వికత్థనుడు మరియు మోసకారి అగుచున్నాడు. అందువలననే ఇతడు ఉద్ధతునిగా పిలువబడుచున్నాడు. పరశురాముడు, భీమసేనుడు మొదలగువారు ధీరోద్ధత నాయక శ్రేణిలో చేరుతారు.

రూపకాలలో నాయకుడు ఈ చతుర్విధ నాయకులలోనుంచి ఒకరైయుంటారు. ఏ రూపకానికి ఏ ఏ స్వభావముగల నాయకుడు ఉంటాడో ముందు తెలుసుకుంటాము.

-0-

రెండవరకపు నాయకవర్గీకరణ ః-

నాయకవర్గీకరణ మరో విధంగా కూడా చేయవచ్చును. ఆ వర్గీకరణ నాయకుని యొక్క ప్రేమ లేక ప్రేమసంబంధ వ్యవహారానికి అనుకూలంగా ఉంటుంది.

ప్రేమ వ్యవహార అవస్థలో నాయకుడు 4 విధాలు. వారు - 1. దక్షిణనాయకుడు, 2. శఠనాయకుడు, 3. ధృష్టనాయకుడు, 4. అనుకూలనాయకుడు. ఈ నాయకభేదాలు తన ధర్మపత్ని పట్ల ఆతని వ్యవహారంలో తెలుసుకొనవచ్చును.

1. దక్షిణనాయకుడు ః-

ఇతడు ఒకరికంటే ఎక్కువ ప్రియురాండ్లను ఒకేవిధంగా ప్రేమిస్తాడు. రత్నావళీనాటికలోని నాయకుడైన ఉదయనుడు దక్షిణనాయకునకు ఉదాహరణ.

2. శఠనాయకుడు ః-

ఇతడు తన జ్యేష్ఠానాయికతో చెడువార్తలను ప్రస్తావించడు. కానీ రహస్యంగా ఇతర నాయికలతో ప్రేమవ్యవహారము చేయును.

3. ధృష్టనయకుడు ః-

ఇతడు మోసగాడు. ఇతడు జ్యేష్ఠానాయికను లెక్కచేయడు. పైగా అప్పుడప్పుడూ కనిష్ఠానాయికతో ప్రేమవ్యవహారం చేయును.

ఒకే నాయకునిలో 3 అవస్థలు కూడా కనిపించవచ్చును. ఉదాహరణకు, రత్నావళీనాటికలోని వత్సరాజైన ఉదయనుడు అనేక స్థానాలలో దక్షిణనాయకునిగా, కొన్ని స్థానాలలో శఠనాయకునిగా మరియు కొన్ని స్థానాలలో ధృష్టనాయకునిగా కనిపించుచున్నాడు. అయినప్పటికినీ అతనిలో ప్రధానంగా దక్షిణనాయకత్వము కలదు.

4. అనుకూలనాయకుడు ః-

నిత్యమూ ఒకే నాయిక పట్ల ఆసక్తిని కల్గియుంటాడు. ఉదాహరణకు, ఉత్తరరామచరితనాటకంలోని రామచంద్రుడు అనుకూలనాయకుడు. అతడు కేవలం సీత పట్లనే ఆసక్తిని కల్గియున్నాడు.

నాయకుని అంతర్గతంగా 8 రకాల సాత్త్వికగుణాలుండుట ఆవశ్యకము. అవి - 1. శోభ, 2. విలాసము, 3. మాధుర్యము, 4. గాంభీర్యము, 5. స్థైర్యము, 6. తేజస్సు, 7. లాలిత్యము, 8. ఔదార్యము అనునవి.

4.3.2.2. ప్రతినాయకుడు :-

నాయకుని యొక్క శత్రువు ప్రతినాయకుడగుచున్నాడు. ఇతడు ధీరోద్ధతస్వభావము గలవాడగుచున్నాడు. ఉదాహరణకు మహావీరచరిత మరియు వేణీసంహారనాటకాలలో రావణ-దుర్యోధనులు ప్రతినాయకులు. వీరు రామ, యుధిష్ఠిరుల యొక్క ఫలప్రాప్తిలో బాధకములగుచున్నారు.

4.3.2.3. పతాకానాయకుడు (పీఠమర్దుడు) :-

నాయకుని యొక్క మిత్రుడు పతాకానాయకుడు, పీఠమర్దునిగా పిలువబడుచున్నాడు. ఇతడు బుద్ధిమంతుడు మరియు ఇతనిలో నాయకగుణాలకు కొన్ని గుణాలు తక్కువగా ఉంటాయి. పీఠమర్దుడు నిత్యమూ నాయకునికి సహాయాన్ని చేస్తాడు. రామాయణములో సుగ్రీవుడు, మాలతీమాధవనాటకంలో మకరందుడు పీఠమర్దులగుచున్నారు.

4.3.2.4. నాయకసహాయకులు :-

నాయకునికి ఇతరులు కూడా సహాయంగా ఉంటారు. నాయకుడు రాజు కాగా, రాజ్యకార్యములో మరియు ధర్మకార్యములో ఆతనికి సహాయకంగా మంత్రులు, సేనాపతి, పురోహితుడు మొదలగువారుంటారు. ప్రేమ వ్యవహారాలలో రజునకు (నాయకునకు) సహకారంగా విదూషక, విటులుంటారు.

1. విదూషకుడు :-

విదూషకపాత్ర సంస్కృతనాటకాలలో ఒక మహత్త్వపూర్ణమైనది. అతడు నాటకంలో హాస్యమును, వ్యంగ్యమును సృష్టించి నాటకము యొక్క మనోరంజనానికి సాధనమగుచున్నాడు. కానీ ఈతనికి మనోరంజన కార్యముకంటే మిక్కిలి గంభీరమైన కార్యము మరొకటి కలదు.

ఇతడు రాజుగారి అంతఃపుర ఆలోచకుడగుచున్నాడు. అప్పుడప్పుడూ ఇతడు తన సంవాదములో తీక్ష్ణ బుద్ధిని సూచిస్తాడు. అట్లే ఆకారంలో లావుగానూ, మూర్ఖునిగానూ కనిపిస్తాడు. విదూషకుడు బ్రాహ్మణజాతికి చెంది ఉంటాడు. ఈతని వేషభూషణము, అలంకరణ, నడవడి, వ్యవహారము, సంభాషణలన్నీ హాస్యాన్ని కల్గిస్తూంటాయి.

ఇతడు పొట్టివాడు, బట్టతలగలవాడు మరియు దంతాలు ఎత్తుగాగలవాడు. విదూషకుడు ప్రాకృతభాషను ఆశ్రయిస్తాడు. సంస్కృతనాటకాలలో ఇతడు మోదకప్రియుడు మరియు తన బొజ్జ నింపుకునే పనిలో ఉంటాడు. విదూషకుడు రాజునకు (నాయకునికి) విశ్వాసపాత్రుడు. ఇతనితో రాజు తన రహస్యప్రేమ వ్యవహారాలను పంచుకుంటూ ఉంటాడు. అభిజ్ఞానశాకుంతలనాటకములోని విదూషకుడు మరియు మృచ్ఛకటికప్రకరణములోని మైత్రేయుడు దీనికి (విదూషకపాత్రకు) ఉదాహరణలు.

వ్యంగ్యము, హాస్యము, ఆలోచకప్రవృత్తి దృష్టితో విదూషకుని షేక్స్పియర్ యొక్క 'ఫాల్‌స్టాఫ్'తో పోల్చవచ్చును. కానీ విదూషకునికి కాస్త భిన్నత, కాస్త నిజవ్యక్తిత్వము కూడా కలదు. ఇవి 'ఫాల్‌స్టాఫ్' వ్యక్తిత్వముతో పూర్తిగా జతకావు.

2. విటుడు :-

విదూషకుడే కాక విటుడు కూడా రాజునకు (నాయకునకు) నర్మ (రహస్య) మిత్రుడగుచున్నాడు. విటుడు ఏదో ఒక కళలో ప్రవీణుడు మరియు వేశ్యల యొక్క వ్యవహారాలను పూర్తిగా తెలిసినవాడు.

భాణము అను పేరుగల రూపకంలో విటుడు ప్రధాన పాత్రగా కలడు. ఆ భాణములో ఆ విటుడు తన అనుభవాన్ని ఆకాశభాషణముచే వినిపిస్తూ ఉంటాడు.

కాళిదాస-భవభూతుల రచనలలో విటుడు లేడు. హర్షవర్ధనుని నాగానందనాటకములో మరియు శూద్రకుని మృచ్ఛకటికప్రకరణములో విటుని ప్రయోగము లభించుచున్నది.

రాజునకు (నాయకునకు) ఇంకా కొంతమంది కూడా సహాయకులుగా ఉంటారు. వారిలో దూత-కుమార-ప్రాడ్వివాక మొదలగువారు కలరు. వీరిని నాటకకారులు ఆవశ్యకతానుసారము ప్రయోగించవచ్చును.

-0-

4.3.2.5. నాయికా భేదాలు :-

నాటకం ఆదిగాగల రూపకాలలో నాయకునకు ఎంతటి ప్రాముఖ్యత కలదో, నాయికకు కూడా అంతే ప్రాముఖ్యత కలదు. విశేషంగా, శృంగారరస ప్రాధాన్యముగల రూపకాలలో. నాటికలో అయితే, నాయికకు విశేష వ్యక్తిత్వము కలదు. నాయికను 3 రకాలుగా వర్గీకరంచవచ్చును.

1. మొదటి వర్గీకరణ : నాయకుని సంబంధముపై ఆధారపడి ఉంటుంది.

2. రెండవ వర్గీకరణ : ఒకవైపు ఆమె వయస్సు మరియు అవస్థలు, మరోవైపు నాయిక యొక్క ప్రతికూల ఆచరణ చేయుటలో ఆమె యొక్క ప్రతినాయిక వ్యవహారముపై ఆధారపడి ఉంటుంది.

3. మూడవ వర్గీకరణ :ఆమె యొక్క ప్రేమదశను వర్ణించుపై ఆధారపడి ఉంటుంది.

వీటిని క్రమంగా వివరించెదము.

నాయికను స్వరూప-స్వభావములను బట్టి 3 రకాలుగా భావించవచ్చును.

1. స్వీయా లేక స్వకీయా నాయిక :-

ఈమె నాయకునిచే స్వయంగా పరిణీతమైన పత్ని. ఉదాహరణకు - ఉత్తరరామచరిత నాటకంలోని సీత స్వీయానాయిక.

2. అన్యా నాయిక :-

ఈమె నాయకునికి చెందిన స్త్రీ కాదు. అన్యా నాయిక అనగా ఏ వ్యక్తిచేగానీ అనూఢమైన కన్య అని అర్థము. లేక ఎవరిచేతనైనా పరిణీతురాలైన స్త్రీ. అనూఢాకన్యను మనము అభిజ్ఞానశాకుంతలము, మాలతీ మాధవము, రత్నావళీలలో శకుంతలా, మాలతీ, సాగరికలలో చూడవచ్చును.

పరస్త్రీ లేక అన్యపత్నులను నాయికగా చూపుట నీతిశాస్త్రానికి లేక ధర్మశాస్త్రానికి విరుద్ధము గనుక నాటకాదులలో ప్రదర్శించుట లేదు.

3. సామాన్యా ః-

ఈమెకే సాధారణ స్త్రీ లేక గణికా అను పేర్లు కలదు. అనేక రూపకాలలో, విశేషంగా ప్రకరణము, ప్రకరణికా మరియు భాణములలో గణిక కూడా నాయికగా చిత్రితమగుచున్నది. మృచ్ఛకటికప్రకరణములో నాయిక అయిన వసంతసేన గణికయే.

-0-

అవస్థనుబట్టి నాయిక 3 రకాలు - 1. ముగ్ధా, 2. మధ్యా, 3. ప్రౌఢా లేక ప్రగల్భా.

1. ముగ్ధా నాయిక ః-

ఈమె అప్పుడే యౌవనాన్ని పొందుతుంది. కనుక ఈమెకు ప్రాప్తయౌవనా అని పేరు. ఈమె మిక్కిలి అమాయకురాలు. ఈమెకు ప్రేమకలాపములు తెలియవు. ప్రేమక్రీడచే భయపడుతూ ఉంటుంది. ఈమె నాయకుని వద్ద ఒంటరిగా ఉండుటకు భయపడుతుంది. నాయకుడు ప్రతికూల ఆచరణను చేసిననూ ఆతనిపై క్రోధము చూపదు. పైగా స్వయంగా కన్నీరు కార్చును.

2. మధ్యా నాయిక ః-

ఈమె సంప్రాప్తతారుణ్య కామా అగును. ఈమెలో కామవాసన ఉద్భవించును. నాయకుడు ప్రతికూల ఆచరణ చేయగా ఈమె కోపగించుకొనును. ఈ కోపావస్థలో ఈమె 3 రకాలు ? 1. ధీరా, 2. అధీరా, 3. ధీరాధీరా.

1. ధీరా మధ్యా నాయిక ః- ధీరా మధ్యా నాయిక, నాయకుడు ప్రతికూలాచరణ చేయగా శ్లిష్టవాక్యాలతో ఉపాలంభము చేయును (నిందిచును).

2. అధీరా మధ్యా నాయిక ః- ఈమె పరుష (కటు) శబ్దాలను ప్రయోగించును.

3. ధీరాధీరా మధ్యా నాయిక ః- ఈమె ఒక వైపు ఏడ్చును, మరోవైపు నాయకునితో వ్యంగ్యంగా మాట్లాడును. ఈ విధంగా మధ్యానాయికా 3 రకాలగుచున్నది.

3. ప్రౌఢా లేక ప్రగల్భా నాయిక ః-

ఈమె ప్రేమకళలలో నిపుణురాలు. ప్రేమక్రీడలో ఈమెకు అనేక రకాల అనుభవాలు కలవు. అపరాధి అయిన ప్రియుణి పట్ల మధ్యా నాయిక వలెనే ఈమె వ్యవహారము కలదు కనుక ఈమె కూడా 3 రకాలు - 1. ధీరా ప్రౌఢానాయిక, 2. అధీరా ప్రౌఢానాయిక, 3. ధీరాధీరా ప్రౌఢానాయిక.

1. ధీరా ప్రౌఢానాయిక ః- ఈమె ప్రియునితో ఏమీ పలుకదు. ఈమె కేవలం ఉదాసీనంగా ఉంటుంది. ఈ విధంగా నాయకుని కామక్రీడలో జోక్యం చేసుకోదు మరియు బాధితురాలై తన క్రోధాన్ని తెలియజేస్తుంది.

2. అధీరా ప్రౌఢానాయిక ః- నాయకుని బెదిరించును, భయపెట్టును మరియు కొడుతుంది, చంపుతుంది కూడా.

3. ధీరాధీరా ప్రౌఢానాయిక ః- ఈమె ధీరాధీరా మధ్యా నాయికవలె వ్యంగ్యోక్తులను ప్రయోగించును.

వీటితోపాటు మధ్యా, ప్రౌఢా నాయికల 3, 3 భేదాలు మరళా జ్యేష్ఠా-కనిష్ఠలుగా వర్గీకరించబడతారు.

జ్యేష్ఠా నాయికా నాయకుని మొదటి భార్య. కనిష్ఠా నాయికా నూతన ప్రియురాలవుతుంది. ఉదాహరణకు రత్నావళీ నాటికలో వాసవదత్త జ్యేష్ఠా నాయిక. సాగరిక కనిష్ఠా నాయిక అవుతుంది.

ఈ విధంగా మధ్యా నాయిక యొక్క 6 భేదాలు మరియు ప్రౌఢా నాయిక కూడా 6 భేదాలు కలవు. ముగ్ధా నాయిక కేవలం ఒక్కటిగానే తలచబడుతుంది. మొత్తం కలిపి నాయికా భేదాలు 13 అవుతాయి.

-0-

నాయిక యొక్క 3వ వర్గీకరణ ఆమె యొక్క దశనుబట్టి ఉంటుంది. దీని ప్రకారం నాయిక 8 రకాలగుచున్నది. అవి -

1. స్వాధీనపతికా :- స్వాదీనపతిక యొక్క నాయకుడు ఎల్లవేళలా ఆమెకు అనుకూలుడై ఉంటాడు.

2. వాసకసజ్జా :- వాసకసజ్జానాయిక అంతా సిద్ధంగా ఉంచుకుని నాయకుని రాకకై ఎదురుచూస్తుంటుంది. నాయకుని ఆగమన విషయంలో ఆమె హృదయంలో పూర్తి ఆశ ఉంటుంది.

3. విరహోత్కంఠితా :- విరహోత్కంఠిత యొక్క నాయకుడు సరియైన సమయానికి రాడు. అందువలన ఆమె హృదయంలో ఉత్కంఠత (ఆందోళన) కలదు. ఆశా-నిరాశల సంఘర్ష ఆమె మనసులో ఉంటుంది.

4. ఖండితా :- ఖండితా నాయిక యొక్క నాయకుడు 2వ నాయికతోపాటు రాత్రిని గడిపి అపరాధము చేయును. మరియు తెల్లవారు తిరిగి వచ్చునపుడు ఆ నాయకుడు పరనాయికాసంభోగ చిహ్నాలతో కూడియుంటాడు. అతడిని చూచి ఖండితా నాయిక కృద్ధురాలగును.

5. కలహాంతరితా :- కలహాంతరితా నాయిక కలహ కారణంగా ప్రియునితో వియోగాన్ని పొందుతుంది. అట్లే కోపంతో వచ్చి ప్రియుని నిరాకరిస్తుంది.

6. విప్రలబ్ధా :- విప్రలబ్ధా నాయిక సంకేత స్థలము వద్దకు ప్రియుణ్ణి కలియుటకు వెళ్తుంది. కానీ ప్రియుడు కనిపించక పోయేసరికి ప్రియునిచే మోసగింపబడుతుంది.

7. ప్రోషితప్రియా :- ప్రోషితప్రియా (ప్రోషితభర్తృక) నాయిక యొక్క ప్రియుడు విదేశాలకు వెళ్ళివుంటాడు.

8. అభిసారికా :- అభిసారికా నాయిక అలంకరించుకొని లేక స్వయంగా నాయకునితో కలియుటకు వెళ్తుంది లేక దూతీ మొదలగు వారిచేత ప్రియుని తన వద్దకు రప్పించుకుంటుంది.

-0-

నాయకుని గుణాల వలె నాయికలో కూడా గుణాలు - భూషణాలు లేక అలంకారాలుగా పిలవబడుతాయి. ఇవి మొత్తం 20 గుణాలు (అలంకారాలు). వీటిలో మొదటి 3 అలంకారాలు శారీరకములు, ఇతర 7 అలంకారాలు అయత్నజములు. మిగిలిన 10 అలంకారములు స్వభావజములు. ఇవి వరుసగా -

1. భావము
2. హావము శారీరకములు.
3. హేలా

---

4. శోభా
5. కాంతి
6. దీప్తి
7. మాధుర్యం అయత్నజములు.
8. ప్రగల్భత
9. ఔదార్యం
10. ధైర్యం

---

11. లీలా
12. విలాసము
13. విచ్ఛిత్తి
14. విభ్రమము
15. కిలికించితము స్వభావజ అలంకారములు.
16. మోట్టాయితము
17. కుట్టమితము
18. విబ్బోకము
19. లలితము
20. విహృతము

నాయికలలో రాజు యొక్క పట్టపురాణి మహాదేవిగా పిలవబడుతుంది. ఈమె ఉన్నత కులోత్పన్నురాలు. రాజు యొక్క రాణులలో కొంతమంది నిమ్నకులానికి చెందిన ఉపపత్నులు కూడా ఉంటారు. వీరిని స్థాయినీ స్త్రీలు లేక భోగినీ స్త్రీలు అని పిలిచెదరు.

రాజు యొక్క అంతఃపురంలో అనేకమంది సేవకులు ఉంటారు. వీరిలో కంచుకి ప్రధాన సేవకుడు. ఇతడు తరచుగా వృద్ధ బ్రాహ్మణుడై ఉంటాడు. కంచుకి కాక ఇతరులు కూడా ఉంటారు. వారిలో పొట్టివాళ్ళు, గూనివాళ్ళు, నపుంసకులు (వర్షావరులు), కిరాతులు మొదలగు వారు ఉంటారు.

అంతఃపురంలో రాణులకు సేవలందించుటకు సఖులు, దాసులు మొదలగువారు కూడా నాటకాలలో వర్ణించబడుతూంటారు. ఈ విషయంగా అనేకనాట్యశాస్త్రగ్రంథాలలో పాత్రలయొక్క పేర్లను కూడా సంకేతించినారు.

ఈ సంకేతము దశరూపకంలో కనిపించుటలేదు. వీరి మతానుసారం గణిక యొక్క పేరు చివరలో దత్తా, సేనా, సిద్ధా అని ఉండవలెను. ఉదాహరణకు - మృచ్ఛకటికప్రకరణంలో వసంతసేనా అని గణికకు పేరు.

దాసదాసీల పేర్లు ఋతుసంబద్ధ పదార్థాలతో స్వీకరింపబడుతుంది. ఉదాహరణకు - మాలతీమాధవ నాటకంలో కలహంస, మందారికల పేర్లు అటువంటివే.

కాపాలికుల పేరు యొక్క చివరిలో ఘంట శబ్దము ఉండవలెను. ఉదాహరణకు - మాలతీమాధవ నాటకంలో కాపాలికుని పేరు అఘోరఘంటుడు.

-0-

4.3.2.6. నాటక పాత్రల సంబోధనా పద్ధతులు ః-

నాటకాదులలో ఏ పాత్ర ఎవరితో ఏ విధంగా సంబోధించును. ఈ మర్యాదలను తెలియజేయు విషయాలు నాట్యశాస్త్రగ్రంథంలో కలదు.

1. సామంతాదిరాజులను **'దేవ!'** లేక **'స్వామిన్!'** అని పిలుస్తారు. యువరాజుని కూడా **'స్వామిన్!'** అని పిలుస్తారు.
2. పురోహితులు లేక బ్రాహ్మణులు వారిని **'ఆయుష్మన్!'** అంటారు.
3. నిమ్నకోటికి చెందిన పాత్రలు **'భట్ట!'** అని పిలుస్తారు.
4. ఇతర రాకుమారులు **'భద్రముఖులుగా'** పిలువబడతారు.
5. దేవతలు, ఋషులు, మునులను - **'భగవన్!'** అని సంబోధిస్తారు.
6. మంత్రులు, బ్రాహ్మణులు - **'ఆర్య'** నామముతో పిలువబడతారు.
7. భార్య భర్తను **'ఆర్యపుత్ర!'** అని పిలుస్తుంది. భర్త భార్యను **'ఆర్యా!'** అని సంబోధించును.
8. విదూషకుడు రాజును లేక నాయకుణ్ణి - **'వయస్య!'** అని సంబోధిస్తాడు. రాజు లేక నాయకుడు కూడా విదూషకుని **'వయస్య!'** అని సంబోధిస్తాడు.
9. చిన్నవారు పెద్దవారిని **'తాత!'** అని పిలుస్తారు. అట్లే పెద్దవారు చిన్నవారిని **'తాత!'** లేక **'వత్స!'** అని పిలుస్తారు.
10. మధ్యతరగతి పురుషులు ఒకరినొకరు **'హం హో!'** అని సంబోధించుకుంటారు.
11. నిమ్నతరగతికి చెందిన ప్రజలు **'హండే!'** అని పిలుచుకుంటారు.
12. విదూషకుడు మహారాణిని లేక ఆమె సఖులను **'భవతీ!'** అని పిలుస్తాడు.
13. సేవకురాళ్ళు మహాదేవిని లేక రాణులను **'భట్టిని!'** అని లేక **'స్వామిని!'** అని పిలుస్తారు.
14. రాకుమార్తెలు **'భట్టారికా!'** అని పిలువబడతారు.
15. గణికా, అజ్జుకా, కుట్టినీ లేక వృద్ధురాలిని - **'అంబా!'** అని పిలుస్తుంది.
16. సఖులు పరస్పరం **'హలా!'** అని పిలుచుకుంటారు. మరియు దాసీజనులు **'హజ్జా!'** అని సంబోధించుకుంటారు.

-0-

4.3.3. రసము మరియు భావము :-

భారతీయనాట్యశాస్త్రంలో రసవివేచనకు విశేషస్థానము కలదు. దృశ్యకావ్యాంలో ఏ ఏ రసాలు కలవు? అను విషయము ఇంతకు మునుపే చెప్పియున్నాము. దృశ్యకావ్యము యొక్క 3 భేదకాలలో రసము కూడా ఒకటి. దృశ్యకావ్యము యొక్క ప్రముఖ లక్ష్యము - 1. రసమును కూడా వ్యంజనద్వారా తెలియజేయుట, 2. సామాజికుల హృదయములలో రసోద్రేకాన్ని కలిగించుట అనునవి. దృశ్యకావ్యంలో నటులకు ప్రధాన ఉద్దేశ్యము వారి అభినయం ద్వారా సామాజికులకు రసోద్బోధను కలిగించటమే.

రసము అనగానేమి?

కావ్యము యొక్క పఠనము లేక శ్రవణము లేక దర్శనము వలన ఏ ఆనందాన్ని మనము అనుభవించు చున్నామో, ఆ ఆనందానికే **'రసము'** అని పేరు. ఈ రసము ఏ సాధనల ద్వారా ఏర్పడును? ఈ ప్రశ్నకు సమాధానములో కూడా రసము యొక్క నిష్పత్తి - 'విభావానుభావవ్యభిచారీభావముల సంయోగముతో ఏర్పడుచున్నది' అని మాత్రమే చెప్పగలము.

భరతముని రసమునకు చర్వణ యొక్క సాధనా విషయములో, నాట్యశాస్త్రంలో ఈ అభిప్రాయాన్ని తెలియజేసిరి - **'విభావానుభావవ్యభిచారిసంయోగాత్ రసనిష్పత్తిః ।'** అని.

రససాధనైన భావము :-

విభావాదుల మరియు రసము యొక్క పరస్పర సంబంధ విషయములో విచారించెదము. ముందుగా - లోల్లట, శ్రీశంకుక, భట్టనాయక, అభినవగుప్త, ధనికుల మతాలను విచారించెదము.

1. సహృదయ సామాజికుల హృదయంలో **'భావము'** అనునది కలదు అని తెలుసుకోవాలి.
2. ఆధునిక వైజ్ఞానికుల ప్రకారము ఈ భావము మానవమనస్సు యొక్క అర్ధచేతన లేక అవచేతన భాగములో దాగియుండును.
3. భావము యొక్క ఉద్భవము మన వ్యావహారిక మరియు లౌకిక జీవనంతో ముడిపడి ఉంటుంది. భారతీయ పండితుల మతానుసారము ఆ భావము పూర్వజన్మ యొక్క లౌకికజీవనంతో కూడా సంబంధించి ఉంటుంది. స్వయంగా మనము మన జీవితంలో ఎవరితో ప్రేమగా మెలుగుచున్నాము? ఎవరి పట్ల క్రోధాన్ని, ఉత్సాహాన్ని, కరుణని ప్రదర్శించుచున్నాము?

ఏదో ఒక సింహమును లేక పాముని చూచి భయపడుచున్నామో లేక ఏదో ఒక భయంకర వికృత శరీరాన్ని చూచి జుగుప్సపడుచున్నాము. ఇవియే భావములు. ఈ భావాలు ఇతర ప్రజలకు కూడా కలుగుతూ ఉంటాయి. లౌకికము మరియు వ్యావహారిక జీవనంలో ఇటువంటి అనుభావాలను మరలా మరలా పొందుతుంటాము. అయితే వాటి ప్రభావము మన యొక్క చేతనమైన మనస్సుపై పడుతుంది. మరియు మెల్లమెల్లగా మన అచేతన మనసులోపల గూడుగా మార్చుకుంటుంది.

మనము ఎప్పుడైతే కావ్య, నాటకాదులలో ఆయా భావాల వర్ణనను చదువుతూ, వింటూ, దర్శిస్తూ ఉంటామో, ఆ దాగిన భావము ఉబికి, చేతనమనస్సును తరంగాలలో దించుతున్నట్లు అనిపించును. ఈ భావము కావ్యములో వర్ణించిన విభావాదుల ద్వారా పుష్టమై, రసరూపంలో పరిణతమగును. అది (రసంగా మారిన భావము) చేతనాచేతనరూపమైన మనస్సును కాసేపటి వరకూ ఒక్కటిగానే చేసి, వాటి మధ్యనున్న తెరను

తొలగించి మనల్ని హృదయపు ఆ చివరి హద్దు వరకు చేర్చును. అక్కడ మనము మనోరాజ్యంలో సంచరిస్తూ ఉంటాము. అక్కడ ఆనందమే ఆనందము.

మరియు భారతీయరసశాస్త్రజ్ఞుల మతంలో ఈ ఆనందమునకు **'రసము'** అని పేరిడినారు. ఈ రసము లౌకికమైననూ అలౌకికమే, దివ్యమే మరియు బ్రహ్మానందసహోదరమే.

-0-

4.3.3.1. రససాధనాలైన విభావ-అనుభావ-వ్యభిచారీభావములు :-

కానీ రసము యొక్క సాధనమైన భావమును రసరూపంలో పరిణతము చేసేటటువంటి విభావ-అనుభావ-వ్యభిచారీభావములనగానేమి?

మనము ఒక నాటకాన్ని చూచుచున్నట్లు భావించండి. కాలిదాసు యొక్క అభిజ్ఞాన శాకుంతల నాటకము యొక్క ప్రథమదృశ్యమును ప్రదర్శించుచున్నారు. రంగమంచముపై దుష్యంతుడు వచ్చుచున్నాడు. అతడు ఆశ్రమవృక్షములను తడుపుచున్న శకుంతలను చూచుచున్నాడు.

శకుంతలా, ఒక అపూర్వ లావణ్యవతి. ఘటమును ఎత్తి నవమల్లికకు నీరును పోస్తునన్నపుడు ఆమె యొక్క అంగముల సంకోచ-వ్యాకోచములు ఆమె యొక్క సౌందర్యమును పెంచుతాయి. తుమ్మెద భయముతో ఆమె అటూ-ఇటూ పరిగెత్తటం, వణికిపోవటం, కళ్ళుతిప్పటం మొదలగు వాటివలన కూడా ఆమె తన వైపునకు దుష్యంతుని మిక్కుటంగా ఆకర్షించును. మరియు ముందు ముందు దుష్యంత-శకుంతలలు ఇదే అంకంలో విడిపోవునపుడు (వీడ్కోలుతీసుకొనునపుడు) శకుంతలకు దర్భవలన కాలిలో గాయమగునట్లు సాకుచూపట, లతలపై తన పైటకొంగు పడినా కూడా దానిని సవరించుకొను నెపముపై దుష్యంతునే చూచుట, శకుంతల పట్ల దుష్యంతుని ఆకర్షణను పరిపుష్టము చేయుచున్నవి.

కణ్వమహర్షి యొక్క ఆశ్రమము ఒక ఏకాంత ఉపవనము, మరియు మాలినీ తీరము మొదలగునవి కూడా దుష్యంతుని మనసులో శకుంతల పట్ల రతిభావాన్ని వ్యక్తపరచి, దానిని శృంగారరసంగా మారుటకు కారణమగుచున్నది.

ఈ విధంగా దుష్యంతుని మనసులో 'రసము' వ్యక్తమైనట్లు మనము చూచుచున్నాము. అందువలన దుష్యంతుడు శృంగారరసాన్ని ఆస్వాదించువాడు. అతడు 'రతి' అను భావానికి ఆశ్రయుడు. ఈ భావమును రసరూపంలో మార్చుటలో ప్రముఖసాధనము శకుంతల. కానీ వీటితోపాటు శకుంతల యొక్క చేష్టలు మరియు ఆ దృశ్యము యొక్క దేశకాలాదులు కూడా సహాయంగా కలవు. ఇవి 2 విభాగములుగా పిలువబడతాయి. శకుంతల, దుశ్యంతుని యొక్క రతిభావనకు ఆలంబనవిభావము అనియు, మరియు దేశకాలాదులు దీనికి ఉద్దీపనవిభావములు అనియూ పిలువబడతాయి.

దుష్యంతుని యొక్క మనసులో రతిభావము యొక్క అనుభవము కలిగినపుడు, అతని శరీరంలో అనేక చిహ్నములేర్పడుచున్నవి. ఉదాహరణకు, అతని ముఖము వికసించటం, అప్పుడప్పుడు అతని కన్నులు శకుంతల వైపు తనంతట తానుగా చూడటం, దుష్యంతుడు మరళా వాటిని మరలించుటం. ఈ విధమైన దుష్యంతుని యొక్క చేష్టలను - అనుభావాలు అని పిలిచెదరు. ఎందువలననగా, ఇవి రతి భావానుభూతి తరువాత ఏర్పడుతాయి లేక భావము యొక్క అనుభవము సామాజికులకు కలుగుతుంది.

-0-

3వ సాధనము సంచారీ లేక వ్యభిచారీభావము :-

శకుంతల పట్ల రతిభావము ఉత్పన్నమైన తరువాత దుష్యంతుడు ఎప్పుడైనా ఇలా ఆలోచించును - శకుంతల ఋషి కన్య, అందువలన నేను ఆమెను వివాహమాడుటకు యోగ్యుడనా? కానా? అని. అప్పుడతడు నిరాశా మరియు చింతలను అనుభవించును.

ఒకసారి మనస్సులో విశ్వాసము కల్గును. మరియు శకుంతల విశ్వామిత్రుని పుత్రికా అనే వృత్తాంతాన్ని విని హర్షాన్ని, ఆశను పొందుతాడు. దానికి ముందు అతనిలో ఆమె పట్ల ఉత్సుకత కలుగుతుంది.

ఈ విధంగా అన్ని రకాల భావానుభూతులు అస్థాయీభావాలే. కానీ, కాసేపటి వరకు మాత్రమే ఉంటాయి, మరియు లుప్తమవుతాయి. ఒక క్షణికకాలము భావము ఉత్పన్నమై లుప్తమగును, మరళా రెండవ భావము ఉత్పన్నమై లోపించును. ఈ విధంగా ఒకేఒక స్థాయీభావంలో చిన్న చిన్న భావములు సంచరిస్తూంటాయి. ఈ భావములు స్థాయీభామునకు సహకారి కారణములౌతాయి.

సముద్రములోని తరంగముల ఉదయాస్తమయముల వలె వీటి యొక్క స్థితి కూడా ఉంటుంది. స్థాయీభావము సముద్రమువంటిది. సంచారీభావములు సముద్రకెరటములు.

ఈ సంచారీభావములు క్షణకాలము ఉంటాయి గనుక క్షణికములు. స్థిరంగా ఉండవుగనుక అస్థిరములు. సంచరిస్తూంటాయి గనుక సంచారీభావములు. వ్యభిచరిస్తూంటాయి గనుక వ్యభిచారీభావములు అని పిలుస్తారు.

గణనలో ఈ సంచారీభావములు 33 కలవు. వీటి యొక్క నామములను గ్రంథములో చూడవచ్చును. భావమే రసమునకు మూలము. రసము యొక్క అణువు (న్యూక్లియస్) ఈ భావమే. భావమును క్షణికములైన సంచారీభావముల నుండి వేరు చేయుటకు స్థాయీ భావములు కూడా కలవు.

సాహిత్యవేత్తలు 8 లేక 9 స్థాయీభావములను అంగీకరించిరి. ధనంజయుడు నాటకములో, 8 భావములనే అంగీకరించెను. అభినవగుప్తుడు లేక నవీన రసశాస్త్రవేత్తలు 9 భావములను అంగీకరించిరి. అవి -

1. రతి, 2. ఉత్సాహము, 3. జుగుప్స, 4. క్రోధము, 5. హాసము, 6. విస్మయము, 7. భయము, 8. శోకము. ఇవి కాక 9వ భావము శమము.

1. విశ్వనాథుడు **'వత్సల'** అనే భావమును **'వాత్సల్యము'** అనే రసమును కూడా కల్పించెను.
2. అట్లే, రూపగోస్వామి, తన ఉజ్జ్వలనీలమణి గ్రంథములో 'మాధుర్యము' అనే రసమును (భక్తిరసమును) కల్పించెను.
3. శృంగారప్రకాశలో భోజరాజు ఒకే రసాన్ని అంగీకరించెను. అది శృంగారరసము, మిగిలిన అన్ని రసములు భోజుని మతములో శృంగారము యొక్క వివర్తములే.
4. భవభూతి అన్ని రసములను కరుణరసము యొక్క వివర్తములుగా తలచినాడు.

ఈ స్థాయీభావములు పరిణతిచెంది క్రమముగా 8 లేక 9 రసములగుచున్నవి. అవి -

1. శృంగారము, 2. వీరము, 3. బీభత్సము, 4. రౌద్రము, 5. హాస్యము, 6. అద్భుతము, 7. భయానకము, 8. కరుణము, 9. స్థాయీభావమైన శమమునకు 'శాంతము' రసము.

ఈ 8 రసాలలో, అనగా శాంతరస గణన లేనప్పుడు 4- ముఖ్యములు, 4- గౌణములు. ముఖ్యములైన 4 రసములనుండి గౌణములైన రసములు ఉద్భవించినదని భావించుచున్నారు. ఉదాహరణకు -

1. శృంగారము నుండి - హాస్యరసము
2. వీరము నుండి - అద్భుతరసము
3. బీభత్సము నుండి - భయానకరసము
4. రౌద్రము నుండి - కరుణరసములు ఉద్భవించినవని భావించుచున్నారు.

ఈ విధంగా - 1. శంగార-హాస్యములు, 2. వీర-అద్భుతములు, 3. బీభత్స-భయానకములు, 4. రౌద్ర-కరుణములు - అను జంట రసములేర్పడుచున్నవి.

వీటి యొక్క సంబంధము మానసికమైన 4 స్థితులతో కూడి ఉంటుంది. రసాస్వాదము యొక్క సమయములో సామాజికుని యొక్క మనస్సు వికసించును లేక వ్యాపించును లేక నశించును (క్షుబ్ధమగును) లేక దానిలో విక్షేపక్రియను పొందును.

ఈ విధంగా 4 స్థితులలోనుండి ప్రతి ఒక్క దాని యొక్క అనుభవము, పైవాటి ఒక్కొక్క రసయుగ్మములో క్రమముగా లభించును. ఉదాహరణకు - శృంగార-హాస్య రసానుభవములో మనస్సు వికసించును. అట్లే, వీర-అద్భుత రసానుభవములో మనస్సు విస్తరించును (వ్యాపించును). బీభత్స-భయానక రసానుభవములో క్షోభము చెందును, మరియు రౌద్ర-కరుణ రసానుభవములో విక్షేపము చెందును.

-0-

4.3.3.2. రసనిష్పత్తిపై విభిన్న అభిప్రాయాలు ?

భరతముని మతానుసారము విభావ-అనుభావ-సంచారీభావముల యొక్క సంయోగముతో రసనిష్పత్తియగును. రసనిష్పత్తి యొక్క విషయంలో భరతుని, **'విభావానుభావవ్యభిచారిసంయోగాత్ రసనిష్పత్తిః।'** అను రససూత్రాన్ని వ్యాఖ్యానించుచూ లోల్లట-శ్రీశంకుక-భట్టనాయక-అభినవగుప్తపాదాచార్యులు తమ తమ రససిద్ధాంతాలను ప్రతిష్ఠాపించిరి. ధనంజయుని యొక్క రససిద్ధాంతములో కొత్త కల్పనలు ఏమీ లేవు. ఈ విషయము లోల్లట-శ్రీశంకుక-భట్టనాయక మతాలను పరిశీలించిన తరువాత తెలియును.

1. లోల్లటుని ఉత్పత్తివాదము :-

లోల్లటుని రససిద్ధాంతము సాహిత్యశాస్త్రంలో 'ఉత్పత్తివాదము' అనే పేరులో ప్రసిద్ధము. లోల్లటుడు రసమును విభావాదుల ద్వారా ఉత్పన్నమైనదిగా భావించుచున్నాడు. విభావాదులు ఉత్పాదకములు. రసము ఉత్పాద్యము. ఈ విధంగా లోల్లటుడు విభావాదులను రసము యొక్క కారణములుగా భావించుచున్నాడు.

ఉదాహరణకు ఘటము అనే కార్యమునకు మృత్ (మట్టి), దండము (కర్ర), చక్రము మొదలగునవి ఎట్లు కారణములో, అట్లే రసమునకు విభావాదులు కారణములు.

లోల్లటుని ఈ మత విధానముపై మీమాంసకుల ప్రభావమున్నది. లోల్లటుడు స్వయంగా మీమాంసకుడు. కనుక ఇక్కడ వారు కార్య-కారణవాదమును సాధారణంగా కల్పించి, ఉత్పత్తివాదాన్ని ఏర్పరచుచున్నారు.

ఉదాహరణకు భట్టలోల్లటుని మతముచే ఏ రతిభావము, నాయిక అయిన ఆలంబనవిభావముచే ఉత్పాదితమగుచున్నదో, ఉపవనాది-ఉద్దీపనవిభావముచే ఉద్దీప్తమగుచున్నదో, ఆలింగన-కటాక్షాది అనుభావములచే అనుభూతమగుచున్నదో మరియు ఔత్సుక్యాదిసంచారీభావములచే పరిపుష్టమగుచున్నదో, అదే రతిభావము రసరూపంగా ఉత్పన్నమగుచున్నది. ఈ రసము నటునియందు లేక సామాజికుని హృదయమునందు జనించదు.

రాముడు లేక దుష్యంతాదిపాత్రలే ఈ రసాన్ని అనుభవిస్తాయి. అట్లే నటుడు వారిని అనుకరిస్తాడు. వారి యొక్క వేషభూషలలో వస్తాడు, అట్లే వ్యవహరిస్తాడు. అందువలననే సామాజికుడు అతనిని రాముడిగా లేక దుష్యంతునిగా భావించుకొనును. ఈ భావన కూడా భ్రాంతి జనితమే. వాస్తవికమైన రాముడు లేక దుష్యంతులను రజతముగా భావించుకొన్నచో, రాముడు లేక దుష్యంతులుగా మారిన ఆ నటుడు శుక్తి అగును. శుక్తిలో ముత్యమును చూచి మనము రజతమని భ్రాంతి చెందుతాము. సామాజికునికి ఈ భ్రాంతి చేతనే క్షణికమైన ఆనందము లభించును.

లోల్లటుని ఈ మతము నిర్దుష్టము కాదు అని చెప్పబడుచున్నది. సామాజికునిలో రసము యొక్క ఉనికిని అంగీకరించకపోవటం ఈ మతము యొక్క మిక్కిలి పెద్ద దోషము. ఎందువలననగా, రాముడు లేక దుష్యంతాది పాత్రలలోనే రసము ఉంటుందని అంగీకరించుట మరియు సామాజికులలో రసస్థితిని నిషేధించుట ఉచితంగా లేదు. చూచినట్లైతే, రాముడు లేక దుష్యంతుడు అతీతకాలములో ఉన్నారు. వర్తమానకాలంలోనైతే, ఆ నాటకాదుల రసాలను ఆస్వాదించేవాడు సామాజికుడే కలడు. ఒకవేళ సామాజికునికి రసాస్వాదము కలుగునట్లైతే, అతడు నాటకాదులపట్ల ప్రవృత్తుడు ఎందుకగుచున్నాడు ? అంతే కాదు, విభావాదులలో మరియు రసములో పరస్పరసాధారణంగా కార్య-కారణవాదాన్ని కల్పించడం కూడా ఒక దోషమే. దీని యొక్క ఖండన అభినవగుప్తుని మతంలో లభించుచున్నది.

లోల్లటుని మతము యొక్క ప్రథమదోషాన్ని లేక అతని మతము యొక్క ఖండనచేయుచూ శ్రీశంకుకుడు క్రొత్త మతాన్ని ప్రతిష్ఠాపించెను.

-0-

2. శ్రీశంకుకుని మతము లేక అనుమితివాదము ః-

లోల్లటుని ఉత్పత్తివాదమును మొట్టమొదట ఖండించిన నైయాయికుడు శ్రీశంకుకుడు. శ్రీశంకుకుడు తన మతాన్ని ప్రతిష్ఠాపించుటలో భరతరససూత్రాన్ని కొత్తగా వ్యాఖ్యానించెను. అతని మతానుసారము విభావ-అనుభావ- వ్యభిచారీభావములు రసము యొక్క అనుమితిని గావించుచున్నవి.

ఉదాహరణకు పర్వతములో ధూమమును చూచి, **'పర్వతో వహ్నిమాన్, ధూమాత్।'** (పర్వతము వహ్ని కలది, ధూమమువలన) అను పరామర్శద్వారా పర్వతములో వహ్నిస్థితిని అనుమానించెదము. అట్లే నటునిలో రామాదుల అనుభవాదులను చూచి మనము అక్కడే రసము యొక్క స్థితిని అనుమానించుచున్నాము.

ఈ విధంగా విభావాదులు, రసము యొక్క అనుమాపకములు. రసము-అనుమాప్యము, దానిలో ఉత్పాద్య-ఉత్పాదక భావముండక, అనుమాప్య-అనుమాపక సంబంధము ఉన్నది. ఈ సంబంధములో శంకుకుడు చిత్ర-తురగాది న్యాయకల్పన కూడా చేసెను.

ఉదాహరణకు చిత్రము యొక్క గుఱ్ఱమును వాస్తవికగుఱ్ఱము కాకున్నను ఎట్లైతే దానిని గుఱ్ఱముగా అంగీకరించుచున్నామో, అట్లే నటుడు స్వయంగా రాముడు లేక దుష్యంతుడు కాకున్నను సామాజికుడు చిత్రతురగము వలె రామునిగా లేక దుష్యంతునిగా భావించుచున్నాడు. ఆపైన సామాజికుడు నటుని ద్వారా రత్యాదిభావముల ప్రకాశనము చూచుచున్నాడు. మరియు అతడు అనుమానించుచున్నాడు. ఏమిటనగా, తన హృదయంలో రత్యాదిభావములు రసంగా పరిణమించుచున్నవి అని. సామాజికుడు ఈ అనుమితిని అనుభవించునపుడు ఈ అనుభవము రసపూర్ణము అగుటవలన స్వయంగా కూడా రసమును అనుభవించును.

ఈ విధంగా మనము చూచినచో శ్రీశంకుకుడు కూడా 'వాస్తవికరసము రామాదిపాత్రలలోనే కలదు' అని అంగీకరించెను. కానీ అతడు లోల్లటుని వలె సామాజికునిలో అది పూర్తిగా లేదని అంగీకరించలేదు. ఇంత మాత్రముచే శంకుకుని మతము నిర్దుష్టము కాదని చెప్పలేము. రసమును అనుమితి గమ్యంగా భవించుట ఉచితంగా లేదు. అనుభవసిద్ధమైన విషయమేమిటనగా, రసము ప్రత్యక్ష-ప్రమాణ సంవేద్యము. రసము ప్రత్యక్ష జ్ఞానమునకు విషయమగుచున్నది.

అందువలన ప్రత్యక్ష జ్ఞానాన్ని అంగీకరించక రసాస్వాదములో అనుమితిని కల్పించుటలో సాధక ప్రమాణము ఏదీ కనిపించుట లేదు.

3. భట్టనాయకుని మతము లేక భుక్తివాదము :-

భట్టనాయకుడు తన మతంలో రసాస్వాదవిషయములో ఉత్పత్తి-అనుమితి-అభివ్యక్తి కల సిద్ధాంతాలను అంగీకరించలేదు. వారు రసవిషయంలో భుక్తి యొక్క సిద్ధాంతమును సృష్టించినారు.

వీరి మతానుసారము విభావాదులు రసము యొక్క భోజకములు, రసము భోజ్యము. భట్టనాయకుడు కావ్యసంబంధములో అభిధాశక్తి కంటే రెండు ఇతరవ్యాపారాలను కల్పించెను. ఇవి రెండు కొత్తవ్యాపారములు అవి - 1. భావకత్వవ్యాపారము, 2. భోజకత్వవ్యాపారము. భట్టనాయకుడు ఈ రెండు కొత్తవ్యాపారాలను కల్పించి మనకు రస స్వరూపాన్ని స్పష్టపరచాలని ప్రయత్నించినాడు. మరొక విషయమేమిటనగా భట్టనాయకుని మతము భారతీయరసశాస్త్రంలో ఆదరించబడలేదు. కానీ ఈతని రససంబంధరహస్యకథనాలు ఈ మతంలో సంకేతములైనవి. వీటి యొక్క ఉపయోగము ఈతని విరోధి అయిన అభినవగుప్తుని వరకు చేయబడినవి. రసమునకు అలౌకికరూపము నిచ్చుట మరియు సాధారణీకరణసిద్ధాంతాలను ఏర్పరుచుట అనే శ్రేయస్సు భట్టనాయకునికే చెల్లినది.

భట్టనాయకుని మతములో సామాజికుడైన శ్రోత మొట్టమొదట కావ్యము యొక్క అభిధాశక్తి ద్వారా కావ్యము యొక్క వాచ్యార్థాన్ని తెలుసుకుంటాడు. ఆ తరువాత భావకత్వవ్యాపారము ద్వారా అతడు రామాది పాత్రలభావనతో పాటు తన భావన యొక్క తాదాత్మ్యాన్ని చేయును. ఈ వ్యాపారము ద్వారా రామాదిపాత్రలు తమ వ్యక్తిత్వమును విడిచి సాధారణీకరణము చెందుతాయి.

ఈ దశలో చేరిన తరువాత సామాజికుని బుద్ధిలో రజస్సు మరియు తమోగుణాల ప్రభావము నష్టమగును. అక్కడ కేవలము సత్త్వగుణము యొక్క ఉద్వేగము లభించును. రసదశలో సామాజికుడు సమస్త లౌకికకోరికల నుండి స్వతంత్రుడగును. ఈ దశలో ఉన్న రసాస్వాదము భోజకత్వమనే వ్యాపారముచే సాధ్యమైనది. భట్టనాయకుని ఈ సిద్ధాంతముపై సాంఖ్యదర్శనము యొక్క ప్రభావము కనిపించుచున్నది.

భట్టనాయకుని ఈ సిద్ధాంతములో అభినవగుప్తుడు చూపిన దోషము ఏమిటనగా 'భట్టనాయకుని భావకత్వ మరియు భోజకత్వ వ్యాపారముల కల్పనకు ఏ శాస్త్రీయప్రమాణము లేదు' అని.

4. అభినవగుప్తుని అభివ్యక్తివాదము ః-

భరతుని రససూత్రవిషయంలో చివరి మతము అభినవగుప్తుని అభివ్య క్తివాదము. రసశాస్త్ర-అలంకార శాస్త్రాలలో ఈ మతము యొక్క దార్శనికత, మనోవైజ్ఞానికత మిక్కిలి ప్రసిద్ధమైనది.

అభినవగుప్తుడు వ్యంజనావాది. మరియు ధ్వనివాదియైన ఆలంకరికుడు. ఆనందవర్ధనుని ద్వారా ప్రతిష్ఠాపితములైన సిద్ధాంతానుసారము, రసమును ధ్వని యొక్క ప్రముఖ భేదంగా రసధ్వనిగా అంగీకరించిరి. ఈ కారణం చేతనే వారు రసమును వ్యంగ్యంగా తలచిరి. మరియు ఆ రసము అభిధా లేక లక్షణావ్యాపారముల ద్వారా ప్రతీతము కాజాలదని తలచి వ్యంజనావృత్తి ద్వారా అభివ్య క్తమగుచున్నదని అంగీకరించిరి. కావ్యము లేక నాటకాదులలో ప్రయుక్తమైన విభావ-అనుభావ-వ్యభిచారీభావములు రసము యొక్క అభివ్యంజకములు, రసము అభివ్యంగ్యమై ఉన్నది.

ఈ విధంగా అభినవగుప్తుడు విభావాదులలో మరియు రసములో పరస్పరము వ్యంగ్య-వ్యంజక భావమును అంగీకరించెను.

లౌకికంగా మన జీవితంలో మనము అనేక రకాల అనుభవాలను పొందుతూ ఉంటాము. ఈ అనుభవములు మన మనస్సులో రత్యాది భావముల స్థితిని పొందుతాయి. ప్రతిఒక్క సహృదయుని మనసులో ఈ రత్యాది భావములు క్రొత్త మద్యములో దాగిన మట్టి సువాసన వలె ఉంటాయి. మద్యములో నీరు పోస్తారో అప్పుడు ఆ మట్టి వాసన వెదజల్లును. అట్లే సహృదయుడు కావ్యమును చదువునప్పుడు లేక నాటకాదులను చూచునపుడు కావ్యనాటకాదులలో వర్ణించిన విభావ-అనుభావ-వ్యభిచారీభావములు అతని మనస్సు యొక్క అవ్య క్తభావాన్ని వ్య క్తపరచుచున్నవి. మరియు ఆ భావము రసరూపంగా వ్య క్తమగుచున్నది. ఈ విధంగా సహృదయుడే రసమును ఆస్వాదించుచున్నాడు. ఎందువలననగా, ఈతనికి పూర్వసంస్కారము అవసరము. ఈ రసము లౌకికభావాను భవముతో సర్వథా భిన్నము. అందువలననే ఈ రసాస్వాదమునకు 'అలౌకికానుభవము' అను విశేషణముతో అలంకరించి బ్రహ్మానందాస్వాద సహోదరమని పిలిచినారు. ఈ దశలో సహృదయుడు ఆనందఘనమును అనుభవించును.

ఈ దశను యోగి పుంగవుని దశతో పోల్చవచ్చును. ఇద్దరి దశలలో పూర్ణానందము యొక్క అనుభవ ముండును. అభినవగుప్తుని ఈ కల్పన శైవవేదాంతము యొక్క విమర్శదశతో పోల్చవచ్చును. ఆ విమర్శ దశలో సాధకుడు, శివో2హం అను అనుభవమును పొందును.

ఈ దశలో చేరుటకు విభావాదులు తమ వైయక్తికరూపాలను విడిచిపెట్టుట అత్యావశ్యకము. వెంటనే సామాజికుడు కూడా వైయక్తికరూపాలను విడిచిపెట్టగలడు. ఆ సమయములో దుష్యంత-శకుంతలలు, రామ-సీతలు తమ వ్య క్తిత్వములను విడిచి కేవలం నాయక-నాయికలుగా మనముందుకు వచ్చేస్తారు.

వెంటనే మనము కూడా కేవల రసానుభవమును అనుభవిస్తూ ఉంటాము. ఈ విధంగా విభావాదులు కేవలము విషయమాత్రములు. మరియు సామాజికుడు కేవలము విషయి మాత్రము. దీనినే సాధారణీకరణము అని పిలిచెదరు.

అభినవగుప్తుడు తన అభినవభారతిలో ఈ విషయాన్ని స్పష్టంగా చూపెను. ఏమిటనగా - సాధారణీకరణము కేలము ఆలంబనవిభావాలకు లేక ఆశ్రయవిభావాలకు మాత్రమే కాదు అన్ని తత్త్వాలకు అనుభవాదులకు

కూడా ఉంటుంది. సాధారణీకరణం కారణంగానే రసానుభూతి ఉంటున్నది. ఎందువలననగా, ఆ దశలో వైయక్తికరాగద్వేషాలకు లోపము సంభవించును.

రసానుభూతి యొక్క ఆనందము అలౌకికము. దీని యొక్క ఆస్వాదము ప్రపాణకఆస్వాదము వలె ఉండును. ప్రపాణకములో యాలకులు, మిరియాలు, కలకండ, కుంకుమపువ్వు, కర్పూరము మొదలైన వాటి యొక్క మిశ్రణముచే ఒక క్రొత్త రుచి ఉత్పన్నమగును. అది ప్రతిఒక్క వస్తువు యొక్క రుచికి మిక్కిలి భిన్నము. అట్లే అన్ని విభావాదుల ఆస్వాదము కలిసి రసము యొక్క విశేషరకమైన చర్వణను సృష్టించుచున్నది (విశేష రసాస్వాదాన్ని కలిగించుచున్నది).

దశరూపకకారుడు రసమును వ్యంగ్యంగా తలచకుండా తాత్పర్యవృత్తిగమ్యంగా అంగీకరించెను. ఆపై విభావాదులలోనూ రసములోనూ పరస్పరము భావ్య-భావకభావమును అంగీకరించెను. ఈ ధనంజయునకు ధ్వనివాదుల రససిద్ధాంతము అంగీకారము కాదని తెలియుచున్నది.

-0-

రూపకము యొక్క 3 భేదకతత్త్వముల వివేచన చేయబడినవి. ఇవిగాక నాటకాదిరూపకాలలో నాటకీయ వృత్తులు, సంగీతము, నృత్యములకు కూడా ప్రముఖస్థానము కలదు.

దశరూపకకారుడు సంగీత-నృత్యములను వివేచించలేదు. భరతుని నాట్యశాస్త్రంలో ఈ రెండింటి యొక్క వివేచన వాచిక మరియు ఆంగికాభినయముల అంతర్గతంగా చూపెను. దశరూపకకారుడు సాత్త్వికాభినయము అయిన రసము యొక్క వివేచన చేసెను. సంస్కృతము యొక్క అనేకనాటకాలలో సంగీత-నృత్యముల ఉపయోగము లభించుచున్నది.

అభిజ్ఞానశాకుంతలనాటకము యొక్క ఆరంభములో నటి యొక్క సంగీతము కలదు. మరియు 6వ అంకములో హంసపాదిక యొక్క గీతము కలదు. మాళవికాగ్నిమిత్రములో మాళవిక యొక్క నృత్యం కలదు. దశరూపకములోనే వాటిని వివేచించలేదు.

అనంతర అలంకారశాస్త్రగ్రంథములలో కూడా నాట్యశాస్త్రము యొక్క రూపకసంబంధమైన వివేచన లభించుచున్నది. కానీ, సంగీత-నృత్యాలను సంగీతశాస్త్ర విషయాలుగా భావించుటవలన వాటి వివేచన లభించుటలేదు. నృత్య-ఆంగికాభినయముల వివేచన నందికేశ్వరుని అభినయదర్పణగ్రంథములో విశేషంగా లభించుచున్నది.

-0-

4.3.3.3. నాటకీయ వృత్తులు :-

నాటకీయవృత్తులను ఒకవైపు నాయకుని వ్యాపారములుగా చూపించినారు. మరోవైపు రసములకంటే కూడా వాటి యొక్క సంబంధము స్థాపించబడినది. ఈ వృత్తులు 4. అవి - 1. భారతీ, 2. కైశికీ, 3. సాత్వతీ, మరియు 4. ఆరభటీ.

1. భారతీ వృత్తి అనగా దశరూపకకారుని మతానుసారము శాబ్దికవృత్తి. దీని ప్రయోగము విశేషంగా ఆముఖము లేక ప్రస్తావనలో లభించును.

2. కైశికీ వృత్తి యొక్క ప్రయోగము శృంగారరసానికి అనుకూలంగా ఉండును. ఈ వృత్తికి 4 అంగములు కలవు. అవి - 1. నర్మ, 2. నర్మస్ఫింజ, 3. నర్మస్ఫోట, 4. నర్మగర్భ. ఈ అంగముల వివేచన మూలగ్రంథములో చూడవలయును.
3. సాత్వతీవృత్తి వీర-అద్భుత-భయానకరసములకు మిక్కిలి ఉపయుక్తము. కరుణ-శృంగారరసములలో కూడా దీని ప్రయోగము కనిపించుచున్నది.
4. ఆరభటీవృత్తి యొక్క ప్రయోగము భయానక-బీభత్స-రౌద్రరసములలో కలదు.

-0-

11. దశరూపకలక్షణపట్టికా :-

1. నాటకము

1. పంచ సంధులతో కూడి ఉండును.
2. కథావస్తువు - పౌరాణికము లేక ఐతిహాసికము.
3. అంకములు - 5 నుంచి 10.
4. నాయకుడు - ధీరోదాత్తుడు.
5. రసము - శృంగారము లేక వీరము.
6. వృత్తి ప్రయోగము - కైశికీ లేక సాత్వతీ.

2. ప్రకరణము

1. పంచ సంధులతో కూడి ఉండును.
2. కథావస్తువు - కల్పితము.
3. అంకములు - 5 నుంచి 10.
4. నాయకుడు - ధీరప్రశాంతుడు.
5. రసము - శృంగారము.
6. వృత్తి - కైశికీ.

3. భాణము

1. కథావస్తువు - ధూర్తచరితవిషయంగా కల్పితము.
2. అంకము - 1.
3. నాయకుడు - కాలజ్ఞుడైన విటుడు.
4. ఒకే పాత్ర ఉక్తి-ప్రత్యుక్తుల ప్రయోగము చేయును.
5. రసము - వీరము మరియు శృంగారము.

4. ప్రహసనము

1. కథావస్తువు - కల్పితము.
2. అంకము - 1.
3. నాయకులు - పాఖండీ, కాముకుడు, ధూర్తుడు మొదలగు పాత్రలు కలవు.
4. రసము - హాస్యము.

5. డిమము

1. కథావస్తువు - పౌరాణికము.
2. అంకము - 4.
3. సంధులు - విమర్శ సంధిలేని 4 సంధులు కలవు.
4. నాయకుడు - ధీరోద్ధతుడు.
5. రసములు - హాస్య, శృంగారములు కాక మిగిలలిన 6 రసములు కలవు.
6. వృత్తులు - సాత్వతీ, ఆరభటీలు.

6. వ్యాయోగము

1. కథావస్తువు - ప్రసిద్ధ పౌరాణికము.
2. సంధులు - గర్భ, విమర్శసంధులు లేని 3 సంధులు కలవు.
3. అంకం - 1.
4. నాయకుడు - ధీరోద్ధతుడు.
5. రసములు - శృంగార, హాస్యములు కాక మిగిలిన 6 రసాలు కలవు.
6. వృత్తులు - సాత్వతీ, ఆరభటీలు.

ఈ రూపకంలో స్త్రీపాత్రల న్యూనత, పురుషపాత్రల ఆధిక్యము కలదు.

7. సమవకారము

1. సంధులు - విమర్శసంధి కాక మిగిలిన 4 సంధులు కలవు.
2. కథావస్తువు - దేవ-దానవులకు సంబంధించిన ప్రసిద్ధ పౌరాణికము.
3. అంకములు - 3
4. నాయకులు - ధీరోదాత్త, ధీరోద్ధత స్వభాముగల 12 మంది నాయకులు కలరు.
5. రసము - వీరము.
6. వృత్తులు - సాత్వతీ, ఆరభటీలు.

8. వీథీ

1. కథావస్తువు - కల్పితము.
2. అంకము - 1.
3. నాయకుడు - శృంగార ప్రియుడు.
4. రసము - శృంగారము.
5. వృత్తి - కైశికీ.

9. అంకము

1. కథావస్తువు - ప్రసిద్ధ పౌరాణికము.
2. అంకము - 1.
3. నాయకుడు - ప్రాకృతపురుషుడు.
4. రసము - కరుణము.
5. వృత్తి - ఆరభటీ.

10. ఈహామృగము

1. సంధులు - గర్భ-విమర్శసంధులు కాక మిగిలిన 3 సంధులు కలవు.
2. కథావస్తువు - మిశ్రితము.
3. అంకములు - 4.
4. నాయకుడు - ధీరోద్ధతుడు.
5. రసము - శృంగారము.

-0-

4.3.3.4. రసవిరోధము మరియు వాటి పరిహారములు :-

1. కావ్యములో ఒకటి కంటే ఎక్కువ రసముల సమావేశము కనిపించును. ఇటువంటి స్థితిలో ఈ రసములకు పరస్పరము విరోధము సంభవించునేమో అని కవి పరిశీలించుకోవాలి. అదే విధంగా ప్రముఖభావానికి లేక ప్రసిద్ధ ప్రధానరసానికి భంగము కూడా వాటిల్లకుండా జాగ్రత్త పడాలి.
2. స్థాయిభావమును లేక భావమును నిర్వచించునపుడు దశరూపకకారుడు ఇలా చెప్పెను - అది లవణాకరము వలె అన్ని వస్తువులను ఆత్మసాత్ చేసుకోవలెను. ఆ లవణము, ఆ వస్తువును కూడా ఉప్పగా మార్చును. స్థాయిభావము కూడా అటువంటిదే. ఇది సజాతీయ-విజాతీయభావాలను స్థాయిభావంగా మార్చును అని.

विरुद्धैरविरुद्धैर्वा भावैर्विच्छिद्यते न यः ।
आत्मभावं नयत्यन्यान् स स्थायी लवणाकरः ।।

3. భావముల పరస్పరవిరోధము రెండు రకాలుగా ఉండవచ్చును. ఆ భావములు ఒకే కావ్యంలో కలిసికట్టుగా ఉండవు. లేక పరస్పరము బాధకము కాగలవు. వాటిలో బాధ్య-బాధక భావముండును.
4. వ్యభిచారీ భావములకు స్థాయీభావముతో పాటు ఎటువంటి విరోధమూ ఉండదు. పైగా అవి ఒకే చోట ఉండలేవు. అవి స్థాయీభావమునకు అంగములుగా మారి కావ్యములో వస్తూ ఉంటాయి అను విషయము ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. వాటిలో పరస్పరము బాధ్య-బాధక భావములు కూడా ఉండవు. ఎందువలననగా, అంగములు అగుటవలన వ్యభిచారీభావములు స్థాయీభావమునకు విరోధములు కాలేవు.

5. స్థాయీభావమునకు లేక రసమునకు విరోధకారణము వేరు వేరుగా ఉండును. (స్థాయీభావమునకు లేక రసమునకు ఎటువంటి విరోధమూ లేదు).

   ఉదాహరణకు మాలతీమాధవనాటకంలో శృంగారము రసము. 5వ అంకములో బీభత్సరసము చిత్రించబడినది. ఇటువంటి స్థితిలో ఇది విరోధమా? అని ప్రశ్నించినచో, విరోధము కాదు. మాలతీమాధవ నాటకంలో ఒకచోటే శృంగార-బీభత్సరసముల నిబంధన విరోధము కాదు. ఎందువలననగా, ఈ రెండింటి యొక్క ఆలంబనములు వేరు వేరు. శృంగారరసమునకు ఆలంబనము మాలతీ. బీభత్సరసమునకు ఆలంబనము స్మశానము. అక్కడే రౌద్ర రసము యొక్క వర్ణన కూడా కలదు. అక్కడ అఘోరఘంటుడైన కాపాలికుడు మాధవుని క్రోధమునకు ఆలంబనమగుచున్నాడు.

6. ఒకవేళ వేరు వేరు ఆలంబనములతో విరోధరసాలను వర్ణించినట్లైతే, అప్పుడు విరోధముండదు. అప్పుడు ఒకటి మరొకటిని బాధించదు.

7. రెండు పరస్పరవిరోధరసాల యొక్క విరోధమును పరిహరించుటకు రెండురసాల మధ్యలో రెండురసాలకూ విరోధము లేని రసమును వర్ణించవలెను.

8. ఒకే రసము ప్రధానమైనప్పుడు ఇతర విరోధిరసములను లేక అవిరోధిరసములను ఆ ప్రధాన రసమునకు అంగములుగా భావించి విరోధాన్ని పరిహరించవలయును.

9. కొన్ని కావ్యములలో అన్ని రసములకు సమప్రాధాన్యము కనిపించుచున్నది. ఇటువంటి కావ్యములలో రసవిరోధాన్ని ఎట్లా పరిహరించగలము? అను శంక కలిగినపుడు వృత్తికారుడైన ధనికుడు అనేక కావ్య-పద్యములను మన ముందుంచుచున్నారు. అక్కడ ఒకటి కంటే ఎక్కువ భావములకు సమప్రాధాన్యము కనిపించుచున్నది.

వృత్తికారుడయిన ధనికుడు ఈ శంకను నిరాకరించుచు, ఇటువంటి స్థలములలో కూడా ప్రధానభావము లేక ప్రధానరసము ఒక్కటే ఉండును, ఇతర రసములు లేక భావములు అప్రధానములవుతాయి.

ఉదాహరణకు -

१. एक्कत्तो रुअइ पिआ अण्णत्तो समरतूरणिग्घोसो ।
पेम्मेण रणरसेण अ भडस्स डोलाइअं हिअअम् ।।

२. एकेनाक्ष्णा प्रविततरुषा वीक्षते व्योमसंस्थं
भानोर्बिम्बं सजललुलितेनापरेणात्मकान्तम् ।
अह्नश्छेदे दयितविरहशङ्किनी चक्रवाकी
द्वौ संकीर्णौ रचयति रसौ नर्तकीव प्रगल्भा ।।

మొదటి ఉదాహరణలో ఒక వీరుడు సమరయాత్రకు సిద్ధమయ్యేను. యుద్ధానికి వెళ్ళుటకు మునుపే అతడు ప్రియురాలి నుండి వీడ్కోలు తీసుకొనుచున్నాడు. వీడ్కోలు తీసుకొను సమయములో ప్రియురాలు ఏడ్చి తన దుఃఖాన్ని తెలియపరుచుచున్నది. మరోవైపు ప్రియురాలు ఏడవటం వలన అతని హృదయంలో ప్రేమ సంచరించుచున్నది. మరోవైపు యుద్ధములో సన్నాయి వంటి సన్నని వాయిద్యముతో వెలువడే నినాదముచే హృదయంలో వీరత్వము సంచరింపజేస్తున్నది. ఈ విధంగా యుద్ధవీరుని మనస్సు ప్రేమపై, వీరత్వముపై

సంచరించుచున్నది. మరియు సందేహపు ఊయలలో ఊగుచున్నది. అటా! ఇటా! అని శంకించే వారు ఇక్కడ రెండు రసాలైన శృంగార-వీరములకు సమప్రాధాన్యమును అంగీకరించెదరు.

ధనికుడు ఈ శంకను నిరాకరించుచూ ఇక్కడ వీర రసానికే ప్రాధాన్యము కలదు. శృంగార రసమునకు గౌణత కలదు అని. మరియు ఈ శృంగారరసము ఆ వీరరసాన్ని పోషించుచున్నది అని తెలియజేసెను. పై శ్లోకములోని, భటస్య పదము కూడా ఈ విషయాన్నే తెలియజేయుచున్నది.

రెండవ ఉదాహరణలో సంధ్యాసమయములో సూర్యాస్తముచే ఉత్పన్న మైన చక్రవాకి యొక్క విరహ దశను వర్ణించుచున్నాడు - 'సూర్యాస్తమగుచున్నది, సూర్యబింబము పశ్చిమదిశలో మునిగిపోబోవుచున్నది. రాత్రి వచ్చునేమో అనే భ్రమతో భవిష్యత్తు ప్రియుని విరహాన్ని శంకించుచున్న చక్రవాకి, సూర్యబింబాన్ని ఒక కంటితో కోపంగా చూచుచున్నది. చక్రవాకి యొక్క రెండవ కంటిచూపు ప్రియునిపై నిలిచి ఉన్నది మరియు ఆ కంటిలో కన్నీరు నిండి ప్రవహించుచున్నది'. ఈ విధంగా చక్రవాకి ఒక నిపుణురాలైన నర్తకి వలె ఒకేసారి రెండు రసాలను వ్యంజింపజేయుచున్నది. ఇక్కడ చక్రవాకి ఒకవైపు క్రోధమును అనుభవించుచున్నది మరియు మరోవైపు విరహ విదగ్ధతను అనుభవించుచున్నది.

ఈ విధంగా ఈ పద్యములో ఒకేసారి - రతి, శోకము, క్రోధముల వ్యంజన అగుచున్నది. సందేహము లేవనెత్తే వారిలో ఇక్కడ 3 భావాలకు సమప్రాధాన్యము కలదు.

ధనికుడు ఈ అభిప్రాయాన్ని ఏకీభవించుటలేదు. ఇక్కడ రసవిరోధాన్ని నిరాకరిస్తూ ఇలా చెప్పుచున్నారు - ఈ కావ్యములో ముఖ్యంగా భవిష్యద్విప్రలంబము కలదు. కనుక ఇక్కడ అన్ని భావాలకూ సమప్రాధాన్యముండదు.

'ఏకేన అక్ష్ణా' మొదలగు వాటిలో మొత్తం వాక్యం భవిష్యద్విప్రలంభవిషయము. కనుక ఇక్కడ అనేక భావాలకు స్థానము లేదు. రసశాస్త్రము యొక్క ఇతర గ్రంథలలో ఏ ఏ రసము ఏ ఏ రసానికి విరోధమని విశదంగా వర్ణన లభించుచున్నది.

ఉదాహరణకు - శృంగారరసమునకు రౌద్రరసము విరోధము, శాంతమునకు కరుణ విరోధము.

దశరూపకకారుని ప్రధాన లక్ష్యము నాట్యశాస్త్రము యొక్క సిద్ధాంతాలను సంగ్రహంగా తెలియజేయటం. ఈ ఉద్దేశ్యము చేతనే దశరూపకకారులైన ధనంజయ-ధనికులు అనావశ్యకములైన విషయములను విస్తృతంగా చర్చించడం ఇష్టం లేక పరస్పరవిరోధిరసాల యొక్క సంపూర్ణపట్టికను ఇవ్వలేదు. అయినప్పటికినీ వారు చెప్పిన రసవిరోధము, వాటి పరిహారము సూత్రప్రాయమై గొప్పగా ఉన్నది.

-0-

5. ధనంజయ-ధనికుల సిద్ధాంతములు :-

సాహిత్య, నాట్య మరియు రసశాస్త్రాల సంబంధములో కొన్ని స్థలాలలో తమ సిద్ధాంతమును వ్యక్తపరచిరి. ధనికుని ఈ సిద్ధాంతాలను 3 శీర్షికములలో విభజన చేయవచ్చును. అవి -

1. ధనిక-ధనంజయుల ద్వారా వ్యంజనా వృత్తి యొక్క నిషేధము.

2. రసనిష్పత్తివిషయములో ధనికుని వాదము.

3. ధనిక-ధనంజయుల ద్వారా నాట్యములో శాంతరసనిషేధము.

1. ధనంజయుడు మరియు వ్యంజనా వృత్తి :-

1. ధనంజయుడు మరియు ధనికుడు ఇద్దరే భాట్టమీమాంసకుల ద్వారా మిక్కిలిగా ప్రభావితులైనారు. వీరు అభిధా, లక్షణా మరియు తాత్పర్యము అను మూడు వృత్తులనే అంగీకరించినట్టుగా తెలియుచున్నది. ధ్వనివాది యొక్క కొత్త కల్పన తురీయ వృత్తి అయిన వ్యంజనావృత్తిని వీరు అంగీకరించలేదు.
2. భాట్ట మీమాంసకులు వ్యంజనావృత్తిగమ్య మైన ప్రతీయమానార్థమును తాత్పర్యార్థముకంటే భిన్నంగా తలుచుట లేదు. వారి మతానుసారము ప్రతీయమానమైన అర్థము యొక్క ప్రతీతి తాత్పర్యవృత్తిచేతనే కలుగుచున్నది.
3. ధ్వనివాది రసమును వ్యంగ్యముగా తలచెను, మరియు దాని ప్రతీతికై వ్యంజనావ్యాపారమును కల్పించెను.
4. ధనికుడు 4వ ప్రకాశలో ఈ మతాన్ని ఖండించుచూ తన మతమును ప్రతిష్ఠాపించెను. అది ఏమిటనగా స్థాయిభావాలు (రసము కూడా) విభావాదుల ద్వారా ప్రతీతమయ్యే వాక్యార్థమే.

ఉదాహరణకు - ఏదో ఒక వాక్యరూపములో చెప్పబడిన లేక ప్రకరణాదులచే బుద్ధిస్థమైన క్రియ కారకాలతో కూడినదై వాక్యార్థంగా మారుచున్నది.

वाच्या प्रकरणादिभ्यो बुद्धिस्था वा यथा क्रिया।
वाक्यार्थः कारकैर्युक्तः स्थायीभावस्तथेतरैः।।

ధనంజయుని ఈ కారికకు వాక్యార్థమేమీ లేదు. కేవలం తాత్పర్యమే కలదు. మరియు వృత్తికారుడైన ధనికుడు దీనిని స్పష్టంగా తాత్పర్యశక్తిగమ్యమని తలచెను.

ఈ కారిక యొక్క ఉపోద్ఘాతములో వృత్తికారుడైన ధనికుడు మొట్టమొదట ధ్వనికారుని మతమును ప్రస్తావించెను. అది ఏమిటనగా, కావ్యము మరియు రసములో లేక విభావాదులలోనూ వాచ్య-వాచకభావము లేక లక్ష్య-లక్షకభావమును అంగీకరించుట లేదు. రసము యొక్క వాచకమైన శృంగారాదిశబ్దముల ప్రయోగము కావ్యములో ఉండదు. ఒకవేళ ఉన్నచో రసప్రతీతి కలిగినచో అప్పుడు వాచ్య-వాచకసంబంధమును అంగీకరించాలి. అంగీకరించనట్లైతే శృంగారాదిశబ్దముల ప్రయోగమున్ననూ రసప్రతీతి తప్పక కలుగవలెను అన్నది ఆవశ్యకము కాదు. వాచ్య-వాచకభావము నంగీకరించిన పిదప కావ్యము యొక్క వాచ్యార్థము తెలుసుకొనుటకు ప్రతిఒక్క వ్య క్తికీ రసానుభూతి కలిగియుండాలి. కానీ ఇలా జరుగుట లేదు, రసప్రతీతిని సహృదయుడే పొందుచున్నాడు. లక్షణాశక్తి ద్వారా రసప్రతీతిని అంగీకరించినచో ఈ ఆపత్తి కలుగును. ఏమిటనగా, కావ్యము యొక్క ముఖ్యార్థము చక్కగా తెలియుచున్నది. అందువలన ఇక్కడ ముఖ్యార్థబాధను అంగీకరించలేము. మరియు ముఖ్యార్థబాధ లేకుండా లక్షణాశక్తి ప్రవేశము కుదరదు. అందువలన రసము మరియు విభావాదులలో పరస్పరము ఏదో ఒక సంబంధమును అంగీకరించాలి. వాస్తవంగా విభావాదులు వ్యంజన ద్వారా రసమును అభివ్య క్తపరచుచున్నవి. ఈ విధంగా వీటిలో పరస్పరము వ్యంగ్య-వ్యంజకభావము కలదు.

వృత్తిలో ధనంజయుడు ఆనందవర్ధనుని ధ్వన్యాలోకము నుండి ఉదాహరణ ఇచ్చుచూ ధ్వనికారుడైన ఆనందవర్ధనుని మతములను పూర్వపక్షరూపములో ప్రస్తావించెను. ధ్వనికారుని యొక్క వ్యంజనను మరియు వ్యంగ్యార్థమును ఖండించుచూ ధనికుడు పై కారిక యొక్క వృత్తిలో తన సిద్ధాంతపక్షాన్ని ప్రతిష్ఠాపించెను. అతని మతముచే స్థాయిభావము మరియు రసము కావ్యము యొక్క వాక్యార్థము లేక తాత్పర్యార్థము అగుచున్నది.

వైదికం, లౌకికం ఏ వాక్యమైనా కావ్యపరకమే అగుచున్నది. ఇలా కానిచో అది ఉన్మత్తప్రలపితమే అగును. వాక్యము యొక్క శబ్దముల పని లేక లక్ష్యము ఆనందోద్భూతియే. ఆనందోద్భూతికి కారణము విభావాదులతో కూడిన స్థాయీభావమే.

వాక్యము యొక్క అభిధాశక్తి ఆయా విభావాదులను ప్రతిపాదించుచున్నది. మరియు వాటిద్వారా రసరూపములో పర్యవసించుచున్నది.

కావ్యశబ్దముల యొక్క పదార్థము విభావాదులే. వాక్యార్థము స్థాయీభావము మరియు రసము. ఈ విధంగా వాటిలో వాచ్య-వాచకభావమునంగీకరించాల్సి ఉన్నది. ఇక్కడ తన ఇతర గ్రంథమైన కావ్యనిర్ణయము నుండి వారు కొన్ని కారికలను ఉద్ధరించుచూ ఈ మతాన్ని స్పష్టపరచుచున్నారు.

కావ్యము యొక్క ప్రతీయమానార్థము తాత్పర్యార్థము కంటే భిన్నమైన ఏ వస్తువూ లేదు. అందువలన దానిలో ధ్వనిని కల్పించటం మంచిది.

X X X X X తాత్పర్యార్థము ఇంతవరకే కలదు. ఇంతకుమించి లేదని మనము చెప్పలేము.

తాత్పర్యార్థము అనేది ఏదో ఒక కొలమానమైన పదార్థము కాదు. వస్తుతః తాత్పర్యార్థమనేది వక్త యొక్క కార్యము, వివక్షిత పదార్థము వరకు ఉండగలదు.

तात्पर्यानतिरेकाच्च व्यञ्जनीयस्य न ध्वनिः।

X X X X X

एतावत्येव विश्रान्तिस्तात्पर्यस्येति किं कृतम् ।
यावत्कार्यप्रसारित्वात् तात्पर्यं न तुलाधृतम्।।

ఈ విధంగా ధనంజయ-ధనికులకు వ్యంజనావృత్తి లేక రసానికి వ్యంగ్యత్వము అంగీకారము కాదు.

-0-

2. ధనంజయ-ధనికుల రససంబంధమతము ః-

ధనంజయ-ధనికులు రసమును వ్యంగ్యంగా అంగీకరించుట లేదు. వారు విభావాదులలోనూ మరియు రసములలోనూ భావ్య-భావకసంబంధమును అంగీకరించుచున్నారు. వారి మతములో విభావదులు లేక కావ్యము భావకములు. రసాదులు భావ్యములు. భట్టనాయకుని మతములో రసనిష్పత్తివిషయంగా రెండు వ్యాపారాలను కల్పించెను. అవి - 1. భావకత్వవ్యాపారము, 2. భోజకత్వవ్యాపారము.

ధనంజయ-ధనికులు భావకత్వవ్యాపారాధారంగా రసనిష్పత్తివిషయంలో భావ్య-భావకసంబంధాన్ని కల్పించుచున్నారు. భరత రససూత్రమునకు అర్థము ధనంజయుని మతానుసారము నిర్వచించినచో నిష్పత్తిశబ్దానికి అర్థము భావన అగును. సామాజికులు శృంగారాదిరసముల యొక్క భావన చేస్తూంటారు గనుక 'భావము' అని చెప్పవచ్చును.

भावाभिनयसम्बन्धान् भावयन्ति रसानिमान् ।
यस्मात्तस्मादमी भावा विज्ञेया नाट्ययोक्तृभिः ।।

ఎట్లైతే బాలకులు మట్టి యొక్క గుఱ్ఱము, ఏనుగులతో ఆడుకొనుచూ వాటినుండి రసానందమును పొందుచున్నారో అట్లే, సామాజికులు నాటకాదులలో నటుల ద్వారా అర్జునాదుల యొక్క అభినయమును చూచి వారిని అర్జునాదులుగా భావించి, వారినుండి ఉత్సాహాదులను ఆస్వాదిస్తుంటారు.

क्रीडतां मृन्मयैर्यद्वद् बालानां द्विरदादिभिः ।
स्वोत्साहः स्वदते तद्वच्छ्रोतृणामर्जुनादिभिः ।।

ఈ విధంగా ధనంజయ-ధనికుల రససిద్ధాంతాలలో 3 విషయాలు లభించుచున్నవి. అవి -

1. రసము వ్యంగ్యము కాక కావ్యము యొక్క తాత్పర్యార్థమగుచున్నది.
2. రసమునకు భావన ఉండును, విభావాదులలో మరియు రసములో పరస్పరము భావ్య-భావక భావము కలదు.
3. నటాదులు సామాజికుని కొరకు రామాదులుగా మారుచున్నారు. ఎట్లైతే బాలకుల కొరకు మట్టి యొక్క ఏనుగు, గుఱ్ఱములు నిజమైన ఏనుగు, గుఱ్ఱములుగా మారుచున్నావో అట్లు నటాదులు రామాదులుగా మారుచున్నారు.

ఇప్పుడు మనము ఒకసారి లోల్లట-శ్రీశంకుక-భట్టనాయకాదుల మతమును గుర్తుచేసుకుందాము.

1. లోల్లటుడు వ్యంగ్యార్థమును దీర్ఘ-దీర్ఘతర-అభిధావ్యాపారజన్యముగా అంగీకరించెను.
2. ధనంజయుని మతములో మొదటి అంశములో లోల్లటుని ప్రభావము కలదు. ధనంజయుని రసము యొక్క భావన కల మతము భట్టనాయకుడు అందించినదే. భట్టనాయకుడు నిష్పత్తి శబ్దానికి అర్థము భుక్తి అని పలికెను, భావన అని కాదు. అయినప్పటికీ భావన కూడా ఇతని మతములో లభించుచున్నది.
3. ధనంజయుని మతము యొక్క 2వ అంశము భట్టనాయకుని మతమును నవీకరించటమే.
4. 3వ మతము శ్రీశంకుకుని నుండి స్వీకరించినది. ఇది స్పష్టము. నటుని ద్వారా అనుకార్యులైన రామాదుల యొక్క అభినయము చూచి సామాజికుడు అతనిని రామాదులుగానే భావించును. ఈ విషయంలో శ్రీశంకుకుడు రామాదులరూపంలో రంగమంచముపై వచ్చిన నటుని యొక్క తులనను చిత్రతురగముతో చేసెను. మరియు చిత్రతురగాదిన్యాయమును కల్పించెను. ధనంజయ-ధనికుల మట్టి ఏనుగు మొదలగువాటి యొక్క ఉదాహరణలను శ్రీశంకుకుని ఉదాహరణలకు 2వ ప్రకారమే.

ఈ విధంగా ధనంజయుని రససంబంధమతములో అతని వాదనలో ఏదియూ కొత్త కల్పన లేక పైన పేర్కొన్న ముగ్గురు ఆచార్యుల సమ్మిశ్రమమే అగుచున్నది. ఇది స్పష్టము.

-0-

3. ధనంజయుని ద్వారా నాట్యములో శాంతరసము యొక్క నిషేధము :-

ధనంజయుడు 4వ ప్రకాశము యొక్క 35వ కారికలో, **'శమము'** అను పేరుగల స్థాయీభావాన్ని నిషేధించుచూ ఇలా స్పష్టంగా తెలిపెను -

रत्युत्साह-जुगुप्साः क्रोधो हासः स्मयो भयं शोकः ।
शममपि केचित्प्राहुः पुष्टिर्नाट्येषु नैतस्य ।।

ఈ కారిక యొక్క వృత్తిలో ధనికుడు శమము యొక్క స్థాయీభావమును మరియు శాంతరసమును తిరస్కరించుచూ పేర్కొనెను. ముందుగా, శమవిరోధి అయిన 3 మతాలను మన ముందు ఉంచుచున్నారు.

1. కొంతమంది శాంతరసాన్ని అస్సలు అంగీకరించరు. ఎందువలననగా, భరతముని శాంతరసము యొక్క విభావాదుల ప్రతిపాదనను, దాని లక్షణమునివ్వలేదు.
2. కొంతమంది శాంతరసాన్ని అంగీకరించకపోవటానికి కారణమేమిటనగా, అనాది కాలంగా వచ్చుచున్న రాగద్వేషాలు నష్టమగుట అసంభవము.
3. కొంతమంది శాంతరసమును వీర-బీభత్సాదిరసములలో అంతర్భావము చేయుచున్నారు. ధనంజయుడు శమభావము లేక శాంతరసము యొక్క నిషేధము కేవలము నాటకాదిరూపకాలలోనే చేయుచున్నారు. శమములో సమస్త వ్యాపారముల ముగింపు ఉండాలి. ఈ వ్యాపారపరిసమాప్తి అభినయించుటకు కుదరనిది. అనభినేయమగుటవలన శాంతరసము యొక్క స్థితి నాటకాలలో స్వీకరించలేని స్థితి వచ్చుచున్నదని ధనంజయుడు పేర్కొనెను.

ఈ సంర్భములో మరి ఒక ప్రశ్న వచ్చుచున్నది. ఏమిటనగా ? బుద్ధుడు, ధర్మరాజు, జీమూతవాహనుడు మొదలగువారిలో శాంతరసము యొక్క ఉనికి కనిపించుచున్నది.

కొంతమంది ఇటువంటివారిని ధీర-ప్రశాంతకోటికి చెందిన నాయకులుగా కూడా అంగీకరించి భ్రమించుచున్నారు. వారు నాగానందనాటకంలో శాంతరసమును అంగీకరించుచున్నారు. వారికి ధనికుడు క్రింది విధంగా సమాధానమిచ్చుచున్నాడు.

నాగానందనాటకంలో నాయకుడు జీమూతవాహనుడు. అతడు ఒకవైపు మలయవతి యొక్క ప్రేమలో పడతాడు. మరోవైపు విద్యాధరచక్రవర్తిత్వాన్ని పొందుతాడు. ఈ రెండు విషయాలూ శమభావానికి విరుద్ధములు. వాస్తవంగా జీమూతవాహనుడు దయా-వీరుడు.

అట్లే నాగానంద నాటకంలో వీరరసమే కలదు. ఈ వీరరసానికి మలయవతి యొక్క ప్రేమ మరియు విద్యాధరచక్రవర్తిత్వలాభములతో ఏ విరోధము కూడా ఉండదు. ఈ నిర్ణయముతో స్పష్టమైనదేముటనగా, 'నాటకములో శాంతరసము యొక్క ఉనికిని అంగీకరించకూడదు' అని.

-0-

6. భారతీయరంగమంచము :-

దృశ్యకావ్యములైన రూపకాలు రంగమంచముపై అభినయించబడతాయి. ఈ కారణముచేతనే రంగమంచముతో పాటు రూపకాలకు ఘనిష్ఠ సంబంధము కలదు. భరతుని నాట్యశాస్త్రంలో నేటికి 2000 సంవత్సరాలకు పూర్వమే భారతీయ రంగమంచము యొక్క ప్రస్తావన కనిపించుచున్నది. ధనంజయుడు తన దశరూపకములో రంగమంచమును ప్రస్తావించలేదు. ధనంజయుని లక్ష్యము సంపూర్ణనాట్యశాస్త్రము విషయాలను విశదంగా వివేచించుట కాదు.

భరతుడు నాట్యశాస్త్రంలో నాట్యగృహాలను విశదంగా వర్ణించెను. వారి మతంలో నాటకాదుల అభినయము 3 రకాలైన నాట్యగృహాలలో జరుగును. అవి1. ఉత్తమ, 2. మధ్యమ, 3. అధమ శ్రేణికి చెందివున్నవి.

మొదటి రకము 108 హస్తప్రమాణములుండును, రెండవది 64 హస్తప్రమాణములుండును, మూడవది 32 హస్తప్రమాణములుండును.

సమస్త నాట్యగృహాలను రెండు భాగాలలో విభజించవచ్చును. 1. రంగమంచము, 2. ప్రేక్షకులు కూర్చొను స్థలము.

1. ప్రేక్షకులు కూర్చొను స్థలములో బ్రాహ్మణులు, క్షత్రియులు, వైశ్యులు మరియు శూద్రులు కూర్చునుటకు వేర్వేరుగా స్థలములు కేటాయించెదరు.
2. ప్రతి ఒక్క ధర్మానికి చెందిన వ్యక్తులు కూర్చొనుటకు ఆ స్థలాలలో ఆ సంకేతముగల స్తంభముండును.
3. బ్రాహ్మణులు కూర్చొను స్థలములో శ్వేతస్థంభముండును. క్షత్రియ-వైశ్య-శూద్రులు కూర్చొను స్థలాలలో క్రమముగా రక్త-పీత-నీలస్తంభాలుండును.
4. సామాజికులు కూర్చొను ఆసనములు కొయ్య లేక ఇటుకలతో నిర్మించినవై ఉంటాయి. సామాజికులు కూర్చొను స్థలమునకు ముందు రంగమంచముండును.

ద్వితీయ శ్రేణికి చెందిన నాట్యగృహాలలో ఈ రంగమంచము 8- హస్తప్రమాణముల పొడుగు మరియు 8 హస్తప్రమాణముల వెడల్పుండును. దీని యొక్క చివరలో రంగశీర్షముండును. దాని వెనుక నేపథ్యగృహముండును. రంగమంచము యొక్క వెనుక భాగంలో పటము లేక జవనిక ఉండును.

రంగమంచమును - రంగశీర్షము, రంగమధ్యము, రంగపృష్ఠము అని 3 భాగాలుగా విభజించవచ్చును. రంగమంచము యొక్క రెండు వైపులా ద్వారాలుండును. అటునుంచీ పాత్రలు ప్రవేశిస్తాయి.

భరతుడు నాట్యశాస్త్రములో 3 రకాలైన నాట్యగృహాలను పేర్కొనెను.

1. మొదటి నాట్యగృహము దీర్ఘచతురశ్రాకారంగా ఉండును. దీని యొక్క పొడుగు అధికంగానూ, వెడల్పు తక్కువగానూ ఉండును.
2. రెండవరకమైన నాట్యగృహము చతురశ్రాకారంలో ఉండును. దీని పొడుగు-వెడల్పు సమానంగా ఉండును.
3. మూడవ రకమైన నాట్యగృహము త్రికోణాకారంలో ఉండును. దీనిని త్ర్యస్రమంటారు. వీటిలో ప్రతి ఒక్క దానిలో సామాజికులు కూర్చునుటకు మరియు రంగమంచము యొక్క విభిన్నభాగముల విభజన, వాటి యొక్క నిర్మాణము, దాని యొక్క పొడుగు-వెడల్పులపై ఆధారపడి ఉండును.

భారతీయుల రంగమంచము యొక్క అభివృద్ధితోపాటు సంస్కృతనాటకముల వికాసము కూడా అయినది. కాళిదాస-శూద్రక-హర్ష-భవభూతి మొదలగు వారి నాటకాలు రంగమంచముపై ఎంతో ఉత్సాహంగా ఆడబడుతూ ఉంటాయి. మెల్లమెల్లగా భారతీయుల రంగమంచమునకు హ్రాసము కలిగినది. ఏవో కారణాలతో వీటికి రాజాశ్రయముగానీ, లోకాశ్రయముగానీ లభించలేదు. ఫలితంగా నాటకాలలో సిద్ధాంతము మరియు ప్రక్రియల దృష్టితో సమన్వయము కుదరలేదు. సంస్కృతనాటకాలు పాఠ్యనాటకములు కావు. కానీ సంస్కృత నాటకాలు మెల్లమెల్లగా పాఠ్యనాటకములుగా తయారైనవి. మరియు వీటి యొక్క ఒకే లక్ష్యము నాట్యశాస్త్రము యొక్క సిద్ధాంతాలను ఉదాహరణలరూపంలో తెలియజేయుటయే.

ఈ నాటకాలలో మెల్లమెల్లగా శ్రవ్యకావ్యము పెరిగినది. ఈ విధంగా యవనులు భారతదేశములో ప్రవేశించిన తరువాత భారతీయుల రంగమంచము మరియు సంస్కృతనాట్యసాహిత్యము ఇవి రెండూ తమ ప్రాచీన సంవృద్ధిని కోల్పోయినవి.

-0-

సింధుశ్రీ కే.బి. ఎం.ఎ. సంస్కృతం

శ్రీవేంకటేశ్వర వేదవిశ్వవిద్యాలయం,

తిరుపతి - 517 502

विषयसूची

प्रथमः प्रकाशः

अनुबन्धाः (99-118)

श्रीधनञ्जयविरचितम्

दशरूपकम्

श्रीधनिककृतावलोकसहितम्

प्रथमः प्रकाशः

मङ्गलाचरणम्

इह सदाचारं प्रमाणयद्भिरविघ्नेन प्रकरणस्य समाप्त्यर्थमिष्टयोः प्रकृताभिमतदेवतयोर्नमस्कारः क्रियते श्लोकद्वयेन -

नमस्तस्मै गणेशाय यत्कण्ठः पुष्करायते।
मदाभोगघनध्वानो नीलकण्ठस्य ताण्डवे।। १ ।।

यस्य कण्ठः पुष्करायते - मृदङ्गवदाचरित, मदाभोगेन घनध्वानः - निबिडध्वनिः, नीलकण्ठस्य - शिवस्य, ताण्डवे - उद्धते नृत्ते, तस्मै गणेशाय नमः। अत्र खण्डश्लेषाक्षिप्यमाणोपमाच्छायालङ्कारः - नीलकण्ठस्य - मयूरस्य, ताण्डवे यथा मेघध्वनिः पुष्करायत इति प्रतीतेः।

డా॥ భోళాశంకరవ్యాసుని చంద్రకళా హిన్దీవ్యాఖ్యానానికి ఆంధ్రానువాదము

గ్రంథారంభానికి ముందు తమ ఇష్టదైవస్మరణచేయుచూ మంగళాచరణం చేసే శిష్టాచారము సంస్కృత గ్రంథకారులలో అలావాటుగా కలదు. ఈ శిష్టాచారాన్ని ప్రమాణంగా తలచి దీనిని పాటించుచూ గ్రంథకారుడైన ధనంజయుడు తన గ్రంథము ఏ విఘ్నములు లేకుండా పూర్తియగుటకు తన ఇష్టదైవమైన గణేశ-విష్ణుమూర్తులకు రెండు శ్లోకాలలో నమస్కారము చేయుచున్నాడు.

నీలకంఠుడైన శివుని తాండవనృత్యం చేస్తూ ఉండగా మదజలపు పరిపూర్ణతచే గంభీరమైన ధీరధ్వని కల ఎవరి కంఠము మృదంగము వలె (ఆచరించుచున్నది) ఉన్నదో ఆ భగవానుడైన గణేశునికి నమస్కారము.

ఇక్కడ నీలకంఠ శబ్దముయొక్క అర్థము మయూరము కూడా అవుతుంది. మయూరపక్షములో అర్థము భావించినచో - **మదాభోగఘనధ్వానః** పదములోని **ఘనధ్వానః** అను ఖండమునకు మేఘధ్వని అని అర్థము. ఈ ఖండశ్లేషాలంకారముచే శివ-గణేశులపై మయూర-మేఘముల ఉపమానోపమేయభావము ఆక్షిప్తము అగుచున్నది. కనుక ఇక్కడ శ్లేషద్వారా ఉపమాఛాయ వ్యంజితమగుచున్నది.

ఎట్లైతే మయూర నృత్యసమయంలో మేఘధ్వని మృదంగము వలె సుశోభితము అగుచున్నదో అట్లే శివుని ఉద్ధతనృత్యసమయంలో గణేశుని గంభీరమైన కంఠధ్వని కూడా మృదంగము వలె సుశోభితమగుచున్నది. నృత్య సమయంలో మృదంగము కూడా ప్రయుక్తమగుచున్నది. అది నృత్యపు తాళ-గతులకు నియామకమగుచున్నది॥1॥

दशरूपानुकारेण यस्य माद्यन्ति भावकाः।
नमः सर्वविदे तस्मै विष्णवे भरताय च।। २ ।।

एकत्र मत्स्यकूर्मादिप्रतिमानामुद्देशेन, अन्यत्रानुकृतिरूपनाटकादिना यस्य भावकाः - ध्यातारो रसिका ा, माद्यन्ति - हृष्यन्ति, तस्मै विष्णवेऽभिमताय प्रकृताय भरताय च नमः।

ग्रन्थोद्देश्यविवेचनम्

श्रोतुः प्रवृत्तिनिमित्तं प्रदर्श्यते -

कस्यचिदेव कदाचिद्दयया विषयं सरस्वती विदुषः।
घटयति कमपि तमन्यो व्रजति जनो येन वैदग्धीम्।। ३ ।।

तं कञ्चिद्विषयं प्रकरणादिरूपं कदाचिदेव कस्यचिदेव कवेः सरस्वती योजयति, येन प्रकरणादिना विषयेणान्यो जनो विदग्धो भवति।

स्वप्रवृत्तिविषयं दर्शयति -

उद्धृत्योद्धृत्य सारं यमखिलनिगमान्नाट्यवेदं विरिञ्चि-
श्चक्रे यस्य प्रयोगं मुनिरपि भरतस्ताण्डवं नीलकण्ठः।
शर्वाणी लास्यमस्य प्रतिपदमपरं लक्ष्म कः कर्तुमीष्टे
नाट्यानां किन्तु किञ्चित् प्रगुणरचनया लक्षणं संक्षिपामि।। ४ ।।

यं नाट्यवेदं वेदेभ्यः सारमादाय ब्रह्मा कृतवान्, यत्सम्बद्धमभिनयं भरतश्चकार - करणाङ्गहारानकरोत्, हरस्ताण्डवमुद्धतं - नृत्तं कृतवान्, लास्यं सुकुमारं नृत्तं पार्वती कृतवती, तस्य सामस्त्येन लक्षणं कर्तुं कः शक्तः? तदेकदेशस्य तु दशरूपस्य संक्षेपः क्रियत इत्यर्थः।

ఏ భగవంతుని మత్స్య-కూర్మాదిదశావతారములను వినిపించుటచే భావుకులైన భక్తులు ప్రసన్నులగుచున్నారో ఆ సర్వజ్ఞుడైన విష్ణుభగవానునికి నమస్కారము! అట్లే ఏ మహర్షులు భరతునిద్వారా నివృత్తములైన నాటకాది రూపకభేదముల అవలోకన-పర్యాలోచనములచే సహృదయులైన సామాజికులు ప్రసన్నులగుచున్నారో ఆ భరతమునికి కూడా నమస్కారము. ॥ 2 ॥

ఏ గ్రంథమైన పాఠక-శ్రోతలను ఆకర్షించడం అవసరము. అందుకోసం అది పాఠకులను, శ్రోతలను ప్రవృత్తులుగా చేయుటకు తెలియజేయునది ఏమనగా - ప్రకరణాదిరూపమైన ఏ విషయమును లేక ఏ గ్రంథమును ఏ కవియైన సర్వాంగపూర్ణంగా తెలియపరచలేడు (నిర్మించలేడు). కాని ఇది సరస్వతీదేవి యొక్క కృపావిషయము - అది ఏమిటనగా - ఏదో ఒక పండితుని ఏదో విషయాన్ని అప్పుడప్పుడు ఈ నెపముచే సంఘటితము చేస్తుంది ఆ విషయపర్యాలోచనతో రెండవ వ్యక్తి జ్ఞానవంతుడు, పండితుడు అగుచున్నాడు. ॥ 3 ॥

विषयैक्यप्रसक्तं पौनरुक्त्यं परिहरति -

व्याकीर्णे मन्दबुद्धीनां जायते मतिविभ्रमः।
तस्यार्थस्तत्पदैस्तेन संक्षिप्य क्रियतेऽञ्जसा।। ५ ।।

व्याकीर्णे-विक्षिप्ते विस्तीर्णे च रसशास्त्रे मन्दबुद्धीनां पुंसां मतिमोहो भवति, तेन तस्य नाट्यवेदस्यार्थस्तत्पदैरेव संक्षिप्य ऋजुवृत्त्या क्रियत इति।

గ్రంథారంభానికి ముందు తన విషయాన్ని ఉల్లేఖించుట కూడా అపేక్షితమే. కనుక దశరూపకకారుడైన ధనంజయుడు తన గ్రంథవిషయాన్ని మరియు దాని పర్యాలోచనలో ఆశ్రితమైన సరణిని తెలియపరుచుచున్నాడు.

1. సమస్తవేదాల ఏ సారాన్నైతే తీసుకుని **బ్రహ్మ** - నాట్యమను పంచమవేదాన్ని సృష్టించాడో,
2. ఏ వేదముతో సంబంధించిన అభినయప్రయోగమును కర-చరణముల సమాయోగ-అంగవిక్షేపములచే **భరతముని** వ్యావహారికరూపంలో పల్లవింపజేసెనో,
3. దేనిలో భగవానుడైన **శివుడు** తాండవనృత్యమును, మరియు భగవతీ **పార్వతీదేవి** లాస్య(కోమల) నృత్యమును సమావేశపరచిరో,

ఆ నాట్యవేదపు సంపూర్ణలక్షణములను ఎవరు నిర్మించగలరు? దేవతల-మహాపురుషులద్వారా నిబద్ధమైన ఈ నాట్యశాస్త్రసరణి యొక్క వివేచన నా వంటి లౌకికప్రాణులకు ఒకవేళ అసంభవమే అయినప్పటికీ ఆ నాట్యలక్షణములు స్వీకరించి (కొన్నింటిని) దశరూపములను సంక్షేపము చేయుచున్నాను. ॥ 4 ॥

నాట్యవేదనిర్వచనాన్ని బ్రహ్మ మరియు భరతమునులు చేసియుండిరి. అయితే మరళా దానినే వర్ణించడం పిష్టపేషణమే (రుబ్బినదే రుబ్బటం) అవుతుంది కదా! అను శంకకు సమాధానం ఇచ్చుచూ గ్రంథకారుడైన ధనంజయుడు ఇలా చెప్పెను - నాట్యశాస్త్రము (రసశాస్త్రము) చాలా విస్తృతమైనది. మరియు అతిగహనమైనది (లోతైనది). అందువలన మందబుద్ధికలవారికి మతిభ్రమించి వాస్తవికజ్ఞానాన్ని తెలుసుకోలేక పోవచ్చును. కాబట్టి ఈ గ్రంథములో ఆ భరతముని ప్రణీతమైన నాట్యశాస్త్రము యొక్క అర్థాలే స్వీకరించి అవే పదాల ద్వారా చక్కగా సంక్షిప్తము చేయబడుచున్నది. అందువలన ఈ గ్రంథము స్వతంత్రపు క్రొత్త గ్రంథముకాక ఆ నాట్యవేదపు లఘురూపమవుతుంది. కనుక ఈ గ్రంథరచనలో పిష్టపేషణము ఏమీ ఉండదు. ॥ 5 ॥

इदं प्रकरणं दशरूपज्ञानफलम्। दशरूपं किं फलमित्याह -

आनन्दनिस्यन्दिषु रूपकेषु व्युत्पत्तिमात्रं फलमल्पबुद्धिः।
योऽपीतिहासादिवदाह साधुस्तस्मै नमः स्वादुपराङ्मुखाय।। ६।।

तत्र केचित् - धर्मार्थकाममोक्षेषु वैचक्षण्यं कलासु च।
करोति कीर्तिं प्रीतिं च साधुकाव्यनिषेवणम्।।

इत्यादिना त्रिवर्गादिव्युत्पत्तिं काव्यफलत्वेनेच्छन्ति तन्निरासेन स्वसंवेद्यः परमानन्दरूपो रसास्वादो दशरूपाणां फलं न पुनरितिहासादिवत् त्रिवर्गादिव्युत्पत्तिमात्रमिति दर्शितम्। **नम** इति सोल्लुण्ठनम्।

ఈ గ్రంథవిషయము లేక ప్రకరణము దశరూపకములు (రూపకభేదాలైన నాటక-ప్రకరణాది దశవిధములు). మరియు ఈ గ్రంథము యొక్క ఫలము - ఈ దశ రూపకముల యొక్క జ్ఞానమే. కాని దశరూపకముల జ్ఞానము వలన కలిగే ఫలితమేమి? అని ప్రశ్నించినచో - రూపకముల యొక్క పర్యాలోచన లక్ష్యము కేవలము వ్యుత్పత్తియో (జ్ఞానమో) లేక లౌకిక జ్ఞానమో కాక రసరూపమైన అలౌకికానందాస్వాదపు అనుభవము అగుచున్నది.

రూపకములు అలౌకికాననందముతో సంబంధించి ఉన్నవి. వీటి లక్ష్యము (ఫలము) సహృదయుని అలౌకికాననందరూపమై రసాన్ని ఆస్వాదింపజేయటం. ఎవరైనా అల్పబుద్ధికలపండితుడు ఈ రూపకముల ఫలమును కేవలము ఇంతియే(జ్ఞానమే) అని తలుస్తాడు. అదెట్లనగా - 'ఎట్లైతే ఇతిహాస-పురాణాదులను చదవటం చేత లౌకికజ్ఞానము ప్రాప్తిస్తుందో అట్లే ఈ రూపకముల వలన లౌకికవ్యుత్పత్తి కలుగుతుంది' అని. ఇటువంటి ఆలోచనలు కల పండితుడు రసము యొక్క ఆస్వాదముతో పరాఙ్ముఖుడు అగుచున్నాడు. ఇతనిలో సహృదయత్వము లేక రసికత లేనే లేదు. ఇటువంటి పండితులకు మా నమస్కారము.

కొంతమంది ఇలా పలుకుచున్నారు - 'సత్కావ్యాలను సేవించుటచే ధర్మ-అర్థ-కామ-మోక్షములైన చతుర్విధపురుషార్థములలో, చతుష్షష్టికళలలో పాండిత్యము లభిస్తుంది. ఇంకా చదువరికి కీర్తి మరియు ప్రీతి (అభిమానం) ప్రాప్తిస్తాయి' - అని. ఇటువంటివారు కూడా కావ్యఫలాన్ని లేక ప్రయోజనాన్ని ధర్మార్థకామముల జ్ఞానంగానే భావించుచున్నారు.

వీరి అభిప్రాయాన్ని ఖండించుచూ ధనంజయుడు ఈ విషయాన్ని ధ్వనింపజేయాలనుకున్నారు - దశరూపకముల అనుశీలనాఫలము స్వసంవేద్యమైన పరమానందరూపమైన రసాస్వాదము. ఇతిహాసాదుల అధ్యయనాల వలె కాదు.

అది త్రివర్గాదులజ్ఞానమునకే కారణము అను ఈ మతప్రవర్తకులైన భామహాచార్యులకు చేసిన నమస్కారము వారిని ఎగతాళి చేయుటకే. ॥ 6 ॥

१. नाट्यम् - रूपकपरिभाषा अथवा रूपकभेदाः

'नाट्यानां लक्षणं संक्षिपामि' इत्युक्तम्, किं पुनस्तन्नाट्यमित्याह–

अवस्थानुकृतिर्नाट्यं–

काव्योपनिबद्धधीरोदात्ताद्यवस्थानुकार ातुर्विधाभिनयेन तादात्म्यापत्तिर्नाट्यम्।

— रूपं दृश्यतयोच्यते।

तदेव नाट्यं दृश्यमानतया रूपमित्युच्यते नीलादिरूपवत्।

रूपकं तत्समारोपात् —

नटे रामाद्यवस्थारोपेण वर्तमानत्वाद्रूपकं मुखचन्द्रादिवत् इत्येकस्मिन्नर्थे प्रवर्तमानस्य शब्दत्रयस्य इन्द्रः पुरन्दरः शक्रः इतिवत्प्रवृत्तिनिमित्तभेदो दर्शितः।

— दशधैव रसाश्रयम्।। ७ ।।

रसानाश्रित्य वर्तमानं दशप्रकारकम्, एवेत्यवधारणं शुद्धाभिप्रायेण। नाटिकायाः सङ्कीर्णत्वेन वक्ष्यमाणत्वात्।

నాట్యముల సంక్షిప్తలక్షణము ఇచ్చుచున్నాను - ఇలా చెప్పగా, ఏమన్నారు? ఈ ప్రశ్న రావటం స్వాభావికమే. అందువలన దీనిని స్పష్టపరుచుచున్నారు - అవస్థను అనుకరించటమే నాట్యము.

ఏ కావ్యంలో నిబద్ధించిన లేక వర్ణించిన ధీరోదాత్త-ధీరోద్ధత-ధీరలలిత-ధీరప్రశాంతస్వభావం కల నాయకుల (మరియు ఆ యా స్వభావం కల నాయికల ఇతరపాత్రల) ఆంగిక-వాచిక-ఆహార్య-సాత్త్వికములనే నాలుగు రకాల అభినయముల ద్వారా అవస్థలను అనుకరణ చేయబడుతుందో అది **'నాట్యము'**.

అవస్థానుకరణము అనగా - ప్రవర్తన-నడవడి, వేశ-భూషలు, ఆలాప-ప్రలాపములు మొదలగు వాటిచే పాత్రల యొక్క ప్రత్యేక అవస్థల అనుకరణము ఈ విధంగా చేయబడుతుంది - నటులలో పాత్రల యొక్క తాదాత్మ్యాపత్తి ఉంటుంది. అది ఎట్లనగా - నటుడు దుష్యంతుని యొక్క ప్రత్యేక ప్రవృత్తిని ఇలా అనుకరించాలి దానిచే సామాజికుడు **'ఇతడు దుష్యంతుడే'** అని భావించాలి. నాట్యసమయంలో దుష్యంత-నటుల మధ్య భేదము ఉండకూడదు. వేరు కాదు ఒక్కరే అనే అభేదజ్ఞానము ఉండాలి.

ఈ నాట్యమే రూపము అని కూడా పిలువబడుతుంది. నాట్యము కేవలము శ్రవ్యము మాత్రమే కాక రంగస్థలముపై అభినయించబడుతుంది. అందువలన ఇది దృశ్యము కూడా అవుతుంది. అనగా చూడబడుతుంది. ఎట్లైతే మనము నీలము-పసుపు మొదలగు రంగులు చూచుచున్నామో అట్లే మన చక్షురింద్రియల విషయాన్ని రూపము అంటారు. అట్లే చక్షుర్గ్రాహ్యము అగుటవలన నాట్యము **'రూపము'** అని కూడా పిలువబడుతున్నది.

१.१. तानेव दशभेदानुद्दिशति -

नाटकं सप्रकरणं भाणः प्रहसनं डिमः।
व्यायोगसमवकारौ वीथ्यङ्केहामृगा इति।। ८ ।।

ननु - डोम्बी श्रीगदितं भाणो भाणीप्रस्थानरासकाः।
काव्यं च सप्त नृत्यस्य भेदाः स्युस्तेऽपि भाणवत्।। इति।

ఇదే నాట్యము రూపము, రూపకము అని కూడా పిలువబడుతున్నది. ఎందువలననగా దీనిలో ఆరోపము చేయబడుతున్నది. ఎట్లైతే రూపకాలంకారములో ముఖముపై చంద్రుని యొక్క ఆరోపము 'ముఖచంద్రుడు (ముఖము అనెడి చంద్రుడు)' అని చేయబడుచున్నదో అట్లే నాట్యములో నటునిపై రామాదిపాత్రావస్థల యొక్క ఆరోపము చేయబడుచున్నది. అందువలన దీనిని రూపకము అని కూడా పిలిచెదరు. ఎట్లైతే ఇంద్రుడు, పురందరుడు, శక్రుడు అను ఈ మూడు పేర్లతో పిలువబడుచున్నాడో అట్లే ఒకే అర్థములో - **'నాట్యము, రూపము, రూపకము'** అను మూడు శబ్దాల ప్రయోగము చేయబడుచున్నది.

రసములపై ఆశ్రితమైన ఈ నాట్యము కేవలము పది విధములు అగుచున్నది. శుద్ధనాట్యము కేవలం పదివిధములే. 10 కి తక్కువ లేవు. 10 కి ఎక్కువా లేవు. నాటిక యొక్క కలయిక రూపకపు శుద్ధభేదాలలో లేదు. దాని వర్ణన ముందు ముందు సంకీర్ణరూపకములలో చేయబోవుచున్నాము. కనుక రూపకశుద్ధభేదములు పదియే.॥7॥

-0-

ఆ పది రూపకభేదాలను పేర్కొనుచున్నారు - 1. నాటకమ్, 2. సప్రకరణమ్ , 3. భాణః, 4. ప్రహసనమ్, 5.డిమః, 6. వ్యాయోగః, 7. సమవకారః, 8. వీథీ, 9. అంకః, 10. ఈహామృగః - అని రూపకభేదములు పది. -

ఈ విషయంలో ఈ ఆశంక కలుగుచున్నది - ఒకానొక గ్రంథకారుని మతము భిన్నము అని. ఉదాహరణకు- 1. డోమ్బీ 2. శ్రీగదితం, 3. భాణః, 4. భాణీ, 5. ప్రస్థానమ్, 6. రాసకమ్, 7. కావ్యమ్ అని నృత్యభేదములు ఏడు(7). ఇవి అన్నియూ భాణము వలెనే ఉంటాయి. ॥ 8 ॥

रूपकान्तराणामपि भावादवधारणानुपपत्तिरित्याशङ्क्याह -

२. नृत्यम्

अन्यद्भावाश्रयं नृत्यम् —

रसाश्रयान्नाट्याद्भावाश्रयं नृत्यमन्यदेव। तत्र भावाश्रयमिति विषयभेदान्नृत्यमिति नृतेर्गात्रविक्षेपार्थत्वेनाङ्गिक-बाहुल्यात्तत्कारिषु च नर्तकव्यपदेशाल्लोकेऽपि च अत्र प्रेक्षणीयकम् इति व्यवहारान्नाटकादेरन्यन्नृत्यम्। तद्भेदत्वाच्छ्रीगदितादेरवधारणोपपत्तिः। नाटकादि च रसविषयम्, रसस्य च पदार्थीभूतविभावादिकसंसर्गात्मक-वाक्यार्थहेतुकत्वाद्वाक्यार्थाभिनयात्मकत्वं रसाश्रयमित्यनेन दर्शितम्। नाट्यमिति च नट अवस्पन्दने इति नटेः किञ्चिच्चलनार्थत्वात् सात्त्विकबाहुल्यम्। अत एव तत्कारिषु नटव्यपदेशः।

यथा च - गात्रविक्षेपार्थत्वे समानेऽप्यनुकारात्मकत्वेन नृत्तादन्यन्नृत्यं तथा वाक्यार्थाभिनयात्मकान्नाट्यात् पदार्थाभिनयात्मकमन्यदेव नृत्यमिति।

ఇట్లే ఇతరరూపకములు కూడా సిద్ధిస్తాయి. రూపకములు పదియే అని నిర్ధారించుట సబబు కాదు. దీనికి సమాధానమిచ్చుచున్నారు -

నాట్య-నృత్యభేదములు ః-

1. భావాశ్రయమైన నృత్యము నాట్యముకంటే భిన్న మైనదే. నాట్యము లేక రూపకము రసముపై ఆశ్రితము. కనుక రెండు భిన్నభిన్నములే. నాట్యము రసాశ్రితము, నృత్యము భావాశ్రితము కావున వాటిలో విషయభేదము కలదు.

2. నృత్యశబ్దము యొక్క వ్యుత్పత్తి **'నృతి-గాత్రవిక్షేపే'** అను ధాతువు నుండి ఏర్పడినది. దీనికి ఆంగక-అభినయపు బాహుళ్యము అని అర్థము. (కాని నాట్యములో నాలుగు రకాల అభినయములు ఉంటాయి.) అట్లే నృత్య-కళావిశారదుడుని **'నర్తకుడు'** అంటారు. (నటుడు అనరు.)

3. ఈ నృత్యము కేవలం దృశ్యవిషయమే (చూడదగినది) అగుచున్నది. ఇక్కడ శ్రావ్యము (వినదగినది) ఏమీ ఉండదు. ఎందువలననగా ఇక్కడ కథనోపకథనములు ఉండవు. లౌకికవ్యవహారములో ఈ నృత్యము ప్రేక్షణీయకము (దృశ్యము) అని పిలిచెదరు.

   అందువలన నాటకాదులైన రూపకముల కంటే నృత్యము మిక్కిలి భిన్న మైనది.

   రూపకములు పదియే అను నిర్ధారణ శ్రీగదితము మొదలగు విషయాలలో సంగతము అగుచున్నది.

1. నాటకాది రూపకములు భావముపై ఆశ్రయించక రసపరకములు అగుచున్నవి. **'రసము'** సమస్తకావ్యపు ఆ వాక్యార్థముతో నిష్పన్నమగుచున్నది. అది కావ్యంలో ప్రయోగించబడిన అర్థరూపాలైన విభావ-అనుభావ-వ్యభిచారి భావముల సంసర్గముతో కూడి ఉంటుంది. అందువలన రసాశ్రయశబ్దానికి అర్థము - వాక్యార్థరూపమైన అభినయమే (అనగా వాచికాభినయపు స్థితియే) రసాశ్రయము అని.

३. प्रसङ्गान्नृत्तं व्युत्पादयति -

— नृत्तं काललयाश्रयम्।

ताल ञ्चत्पुटादिः, लयो द्रुतादिः, तन्मात्रापेक्षोऽङ्गविक्षेपोऽभिनयशून्यो नृत्तमिति अनन्तरोक्तं द्वितीयं व्याचष्टे -

आद्यं पदार्थाभिनयो मार्गो देशी तथा परम्।। ९ ।।

---

2. నాట్యశబ్దపు వ్యుత్పత్తి నట-అవస్పందనే అను ధాతువు నుండి ఏర్పడినది. నట ధాతువునకు అర్థము - 1. అవస్పందన, కొద్దిపాటి చాంచల్యము, కదలిక. కనుక నాట్యములో సాత్త్విక-అభినయము యొక్క బాహుళ్యము ఉంటుంది. అందువలననే నాట్యవిశారదుని - **'నటుడు'** అంటారు.

గాత్రవిక్షేపము యొక్క సమానత వలన రెండూ సమానమైనప్పటికీ నృత్యము నృత్తము కంటే భిన్నమే. ఎందుకనగా - నృత్యములో అనుకరణ ఉంటుంది. నృత్తములో అనుకరణ ఉండదు. ఇదేవిధంగా వాక్యార్థరూపమైన అభినయము కల నాట్యము కంటే పదార్థరూపమైన అభినయము కల నృత్యము కూడా వేరైన విషయమే.

(1. నాట్యములో పాత్రల యొక్క సర్వాంగీణమైన చిత్రణచేయుచూ రసము పరిపుష్టము చేయబడుతుంది. అది భావము యొక్క చివరి పరిపోషణహద్దు. అయితే నృత్యములో కేవల భావముల అభివ్యంజనయే ఉంటుంది. నాట్యములో కథనోపకథనముల ఆవశ్యకత ఉంటుంది. కాని నృత్యములో కేవలము గాత్రవిక్షేపాదుల వలననే భావవ్యంజన ఉంటుంది. నాట్యము లేక రూపకమునకు ఉదా - కాళిదాసకృత అభిజ్ఞానశాకుంతలము. నృత్యమునకు ఉదా - ఉదయశంకరుని భావనృత్యము.)

3. నృత్తము ః-

పై వివేచనలో ప్రసంగవశంగా నృత్తమును పేర్కొన్నారు. అందువలన దాని వ్యుత్పత్తిని పరిశీలించినచో -

1. నృత్తము తాళము మరియు లయములను ఆశ్రయించి ఉండును.
2. నృత్తములో కేవలం అంగవిక్షేపమే ఉంటుంది. 3. ఇక్కడ అభినయము ఉండనే ఉండదు.
4. ఈ నృత్తము తాళము యొక్క ఆధారము పై మాత్రా యొక్క అనుసరణ చేస్తుంది. అట్లే లయాన్ని ఆధారంగా చేసుకొని గతి (ద్రుత-మంద-మధ్య) ని ఆశ్రయించి ఉంటుంది.
5. దీనిలో ఎటువంటి అభినయము ఉండదు. కోరా గాత్రవిక్షేపము ఉంటుంది అయితే అది తాళ-లయముల ద్వారా నియమింపబడి ఉంటుంది.

(1. తాళము సంగీతములో స్వరమాత్రల మరియు నృత్తములో పదవిక్షేపమాత్రల నియామకమై ఉన్నది. ఉదా - సంగీతంలో 16 మాత్రల పదములో మొదటి, 5 వ, 13 వ మాత్రలపై తాళము ఇవ్వబడుతుంది. 9 వ మాత్ర విడువబడుతుంది.

नृत्यं पदार्थाभिनयात्मकं मार्ग इति प्रसिद्धम्, नृत्तं च देशीति। द्विविधस्यापि द्वैविध्यं दर्शयति–

मधुरोद्धतभेदेन तद्द्वयं द्विविधं पुनः।
लास्यताण्डवरूपेण नाटकाद्युपकारकम्।। १०।।

सुकुमारं द्वयमपि लास्यम्, उद्धतं द्वितयमपि ताण्डवमिति। प्रसङ्गोक्तस्योपयोगं दर्शयति– तच्च नाटकाद्युपकारकमिति, नृत्यस्य क्वचिदवान्तरपदार्थाभिनयेन नृत्तस्य च शोभाहेतुत्वेन नाटकादावुपयोग इति।

---

2. ఇదే విధంగా నృత్తములో కూడా తాళము ఉంటుంది. లయము నృత్తము యొక్క గతిని తీవ్రంగానూ, మందంగానూ, మధ్యంగానూ చేయుటలో తగిన సూచన చేస్తుంది.)

ఈ నృత్య-నృత్తములను మరళా వ్యాఖ్యానించుచున్నారు -

1. మొదటిది పదార్థాభినయరూపమైనది అయిన నృత్యము మార్గము అని కూడా పిలువబడుచున్నది.
2. అట్లే నృత్తము దేశీ అని కూడా పిలువబడుచున్నది.
3. శాస్త్రీయపద్ధతిచే సమన్వితము, పదార్థాభినయరూపమైన గాత్రవిక్షేపము నృత్యము అని వ్యవహరింపదగును. ఇది శాస్త్రీయమగుటచే మార్గము అని పేరు.
4. నృత్తములో కోరా గాత్రవిక్షేపము కలదు. అది తాళ-లయసమన్వితము. కానీ శాస్త్రీయము కాదు. అందువలననే దీనిని దేశీ అని పిలుస్తారు. (1. మార్గము లేక నృత్యమునకు ఉదా - దక్షిణదేశంలో ప్రచలితమైన భరతనాట్యము లేక కథకనృత్యము లేక ఉదయశంకరుని భావనృత్యములు. 2. దేశీ లేక నృత్తమునకు ఉదా - లోకనృత్తము. భీలుల గరబము వంటిది). ॥ 9 ॥

నృత్య-నృత్తములు రెండూ మరళా రెండు రెండు విధములు - 1. మధురము, 2. ఉద్ధతము అని.

1. మధురమే లాస్యము అని పిలువబడుతుంది. 2. ఉద్ధతము తాండవము అని పిలువబడుతుంది.

ప్రసంగవశాత్తు చెప్పబడిన ఈ రెండు రకములైన నృత్య-నృత్తములు నాటకాదిరూపకములలో ఉపకారకములగుచున్నవి. అందువలననే నాటకాద్యుపకారకమ్ అనే పదప్రయోగము చేయబడినది. నాటకాదులలో పదార్థాభినయరూపంలో భావాశ్రయమైన నృత్యమును, శోభాజనకమగుటవలన నృత్తమును ప్రయోగిస్తారు.

1. శాస్త్రీయనృత్యములైన కోమలభావముల, ఉద్ధతభావముల వ్యంజనలో భిన్న భిన్న సరణులు ఆశ్రయించబడతాయి. అందువలన ఇది రెండు రకములు - 1. సుకుమారలాస్యము, 2. ఉద్ధత తాండవము.
2. ఇట్లే దేశీనృత్తములో కూడా. లోకనృత్తములలో ప్రయుక్తమయ్యే భైరోజీ, మాతాజీనృత్తములు ఏవైతే మనం గ్రామాలలో చూస్తూ ఉంటామో అవి ఉద్ధతములు అవుతాయి. సావన-హోలీ సందర్భాలలో ప్రచలితమయ్యే కామినుల లోకనృత్యము మధురత్వము సుకుమారత్వముల కొరకు స్వీకరింపబడతాయి. ॥ 10 ॥

अनुकारात्मकत्वेन रूपाणामभेदात् किं कृतो भेद इत्याशङ्क्याह -

वस्तु नेता रसस्तेषां भेदकः —

वस्तुभेदान्नायकभेदाद् रसभेदाद्रूपाणामन्योऽन्यं भेद इति।

१. वस्तुभेदमाह -

— वस्तु च द्विधा।

कथमित्याह–

तत्राधिकारिकं मुख्यमङ्गं प्रासङ्गिकं विदुः।। ११ ।।

प्रधानभूतमाधिकारिकं यथा - रामायणे रामसीतावृत्तान्तः, प्रासङ्गिकं यथा - तत्रैव विभीषणसुग्रीवादिवृत्तान्त इति।

అన్ని రూపకములలో అనుకరణము ఉంటుంది కనుక వాటిలో ఏ భేదము లేదు. అయితే ఈ భేదము ఎందులకు చేయబడుతుంది. ఈ భేదానికి గల కారణమేమి? ఈ ప్రశ్నకు సమాధానమిచ్చుచూ - ఈ పది రూపకములను ఒకదానితో మరోకటిని భిన్నము చేయుటకు మూడు తత్త్వములు కలవు. అవి - **1. వస్తువు, 2. నేత, 3. రసము** అనునవి. వస్తుభేద-నాయకభేద-రసభేదముల దృష్టితోనే ఈ రూపకాలలో పరస్పరభేదము సిద్ధించుచున్నది.

ఈ నాట్యవస్తువు రెండు రకములు - 1. ముఖ్యవస్తువును ఆధికారికము (కథావస్తువు) అని అంటారు. 2. అంగవస్తువును ప్రాసంగికము (కథావస్తువు) అని అంటారు.

నాటకాదిరూపకములలో ప్రధానమైన కథను ఆధికారికము అంటారు. ఉదా - రామాయణకావ్యములో **సీతా-రాముల వృత్తాంతము**.

ఈ ఆధికారికకథకు అంగరూపమైన ఏ ఉపకథల సమావేశము కలదో అవి ప్రాసంగికకథావస్తువులు అని పిలువబడతాయి. ఉదా - రామాయణకథలోనే **విభీషణుని వృత్తాంతము, సుగ్రీవవృత్తాంతము** మొదలగు వృత్తాంతములు. ॥ 11 ॥

१.१. निरुक्त्याऽऽधिकारिकं लक्षयति -

अधिकारः फलस्वाम्यमधिकारी च तत्प्रभुः।
तन्निर्वृत्तमभिव्यापि वृत्तं स्यादाधिकारिकम्।। १२ ।।

फलेन स्वस्वामिसम्बन्धोऽधिकारः फलस्वामी चाधिकारी तेनाधिकारेणाधिकारिणा वा निर्वृत्तम्-फलपर्यन्ततां नीयमानमितिवृत्तमाधिकारिकम्।

१.२. प्रासङ्गिकं व्याचष्टे-

प्रासङ्गिकं परार्थस्य स्वार्थो यस्य प्रसङ्गतः।

यस्येतिवृत्तस्य परप्रयोजनस्य, सतस्तत्प्रसङ्गात् स्वप्रयोजनसिद्धिस्तत्प्रासङ्गिकमितिवृत्तं प्रसङ्गनिर्वृत्तेः प्रासङ्गिकम्। प्रासङ्गिकमपि पताकाप्रकरीभेदाद् द्विविधमित्याह -

सानुबन्धं पताकाख्यं प्रकरी च प्रदेशभाक्।। १३ ।।

दूरं यदनुवर्तते प्रासङ्गिकं सा पताका, सुग्रीवादिवृत्तान्तवत्। पताकेवासाधारणनायकचिह्नवत्तदुपकारित्वात्। यदल्पं सा प्रकरी, श्रमणादिवृत्तान्तवत्।

ఆధికారికశబ్దానికి వ్యుత్పత్తిని చూపుతూ దాని లక్షణాన్ని చెప్పుచున్నారు - ఫలముపై స్వామిత్వాన్ని కలిగి ఉండటాన్ని అధికారము అంటారు. అట్లే ఆ ఫలము యొక్క స్వామిని (యజమానిని) అధికారీ అంటారు. ఆ ఫలము లేక ఫలభోక్తద్వారా ఫలప్రాప్తి పర్యంతము నిర్వాహితవృత్తము లేక కథ ఆధికారికవస్తువు అనబడుతుంది.

ఉదాహరణకు - రాక్షసవధ-సీతాప్రాప్తి-రామరాజ్యస్థాపన రామాయణకథ యొక్క ఫలము. దాని స్వామి లేక భోక్త రాముడు. అందువలన ఆరంభం నుండి రావణవధ-సీతాప్రాప్తి-రాజ్యాభిషేక పర్యంతము గల కథ **'ఆధికారిక-కథావస్తువు'** అవుతుంది. ॥ 12 ॥

ఇక ప్రసంగోపాత్తమైన ప్రాసంగికకథావస్తువు యొక్క వ్యాఖ్యానము చేయబడుతుంది. ఏ కథైతే (వృత్తాంతమైతే) రెండవ (ఆధికారికము యొక్క) ప్రయోజనానికై ఉంటుందో కాని ప్రసంగవశాత్తు దాని స్వయం ఫలము కూడా సిద్ధిస్తుందో అది ప్రాసంగికవృత్తము అవుతుంది.

ప్రాసంగిక-ఇతివృత్తము యొక్క ప్రముఖధ్యేయము ఆధికారికవృత్తాంతము యొక్క ఫలనిర్వహణలో సహాయాన్ని ఆచరించటం. మరియు దాని స్వయం ఫలము కూడా ఉంటుంది. ఉదా - 1. సుగ్రీవకథ యొక్క ప్రయోజనము - వాలివధ మరియు రాజ్యలాభము, 2. విభీషణవృత్తము యొక్క ప్రయోజనము - రావణవధ-లంకారాజ్యప్రాప్తి. ॥ 13 ॥

१.२.१. पताकाप्रसङ्गेन पताकास्थानकं व्युत्पादयति–

प्रस्तुतागन्तुभावस्य वस्तुनोऽन्योक्तिसूचकम्।
पताकास्थानकं तुल्यसंविधानविशेषणम्।। १४ ।।

प्राकरणिकस्य भाविनोऽर्थस्य सूचकं रूपं पताकावद्भवतीति पताकास्थानकम्। तच्च तुल्येतिवृत्ततया तुल्यविशेषणतया च द्विप्रकारम् - अन्योक्तिसमासोक्तिभेदात्।

१. यथा रत्नावल्याम् -

यातोऽस्मि पद्मनयने समयो ममैष सुप्ता मयैव भवती प्रतिबोधनीया।
प्रत्यायनामयमितीव सरोरुहिण्याः सूर्योऽस्तमस्तकनिविष्टकरः करोति।।

२. यथा च तुल्यविशेषणतया–

उद्दानोत्कलिकां विपाण्डुररुचं प्रारब्धजृम्भां क्षणा
दायासं श्वसनोद्गमैरविरलैरातन्वतीमात्मनः।
अद्योद्यानलतामिमां समदनां नारीमिवान्यां ध्रुवं
पश्यन् कोपविपाटलद्युति मुखं देव्याः करिष्याम्यहम्।।

ఈ ప్రాసంగిక ఇతివృత్తము కూడా - 1. పతాకా, 2. ప్రకరీ అని రెండు విధములు.

1. ఏదైతే ప్రాసంగిక- కథావస్తువు అనుబంధసహితంగా ఉంటుందో మరియు రూపకములలో దూరపర్యంతము సాగుతుందో అది పతాకా అనబడుతుంది. ఉదా - రామాయణకథలో సుగ్రీవ-విభీషణుల వృత్తాంతము పతాకా అనబడుతుంది. ఈ వృత్తాంతములు దూరము వరకూ సాగుతాయి. ఇవి ముఖ్య నాయకుల పతాకాచిహ్నముల వలె ఆధికారిక కథా మరియు నాయకుని పోషకములు అవుతాయి. (పతాకాకథలోని నాయకుడు భిన్నుడు. మరియు అతడు పతాకా నాయకునిగా పిలువబడుతాడు.)

2. అట్లే ఏ కథ కేవలము ఒకే ప్రదేశము వరకు పరిమితమౌతుందో అది ప్రకరీ అనబడుతుంది. ఉదా - రామాయణకథలో చిన్న చిన్న వృత్తాంతములు అయిన శ్రమణా-శబరీ మొదలైనవి ప్రకరీగా పిలువబడుతాయి.

పతాకా తరువాత ఇక్కడ పతాకాస్థానకము యొక్క వ్యుత్పత్తిని చూపుచున్నారు - ఎక్కడ వర్తమాన–భావీ వస్తువుకు సమానమైన వృత్తాంతము లేక సమానవిశేషణము ద్వారా అన్యోన్యోక్తితో కూడిన సూచన ఉంటుందో దానిని పతాకాస్థానకము అంటారు.

కవి అప్పుడప్పుడూ రూపకములలో ఒక స్థానముపై భవిష్యత్తులో ఘటితము అయ్యే సంఘటనను సంకేతము చేస్తాడు. ఈ సూచన పతాకా లేక ధ్వజము వలె భావికథాసూచనము అవుతుంది. అందువలననే ఇది **పతాకాస్థానకము**

అని పిలువబడుతుంది. ఈ సంకేతము సంఘటనల సమానతలపై ఆధారపడి అయినా ఉంటుంది, లేక వాటిలో సమాన విశేషణములను పొందే కారణంగా అయినా ఉంటుంది.

1. మొదటి భేదములో అన్యోక్తి లేక అప్రస్తుతప్రశంసా యొక్క ఆశ్రయము ఉంటుంది.

2. రెండవదానిలో సమాసోక్తి ఆశ్రయము ఉంటుంది.

రత్నావళి నాటిక యొక్క క్రింది పద్యములో సమాన ఇతివృత్తమనెడి అన్యోక్తి ప్రణాళీ గల పతాకాస్థానము ఉన్నది - ఓ పద్మాక్షీ! (పద్మము వంటి నేత్రములు కలదానా!) నేను వెళ్ళే సమయం వచ్చినది. ఈ నేను వెళ్ళుచున్నాను. ప్రాతః కాలము నిన్ను నిద్రనుండి నేనే మేల్కొల్పెదను. అస్తాచలపు మస్తకముపై చివరి కిరణములు ఉంచిన ఈ సూర్యుడు ఇట్లు పద్మినీకి (తను తిరిగి వచ్చెదనని) విశ్వాసము కలిగించుచున్నాడు.

ఇక్కడ సూర్యుడు పద్మినీవర్ణన ద్వారా భావి ఉదయన-రత్నావళిరూపమైన వృత్తాంతానికి అన్యోక్తిమయ వ్యంజనము, పతాకాస్థానకమే.

ఈ నాటిక యొక్క క్రిందిపద్యములో సమానవిశేషణ-పతాకాస్థానకము కూడా ఉన్నది -

ప్రశ్న ఏమిటనగా - ఇక్కడ సూర్యవర్ణన కూడా ఎప్పుడు ప్రసంగంలో ప్రస్తుతం అవుతూ ఉన్నదో అప్పుడు అప్రస్తుతప్రశంస ఎట్లా అవుతుంది?

1. సుదర్శనాచార్యుని టీకలో ఈ విషయం స్పష్టంగా - కమలినీ సూర్యవృత్తాంతముతో నాయక-నాయికల వృత్తాంతప్రతీతిలో అన్యోక్తిని లేక అప్రస్తుతప్రశంసాలంకారాన్ని అంగీకరించారు.
2. ఇదే విషయాన్ని వృత్తికారుడైన ధనికుడు కూడా చెప్పుచున్నారు. నా మతానుసారం అయితే ఇక్కడ అన్యోక్తి సూచకమాత్రమే ఉన్నది. దాని వ్యంగ్యము ఉపమా అని తలచి ఉపమానోపమేయభావము అంగీకరించబడుచున్నది.
3. సంధ్యాకాలప్రసంగంలో పలికిన ఈ పద్యంలో సందర్భమైన సూర్య-కమలినీవృత్తాంతము స్పష్టమగుచున్నది. దానిని అప్రాకరణికము అని తలచినచో అప్పుడు అప్రస్తుతప్రశంసా అగుచున్నది. ఒకవేళ నాయక-నాయికల వృత్తాంతాన్ని అప్రస్తుతమని తలచినచో అప్పుడు మొత్తం విషయం ఆందోళితమౌతుంది.
4. 'ఇక్కడ కూడా సమాసోక్తి ఉంటుంది. ఎందువలననగా - సమాసోక్తిలో సమానకార్యము కూడా ఉంటుంది' - అను ఈ మతముతో మేము ఏకీభవించుటలేదు. నాటికలో - రాజుగారి ఈ మాట సాయం సమయంలో పలుకబడినది. అందువలన ప్రాకరణికార్థమును, ప్రస్తుతార్థమును దానినే భావించాలి. అవును భావి ప్రస్తుత నాయక-నాయికవృత్తాంతాన్ని ఆర్థీ వ్యంజనగా తలచి వస్తువుచే ఉపమాలంకారమనే వ్యంగ్యాన్ని స్వీకరిస్తాము. ఒకవేళ అక్కడ సమాసోక్తి చక్కగా కుదిరినచో ఇదే ఆందోళన ముందరి ఉదాహరణలో కూడా వస్తుంది. కాని అప్రస్తుత నాయక-నాయికారూపమైన అర్థము సామాన్యరూపంలో స్వీకరిస్తామా? లేక సాగరిక-ఉదయన రూపమైన విశేషార్థంలో స్వీకరిస్తామా?

4.1. ఒక వేళ ప్రథమవికల్పాన్నే స్వీకరించనచో పతాకాస్థానకమును అంగీకరించడంలో కొన్ని కారణాలను ఒప్పుకోవాల్సి ఉంటుంది.

4.2. ఒకవేళ ద్వితీయవికల్పాన్నే స్వీకరించనచో అది నాయిక యొక్క ప్రస్తుత ప్రతిపాద్య అవశ్యము అగుచూనే ఉన్నది.

మా అభిప్రాయములో రెండింటిలోనే ఇదే వ్యత్యాసము - 1. ఒకటి తుల్యేతివృత్తము, 2. రెండవది తుల్యవిశేషణరూపము. అప్రస్తుతప్రశంసా లేక సమాసోక్తిని అంగీకరించే మొత్తం ఆందోళనకు ధనికుని వృత్తిపంక్తులే కారణం. వస్తుతః ఇక్కడి రెండింటిలోనూ వ్యంగ్యార్థప్రతీతి ఉన్నది. విశ్వనాథుడు అందువలననే ఈ ప్రకరణంలో అన్యోక్తి-సమాసోక్తుల ప్రయోగము చేయలేదు. (చూడుము - సాహిత్యదర్పణము 6.44, 49) భరతుడు కూడా చేయలేదు. (నా.శా. 21.31-35) వీరిద్దరూ రెండవార్థాన్ని తల్లింగార్థముగా తలచుచున్నారు. అనగా అది ఆ చిహ్నము కలది.

1. మనము చూస్తూన్నాము - ధనంజయ-ధనికులు కేవలం రెండు రకాల పతాకాస్థానకమును అంగీకరించిరి- 1. తుల్యేతివృత్తరూపము, 2. తుల్యవిశేషణరూపము - అని.

1.1. మొదటి దానికి ఉదా - **యాతోऽస్మి పద్మనయనే** మొదలగు పద్యములు.

1.2. రెండవ దానికి ఉదా - **ఉద్దామోత్కలికాం** మొదలగు పద్యములు.

భరత-విశ్వనాథులిద్దరూ నాలుగు నాలుగు రకాల పతాకాస్థానకములు అంగీకరించిరి. విశ్వనాథుని పరిభాషలు భరతుని శ్లోకాల అనుకరణయే. ఒకానొకచో **పరికీర్త్యతే** అనుచోట **పరికీర్తితమ్** అని మార్చినారు. ఇట్లే ఇష్యతే అనుచోట ఉచ్యతే అని. వీటిలో తాత్త్వికతారతమ్యమేమియూ లేదు. ఇవి భరతుని పరిభాషలే.

ఎక్కడ ఏదో ఒక అర్థ(విషయ) చింతనసమయంలో నాటకాది భావిపదార్థము అగుటకారణంగా ఆ చిహ్నములు కల అన్యార్థము కూడా ప్రయోగము చేయబడినదో అక్కడ పతాకాస్థానకము అగుచున్నది.

1. ఎక్కడ వెంటనే ప్రేమానుకూలవ్యాపారముల (సేవల) కారణంగా ఉత్కృష్టప్రయోజనము సిద్ధించుచున్నదో అక్కడ మొదటి పతాకాస్థానకము అగుచున్నది.
2. అత్యధికశ్లిష్టశబ్దములు కలిగి ఉండటం, అనేకార్థబోధము, నాయకాదుల మంగళసూచకము - ఇవి రెండవ పతాకాస్థానకము అగుచున్నది.
3. ఎక్కడ వక్తయొక్క అర్థము అవ్యక్తము, కాని ససిశ్చయము అగుచున్నదో, అట్లే శ్లిష్టోత్తరంతో కూడి ఉంటున్నదో అక్కడ మూడవ పతాకాస్థానకము అగుచున్నది.
4. ఏ కావ్యంలో రెండు అర్థములు కల శ్లిష్టవచనవిన్యాసప్రయోగము ఉంటుందో అట్లే అది ప్రధానేతరమైన అర్థప్రతీతి చేయుచున్నదో అక్కడ నాలుగవ (అన్య) పతాకాస్థానకము అగుచున్నది.

యత్రార్థే చిన్త్యమానే౽పి తల్లిఙ్గార్థః ప్రయుజ్యతే। ఆగన్తుకేన భావేన పతాకాస్థానకం చ తత్॥

సహసైవార్థసమ్పత్తిర్గుణవత్యుపచారతః। పతాకాస్థానకమిదం ప్రథమం పరికీర్త్యతే॥

వచసా౽తిశయశ్లిష్టం కావ్యబన్ధసమాశ్రయమ్। పతాకాస్థానకమిదం ద్వితీయం పరికీర్తితమ్॥

అర్థోపక్షేపణం యత్తు లీనం సవినయం భవేత్। శ్లిష్టప్రత్యుత్తరోపేతం తృతీయమిదమిష్యతే॥

ద్వ్యర్థో వచనవిన్యాసః సుశ్లిష్టః కావ్యయోజితః। ఉపన్యాససంయుతశ్చ తచ్చతుర్థముదాహృతమ్॥

- నా.శా. 21.31-35)

వీటికి ఎప్పటివరకు ఉదాహరణ ఇవ్వలేదో అప్పటి వరకూ ఈ విషయంలో స్పష్టత రాదు. విశ్వనాథుని ఉదాహరణలు ఇవి -

1. రత్నావళిలో వాసవదత్త యొక్క రూపంలో ఉన్న సాగరికను లతాపాశంతో కొట్టుచూ చూచి రాజు మొదట ఆమెను వాసవదత్తయే అనుకొనెను. తరువాత సాగరికను గుర్తించి, అతని గుణవతీ అర్థసంపత్తి (ఉత్కృష్టప్రయోజనసిద్ధి) అగుచున్నది.
2. వేణీసంహారంలో సూత్రధారుని - **రక్తప్రసాధితభువః క్షతవిగ్రహాశ్చ, స్వస్థా భవన్తు కురురాజసుతాః సభృత్యాః** అను ఉక్తిలో అనేకార్థబోధకశ్లిష్టశబ్దములతో నాయకుని యొక్క మంగళకామన ఉన్నది.
3. వేణీసంహారపు రెండవ అంకంలో రాజు (దుర్యోధనుడు) భానుమతితో - 'నీవు కూర్చునుటకు నా రెండు జంఘములు చాలును' అను పలుకును. కాని ఇదే సమయానికి కంచుకి వచ్చి - 'దేవ, విరగ్గొట్టాడు' అని పలుకుతాడు. ఈ విధంగా ఇక్కడ సామాజికుడు ఒకసారి - పర్యాప్తమేవ కరభోరు మమోరుయుగ్మమ్ వినిన తరువాతనే కంచుకి మాట - **'దేవ! భగ్నమ్'** విని సహిస్తాడు. ఆ తరువాత రాజు అడుగగా - కిం కేన (ఏమిటి, ఎవని చేత) అని, కంచుకి - భీమసేనేన అని జవాబిస్తాడు. అయితే మరళా - భీముడు తన రథాన్ని విరగ్గొట్టాడని మెల్లమెల్లగా తెలుసుకుంటాడు. ఈ విధంగా ఇక్కడ మూడవ పతాకాస్థానకము కలదు.

   దీనికి రెండవ ఉదాహరణ ఉత్తరరామచరితము నుండి ఇవ్వబడినది -

   రామ - **'.... యది పరమసహ్యస్తు విరహః'** అను దీని తరువాతనే కంచుకీ - దేవ ఉపస్థితః అని పలుకువిని సామాజికుడు విహార-ఉపస్థితల సంబంధాన్ని తెలుసుకుంటాడు. అది భావి సంఘటనాసూచకము. అట్లే కంచుకీ అయితే దుర్ముఖుని ఉపస్థితి సూచనను ఇచ్చుటకు వచ్చుచున్నాడు.
4. **'ఉద్దామోత్కలికాం'** అని దేనినైతే ధనికుడు ఉదాహరణగా ఇచ్చి ఉన్నాడో అది నాలుగవది.

ఈ విధంగా ధనంజయ-ధనికుల రెండవ పతాకాస్థానకము ఏదైతే కలదో అది భరత-విశ్వానాథుల దృష్టిలో నాలుగవ పతాకాస్థానకము. కాని వారి మొదటి అన్యోక్తికల - 1. తుల్యేతివృత్తపతాకాస్థానకము అనునది పై మూడింటిలో ఏ కోవలోకి వస్తుంది? అది మొదటిస్థానము-మూడవ స్థానములలోకి రాలేదు. **'పద్మనయనే'** అనుశ్లోకాన్ని శ్లిష్టంగా తలచి రెండవపతాకాస్థానములోకి అంగీకరించగలమా?

एवमाधिकारिक-द्विविधप्रासङ्गिकभेदात् त्रिविधस्यापि त्रैविध्यमाह -

प्रख्यातोत्पाद्यमिश्रत्वभेदात् त्रिधापि तत्त्रिधा।

प्रख्यातमितिहासादेरुत्पाद्यं कविकल्पितम्।। १५ ।।

मिश्रं च सङ्‌करात्ताभ्यां दिव्यमर्त्यादिभेदतः। इति निगदव्याख्यातम्।

तस्येतिवृत्तस्य किं फलमित्याह -

कार्यं त्रिवर्गस्तच्छुद्धमेकानेकानुबन्धि च।। १६ ।।

धर्मार्थकामाः फलं, तच्च शुद्धमेकैकानुबन्धं वा।

కాని పరిభాషలో అతిశయశ్లిష్టం అనుదానికి విశేషణం ఇచ్చుచున్నారు. **యాతో2స్మి** మొదలగు పద్యాల బంధము అతిశయశ్లిష్టంగా పిలువబడలేదు. అయితే మా మతములో ఈ ఉదాహరణ భరతుని రెండవ పతాకాస్థానకము లోనికి కూడా అంగీకరించబడదు.

స్పష్టమైనది ఏమిటనగా - ధనంజయుని ఈ భేదము అన్యప్రకారంగా ఉన్నది. ఒకవేళ దీనిని నాలుగవ భేదంగానే తలచినచో ఇక్కడ కాస్త సంగతి ఏర్పడుతుంది. కాని, ధనంజయుడు రెండవపతాకాస్థానములోనికి ఎందుకు అంగీకరించలేదు ? అను ప్రశ్న మిగులుతుంది. ॥ 14 ॥

ఈ విధంగా ఇతివృత్తము - 1. ఆధికారికము, 2. ప్రాసంగికము యొక్క రెండు భేదాలు (1. పతాకా, 2. ప్రకరీ) కలిసి మొత్తం 3 విధములు అగుచున్నది. ఇవి మరళా మూడు మూడు రకాలు అగుచున్నవి.

ఈ మూడు రకాల ఇతివృత్తము **1. ప్రఖ్యాతము, 2. ఉత్పాద్యము, 3. మిశ్రము** అని మరళా మూడు మూడు రకాలు అగుచున్నది.

1. ప్రఖ్యాతము - ఇతిహాస-పురాణాదులనుండి గ్రహించబడుతుంది.
2. ఉత్పాద్యము - కవి యొక్క స్వయం కల్పన.
3. మిశ్రము - రెండింటి యొక్క సమాహారము.

ఆ తరువాత ఈ ఇతివృత్తము - **1. దివ్యము, 2. మర్త్యము, 3. దివ్యాదివ్యము** అని మూడు తెరంగులు అగుచున్నది. ॥ 15 ॥

-0-

ఈ ఇతివృత్తానికి ఫలము లేక ప్రయోజనము ఏమి? అన్న ప్రశ్నకు సమాధానమిచ్చుచున్నారు -

ఈ ఇతివృత్తమునకు ఫలము (కార్యమైన) 1.ధర్మ-2.అర్థ-3.కామరూపములైన త్రివర్గములు. ఈ ఇతివృత్తఫలము ఒకానొకచో ఈ మూడింటిలో నుంచి ఒక్కటే అవుతుంది. ఒకానొకచో రెండు వర్గములు. మరియు మూడు వర్గములు అగుచున్నది. ॥ 16 ॥

तत्साधनं (१. बीजम्) व्युत्पादयति -

स्वल्पोद्दिष्टस्तु तद्धेतुर्बीजं विस्तार्यनेकधा।

स्तोकोद्दिष्टः कार्यसाधकः पुरस्तादनेकप्रकारं विस्तारी हेतुविशेषो बीजव ीजम्।

१. यथा रत्नावल्याम् - वत्सराजस्य रत्नावलीप्राप्तिहेतुरनुकूलदैवो यौगन्धरायणव्यापारो विष्कम्भके न्यस्तः।

यौगन्धरायणः - कः सन्देहः? (**द्वीपादन्यस्मात्** इति पठति), इत्यादिना **प्रारम्भेऽस्मिन् स्वामिनो वृद्धिहेतौ** इत्यन्तेन।

२. यथा च वेणीसंहारे - द्रौपदीकेशसंयमनहेतुर्भीमक्रोधोपचितयुधिष्ठिरोत्साहो बीजमिति। तच्च महाकार्यावान्तरकार्यहेतुभेदादनेकप्रकारमिति।

ఈ త్రివర్గరూపమైన ఫలసాధన యొక్క వివేచన చేయుచూ - రూపకారంభంలో అల్పంగా సంకేతితమైన ఆ తత్త్వము, ఏదైతే రూపకము యొక్క ఫలకారణమై ఉన్నదో, మరియు ఇతివృత్తములో అనేకరూపాలుగా చిగురించుచున్నదో అదియే **'బీజము'** అని పిలువబడుచున్నది.

అల్పరూపంలో నిర్దిష్టమైన హేతువు వృత్తము యొక్క ఫలసాధకము అయి ఉన్నది. మరియు వృక్షపు బీజము వలె పల్లవించి, అనేక శాఖావృక్షము వలె వృక్షరూపంగా పెరుగుచున్నది. అది పారిభాషికంగా **'బీజము'** అని పిలువబడుచున్నది.

రత్నావళీనాటిక యొక్క నృత్తకార్యము ఉదయన-రత్నావళులను కలపటం, అది మంత్రియైన యౌగంధరాయణునికి ఇష్టమైన పని. నాటిక యొక్క విష్కంభంలోనే యౌగంధరాయణుని ఈ చేష్ట ఉన్నది. అతనికి భాగ్యపు అనుకూలత కూడా ప్రాప్తిస్తుంది. అది బీజరూపంలో నాటికారంభంలోనే ఉంచబడినది. యౌగంధరాయణుడు - దీనిలో సందేహమేమున్నది? అంటూ అనుకూలభాగ్యము ఎక్కడి నుండైనా తెచ్చి ఇష్టవస్తువును చేర్చుతుంది. **'ద్వీపాదన్యస్మాదపి —'** మొదలగు మాటలచే ఆరంభించి - 'స్వామి యొక్క ఉన్నతి కార్యాన్ని ప్రారంభించి, మరియు దైవము ద్వారా సహాయం లభించగా, నేను నా కార్యములో సాఫల్యం పొందెదను' అను మాట పర్యంతము బీజము యొక్క సంకేతమును చేయును.

వేణీసంహారనాటకమందు - ద్రౌపది యొక్క కేశసంయమనము నాటకం యొక్క ఫలము. ఈ కార్యానికి హేతువు భీముని క్రోధముతో పరిపుష్టమైన యుధిష్ఠిరుని ఉత్సాహము. ఇదియే ఈ నాటకపు బీజము.

వేణీసంహారనాటకంలో బీజము - **'స్వస్థా భవన్తు మయి జీవతి ధార్తరాష్ట్రాః'** అను భీమోక్తి నుండి -

మన్థాయస్తార్ణవామ్భః ప్లుతకుహరవలన్మన్దరధ్వానధీరః
కోణాఘాతేషు గర్జత్ ప్రలయఘనఘటాన్యో2న్యసంఘట్టచణ్డః।
కృష్ణాక్రోధాగ్రదూతః కురుకులనిధనోత్పాతనిర్ఘాతవాతః
కేనాస్మత్ సింహనాదప్రతిరసితసఖో దున్దుభిస్తాడితో।యమ్॥

२. अवान्तरबीजस्य संज्ञान्तरमाह -

अवान्तरार्थविच्छेदे बिन्दुरच्छेदकारणम्।। १७ ।।

१. यथा रत्नावल्याम् - अवान्तरप्रयोजनानङ्गपूजापरिसमाप्तौ कथार्थविच्छेदे सत्यनन्तरकार्यहेतुः- उदयनस्येन्दोरिवोद्वीक्षते।

सागरिका - (श्रुत्वा) कहं एसो सो उदयणणरिन्दो जस्स अहं तादेण दिण्णा।

(कथमेष स उदयननरेन्द्रो यस्याहं तातेन दत्ता) इत्यादि।

बिन्दुर्जले तैलबिन्दुवत् प्रसारित्वात्।

మరియు **'క్రోధజ్యోతిరిదం మహత్కురువనే యౌధిష్ఠిరం జృమ్భతే'** - వరకు సూచితమైనది. ఆ బీజము కూడా మహాకార్య-అవాంతరకార్యములకు హేతువగుట వలన రెండు రకములు అగుచున్నది.

మహాకార్యబీజానికి సంకేతము ఇవ్వడమైనది. ఇప్పుడు అవాన్తరబీజము యొక్క రెండవ పేరును చూపుచూ చెప్పుచున్నారు - అక్కడ ఏదో రెండవ కథార్థముతో విచ్ఛిన్నము అయిన తరువాత ఇతివృత్తాన్ని విడుచుటకు మరియు ముందుకు నడిపించుటకు ఏదైతే కారణము అగుచున్నదో అది బిందువు గా పిలువబడుచున్నది.

ఉదా - రత్నావళీ నాటికలో వాసవదత్త ద్వారా కామదేవుని పూజా ఒక అవాంతరవృత్తము. దీనిచే ఒక అర్థము(ప్రయోజనము) సమాప్తమగుచున్నది. మరియు కథలో విశృంఖలత్వము (స్వేచ్ఛ) వచ్చును. దీనిని సంశ్లిష్టము లేక శృంఖలాబద్ధము చేయుటకు అక్కడ నేపథ్యముతో మాగధుల మాటద్వారా మహారాజా ఉదయనుని చరణముల వైపు వాట్ ప్రజలు ఇలా చూచుచున్నారు - ఏ విధంగా అయితే చంద్రుని కిరణముల ఈ సూచన ఇచ్చి సాగరిక రూపములో అక్కడ ఉన్న రత్నావళీ ద్వారా 'ఇతడేనా ఆ ఉదయనమహారాజు ఏమి? ఎవనికొరకు మా తండ్రిగారు నన్ను ఇచ్చినారో ' అను ఈ మాటను పలికించి కథను (అచ్ఛేదము - సంధానము) జోడించెను.

ఏట్లైతే తైలపు బిందువు నీటిలో వ్యాపిస్తుందో చక్కగా అట్లే ఈ అచ్ఛేదకారణమైన బిందువు వృత్తములో ముందుకు వెళ్ళి ప్రసారితము అగుచున్నది. అందువలననే దీనిని **'బిందువు'** అని అంటారు.

(1. ప్రశ్న ఏమిటనగా - నాటకీయకథావస్తువులో బిందువు ఒక్కటే ఉంటుందా? లేక అనేకములా? బిందువు యొక్క పరిభాషానుసారం - ఎక్కడ కథాంశము, ఒక్క ప్రయోజనసిద్ధి పూర్తియైన తరువాత తెగుతుందో అక్కడ దానిని (ఆ కథాంశమును) జోడించి ముందుకు నడుపును. ఇట్లైతే బిందువు అనేకము కాగలదు. మా అభిప్రాయాను సారము ఏ నాటకములోనైనా బిందువు అనేకము అగును.) ॥ 17 ॥

३. इदानीं पताकाद्यं प्रसङ्गाद्व्युत्क्रमोक्तं क्रमार्थमुपसंहरन्नाह -

बीजबिन्दुपताकाख्यप्रकरीकार्यलक्षणाः।
अर्थप्रकृतयः पञ्च ता एताः परिकीर्तिताः।। १८ ।।

अर्थप्रकृतयः - प्रयोजनसिद्धिहेतवः।

పతాకా-ప్రకరీల వర్ణనమును గ్రంథకారుడు క్రమముగా చేయలేదు. అందువలన ఇప్పుడు క్రమాన్ని సరిచేయుటకు ముగించుచూ 5 అర్థప్రకృతుల వివేచనాన్ని చేయుచున్నారు - రూపకంలో - **1. బీజము, 2. బిందువు, 3. పతాకా, 4. ప్రకరీ, 5. కార్యము** - అను ఐదు (5) అర్థప్రకృతులు అగుచున్నవి. అర్థప్రకృతులు అనగా ప్రయోజనసిద్ధికి కారణములు అని.

(1. అర్థప్రకృతులను స్పష్టపరుచుచూ ధనికుడు ఇలా చూపుచున్నారు - ఈ అర్థప్రకృతులు రూపకములోని నాయకుని యొక్క ప్రయోజనసిద్ధికి హేతువులు అగుచున్నవి. కాని ఈ పరిభాషపై ఒక ఆపత్తి ఉన్నది - అర్థప్రకృతులు ఐదు (5) - 1. బీజము, 2. బిందువు, 3. పతాకా, 4. ప్రకరీ, 5. కార్యము - అనునవి. ఎక్కడి దాక మొదటి నాలుగు అర్థప్రకృతులు కలవో అక్కడి వరకు అవి ప్రయోజనసిద్ధికి హేతువులే అగుచున్నవి. కాని ఈ ఐదవ అర్థప్రకృతి **(కార్యము)** విషయానికి వస్తూనే ధనికుని పరిభాష గందరగోళమగుచున్నది. **కార్యము** అను అర్థప్రకృతి స్వయంగా **ప్రయోజనము**. మరళా ఆ ప్రయోజనము స్వయం సిద్ధికొరకు అది హేతువు ఎట్లు కాగలదు? లేక ఈ రెండు ప్రయోజనములు వేరై (భిన్నములై) ఉండవలయును. లేక కార్యము కంటే ఇతరములైన నాలుగు అర్థప్రకృతుల యందే ప్రయోజనసిద్ధిహేతువును అంగీకరించాలి.

ధనికుని వలె విశ్వనాథుడు కూడా ప్రయోజనసిద్ధిహేతవః అని పలికి మౌనం వహిస్తారు. వాస్తవంగా వారు ఆరవ పరిచ్ఛేదములో ధనికుని (నకలు చేస్తారు) అనుసరిస్తారు. ఈ సమస్యను ఒక్క నెపముతో సరిచేయవచ్చును. కార్యము లేక ప్రయోజనము రెండు విధములుగా అంగీకరించాలి. **1. ఒకటి ప్రముఖకార్యము** - అది నాటకపు సొంతకార్యము. ఉదా - రామాయణకథలో రావణవధ. **2. అవాంతరకార్యము** - అది విభీషణుడు కలియుట మొదలగునవి. ఈ విధంగా అంగీకరించినప్పుడు అవాంతరకార్యము ప్రముఖకార్యరూపమైన ప్రయోజనానికి సిద్ధిహేతువు అగుచున్నది. ధనంజయ-ధనిక-విశ్వనాథులకు ఇది సమ్మతమేనా? సమ్మతమే అయినచో వారు సంకేతపరచాల్సింది. అలా సమ్మతము కానిచో వారిమతాన్ని మేము దుష్టముగానే భావించెదము.)

అర్థము అనగా - ప్రయోజనము లేక వస్తువు యొక్క ఫలము అని. ఇవి ఐదు ఆ అర్థము యొక్క ప్రకృతితో సంబంధించి ఉంటాయి. ॥ 18 ॥

(ఇక్కడ పతాకా మూడవ, ప్రకరీ నాలుగవ అర్థప్రకృతులుగా భావించబడినవి.

3. పతాకాకు ఉదా - రామకథలో సుగ్రీవవృత్తాంతము. **4. ప్రకరీకు** ఉదా - శబరీవృత్తాంతము ఇవ్వబడినవి. అయితే రామకథలో శబరీ వృత్తాంతము ముందు వస్తుంది. సుగ్రీవవృత్తాంతము తరువాత వస్తుంది. రామకథానుసారం ప్రకరీ మూడవ అర్థప్రకృతి అయి ఉంటుంది. మరియు పతాకా నాలుగవది అవుతుంది. వీటిని సరిజేయుట ఎట్లు? మా అభిప్రాయాన్ని సంధిప్రకరణంలో క్రింది టిప్పణిలో ఇవ్వడమైనది. అక్కడ చూడండి.)

अन्यदवस्थापञ्चकमाह -

अवस्थाः पञ्च कार्यस्य प्रारब्धस्य फलार्थिभिः।
आरम्भयत्नप्राप्त्याशानियताप्तिफलागमाः।। १९ ।।

१. यथोद्देशं (आरम्भ)लक्षणमाह -

औत्सुक्यमात्रमारम्भः फललाभाय भूयसे।

इदमहं सम्पादयामीत्यध्यवसायमात्रमारम्भ इत्युच्यते।

१. यथा रत्नावल्याम् - **प्रारम्भेऽस्मिन्स्वामिनो वृद्धिहेतौ दैवे चेत्थं दत्तहस्तावलम्बे।** इत्यादिना सचिवायत्त-सिद्धेर्वत्सराजस्य कार्यारम्भो यौगन्धरायणमुखेन दर्शितः।

ఐదు అర్థప్రకృతులను నిర్దేశించిన తరువాత ఐదు అవస్థలను చూపుచున్నారు - ఫలము యొక్క కోరిక కల నాయకాదులద్వారా ప్రారబ్ధకార్యానికి ఐదు అవస్థలు ఉంటాయి. అవి - **1. ఆరంభము, 2. యత్నము, 3. ప్రాప్త్యాశా, 4. నియతాప్తి, 5. ఫలాగమము** - అనునవి ॥ 19 ॥

(దశరూపకకారుని మతములో అర్థప్రకృతులకు అవస్థలకు భేదము స్పష్టముగా లేదు. ఇవి రెండూ కథావస్తువులో ఉపలభ్యములౌతాయి. కాని చివరకు వీటిలో తేడా ఏమిటి? మా అభిప్రాయానుసారం బీజాది ఐదు అర్థప్రకృతులు వస్తువు యొక్క ఉపాదాన కారణములు అవుతాయి. దీనిని మేము వస్తువు యొక్క Material (పూర్వస్థితి) అంటాము. ఈ ఐదు అర్థప్రకృతులు ఎక్కడ ఉంటాయో అక్కడ కథ యొక్క ఢంచా ఉపస్థితమై ఉంటుంది. అవస్థలు నాయకుని మనోదశలకు చెంది ఉంటాయి. ఈ విషయము ఆ యా అవస్థల పరిభాషల వలన తెలియుచున్నది. ఈ విధంగా ఇలా విభజించవచ్చును - 5 అర్థప్రకృతులు నాటకీయ కథావస్తువు యొక్క ఔపాదానికమైన విభాజనము (Physical Division). అప్పుడు 5 అవస్థలు నాయకుని యొక్క మనోదశావస్తువు యొక్క వైజ్ఞానిక విభాజనము (Psychological Division). ఈ అభిప్రాయము కొరకు అయితే నేను ప్రో. కాన్తానాథశాస్త్రి తైలంగ గారికి ఋణపడియున్నాను.)

ఈ ఐదు అవస్థలకు నామానుసారంగా లక్షణములను చూపుచున్నారు -

1. ఆరంభావస్థ - అత్యంతము ఫలభాగమైన ఉత్సుకతమాత్రమే **'ఆరంభావస్థ'**గా పిలువబడుచున్నది.

ఏదో ఒక ఫలప్రాప్తి కొరకు నాయకాదులలో ఇచ్ఛ కలుగి, దాని పట్ల ఉత్సుకత ఏర్పడుతుంది. ఈ ఉత్సుకతను పొందటమే ఆరంభావస్థ. ఎందువలననగా ప్రాప్తికొరకు చేయబడిన చేష్టాసమావేశము యత్నము అను పేరు గల రెండవ అవస్థలో ఉంటుంది. **'నేను దీనిని చేసెదను'** అనే ఇంతటి చేష్టయే ఆరంభావస్థ అనబడును.

ఉదా - రత్నావళీ నాటికలో 'స్వామి యొక్క ఉన్నతి కోసం ఆరంభించిన తరువాత మరియు భాగ్యము ద్వారా ఇటువంటి సహాయత పొందబడిన తరువాత ...' మొదలగు మాటలద్వారా వత్సరాజైన ఉదయన మహారాజునకు

२. अथ प्रयत्नः - **प्रयत्नस्तु तदप्राप्तौ व्यापारोऽतित्वरान्वितः।। २० ।।**

तस्य फलस्याप्राप्तावुपाययोजनादिरूप ेष्टाविशेषः प्रयत्नः।

यथा रत्नावल्याम् - आलेख्याभिलेखनादिर्वत्सराजसमागमोपायः। **सागरिका** - तहावि णत्थि अण्णो दंसणुवाओ त्ति जहा-तहा आलिहिअ जहासमीहिअं करिस्सम् (तथापि नास्त्यन्यो दर्शनोपाय इति यथा तथालिख्य यथासमीहितं करिष्यामि।) इत्यादिना प्रतिपादितः।

३. प्राप्त्याशामाह -

उपायापायशङ्काभ्यां प्राप्त्याशा प्राप्तिसम्भवः।

उपायस्यापायशङ्काया ा भावादनिर्धारितैकान्ता फलप्राप्तिः प्राप्त्याशा।

यथा रत्नावल्याम् - तृतीयोऽङ्के - वेषपरिवर्ताभिसरणादौ समागमोपाये सति वासवदत्तालक्षणापायशङ्कायाः - एवं जदि अअलवादावली विअ आअच्छिअ अण्णदो ण णइस्सदि वासवदत्ता। (एवं यद्यकालवातावलीवागत्यान्यतो न नेष्यति वासवदत्ता।) इत्यादिना दर्शितत्वादनिर्धारितैकान्ता सागरिकासमागमप्राप्तिरुक्ता।

ఆ కార్యారంభపు సూచన యౌగంధరాయణుని నోటిద్వారా చెప్పబడినది. దీని సిద్ధి మంత్రి యౌగంధరాయణుని పైనే ఆశ్రయించి ఉన్నది. ఇక్కడ యౌగంధరాయణుడు ఉదయన-రత్నావళుల కలయిక అనే ఫలాన్ని గూర్చి ఉత్సుకతను ప్రదర్శిస్తాడు. కనుక ఇది రత్నావళీనాటికారంభావస్థా.

ఆ ఫలప్రాప్తి కానప్పుడు దానిని పొందుటకు పెద్ద వేగంతో ఉపాయంతో కూడిన ఏదైతే వ్యాపారము లేక చేష్ట కలదో అదియే **ప్రయత్నము**. ప్రయత్నాంతర్గతంగా నాయకుడు లేక నాయిక తమ తమ అభీప్సిత(కోరిక) వస్తువును పొందువ్యాపారములో లీనులౌతారు.

ఉదా - రత్నావళీలో నాయిక **సాగరిక** వత్సరాజుని పొందాలని కోరుకుంటుంది. ఈ ప్రాప్తి యొక్క ఉపాయరూపంలో ఆ వత్సరాజు యొక్క చిత్రాన్ని గీస్తుంది. ఇక్కడి నుండి నాటికలో యత్నము అను పేరగల అవస్థ ఉంటుంది. వత్సరాజైన ఉదయనుని దర్శనానికి మరోక ఉపాయము ఏమీ లేదు. అయినప్పటికీ నేను ఎట్లో ఒకట్లు అతని చిత్రాన్ని నిర్మించి నా కోరికను పూర్తి చేసుకొనెదను. ఈ మాటల ద్వారా యత్నము అనే అవస్థా యొక్క సూచన ఇవ్వబడినది. ॥ 20 ॥

ఎక్కడ ఉపాయ-విఘ్నముల ఆశంక కారణంగా ఫలప్రాప్తివిషయంలో ఏదో ఒక నిశ్చయము కలుగదో ఫలప్రాప్తి సమ్భావనా ఉపాయము లేక విఘ్నాంశము రెండింటిలో డోలాయమాన అవస్థ ఉంటుందో అక్కడ **ప్రాప్త్యాశా** అను అవస్థ ఉంటుంది.

४. नियताप्तिमाह -

अपायाभावतः प्राप्तिर्नियताप्तिः सुनिर्ि ाता।। २१ ।।

अपायाभावादवधारितैकान्ता फलप्राप्तिर्नियताप्तिरिति।

१. यथा रत्नावल्याम् -

विदूषकः - सागरिका दुक्करं जीविस्सदि (सागरिका दुष्करं जीविष्यति।) इत्युपक्रम्य,

किं ण उपायं चिन्तेऽसि? (किं नोपायं चिन्तयसि?) इत्यनन्तरम्

राजा - वयस्य! देवीप्रसादनं मुक्त्वा नान्यमत्रोपायं पश्यामि।

इत्यनन्तराङ्कार्थबिन्दुनाऽनेन देवीलक्षणापायस्य प्रसादनेन निवारणान्नियता फलप्राप्तिः सूचिता।

ఉదా - రత్నావళినాటక మూడవ అంకంలో రత్నావళి యొక్క వేషాన్ని మార్చి అభిసరణము చేయు సమాగమ-ఉపాయము కలిగిన తరువాత కూడా విదూషకుని ఒక వేళ అకాలవాయువు వలె మధ్యలోనే వచ్చి దేవీ వాసవదత్తా రెండవవైపునకు తీసుకువెళ్ళకపోతే ఇలాగే అవుతుంది. అనే మాటలచేత వాసవదత్తాజనితమైన విఘ్నమును ఆశంకగా చూపించి సమాగమప్రాప్తి యొక్క ఐకాంతిక నిశ్చయపు సూచన ఇవ్వబడినది. ఇక్కడ విదూషకుని ఈ మాటచే నాయక-సామాజికులకు ఈ సందేహము కలుగుతుంది - ఒకానొకచో ఫలప్రాప్తిలో ఏ విఘ్నము రాకుండుగాక - అని. ॥

ఎప్పుడైతే విఘ్నములు లేని కారణాన ఫలప్రాప్తి నిశ్చితమౌతుందో అప్పుడు నియతాప్తి అను అవస్థ ఉంటుంది. మనము తెలుసుకున్నదేమిటనగా - ప్రాప్త్యాశలో ఫలప్రాప్తి తరువాత నాయకుని మనస్సు సందేహంతో విచలితమౌతుంది. కాని నియతాప్తిలో ప్రాప్తి నిశ్చితమౌతుంది. అతని మనస్సు ఒక మాటను (ఫలప్రాప్తి అవశ్యమౌతుంది) నిశ్చితం చేసుకుంటుంది.

ఉదా - రత్నావళినాటికలో రత్నావళి కారాగృహములో బంధించబడగా ఆమె స్థితిని విచారించుచూ విదూషకుడు - సాగరిక పెద్ద కష్టాలతో జీవితాన్ని (కాటేగీ) గడపవలసివస్తుంది - అని పలికి అతడు రాజుతో ఇలా అడుగుతాడు - తమరు ఆమె యొక్క విడుదలకు ఏ ఉపాయాన్ని ఎందుకు ఆలోచించరు? దీనికి సమాధానంగా రాజు ఇలా అంటాడు - **'మిత్రుడా! ఈ విషయంగా దేవీ వాసవదత్తను సంతోషపెట్టటం తప్ప మరొక ఉపాయము కనిపించుట లేదు'** అని. ఇక్కడే భావి (నాలుగవ) అంకము యొక్క సంఘటన బిందువు రూపంలో సూచితమైన ఈ దేవీ ప్రసాదనం చే వాసవదత్తాజనితమైన విఘ్నము సమాప్తము అవుతుంది. ఈ ప్రసాదనపు (దేవీ ప్రసన్నత) భావనకారణంగా ఫలప్రాప్తి యొక్క నిశ్చయము సూచించబడినది. ॥ 21 ॥

५. फलयोगमाह -

समग्रफलसम्पत्तिः फलयोगो यथोदितः।

यथा रत्नावल्यां रत्नावलीलाभचक्रवर्तित्वावाप्तिरिति।

सन्धिलक्षणमाह -

अर्थप्रकृतयः पञ्च पञ्चावस्थासमन्विताः।। २२ ।।

यथासङ्ख्येन जायन्ते मुखाद्याः पञ्च सन्धयः।

अर्थप्रकृतीनां पञ्चानां यथासङ्ख्येनावस्थाभिः पञ्चभिर्योगात् यथासङ्ख्येनैव वक्ष्यमाणा मुखाद्याः पञ्च सन्धयो जायन्ते।

సమస్త ఫలప్రాప్తి అయిన తరువాత దానిని **ఫలయోగము** లేక **ఫలాగమము** అని అంటారు. ఈ లక్షణంలో ఫలము వెంట సమస్త విశేషణములు ప్రయుక్తములు అవుతాయి. అనగా - ఫలము లభించేంత వరకూ నియతాప్తి అవస్థయే భావింపబడుతుంది.

రత్నావళి నాటికలో ఉదయనునికి రత్నావళి యొక్క లాభము మరియు ఆమె వలన చక్రవర్తిత్వప్రాప్తి నాటకం యొక్క **ఫలాగమము** అంటారు. ॥

రూపకము యొక్క అర్థప్రకృతుల - అవస్థల వర్ణన తరువాత ఆ రెండింటి కలయిక చేత ఏర్పడుచున్న సంధుల వర్ణన చేయుచున్నారు - **1. బీజము, 2. బిందువు, 3. పతాకా. 4.** ప్రకరీ, **5. కార్యము** అను ఈ ఐదు అర్థప్రకృతులు ఎప్పుడైతే క్రమముగా - **1. ఆరంభము, 2. యత్నము, 3.** ప్రాప్త్యాశా, **4. నియతాప్తి, 5. ఫలాగమము** అను ఐదు అవస్థలతో కలియుచున్నవో అప్పుడు క్రమముగా **1. ముఖము, 2.** ప్రతిముఖము, **3. గర్భము, 4. అవమర్శము, 5. ఉపసంహృతి** లేక **ఉపసంహారము** అను ఐదు సంధులు సృష్టించబడుచున్నవి. ॥ 22 ॥

(ధనంజయుని మతములో ఐదు అర్థప్రకృతులనుండి ఒక్కొక్కటి, అవస్థలనుండి ఒక్కొక్క అంగముతో కలిసి ఐదు సంధుల నిర్మాణము అగుచున్నది. సంధి యొక్క పరిభాష అయితే ధనంజయుడు మరొకటియే ఇచ్చుచున్నారు - ఎక్కడ ఒక అవాంతరప్రయోజనము పూర్తి అవుతుందో మరియు ముఖ్య ప్రయోజనముతో కలుపుచూ కథాంశాన్ని ముందుకు నడిపించుట అనే ప్రయోజనముతో సంబంధ్ధము చేయబడుచున్నదో అక్కడ ఆ సంబంధము సంధి అని పిలువబడుచున్నది. కాని పరిభాషలో అయితే ఎక్కడా అర్థప్రకృతులు మరియు అవస్థల కలయిక అనే మాటయే లేదు.

ధనంజయుని పరిభాషానుసారంగా అయితే ఈ మిశ్రణము సిద్ధించదు. భరతుని నాట్యశాస్త్రంలో కూడా ఈ సంకేతము లభించుటలేదు. (చూడుడు - నా.శా. 21.36-37 విశ్వనాథుడు కూడా ధనంజయుని మతమునే అనుసరించారు. వారు కూడా ఇదే చెప్పుచున్నారు - **యథాసంఖ్యమవస్థాభిర్యోగాత్తు పఞ్చభిః। పఞ్చధైవేతివృత్తస్య భాగాః స్యుః పఞ్చ సంధయః॥** సా.ద. 6.74)

सन्धिसामान्यलक्षणमाह -

अन्तरैकार्थसम्बन्धः सन्धिरेकान्वये सति।। २३ ।।

एकेन प्रयोजनेनान्वितानां कथांशानामवान्तरैकप्रयोजनसम्बन्धः सन्धिः।

पञ्चसन्धयः -

के पुनस्ते सन्धयः -

मुखप्रतिमुखे गर्भः सावमर्शोपसंहृतिः।

१. मुखसन्धिः -

यथोद्देशं लक्षणमाह -

मुखं बीजसमुत्पत्तिर्नानार्थरससम्भवा।। २४ ।।

अङ्गानि द्वादशैतस्य बीजारम्भसमन्वयात्।

बीजानां समुत्पत्तिरनेकप्रकारप्रयोजनस्य रसस्य च हेतुर्मुखसन्धिरिति व्याख्येयम्। तेनात्रिवर्गफले प्रहसनादौ रसोत्पत्तिहेतोरेव बीजत्वमिति।

కాని ఈ యోగము అంగీకరించినచో ఒక గందరగోళం అవుతుంది. ప్రకరీ యొక్క సంబంధము **విమర్శ** లేక **అవమర్శ**తో భావింపబడినది. కాని ఒకానొకచోట గర్భసంధిలో తలచబడినది. ఉదాహరణకు - రామకథలో శబరీవృత్తాంతము ప్రకరీగా భావింపబడినది. కాని రామకథాలో ఇక్కడ గర్భసంధియే నడుచుచున్నది పైగా అది సుగ్రీవుని కలయిక దాకా ఉంటున్నది. అయితే మొత్తం సిద్ధాంతమే గందరగోళమౌతుంది.

మా అభిప్రాయానుసారం ఈ ఐదు అర్థప్రకృతుల మరియు ఐదు అవస్థల కలయికచే 5 సంధులుగా తలచి కలయికను కలిపే ప్రయత్నంలోనే మొత్తం తప్పునకు మూలము ఉన్నది అని తెలియుచున్నది.) ॥ 22 ॥

సంధిసామాన్యలక్షణాన్ని చూపుచున్నారు - ఏదో ఒక ప్రయోజనముతో పరస్పరము సంబంధించిన (అన్వితములైన) కథాంశములను ఏదో రెండవ ప్రయోజనముతో సంబద్ధము చేయబడితే ఆ సంబంధము సంధి అనబడుతుంది. ఒకవైపు కథాంశముల సంబంధము అర్థప్రకృతుల రూపంలో కార్యముతో ఉన్నది, రెండవ వైపు అవస్థలరూపంలో ఫలాగమముతో ఉన్నది, ఈ రెంటినీ సంబద్ధము చేయుటచే (కలుపుటచే) సంధి అగుచున్నది.॥23॥

ఈ సంధులు ఏవి అనగా - **1. ముఖసంధి, 2. ప్రతిముఖసంధి, 3. గర్భసంధి, 4. అవమర్శ (విమర్శ)సంధి, 5. ఉపసంహృతి (ఉపసంహార)సంధి** - అనునవి. ॥ 24 ॥

(భారతీయనాటకములు అన్నియూ సుఖాంతములు అగుచున్నవి. అందువలన ఏకాంతనిశ్చయము తరువాత ఎప్పుడూ ఫలప్రాప్తియే కలుగుతుంది. భారతీయనాట్యశాస్త్రపు కసౌటీ (సంప్రదాయం) మీద పాశ్చాత్యుల

अस्य च बीजारम्भार्थयुक्तानि द्वादशाङ्गानि भवन्ति तान्याह–

उपक्षेपः परिकरः परिन्यासो विलोभनम्।। २५ ।।

युक्तिः प्राप्तिः समाधानं विधानं परिभावना।

उद्भेदभेदकरणान्यन्वर्थान्यथ लक्षणम्।। २६ ।।

एतेषां स्वसंज्ञाव्याख्यातानामपि सुखार्थं लक्षणं क्रियते -

దుఃఖాంతనాటకముల చర్చ చేసినచో **'ఫలప్రాప్తి కలుగదు'** అను నిశ్చయదశలో నియతాప్తి భావింపబడవచ్చును. కాని నియతాప్తిశబ్దవ్యుత్పత్తి కూడా సుఖాంతరూపకములకే సముచితముగా ఉన్నది.)

క్రమముగా వాటి యొక్క లక్షణము చెప్పుచున్నారు - ముఖసంధిలో అనేక రకాలైన రసమును ఉత్పత్తిచేసే బీజోత్పత్తి లభిస్తుంది. బీజారంభము కొరకు ప్రయుక్తమగుట కారణంగా ఈ సంధికి 12 అంగములు కలవు.

ముఖసంధిలోనే రూపకపు బీజము యొక్క సూచన ఇవ్వబడుతుంది. ఈ బీజమే కావ్యము లేక నాటకపు విభిన్నరసములను ఉత్పన్నము చేస్తూ, వాటికి హేతువగుచున్నది. ఇతర రూపకములలోనైతే ధర్మాదులనుండి ఏదో ఒక వర్గము హేతువు లేక బీజముగా ఉంటుంది. కాని ప్రహసన-భాణ-మొదలగు వాటిలో స్పష్టంగా ఏ వర్గము హేతువురూపంలో కనిపించదు. దీనిని సమాధానపరుస్తూ ఇలా చెప్పుచున్నారు - అక్కడ కూడా హాస్యాదిరసముల ఉత్పత్తి అయితే ఉంటుంది. అందువలన రసోత్పత్తిహేతువే (రసము యొక్క ఆలంబనము, సమాజపు ఉపహాస్యపక్షమే) బీజంగా తలచబడుతుంది. ॥ 23 ॥

- 0 -

వీటిలో బీజపు ఆరంభము కొరకు ప్రయుక్తములైన 12 అంగములు కలవు. అవి - **1. ఉపక్షేపః, 2. పరికరః, 3. పరిన్యాసః, 4. విలోభనమ్, 5. ఉక్తిః, 6. ప్రాప్తిః, 7. సమాధానం, 8. విధానం, 9. పరిభావనా, 10. ఉద్భేదః, 11. భేదః, 12. కరణమ్** - అనునవి. ఈ ముఖసంధి యొక్క 12 అంగముల పేర్లు మిక్కిలి అన్వర్థములు. వీటి లక్షణములు-

१. उपक्षेपः - **बीजन्यास उपक्षेपः —**

यथा रत्नावल्याम् - (नेपथ्ये) -

द्वीपादन्यस्मादपि मध्यादपि जलनिधेर्दिशोऽप्यन्तात्।
आनीय झटिति घटयति विधिरभिमतमभिमुखीभूतः।।

इत्यादिना यौगन्धरायणो वत्सराजस्य रत्नावलीप्राप्तिहेतुभूतमनुकूलदैवं स्वव्यापारं बीजत्वेनोपक्षिप्तवानित्युपक्षेपः।

రూపకారంభములో ఎప్పుడైతే కవి బీజమునుంచునో అప్పుడు దానిని **ఉపక్షేము** అంటారు. ఏవిధంగా రైతు వృక్షఫలముల వాంఛతో భూమిలో బీజమును ఉంచుచున్నాడో అట్లే కవి కూడా కార్యము అనే ఫలము యొక్క హేతురూపమైన బీజనిక్షేపాన్ని రూపకము యొక్క ప్రథమాంకములోని ప్రథమభాగములో ఉంచును.

ఉదాహరణకు రత్నావళీనాటికలో రంగమంచముపై ప్రవేశించుటకు మునుపే యౌగంధరాయణుడు తన కార్యాన్ని బీజరూపంలో వేసి ఉంచెను. యౌగంధరాయణుని కార్యము ఏమిటనగా - వత్సరాజైన ఉదయన-రత్నావళులను కలపటమే. ఈ పనిలో వారిద్దరినీ కలుపుటకు యౌగంధరాయణుడు నిమగ్నుడగును. ఈ పనిలో ఆతనికి దైవము యొక్క అనుకూలత కూడా కలదు.

ఈ బీజమనే వ్యాపారసూచనను యౌగంధరాయణుడు క్రింది నేపథ్యపు మాటలద్వారా తెలియజేసెను - **'దైవము అనుకూలించగా తనకు ఇష్టమైన వస్తువును మరొక ద్వీపము నుండి, సముద్రపు మధ్యనుండి లేక దిక్కుల చివరినుండి ఎక్కడినుండైనా తీసుకువచ్చి ఒక్కసారిగా కలుపివేయును'.**

ఈవిధంగా రత్నావళీ ప్రాప్తి అనే కార్యము యొక్క బీజాన్ని ఉంచుటవలన ఇక్కడ ఉపక్షేపము అను పేరుగల ముఖసంధి అంగము కలదు.

(రత్నావళీ యొక్క ద్విపమునుండి వచ్చే నౌక ముక్కలవ్వగా నావ మునిగి పోయినది అనే వార్తను ప్రచారం చేయించి దైవవశాత్తు లభించిన ఆమెను యౌగంధరాయణుడు సాగరిక రూపంలో వాసవదత్త వద్ద దాసిగా చేసి ఉంచెను. యౌగంధరాయణునకు సాగరికయే రత్నావళీ అని తెలుసును. మరియు అతనికి తన కోరిక పూర్తియగును అను విశ్వాసము కలదు. ఎందువలననగా అతనికి దైవము అనుకూలంగా కలదు.)

- 0 -

२. परिकरमाह - **— त द्बहुल्यं परिक्रिया।**

यथा तत्रैव - अन्यथा क्व सिद्धादेशप्रत्ययप्रार्थितायाः सिंहलेश्वरदुहितुः समुद्रे प्रवहणभङ्गमग्नोत्थितायाः फलकासादनम्। इत्यादिना **सर्वथा स्पृशन्ति स्वामिनमभ्युदयाः।** इत्यन्तेन बीजोत्पत्तेरेव बहूकरणात् परिकरः।

३. परिन्यासमाह - **तन्निष्पत्तिः परिन्यासो —**

यथा तत्रैव -

प्रारम्भेऽस्मिन् स्वामिनो वृद्धिहेतौ दैवे चेत्थं दत्तहस्तावलम्बे।
सिद्धेर्भ्रान्तिर्नास्ति सत्यं तथापि स्वेच्छाकारी भीत एवास्मि भर्तुः।।

इत्यनेन यौगन्धरायणः स्वव्यापारदैवयोर्निष्पत्तिमुक्तवानिति परिन्यासः।

ఎప్పుడుడైతే బీజన్యాసము యొక్క బాహుళ్యము లభించునో అప్పుడు దానిని **పరికరము** లేక **పరిక్రియా** అంటారు. ఎక్కడైతే బీజము యొక్క సూచనను ఇచ్చి పాత్రలు బీజన్యాసపు పుష్టి మొదలగునవి చేయుచూ దానిని దృఢము గావించుదురో అప్పుడు దానిని **పరికరము** అంటారు.

ఉదాహరణకు రత్నావళీనాటికలోనే యౌగంధరాయణుడు తన ఫలబీజమునకు బాహుళ్యము ప్రకాశించుచూ బీజోత్పత్తిని పల్లవించుచున్నాడు. దీని సూచన యౌగంధరాయణుని ఈ మాటలలో చెప్పబడినది - (ఒకవేళ దైవమే అనుకూలించనిచో) సిద్ధపురుషుల మాటలపై విశ్వాసమునుంచి సింహళేశ్వరుని ఏ పుత్రికను వత్సరాజు ఉదయనునితో వివాహము చేయటకొరకు ప్రార్థించినామో ఆమె నౌక భగ్నమగుట వలన సముద్రములో మునిగియూ ఒకానొక చెక్క ఆధారంగా ఎట్లా లభించగలదు? మరియు ఇలా తెలియుచున్నది ప్రభువు యొక్క అభివృద్ధి అన్ని వైపుల నుండి సంభవించుచున్నది. (అభివృద్ధి స్వామిని అన్ని వైపుల నుండి స్పృశించుచున్నది) ॥ 2 ॥

బీజన్యాసము యొక్క బాహుళ్యరూపములో పరికరసిద్ధి లేక పరిపక్వావస్థ (నిష్పత్తి) **'పరిన్యాసము'** అనబడును. మెల్లమెల్లగా రూపకము యొక్క పాత్రను తన ఫలబీజవిషయంలో మిక్కిలి విశ్వాసము కలుగును. ఎప్పుడైతే దాని క్రియాసిద్ధి యొక్క సూచన చేయబడుతుందో అప్పుడు దానిని **పరిన్యాసము** అంటారు. ఉదాహరణకు యౌగంధరాయణునకు తన వ్యాపారము మరియు దైవము ఇద్దరిపై ఈ పూర్తి విశ్వాసము కలదు. ఏమిటనగా ఫలితము ఖచ్చితంగా సిద్ధించును. దాని బీజము అవశ్యము నిష్పన్నమగును. ఈ సూచన క్రింది పద్యము ద్వారా ఇచ్చుచున్నారు -

తన స్వామి వత్సరాజైన ఉదయనుని అభివృద్ధికై నేను ఈ కార్యమును (రత్నావళీని కలిపే) ఆరంభించితిని. ఈ కార్యములో దైవము కూడా నాకు ఈవిధంగా సహాయము చేయుచున్నది. (ఏమిటనగా నౌకాప్రమాదము జరిగినప్పటికీ బ్రతికి నా వద్దకు చేరినది) మరియు కార్యసిద్ధివిషయములో కూడా నాకు ఏ సందేహమూ లేదు. ఇంత జరిగినా కూడా నేను రహస్యంగా (రత్నావళీని దాచుటచే) చేయుటచే స్వామి నుండి భయపడుచూనే ఉన్నాను.

४. विलोभनमाह - **— गुणाख्यानं विलोभनम्।। २७ ।।**

१. यथा रत्नावल्याम् -

अस्तापास्तसमस्तभासि नभसः पारं प्रयाते रवा
वास्थानीं समये समं नृपजनः सायन्तने सम्पतन्।
सम्प्रत्येष सरोरुहद्युतिमुषः पादांस्तवासेवितुं
प्रीत्युत्कर्षकृतो दशामुदयनस्येन्दोरिवोद्वीक्षते।।

इति वैतालिकमुखेन चन्द्रतुल्यवत्सराजगुणवर्णनया सागरिकायाः समागमहेत्वनुरागबीजानुगुण्येनैव विलोभनाद्विलोभनमिति।

ఇక్కడ యౌగంధరాయణునికి తన కార్యసిద్ధిగురించి పూర్తి నమ్మకము కలదు. బీజమును వేయగా అది అంకురించిన తర్వాత ఏవిధంగా రైతునకు ఫలసిద్ధి మరియు బీజనిష్పత్తిపై నమ్మకము ఉండునో అట్లే రూపకము యొక్క పాత్రలకు కూడా. ఎప్పుడు అతడు దీనిని అభివ్యక్తపరుచునో అప్పుడు దానిని **పరిన్యాసము** అను పేరుగల నాటకీయతత్త్వము అంటారు. ॥ 3 ॥

ఎప్పుడైతే (ఫలమునకు సంబంధించిన ఏదైనా వస్తువు యొక్క) గుణాల వర్ణన చేయబడుతుందో అప్పుడు దానిని **విలోభనము** అంటారు. ఎట్లైతే ఎవరైనా ఏదైనా ఒక వస్తువు యొక్క గుణాల కారణంగానే దానిపై ఆశ(లోభ) పడతారో, అట్లే రూపకములో కూడా నాయకాదులను ఫలము వైపునకు ఆశపెట్టుటకు కవి దాని గుణముల వర్ణన చేయును. నాయకాదులలో ఇష్టప్రాప్తికై ఆశను కల్గించుటవలన ఈ తత్త్వమునకు **విలోభనము** అని పేరు.

ఉదాహరణనకు - రత్నావళీనాయికలోనే వైతాళికులు చంద్రుని మరియు వత్సరాజును సమానగుణముల వర్ణనద్వారా సాగరికను విలోభనము చేయుదురు. అది ఉదయన-రత్నావళుల కలయికకు కారణమైన అనురాగబీజమును సాగరికహృదయంలో పెంచుచున్నది. ఈవిధంగా క్రింది పద్యములో **విలోభనము** లభించుచున్నది -

అస్తమించుసమయాన సమస్తశోభతో శూన్యుడైన సూర్యుడు ఆకాశమును దాటిపోయిన తర్వాత ప్రీతిని కల్గించే ఉదయచంద్రుడు తన కిరణములతో కమలశోభను ఎలా హరించుచున్నాడో అట్లే ప్రీతిని మరియు ఉన్నతిని కల్గించెడి వత్సరాజైన ఉదయనుని యొక్క చరణసేవను చేయుటకు రాజమంటపములో రాజులందరూ సాయం సమయాన ఒకచోటచేరి చరణకమలశోభను అపహరించుచున్నారు.

ఇక్కడ సాయం సమయాన భావి చంద్రోదయముతోనే వత్సరాజైన ఉదయనుని గుణముల వర్ణన చేయబడుచున్నది. పాదాన్ అను శ్లిష్టపదప్రయోగముచే అనుప్రాణితమైన ఉపమా అలంకారము చంద్ర-ఉదయనుల ఉపమానోపమేయభావమును వ్యక్తపరుచుచున్నది.

२. यथा च वेणीसंहारे -

मन्थायस्तार्णवाम्भः प्लुतकुहरवलन्मन्दरध्वानधीरः
कोणाघातेषु गर्जत्प्रलयघनघटान्योऽन्यसङ्घट्टचण्डः।
कृष्णाक्रोधाग्रदूतः कुरुकुलनिधनोत्पातनिर्घातवातः
केनास्मत्सिंहनादप्रतिरसितसखो दुन्दुभिस्ताडितोऽयम्।।

इत्यादिना **यशोदुन्दुभिः** इत्यन्तेन द्रौपद्या विलोभनाद्विलोभनमिति।

లేక ఉదాహరణకు - వేణీసంహారనాటకములో యుధిష్ఠిరునిద్వారా యుద్ధప్రకటన చేసెడి లేక రణదుందుభి మ్రోగుట వలన ద్రౌపది యొక్క **విలోభనము** చేయబడినది.

ఈ దుందుభి ఎవరు మ్రోగించారు? దీని శబ్దము మా సింహనాదము వలె ఉన్నది. దీని ధీర-గంభీరశబ్దము సముద్రమథన సమయములో చంచలములు మరియు విచ్ఛిన్నములు అయిన సముద్రకెరటాలతో గుహలను నింపుట వలన శబ్దము చేయుచూ చంచలమందరాచలము యొక్క గంభీరగర్జన వలె ఉన్నది. మరియు ఎప్పుడైతే ఒక్కసారిగా వందలకొలది ఢంకాలు, వేలకొలది భేరీలు మ్రోగించబడుతాయో అప్పుడు ఇటువంటి ప్రచండమైన శబ్దము వస్తుంది. ఎట్లైతే గర్జించే ప్రళయమేఘాలు పరస్పరము ఢీ కొట్టుకునునట్లున్నది. ఈ రణదుందుభి కౌరవుల పట్ల కలిగిన ద్రౌపది క్రోధమునకు అగ్రదూతము. మరియు కురుకులము యొక్క భావి సంహారమునకు ఉత్పాతసూచకమైన ప్రళయకాలీన ఝంఝూవాతము వంటిది.

५. अथ युक्तिः -

सम्प्रधारणमर्थानां युक्तिः —

यथा रत्नावल्याम् - मयापि चैनां देवीहस्ते सबहुमानं निक्षिपता युक्तमेवानुष्ठितम्। कथितं च मया यथा बाभ्रव्यः कञ्चुकी सिंहलेश्वरामात्येन वसुभूतिना सह कथं कथमपि समुद्रादुत्तीर्य कोशलोच्छित्तये गतस्य रुमण्वतो घटितः। इत्यनेन सागरिकाया अन्तःपुरस्थाया वत्सराजस्य सुखेन दर्शनादिप्रयोजनावधारणाद् बाभ्रव्यसिंहलेश्वरामात्ययोः स्वनायकसमागमहेतुप्रयोजनत्वेनावधारणाद्युक्तिरिति।

ఎక్కడైతే అర్థముల (పాత్రలకు అభీష్టమైన తథ్యాల) అవధారణ లేక సమర్థన చేయబడుతుందో అక్కడ **యుక్తి** అను ముఖసంధి అంగము అనబడును.

ఉదాహరణకు - అంతఃపురములో ఉన్న సాగరిక చాలా ఆనందంతో వత్సరాజు యొక్క దృష్టిగోచరమౌతుంది. ఈ ప్రయోజనమును సమర్థించుట వలన మరియు బాభ్రవ్యుడు మరియు సింహళేశ్వరుని మంత్రి వసుభూతి యొక్క, సాగరిక (రత్నావళీ) - వత్సరాజుల కలయిక యొక్క ప్రయోజనమును సమర్థించుట వలన అక్కడ యుక్తి యొక్క వ్యంజన ఈ వాక్యాలలో ఇవ్వబడినది -

నేను కూడా సాగరికను గౌరవపూర్వకంగా దేవీ అయిన వాసవదత్త యొక్క చేతులలో అప్పజెప్పి మంచి పనే చేశాను. నేను ఇది కూడా చెప్పితిని ఏమిటనగా కంచుకీ అయిన బాభ్రవ్యుడు మరియు సింహళేశ్వరుని మంత్రి వసుభూతి తో పాటు ఏవిధంగానో సముద్రములో మునగకుండా బ్రతికిపోయారు. మరియు కోశల రాజ్యాన్ని జయించటకొరకు బయలుదేరిన సేనాపతి రుమణ్వంతునితో ఉండెను. ఇక్కడ నేను చక్కగానే చేశాను. ఈ వాక్యముచే యౌగంధరాయణుడు తన పనిని సమర్థించుకొనెను (అవధారణ చేసుకొనెను). ఇక్కడ యుక్తి అను పేరుగల నాటకీయతత్త్వము కలదు.

బీజన్యాసము యొక్క బాహుళ్యరూపములో పరికరసిద్ధి లేక పరిపక్వావస్థ (నిష్పత్తి) **'పరిన్యాసము'** అనబడును. మెల్లమెల్లగా రూపకము యొక్క పాత్రను తన ఫలబీజవిషయంలో మిక్కిలి విశ్వాసము కలుగును. ఎప్పుడైతే దాని క్రియాసిద్ధి యొక్క సూచన చేయబడుతుందో అప్పుడు దానిని **పరిన్యాసము** అంటారు. ఉదాహరణకు యౌగంధరాయణునకు తన వ్యాపారము మరియు దైవము ఇద్దరిపై ఈ పూర్తి విశ్వాసము కలదు. ఏమిటనగా ఫలితము ఖచ్చితంగా సిద్ధించును. దాని బీజము అవశ్యము నిష్పన్నమగును. ఈ సూచన క్రింది పద్యము ద్వారా ఇచ్చుచున్నారు -

తన స్వామి వత్సరాజైన ఉదయనుని అభివృద్ధికై నేను ఈ కార్యమును (రత్నావళీని కలిపే) ఆరంభించితిని. ఈ కార్యములో దైవము కూడా నాకు ఈవిధంగా సహాయము చేయుచున్నది. (ఏమిటనగా నౌకాప్రమాదము జరిగినప్పటికీ బ్రతికి నా వద్దకు చేరినది) మరియు కార్యసిద్ధివిషయములో కూడా నాకు ఏ సందేహమూ లేదు. ఇంత జరిగినా కూడా నేను రహస్యంగా (రత్నావళీని దాచుటచే) చేయుటచే స్వామి నుండి భయపడుచూనే ఉన్నాను.

६. अथ प्राप्तिः - **— प्राप्तिः सुखागमः।**

१. यथा वेणीसंहारे - **चेटी** - भट्टिणि! परिकुविदो विअ कुमारो लक्खीयदि (भर्त्रि! परिकुपित इव कुमारो लक्ष्यन्ते।) इत्युपक्रमे,

भीमः - मथ्नामि कौरवशतं समरे न कोपाद् दुःशासनस्य रुधिरं न पिबाम्युरस्तः।
सञ्चूर्णयामि गदया न सुयोधनोरू सन्धिं करोतु भवतां नृपतिः पणेन।।

द्रौपदी - (श्रुत्वा सहर्षम्) णाध! अस्सुदपुव्वं खु एदं वअणं ता पुणो पुणो भण। (नाथ! अश्रुतपूर्वं खल्वेतद्वचनं तत्पुनः पुनर्भण) इत्यनेन भीमक्रोधबीजान्वयेनैव सुखप्राप्त्या द्रौपद्याः प्राप्तिरिति।

२. यथा च रत्नावल्याम् -

सागरिका - (श्रुत्वा सहर्षं परिवृत्य सस्पृहं पश्यन्ती) कधं अअं सो राआ उदयणो जस्स अहं तादेण दिण्णा। ता परप्पेसणदूसिदं वि मे जीविदं एदस्स दंसणेण बहुमदं संजादम्। (कथमयं स राजोदयनो यस्याहं तातेन दत्ता। तत्परप्रेषणदूषितमपि मे जीवितमेतस्य दर्शनेन बहुमतं सञ्जातम्) इति सागरिकायाः सुखागमात् प्राप्तिरिति।

ఇక్కడ యౌగంధరాయణునికి తన కార్యసిద్ధిగురించి పూర్తి నమ్మకము కలదు. బీజమును వేయగా అది అంకురించిన తర్వాత ఏవిధంగా రైతునకు ఫలసిద్ధి మరియు బీజనిష్పత్తిపై నమ్మకము ఉండునో అట్లే రూపకము యొక్క పాత్రలకు కూడా. ఎప్పుడు అతడు దీనిని అభివ్యక్తపరుచునో అప్పుడు దానిని **పరిన్యాసము** అను పేరుగల నాటకీయతత్త్వము అంటారు. ॥ 5 ॥

ఎక్కడైతే ఫలప్రాప్తి యొక్క అశతో (కోరికతో) సుఖము యొక్క రాక ఉండునో అక్కడ **ప్రాప్తి** అను పేరుగల ముఖసంధి అంగము ఉంటుంది. ఉదాహరణకు వేణీసంహారనాటకము యొక్క ప్రథమాంకములో ఎప్పుడైతే సేవిక ద్రౌపదికి ఈ సూచన ఇస్తుంది ఏమిటనగా - మహారాణి! ఎప్పుడైతే భీములు ఈ క్రింది మాటలు వినిపించుచున్నారో అప్పుడు కుమారభీమసేనులు చాలా కోపంతో కనిపించుచున్నారు.

క్రోధకారణంగా నేను నూరుగురు కౌరవులను యుద్ధములో మథించను. (నుగ్గుచేయను), దుశ్శాసనుని వక్షస్థలమునుండి రక్తాన్ని త్రాగను. సుయోధనుని రెండుతొడలను నా గదతో విరవను మీ ధర్మరాజు ఏదో ఒక ఒప్పందముతో సంధిచేసుకొనుము. (నాకు దీనితో ఎటువంటి సంబంధము లేదు.)

అప్పుడు ద్రౌపది సంతోషముతో ఇలా చెప్పుచున్నది - స్వామీ! ఇటువంటి మాటలు ఇంతకు మునుపెన్నడూ వినలేదు. అందువలన మరళా చెప్పండి. భీముని క్రోధకారణంగా ద్రౌపదికి సుఖప్రాప్తి కలుగుచున్నది. (అందువలన భీముడు ఆమె ప్రతిజ్ఞను నెరవేర్చి ఆమె యొక్క కురులను ఖచ్చితంగా ముడివేయగలడు? అందువలన ఇక్కడ **ప్రాప్తి** అను ముఖసంధి అంగము కలదు.

७. अथ समाधानम् -

बीजागमः समाधानम् —

१. यथा रत्नावल्याम् - **वासवदत्ता** - तेण हि उअणेहि मे पुआणिमित्ताईं उवअरणाईम्। (तेन ह्युपनय मे पूजानिमित्तानि उपकरणानि।)

सागरिका - भट्टिणि! एदं सव्वं सज्जम्। (भर्त्रि! एतत्सर्वं सज्जम्)

वासवदत्ता - (निरूप्यात्मगतम्) अहो! पमादो परिअणस्स। जस्स एव्व दंसणपहादो पअत्तेण रक्खीअदि तस्स ज्ञेव कहं दिट्ठिहोअरं आअदा, भोदु एव्वं दाव। (प्रकाशम्) हञ्जे सागरिए! कीस तुमं अज्ज पराहीणे परिअणे मअणूसवे सारिअं मोत्तूण इहागदा। ता तहीं ज्ञेव गच्छ। (अहो! प्रमादः परिजनस्य। यस्यैव दर्शनपथात् प्रयत्नेन रक्ष्यते तस्यैव कथं दृष्टिगोचरमागता, भवतु एवं तावत्। चेटि सागरिके! कथं त्वमद्य पराधीने परिजने मदनोत्सवे सारिकां मुक्त्वेहागता। तस्मात्तत्रैव गच्छ।) इत्युपक्रमे,

---

లేక ఉదాహరణకు - రత్నావళీనాటికలో వైతాళికుల మాటలను విని సాగరిక హర్షముతో ఇటూ అటూ కోరికతో చూస్తూ ఇలా చెప్పుచున్నది - ఎవరికొరకైతే తండ్రిగారు నన్ను ఇచ్చినారో ఆ రాజు ఉదయనుడా ఇతడేనా? ఇతరుల సేవలు చేయుటచే కలుషితమైన నా జీవితము ఈతని దర్శనముతో ధన్యమైనది. ఇక్కడ సాగరికకు సుఖప్రాప్తి కలిగెను. అందువలన ఇక్కడ కూడా **ప్రాప్తి** కలదు. ॥ 6 ॥

బీజము యొక్క ఉపాదానము, మరళా బీజమును యుక్తిద్వారా వ్యవస్థాపించుట **సమాధానము** అను ముఖసంధి అంగముగా పిలువబడును.

ఉదాహరణకు రత్నావళీనాటికలో సాగరిక ఉదయనుని చూడాలనే కోరికతో మదనపూజాస్థానములో వస్తుంది. ఆమె యొక్క ఈ కోరిక బీజాగమరూపములో ఈ మాటలలో స్పష్టమగుచున్నది.

వాసవదత్తా - అయితే పూజా సామగ్రిని నా వద్దకు తీసుకురా!

సాగరికా - మహారాణి ఇదంతా సిద్ధంగా ఉన్నది.

వాసవదత్తా - (చూచి, తనలో తాను) - దాసీజనులకు ప్రమాదమేమున్నది - ఎవరి (రాజు గారి) దృష్టి నుండి రక్షించుటకై మేము ఎంతో ప్రయత్నముతో ఈమెను రక్షించుచున్నాము. కానీ, ఈమె వారి దృష్టిలోకి ఎలా వచ్చుచున్నది. ఈ పరిస్థితిని నేను చక్కబెట్టుకోగలను. (ప్రకాశంగా) ఓసీ సాగరికా! దాసీజనులందరూ ఇతరకార్యాలలో మగ్నులై ఉండగా కానీ, సారికను విడిచి నీవు ఈ మదనోత్సవములోకి ఎలా వచ్చినావు? అందువలన నీవు అక్కడికి వెళ్ళుము.

సాగరికా - (స్వగతము) గోరింకనైతే నేను సుసంగతకు అప్పజెప్పితిని. వత్సరాజును చూడాలనే నాకు కోరికగా ఉన్నది. అందువలన దాగి చూచెదను.

सागरिका - (स्वगतम्) सारिआ दाव मए सुसङ्गदाए हत्थे समप्पिदा। पेक्खिदुं च मे कूतूहलं। ता अलक्खिआ पेक्खिस्सम्। (सारिका तावन्मया सुसङ्गताया हस्ते समर्पिता। प्रेक्षितुं च मे कुतूहलम्। तदलक्षिता प्रेक्षिष्ये।) इत्यनेन। वासवदत्ताया रत्नावलीवत्सराजयोर्दर्शनप्रतीकारात् सारिकायाः सुसङ्गतार्पणेनालक्षितप्रेक्षणेन च वत्सराजसमागमहेतोर्बीजस्योपादानात् समाधानमिति।

२. यथा च वेणीसंहारे -

भीमः - भवतु। पाञ्चालराजतनये! श्रूयतामचिरेणैव कालेन -

चञ्चद्भुजभ्रमितचण्डगदाभिघातसञ्चूर्णितोरुयुगलस्य सुयोधनस्य।
स्त्यानावनद्धघनशोणितशोणपाणिरुत्तंसयिष्यति कचांस्तव देवि! भीमः।।

इत्यनेन वेणीसंहारहेतोः क्रोधबीजस्य पुनरुपादानात् समाधानम्।

ఇక్కడ ఒకవైపు వాసవదత్త, రత్నావళీ-వత్సరాజుల పరస్పర దర్శనమును వ్యతిరేకించుచున్నది. మరోవైపు సాగరిక మైనను (గోరింకను) సుసంగతచేతులలో అప్పజెప్పి దాగి అతనిని (రాజుగారిని) చూస్తుంది. ఇక్కడ రత్నావళి (సాగరిక) యొక్క ఈ చేష్టలో వత్సరాజు సమాగమమునకు కారణము అనే బీజము ఉపాదానము చేయబడినది (గ్రహించబడినది). అందువలన ఇక్కడ **సమాధానము** అను పేరుగల ముఖసంధి అంగము కలదు.

లేక ఉదాహరణకు - వేణీసంహారనాటకములో క్రింది మాటలద్వారా ద్రౌపదిని నమ్మకము కల్గించుచూ భీముడు కౌరవసంహారము యొక్క సూచనను ఇచ్చి బీజము యొక్క **సమాధానము** చేయుచున్నాడు.

సరే, దేవీ పాంచాలరాజపుత్రీ వినుము, కొద్దిరోజులలోనే చంచలమైన చేతులతో త్రిప్పబడిన గద యొక్క దెబ్బచే విరిగిన తొడలుగల దుర్యోధనుని గాఢరక్తముతో ఎరుపెక్కిన చేతులు గల భీముడు నీ నల్లని కురులను సవరించెదను.

ఇక్కడ వేణీసంహార కారణము వలన భీముని క్రోధము (బీజము) మాటిమాటికీ ఉపాదానము చేయబడినది. అందువలన ఇది సమాధానము అను ముఖసంధి అంగము. సమాధానము ద్వారా పాత్రలు ఇతరులకు ఈ ఫలప్రాప్తి ఖచ్చితంగా కలుగుతుంది అను మాటపైన నమ్మకమును కల్గించెదరు. ॥ 7 ॥

८. अथ विधानम् -

— विधानं सुखदुःखकृत्।। २८ ।।

१. यथा मालतीमाधवे प्रथमेऽङ्के - माधवः -

यान्त्या मुहुर्वलितकन्धरमाननं तदावृत्तवृन्तशतपत्रनिभं वहन्त्या।
दिग्धोऽमृतेन च विषेण च पक्ष्मलाक्ष्या गाढं निखात इव मे हृदये कटाक्षः।।
यद्विस्मयस्तिमितमस्तमितान्यभावमानन्दमन्दममृतप्लवनादिवाभूत्।
तत्सन्निधौ तदधुना हृदयं मदीयमङ्गारचुम्बितमिव व्यथमानमास्ते।।

इत्यनेन मालत्यवलोकनस्यानुरागस्य समागमहेतोर्बीजानुगुण्येनैव माधवस्य सुखदुःखकारित्वाद्विधानमिति।

२. यथा च वेणीसंहारे -

द्रौपदी - णाध! पुणोवि तुम्मेहि अहं आअच्छिअ समासासिदव्वा।
(नाथ! पुनरपि त्वयाहमागत्य समाश्वासयितव्या।)

भीमः - ननु पाञ्चालराजतनये! किमद्याप्यलीकाश्वासनया?

भूयः परिभवक्लान्तिलज्जाविधुरिताननम्।
अनिःशेषितकौरव्यं न पश्यसि वृकोदरम्।। इति सङ्ग्रामस्य सुखदुःखहेतुत्वाद्विधानमिति।

ఎక్కడైతే (నాయకుడు మొదలగు వారి హృదయంలో) సుఖము లేక దుఃఖము పుట్టునో అక్కడ విధానము అను పేరుగల ముఖసంధి అంగము అగును. ఫలప్రాప్తి యొక్క కోరిక సుఖ-దుఃఖాలనాయకాదులలో ఉంటూ సంచరిస్తూ ఉంటుంది. అందువలన దీనికి **విధానము** అని పేరు.

ఉదాహరణకు మాలతీమాధవనాటకములో మాలతిని చూచిన తర్వాత మాధవుడు సుఖ-దుఃఖాలను అనుభవించును. ఈ విషయం ఈ పద్యాలద్వారా తెలియుచున్నది -

మాధవుడు - వంపుగా వంగిన తొడిమగల కమలము వలె వంగిన మెడగల ఆమె ముఖమును మోయుచూ రెప్పలుగల కన్నులు గలది వెళ్ళుచూ ఉన్న మాలతి అమృతము మరియు విషములో ఒక్కసారిగా ఆర్పిన కటాక్షమనే బాణాలను నా హృదయములో చాలా గట్టిగా గుచ్చినట్లున్నది.

ఆ మాలతీ దగ్గరలో ఉండునప్పుడు అమృతంలో తడువుటచే నా హృదయము విస్మయకారణంగా స్పందించెను. మరియు ఆ ఇతరభావాలు అస్తమించాయి. ఈవిధంగా ఆ ఆనందముతో మందగమనము కలవాడనైతిని ఆ నా హృదయము ఇప్పుడు (ఆమె దగ్గరగా లేనప్పుడు) ఈ విధంగా అగ్గిని స్పృశించినట్లుగా తపించుచున్నది.

९. अथ परिभावना -

परिभावोऽद्भुतावेशः —

१. यथा रत्नावल्याम् - **सागरिका** - (दृष्ट्वा सविस्मयम्) कधं पच्चक्खो ज्जेव अणङ्गो पूअं पडिच्छेदि। ता अहंपि इध ठ्ठिद ज्जेव णं पूजइस्सम्। (कथं प्रत्यक्ष एवानङ्गः पूजां प्रतीक्षते। तत् अहमपीह स्थितैवैनं पूजयिष्यामि।) इत्यनेन वत्सराजस्यानङ्गरूपतयाऽपह्नवादनङ्गस्य च प्रत्यक्षस्य पूजाग्रहणस्य लोकोत्तरत्वा-दद्भुतरसावेशः परिभावना।

२. यथा च वेणीसंहारे -

द्रौपदी - किं दाणिं एसो पलअजलधरत्थणिदमंसलो खणे खणे समरदुन्दुभी ताडीअदि। (किमिदानीमेष प्रलयजलधरस्तनितमांसलः क्षणे क्षणे समरदुन्दुभिस्ताड्यते।)

इति लोकोत्तरसमरदुन्दुभिध्वनेर्विस्मयरसावेशाद् द्रौपद्याः परिभावना।

ఇక్కడ మాలతీ-మాధవుల భావి ప్రేమ-సమాగమముల కారణంగా మాధవుడు చేసిన మాలతీదర్శనము బీజమునకు అనురూపము అగుటకారణంగా మాధవునిలో సుఖ-దుఃఖములను ఉత్పన్నము చేయుచున్నది. అందువలన ఇక్కడ **విధానము** అను పేరు గల ముఖసంధి అంగము.

లేక వేణీసంహారనాటకములో సంగ్రామమువలన జనించిన సుఖ-దుఃఖాదుల వర్ణన చేసి భీముడు విధానమనెడి ముఖసంధి అంగమును ఈ సన్నివేశపరచెను.

ద్రౌపది - నాథ తమరు మరళా కూడా వచ్చి నాకు నమ్మకము కల్గించి వెళ్ళవలయును.

భీమః - ఓ పాంచాలరాజపుత్రీ! ఇప్పటికీ కూడా అబద్ధపు నమ్మకాలు చెప్పవలసిన అవసరమేమున్నది. ఓటమిచే కాంతిహీనమైన మరియు సిగ్గులేని ముఖముకల వృకోదరుడు కౌరవులను నిశ్శేషంగా చేయనంతవరకూ నీవు మరళా నన్ను చూడలేవు. ॥ 8 ॥

ఎక్కడైతే అద్భుతావేశము మరియు ఆశ్చర్యభావన పాత్రలో లభిస్తుందో అక్కడ **పరిభావము** లేక **పరిభావనా** అను ముఖసంధి అంగము అగును.

ఉదాహరణకు రత్నావళీనాటికలో మదనపూజాసమయంలో స్వయంగా ఉదయనుడే హాజరగుట చూచి దాగి ఉండి చూచుచూ సాగరిక ఆశ్చర్యంతో ఇలా పలుకుచున్నది - ఆహా ప్రత్యక్షంగా కామదేవుడే పూజలందు కొనుచున్నాడా ఏమి? అయితే నేను కూడా ఇక్కడినుండియే ఈతనిని పూజించెదను.

ఇక్కడ వత్సరాజును కామదేవునిగా భావించి ఆతని యొక్క వాస్తవికస్థితి నిరాకరించబడినది. మరియు ప్రత్యక్షంగా మన్మథుని ద్వారా పూజాస్వీకారము అలౌకికమైనది. అందుచేత సాగరిక యొక్క మాటలలో తెలియబడిన అద్భుతరసావేశముచే ఇక్కడ **పరిభావన** అను పేరుగల ముఖసంధి అంగము కలదు.

१०. अथोद्भेदः - **— उद्भेदो गूढभेदनम्।**

१. यथा रत्नावल्याम् - वत्सराजस्य कुसुमायुधव्यपदेशगूढस्य वैतालिकवचसा **अस्तापास्त** इत्यादिना **उदयनस्य** इत्यन्तेन बीजानुगुण्येनैवोद्भेदनादुद्भेदः।

२. यथा च वेणीसंहारे - आर्य! किमिदानीमध्यवस्यति गुरुः। इत्युपक्रमे (नेपथ्ये) -

यत्सत्यव्रतभङ्गभीरुमनसा यत्नेन मन्दीकृतं
यद्विस्मर्तुमपीहितं शमवता शान्तिं कुलस्येच्छता।
तद्द्यूतारणिसम्भृतं नृपसुताकेशाम्बराकर्षणैः
क्रोधज्योतिरिदं महत्कुरुवने यौधिष्ठिरं जृम्भते।।

भीमः - (श्रुत्वा सहर्षम्) जृम्भतां जृम्भतां सम्प्रत्यप्रतिहतमार्यस्य क्रोधज्योतिः।

इत्यनेन छन्नस्य द्रौपदीकेशसंयमनहेतोर्युधिष्ठिरक्रोधस्योद्भेदनादुद्भेदः।

లేక ఉదాహరణకు వేణీసంహారనాటకములో సమరదుందుభి యొక్క లోకోత్తరధ్వనిని విని ద్రౌపదిలో అద్భుతరసము యొక్క ఆవేశము కనిపించుచున్నది. దీని యొక్క వ్యంజన ద్రౌపది యొక్క ఈ మాటలలో తెలియుచున్నది - ఈ సమయము ప్రళయము యొక్క మేఘధ్వని వలె గంభీరధ్వని గల ఈ సమరదుందుభి ప్రతిక్షణము ఎందుకు వాయించబడుచున్నది? ॥ 9 ॥

ఎక్కడైతే ఇంతవరకు దాగి ఉన్న (రహస్యము) బీజము ప్రకటింపబడుతుందో అనగా రహస్యఛేదనము జరుగుతుందో దానిని **ఉద్భేదము** అంటారు. మొదటి స్థితివరకు బీజము యొక్క పోషణ జరుగుచూ ఉన్నది. అనుకూలములైన భూమి-నీరు-పోషణలను పొంది బీజము ఇక్కడ అంకురించును. కవి బీజము యొక్క సంకేతమునైతే ముందే చేయును. కానీ బీజము యొక్క సాధనాదుల అవగుంఠనము (దాగి ఉండుట), స్పష్టంగా దీనిలోనే తొలగిపోవును.

ఉదాహరణకు రత్నావళీలో కుసుమాయుధుడను నెపముతో వత్సరాజైన ఉదయనుని వాస్తవికసత్తా దాగి ఉన్నది. కానీ వైతాళికుల మాటలలో - ఉదయనుడు అను మాటద్వారా ఆ గూఢవస్తువు భేదింపబడుటవలన ఇది ఉద్భేదము. ఈ గూఢభేదమే బీజమునకు సహాయకము లేక సాధనము అగుచున్నది.

మరియొక ఉదాహరణ - ఓ ఆర్యుడా! ఇప్పుడు పెద్దన్నగారు ఏమి చేయాలనుకొనుచున్నారు? సహదేవుడు ఇలా ప్రశ్నించేసరికి నేపథ్యము నుండి క్రింది పద్యము వినిపించుచున్నది -

తన సత్యవ్రతభంగముచే భయపడే ధర్మరాజు ఏ క్రోధాన్ని తగ్గించాడో, కులశాంతిని కోరే శాంతిప్రియుడైన ధర్మరాజు ఏ క్రోధాన్ని మరిపించాలని కూడా కోరినాడో, ధర్మరాజు యొక్క ఆ క్రోధాగ్ని ద్రౌపది యొక్క కేశాలను వస్త్రాలను లాగుటవలన ద్యూతమనే అరణిచే (కాష్ఠదండముచే) ఉత్పన్నమైనది. ఆ అగ్ని ఇప్పుడు కౌరవుల దట్టమైన అడవిలో వ్యాపించుచున్నది.

११. अथ करणम् - **करणं प्रकृतारम्भः —**

१. यथा रत्नावल्याम् - णमो दे कुसुमाउह ! ता अमोहदंसणो मे भविस्ससि त्ति। दिट्ठं जं पेक्खिदव्वं ता जाव ण कोवि मं पेक्खइ ता गमिस्सम्। (नमस्ते कुसुमायुध ! तदमोघदर्शनो मे भविष्यसीति। दृष्टं यत्प्रेक्षितव्यं तद्यावन्न कोऽपि मां प्रेक्षते तद्गमिष्यामि।) इत्यनेनान्तराङ्कप्रकृतिनिर्विघ्नदर्शनारम्भणात् करणम्।

२. यथा च वेणीसंहारे - तत्पाञ्चालि ! गच्छामो वयमिदानीं कुरुकुलक्षयाय इति।

सहदेवः - आर्य ! गच्छाम इदानीं गुरुजनानुज्ञाता विक्रमानुरूपमाचरितुम्।

इत्यनेनानन्तराङ्कप्रस्तूयमानसङ्ग्रामारम्भणात्करणमिति। सर्वत्र चेहोद्देशप्रतिनिर्देशवैशम्यं क्रियाक्रमस्याविवक्षितत्वादिति।

దీనిని విని సంతోషంతో భీముడు ఇలా చెప్పుచున్నాడు - **పూజ్య సోదరుల క్రోధాగ్ని ఇప్పుడు అడ్డూ అదుపూ లేకుండా వ్యాపించుగాక! అడ్డూ అదుపూ లేకుండా వ్యాపించుగాక.** ఇక్కడ ద్రౌపది యొక్క కేశాలను బంధించుటకు కారణభూతమైన యుధిష్ఠిరుని కోపము ఇక్కడ ఉద్భేదనము చేయబడినది. అది ఇప్పటివరకూ గూఢంగానే ఉన్నది. ॥ 10 ॥

రూపకకథకు అనురూపమైన ప్రకృతకార్యము ఎక్కడ ఆరంభమగునో అక్కడ **కరణము** అను పేరుగల ముఖసంధి అంగము అగును. కరణము ద్వారా భావి అంకపు కథా వ్యంజన కూడా చేయబడుతుంది. ఉదాహరణకు రత్నావళీలో - **ఓ కామదేవుడా! నా కొరకు సఫలదర్శనము అగుదువుగాక, నేను ఏది చూడాలో అది చూసేశాను. ఇప్పుడు నేను నన్ను ఎవరూ చూడని విధంగా వెళ్ళిపోతాను.** రత్నావళి యొక్క ఈ మాటచే భావి అంకములో వర్ణించిన నిర్విఘ్నదర్శనప్రయత్నము యొక్క ఆరంభపు వ్యంజన చేయబడుచున్నది. అందువలన ఇక్కడ **కరణము** అను ముఖాంగము కలదు.

మరియొక ఉదాహరణ - వేణీసంహారనాటకములో (భీముడు) **అయితే ద్రౌపదీ ఇప్పుడు మనం కౌరవుల నాశనం కొరకు వెళ్ళుచున్నాము.** (సహదేవుడు) **ఆర్య! ఇప్పుడు గురుజనుల ఆజ్ఞ పొంది వీరత్వానికి యోగ్యమైన పనిచేయడానికి వెళ్దాము.** ఈ సంభాషణద్వారా భావి అంకములో ప్రస్తావించే యుద్ధము యొక్క ఆరంభము తెలియబడుచున్నది. అందువలన **కరణము.** ఇక్కడ భీమ-సహదేవుల వాక్యములలో అన్నిచోట్ల (రెండు స్థానాలలో) ఉద్దేశ్య-విధేయక్రమములలో వ్యతిక్రమము లభించుచున్నది.

వాక్యములో మొదట **ఉద్దేశము** (కురుకులక్షయాయ, విక్రమానురూపమాచరితమ్) యొక్క ప్రయోగము ఉండాలి. తర్వాత **విధేయమనే** క్రియ (గచ్ఛామః) ఉండాలి. కానీ, ఈ వాక్యములో మొదటగా విధేయమనే క్రియ (గచ్ఛామః) యొక్క ప్రయోగము చేయబడెను. తర్వాత ఉద్దేశము ప్రయోగింపబడినది. ఈ దోషము కనిపించుచున్నది. ఈ శంక రాగా దీనిని నిరాకరించుచూ వృత్తికారుడైన ధనికుడు ఇలా చెప్పుచున్నారు ఇక్కడ గచ్ఛామః క్రియ కవికి వివక్షితము గాక **కురుకులక్షయ** లేక **విక్రమానురూపాచరణమే** వివక్షితమగుచున్నది. అందువలన అదే విధేయము అగుటవలన ఇక్కడ తరువాత ప్రయోగింపబడెను. ॥ 11 ॥

१२. अथ भेदः - **— भेदः प्रोत्साहना मता।। २९ ।।**

१. यथा वेणीसंहारे - णाध ! मा क्खु जण्णसेणीपरिभवुद्दीविदकोवा अणपेक्खिदसरीरा परिक्कमिस्सध। जदो अप्पमत्तसञ्चरणीयाइं सुणीयन्ति रिउबलाईं। (नाथ ! मा खलु याज्ञसेनीपरिभवोद्दीपितकोपा अनपेक्षितशरीराः परिक्रमिष्यथ। यतोऽप्रमत्तसञ्चरणीयानि श्रूयन्ते रिपुबलानि।)

भीमः - अयि सुक्षत्रिये ! -

अन्योऽन्यास्फालभिन्नद्विपरुधिरवसासान्द्रमस्तिष्कपङ्के
मग्नानां स्यन्दनायामुपरिकृतपदन्यासविक्रान्तपत्तौ।
स्फीतासृक्पानगोष्ठीरसदशिवशिवातूर्यनृत्यत्कबन्धे
सङ्ग्रामैकार्णवान्तःपयसि विचरितुं पण्डिताः पाण्डुपुत्राः।।

इत्यनेन विषण्णाया द्रौपद्याः क्रोधोत्साहबीजानुगुण्येनैव प्रोत्साहनाद् भेद इति।

एतानि च द्वादशमुखाङ्गानि बीजारम्भद्योतकानि साक्षात्पारम्पर्येण वा विधेयानि। एतेषामुपक्षेप-परिकर-परिन्यास-युक्त्युद्भेद-समाधानानामवश्यं भावितेति।

ఎక్కడైతే ప్రోత్సాహము లభించుచున్నదో (అనగా పాత్రకు బీజము పట్ల ప్రోత్సాహము లభించినట్లైతే) అక్కడ **భేదము** అను ముఖసంధి అంగము ఉండును. ఉదాహరణకు వేణీసంహారనాటకములో క్రింది సంభాషణలో క్రోధము, ఉత్సాహము అనే బీజానికి అనురూపవచనము ద్వారా భీముడు విచారించుచున్న ద్రౌపదిని ప్రోత్సాహితము చేయుచున్నాడు. అందువలన ఇక్కడ **భేదము** అను పేరుగల ముఖాంగము అగును.

ద్రౌపది - **నాథా! యజ్ఞసేని యొక్క పరాభవముచే ఉద్దీప్తమైన కోపముగలవారై తమ శరీరాన్ని మరచిపోయి యుద్ధములో పోరాడవద్దు. ఎందువలననగా శత్రుసైన్యము సావధానంగా చుట్టుముట్టగలరు** అని ఇలా వినబడుచున్నది.

భీముడు - **ఓయీ సుక్షత్రియురాలా! పాండవపుత్రులు ఆ సంగ్రామమనే సముద్రమజలమధ్యములో తిరుగాడుటలో నిపుణులు. ఎందులో అయితే పరస్పర పోట్లాడుకొనుటవలన తెగిన ఏనుగుల రక్తము, కొవ్వు, శిరోభాగముల సాంద్రమైన బురదలో నిమగ్నమైన రథాలపైన నుండి పదాతిసేన దాటిపోవుచున్నది. మరియు దేనిలో మనస్సునిండుగా రక్తము త్రాగి త్రాగి పానగోష్ఠిలో అరుచుచున్న అమంగళాన్ని పలికే ఆడునక్కల శబ్దమనే తూర్యతాలముపై కబంధాలు (గ్రద్దలు) నృత్యము చేయుచున్నట్లున్నవి.**

ముఖసంధి యొక్క ఈ పన్నెండు అంగములు **'బీజము'** అను పేరుగల అర్థప్రకృతి - **'ఆరంభము'** అను పేరుగల అవస్థలను తెలియజేయుచున్నవి. ఈ అంగములను సాక్షాత్తుగా లేక పరంపరగా నాటకము లేక రూపకములో సన్నివేశపరచవలయును. ఈ పన్నెండులో కూడా **1. ఉపక్షేపము, 2. పరికరము, 3. పరిన్యాసము, 4. యుక్తి, 5.ఉద్భేదము 6. సమాధానము** అను అంగములను ముఖసంధిలో స్వీకరించటం అనివార్యము.

२. अथ साङ्गं प्रतिमुखसन्धिमाह -

लक्ष्यालक्ष्यतयोद्भेदस्तस्य प्रतिमुखं भवेत्।
बिन्दुप्रयत्नानुगमादङ्गान्यस्य त्रयोदश।। ३० ।।

तस्य बीजस्य किञ्चिल्लक्ष्यः किञ्चिदलक्ष्य इवोद्भेदः - प्रकाशनं तत्प्रतिमुखम्।

१. यथा रत्नावल्यां द्वितीयेऽङ्के - वत्सराजसागरिकासमागमहेतोरनुरागबीजस्य प्रथमाङ्कोपक्षिप्तस्य सुसङ्गताविदूषकाभ्यां ज्ञायमानतया किञ्चिल्लक्ष्यस्य वासवदत्तया च चित्रफलकवृत्तान्तेन किञ्चिदुन्नीयमानस्य दृश्यादृश्यरूपतयोद्भेदः प्रतिमुखसन्धिरिति।

२. वेणीसंहारेऽपि द्वितीयेऽङ्के - भीष्मादिवधेन किञ्चिल्लक्ष्यस्य कर्णाद्यवधाच्च लक्ष्यस्य क्रोधबीजस्योद्भेदः।

सहभृत्यगणं सबान्धवं सहमित्रं ससुतं सहानुजम्।
स्वबलेन निहन्ति संयुगे न चिरात् पाण्डुसुतः सुयोधनम्।। इत्यादिभिः-

दुःशासनस्य हृदयक्षतजाम्बुपाने दुर्योधनस्य च यथा गदयोरुभङ्गे।
तेजस्विनां समरमूर्धनि पाण्डवानां ज्ञेया जयद्रथवधेऽपि तथा प्रतिज्ञा।।

इत्येवमादिभि ोद्भेदः प्रतिमुखसन्धिरिति।

ఇప్పుడు ప్రసంగానుసారము **ప్రతిముఖసంధిని** అంగములతో పాటు వర్ణించెదము. ఆ బీజము కొద్ది కొద్దిగా కనిపించడము, కొద్దిగా కనిపించకపోవడము మరియు ఈ లక్ష్య-అలక్ష్యరూపములో కనిపించడము **ప్రతిముఖసంధి** యొక్క విషయము. ఈ సంధిలో **బిందువు** అను పేరుగల అర్థప్రకృతి మరియు **ప్రయత్నము** అను పేరుగల అవస్థల మిశ్రణ ఉంటుంది. దీనిలో 13 అంగములు కలవు. (ముఖసంధిలో బీజము నాటబడుతుంది. దానికి సరియైన వాతావరణములో పోషణ లభించును. ఈ పోషణవలన ప్రతిముఖసంధిలో అంకురింపనారంభించును. కానీ ఏవిధంగా అయితే మొట్టమొదటగా వెలువడిన బీజాంకురము కొద్దికొద్దిగా అస్పష్టావస్థలో ఉంటుందో చక్కగా అట్లే బీజము యొక్క అంకురము కొద్దిగా అస్పష్టరూపంలో ప్రతిముఖసంధిలో ఉద్భిన్నమగును.

ఉదాహరణకు రత్నావళీ నాటికలోని ప్రథమాంకములో వత్సరాజు-సాగరికల భావి సమాగమమునకు కారణమైన ఏ అనురాగబీజము నాటబడెను. అది రెండవ అంకములో సుసంగత-విదూషకుల ద్వారా తెలియబడుచున్నది. అందువలన అది కొద్ది కొద్దిగా ప్రకటితమగుచున్నది. చిత్రఫలకవృత్తాంతకారణమున వాసవదత్తద్వారా కొద్ది కొద్దిగా స్వీకరింపబడుచున్నది. ఈవిధంగా బీజాంకురము కొద్దిగా దృశ్యము కొద్దిగా అదృశ్యరూపములో ఉద్భిన్నమగుట (బయటపడుట) **ప్రతిముఖసంధి** అనబడును.

వేణీసంహారనాటకములో కూడా యుధిష్ఠిరుని యొక్క క్రోధబీజము భీష్మాదుల మరణముతో బయటపడును. కానీ ఇంకనూ కర్ణాదుల వధ పూర్తికాకపోవుటవలన అలక్ష్యంగా ఉన్నది (స్పష్టమగుటలేదు). ఈ లక్ష్య-అలక్ష్యరూపంలో దాని యొక్క ఉద్భిన్నము **ప్రతిముఖసంధిని** తెలియజేయుచున్నది.

अस्य च पूर्वाङ्कोपक्षिप्तबिन्दुरूपबीजप्रयत्नार्थानुगतानि त्रयोदशाङ्गानि भवन्ति, तान्याह–

विलासः परिसर्प । विधूतं शमनर्मणी।
नर्मद्युतिः प्रगमनं निरोधः पर्युपासनम्।। ३१ ।।
वज्रं पुष्पमुपन्यासो वर्णसंहार इत्यपि।

१. विलासः - यथोद्देशं लक्षणमाह– **रत्यर्थेहा विलासः स्याद् —**

१. यथा रत्नावल्याम् - **सागरिका** - हिअअ! पसीद पसीद। किं इमिणा आआसमेत्तफलेण दुल्लहजणप्पत्थणाणुबन्धेण? **(हृदय! प्रसीद प्रसीद। किमनेनायासमात्रफलेन दुर्लभजनप्रार्थनानुबन्धेन?)** इत्युपक्रमे, तहावि आलेखगदं तं जणं कदुअ जघासमीहिदं करिस्सम्, तहावि तस्स णत्थि अण्णो दंसणोवाउत्ति। **(तथाप्यलेखगतं तं जनं कृत्वा यथासमीहितं करिष्यामि। तथापि तस्य नास्त्यन्यो दर्शनोपायः।)**

इत्येतैर्वत्सराजसमागमरतिं चित्रादिजन्यामप्युद्दिश्य सागरिकाया ऽष्टाप्रयत्नोऽनुरागबीजानुगतो विलास इति।

పాండుకుమారుడు యుధిష్ఠిరుడు, చాలా త్వరగా, సేవకులు, బంధువులు, మిత్రులు, పుత్రులు మరియు సోదరులతో కూడి సుయోధనుని తన సేనద్వారా యుద్ధములో (నిశ్చయముగా) చంపగలడు. (1. ఇవి వేణీసంహార నాటకము యొక్క ద్వితీయాంకములో దుర్యోధనుని కంచుకి యొక్క పలుకులు. **యుధిష్ఠిరుడు విజేత యగును** అని అతనికి నమ్మకము ఏర్పడనది.) (మొదలగు వాక్యాలద్వారా ఎవరిచేతనైతే బీజము - యుధిష్ఠిరుని కోపము - లక్ష్యము అగుచున్నది) మరియు దుర్యోధనుని యొక్క క్రింది మాటలద్వారా ఎక్కడైతే అతని సాహసబీజము అక్ష్యము గావింపబడెనో అక్కడ **ప్రతిముఖసంధి** అభివ్యక్తము కాబడుచున్నది.

యుద్ధస్థలములో చేసినటువంటి తేజోవంతులైన పాండవుల ప్రతిజ్ఞ దుశ్శాసనుని రక్తమును త్రాగే విషయంలో ఎలా ఉన్నదో, గదతో దుర్యధనుని తొడలను విరుచుటవిషయంలో ఎలా ఉన్నదో, అట్లే జయద్రథని వధవిషయంలో భావించవలయును. (భావమేమిటనగా - ఎట్లైతే పాండవులు దుశ్శాసనుని రక్తమునే తాగలేరో, నా తొడలను గదతో విరవలేరో అట్లే జయద్రథుని కూడా చంపలేరు. కనుక వారి ప్రతిజ్ఞ పూర్తికాజాలదు. ఇక్కడ దుర్యోధనుడు పాండవుల కొరకు ప్రయోగింపబడిన తేజస్వి అను విశేషణం చేత వారి యొక్క శక్తిహీనతను (అసామర్థ్యాన్ని) గేళిచేయుచూ, వారు దేనికీ పనికి రాని శక్తిహీనులు (చేతకాని మాటకారులు, దద్దమ్మలు) అని వ్యంగ్యబాణాన్ని సంధించుచున్నాడు.)

మొదటి అంకములో ఏ బీజాన్నైతే నాటెనో అది బిందురూపములో ప్రకటితము కావలసియున్నది. ఆ బీజము ప్రయత్నముచే అనుసరించుచున్న ఈ ప్రతిముఖసంధికి ఏ అంగములు కలవో వాటిని వర్ణించెదము.

1. విలాసః, 2. పరిసర్పః, 3. విధూతం, 4. శమ, 5. నర్మ, 6. నర్మద్యుతి, 7. ప్రగమనమ్, 8. నిరోధః, 9.పర్యుపాసనమ్, 10. వజ్రమ్, 11. పుష్పమ్, 12. ఉపన్యాసము, 13. వర్ణసంహారము అని 13 రకములు.

२. अथ परिसर्पः - **— दृष्टनष्टानुसर्पणम्।। ३२ ।। परिसर्पः —**

१. यथा वेणीसंहारे - **कञ्चुकी** - योऽयमुद्यतेषु बलवत्सु, अथवा किं बलवत्सु ! वासुदेवासहायेष्वरिष्वद्याप्यन्तः पुरसुखमनुभवति, इदमपरमयथातथं स्वामिनः।

आशस्त्रग्रहणादकुण्ठपरशोस्तस्यापि जेता मुने-
स्तापायास्य न पाण्डुसूनुभिरयं भीष्मः शरैः शायितः।
प्रौढानेकधनुर्धरारिविजयश्रान्तस्य चैकाकिनो
बालस्यायमरातिलूनधनुषः प्रीतोऽभिमन्योर्वधात्।।

వీటి పేర్లతో పాటు లక్షణములు కూడా తెలియజేసెదము.

రతి యొక్క కోరికను విలాసము అంటారు. (సంస్కృతటీకాకారులైన సుదర్శనాచార్యులు **రత్యర్థేహా** అను పదమునకు **సురతార్థేచ్ఛా** అని చెప్పుచున్నారు. కానీ రతికి అర్థము సామాన్యనిష్ఠగానే స్వీకరించాలి. సురతప్రకరణంలో విశేషనిష్ఠగా కాదు అని మా అభిప్రాయము. అట్లే వాత్స్యాయనుడు మైథునమును అనేక రకములుగా భావించుచున్నాడు. దర్శనాదులను కూడా. కానీ లౌకికార్థములో **సురతము** కేవలము ఒకే రకమైన మైథునంగా కలదు.) ఎక్కడైతే నాయక-నాయికలలో పరస్పరము ఒకరిపట్ల ఒకరికి రతి యొక్క కోరిక వ్యక్తమగునో అక్కడ **విలాసము** అను పేరుగల ప్రతిముఖసంధి అంగము అగును.

ఉదాహరణకు రత్నావళీనాటికలో సాగరిక వత్సరాజసమాగమ రతి యొక్క కోరికను స్వీకరించి, చిత్రాదుల ద్వారానే అతనిని పొందుటకు చేష్ట చేయును. ఈ చేష్ట ప్రయత్నము యొక్క అవస్థతో సంబంధించి ఉన్నది. అట్లే ఇక్కడ రత్నావళి యొక్క అనురాగమనే బీజము వెంటవెంటనే తెలియజేయబడుచున్నది. అందువలన రతియొక్క కోరికచే ఇక్కడ **విలాసము** అనెడి అంగము కలదు.

దీని వ్యంజన సాగరిక యొక్క క్రింది పలుకులద్వారా తెలియుచున్నది - **హృదయమా! శాంతించుము శాంతించుము. దుర్లభజనుల** (వత్సరాజు ఉదయనుడు) **ఈ కోరిక యొక్క ఆగ్రహముచే ఏమి లాభము? దాని ఫలితము కేవలము దుఃఖమే అగును.** అనగా ఏ వత్సరాజు ఉదయనుని ఎప్పటికీ పొందలేమో ఆతని పై మనస్సు పడుట అది కేవలము దుఃఖకారణమే. మరళా అతనిని చిత్రించి నా కోరికను పూర్తిచేసుకుంటాను. మరళా ఆతనిని చూచే ఉపాయము మరొకటిలేదు. ॥ 1 ॥

ఎప్పుడైతే బీజము ఒకసారి కనిపించునో కానీ, మరళా కనిపించి నష్టమైనట్లైతే మరియు దాని అన్వేషణ చేసినట్లైతే ఈ అన్వేషణను **పరిసర్పము** అంటారు.

ఉదాహరణకు వేణీసంహారనాటకములో భీష్మాదుల మరణముచే బీజము దృష్టమైనది. కానీ, అభిమన్యుని వధచే ఆ బీజము మరళా నష్టమైనది. కానీ కృష్ణుని సహాయముతో పాటు బలవంతులైన పాండవుల యుద్ధమనే బిందువు - బీజ-ప్రయత్నముల సంపర్కముచే కంచుకి ముఖమునుండి క్రింది పద్యములో మరళా బీజపు అన్వేషణ చేయబడినది. అందువలన ఇక్కడ **పరిసర్పము** అను పేరుగల ప్రతిముఖసంధి అంగమును భావించాలి.

इत्यनेन भीष्मादिवधे दृष्टस्याभिमन्युवधान्नष्टस्य बलवतां पाण्डवानां वासुदेवसहायानां सङ्ग्रामलक्षण-बिन्दुबीजप्रयत्नान्वयेन कञ्चुकिमुखेन बीजानुसर्पणं परिसर्प इति।

२. यथा च रत्नावल्याम् - सारिकावचनचित्रदर्शनाभ्यां सागरिकानुरागबीजस्य दृष्टनष्टस्य **क्वासौ क्वासौ** इत्यादिना वत्सराजेनानुसरणात् परिसर्प इति।

३. अथ विधूतम् - **— विधूतं स्यादरतिः—**

१. यथा रत्नावल्याम् -

सागरिका - सहि! अहिअं मे संतावो बाधेदि। (सखि! अधिकं मे सन्तापो बाधते।) (सुसङ्गता दीर्घिकातो नलिनीदलानि मृणालिका ानीयास्या अङ्गे ददाति।)

सागरिका - (तानि क्षिपन्ती) सहि! अवणेहि एदाइं। किं अआरणे! अत्ताणं आयासेसि? णं भणामि – (सखि! अपनयैतानि। किमकारण! आत्मानमायासयसि। ननु भणामि –)

ఏ ముని పరశురాముని పరశువు శస్త్రగ్రహణసమయము మొదలగుకొని ఎప్పుడైనా ఎవరిముందైనా కుంఠితము కాలేదు. ఆ పరశురాముని జయించెడి భీష్ముని పాండుపుత్రులచే బాణాలతో పడవేయుట ఈ దుర్యోధనునికి దుఃఖము కలుగజేయలేదు. ఆ దుర్యోధనుడు అనేక గొప్ప ధనుర్ధరులైన శత్రువులను జయించిన విజయముతో అలసిపోయి శత్రువుల ద్వారా తెంపివేయబడిన ధనుస్సుగల ఒంటరి బాలుడైన అభిమన్యుని చంపుటవలన ప్రసన్నుడగుచున్నాడు.

మరియొక ఉదాహరణ - రత్నావళిలో మైనాపలుకులచే మరియు చిత్రదర్శనముచే సాగరిక యొక్క అనురాగపు బీజము క్రమముగా దృష్ట-నష్టములైనది. **ఆమె ఎక్కడున్నది? ఆమె ఎక్కడున్నది?** అని పలుకుచూ వత్సరాజుచే అన్వేషింపబడినది కనుక ఇక్కడ **పరిసర్పము** అను అంగము కలదు. ॥ 2 ॥

ఎక్కడైతే అరతి ఉండునో అక్కడ **విధూతము** అను పేరుగల ప్రతిముఖసంధి అంగము అగును. (అరతి అనగా బీజము నష్టముకాగా పాత్ర దానిచే దుఃఖితుడై లక్ష్యమును అలక్ష్యముగా తలచి తన కోరికను విడిచిపెట్టును. ఎక్కడైతే రతి యొక్క విధూననము కాబడినదో దీనినే విధూతము అంటారు.)

(ఇక్కడ ధనికుడు **'शीतोपचारविधूननात् विधूतम्'** అని వ్రాసెను. మా అభిప్రాయానుసారం గాథలో ప్రియుని దుర్లభము అని చూపెను. మరియు దీనిచే అరతి యొక్క వ్యంజన అగుచున్నది. అందువలన మాకు విధూతమునకు కారణము చక్కగా తెలియుచున్నది - **'प्रियस्य दुर्लभत्वेन आत्मपारवश्यादिना च सूचितेन प्रेम्णो विषमत्वेनारतेर्व्यञ्जनाद् विधूतम् यद् वा विषमत्वेन प्रेम्णो विधूननाद् विधूतम्'** అని.)

ఉదాహరణకు - రత్నావళీనాటికలో సాగరిక యొక్క అనురాగబీజము అరతి కారణంగా విధూతము కాబడినది. కామపీడచే సంతప్తురాలైన సాగరిక తన సఖీ సుసంగతతో ఇలా పలుకుచున్నది - **ఓ సఖీ! నాకు మిక్కిలి పెద్ద తాపపుపీడ కలుగుతున్నది.** (సుసంగత నూతిలోనుంచి కమలపు ఆకులను మరియు మృణాలములను తెచ్చి ఈమె

दुल्लहजणाणुराओ लज्जा गरुई परव्वसो अप्पा।
पिअसहि! विसमं पेम्मं मरणं सरणं णवर एक्कम्।।
(दुर्लभजनानुरागो लज्जा गुर्वी परवश आत्मा।
प्रियसखि! विषमं प्रेम मरणं शरणं केवलमेकम्।।)

इत्यनेन सागरिका बीजान्वयेन शीतोपचारविधूननाद्विधूतम्।

२. यथा च वेणीसंहारे - भानुमत्या दुःस्वप्नदर्शनेन दुर्योधनस्यानिष्टशङ्कया पाण्डवविजयशङ्कया वा रतेर्विधूननमिति।

४. अथ शमः - **तस्या अरतेरुपशमः शमः।**

१. यथा रत्नावल्याम् - **राजा** - वयस्य! अनया लिखितोऽहमिति यत्सत्यमात्मन्यपि मे बहुमानस्तत्कथं न पश्यामि। इति प्रक्रमे,

सागरिका - (आत्मगतम्) हिअअ! समस्सस मणोरहोवि दे एत्तिअं भूमिं ण गदो। (हृदय! समाश्वसिहि मनोरथोऽपि त एतावतीं भूमिं न गतः।) इति किञ्चिदरत्युपशमाच्छम इति।

దేహముపై ఉంచును.) సాగరిక - (వాటిని పడవేయుచూ) సఖి వీటిని తొలగించుము. వ్యర్థంగానే ఎందుకు నీవంతట నీవే కష్టం కల్గించుకొనుచున్నావు? నేను నిజం పలుకుచున్నాను. ఓ ప్రియసఖీ దుర్లభవ్యక్తి పట్ల ప్రేమ, అవ్యాజమైన అనురాగము, పరాధీనమైన ఆత్మ, (ఇటువంటి స్థితిలో ప్రేమ విషతుల్యము అగును. సరియైనది కాదు. ఇప్పుడైతే కేవలము నా మరణము ఒక్కటే శరణము.) ఇక్కడ సాగరిక బీజాన్వయముతో శీతోపచారాలను నిరాకరించినది. అందువలన ఇక్కడ విధూతము కలదు.

మరియొక ఉదాహరణ - వేణీసంహారనాటకంలోని రెండవ అంకములో దుఃస్వప్నము చూచిన తర్వాత దుర్యోధనుని భార్య భానుమతి యొక్క రతి ఇందువలన విధూతము అగును. ఏమిటనగా ఆమె దుర్యోధనుని అనిష్టముతో ఆశంకితురాలగును లేక పాండవుల విజయపు ఆశంకతో భయభీతురాలై లేచును. ॥ 3 ॥

ఎప్పుడైతే ఆ అరతి శాంతించునో అప్పుడు శమము అనుపేరు గల ప్రతిముఖసంధి అంగము అగును.

ఉదాహరణకు - రత్నావళీనాటికలో ఎప్పుడైతే సాగరిక తన పట్ల రాజు యొక్క రతిని తెలుసుకుంటుందో అప్పుడ ఆమె యొక్క అరతి శాంతించును. ఎందువలననగా ఆమెకు వత్సరాజు ప్రాప్తికై ఆశ ఏర్పడును. ఇది శమము అను పేరుగల ప్రతిముఖసంధి అంగము ఈ మాటలలో స్పష్టమగును -

రాజు - మిత్రుడా! ఈమె నా చిత్రమును నిర్మించినది. ఈ మాటతో నిజంగా నాకు నాపైన గర్వంగా ఉన్నది. అయితే, ఇప్పుడు నేను ఈ చిత్రఫలకమును ఎందుకు చూడకూడదు?

సాగరిక - (విని, తనలో తాను) నమ్మకమును ఉంచి నీ కోరిక కూడా ఇంతటి ఎత్తైన భవనము వరకు చేరలేదు.

५. अथ नर्म - **परिहासवचो नर्म —**

१. यथा रत्नावल्याम् -

सुसङ्गता - सहि ! जस्स कए तुमं आअदा सो अअं पुरदो चिट्ठदि।
(सखि ! यस्य कृते त्वमागता सोऽयं पुरतस्तिष्ठति)

सागरिका - (सासूयम्) सुसङ्गदे ! कस्स कए अहं आअदा? **(सुसङ्गते! कस्य कृतेऽहमागता?)**

सुसङ्गता - अइ अप्पसंकिदे ! णं चित्तफलअस्स ता गेण्ह एदम्। (**अयि आत्मशङ्किते! ननु चित्रफलकस्य तद् गृहानैतत्।**) इत्यनेन बीजान्वितं परिहासवचनं नर्म।

२. यथा च वेणीसंहारे - (दुर्योधनश्चेटीहस्तादर्घपात्रमादाय देव्याः समर्पयति पुनः)

भानुमती - (अर्घं दत्त्वा) हला ! उवणेहि मे कुसुमाइं जाव अवराणं पि देवाणं सवरिअ णिवत्तेमि। **(हला! उपनय मे कुसुमानि यावदपरेषामपि देवानां सपर्यां निवर्तयामि।)** (इति हस्तौ प्रसारयति, दुर्योधनः पुष्पाण्युपनयति, भानुमत्यास्तत्स्पर्शजातकम्पाया हस्तात् पुष्पाणि पतन्ति।) इत्यनेन नर्मणा दुःस्वप्नदर्शनोपशमार्थं देवतापूजाविघ्नकारिणा बीजो ाटनात् परिहासस्य प्रतिमुखाङ्गत्वं युक्तमिति।

నర్మ యనగా పరిహాసవచనము అని అర్థము. (నర్మ యొక్క అంతర్గతంగా పాత్రల పరిహాసము లభించును) ఉదాహరణకు - రత్నావళీనాటికలో ఈ సంభాషణచే **నర్మ** యొక్క అభివ్యంజన కలుగుచున్నది.

సుసంగత - **ఎవరికొరకైతే నీవు వచ్చియున్నావో అతడు నీ ముందే కలడు.**

సాగరిక (రత్నావళీ) - **సుసంగత! నేను ఎవరికోసం వచ్చాను?**

సుసంగత - **ఓయీ నిన్ను నీవే అనుమానించుదానా ఈ చిత్రఫలకమునకై కదా ఇదిగో దీనిని తీసుకో.**

ఈ పరిహాసవచనము ఇక్కడ బీజముతో సంబంధించియున్నది. ఇక్కడ **నర్మ** అను పేరుగల ప్రతిముఖసంధి కలదు.

మరియొక ఉదాహరణ - వేణీసంహారనాటకంలో ఎప్పుడైతే భానుమతి దేవీపూజ చేస్తూ ఉన్నదో అప్పుడు దుర్యోధనుడు అక్కడ చేరి నిశ్శబ్దంగా దాసీచేతులనుండి అర్ఘ్యపాత్రను తీసుకుని భానుమతికి అందించును.

భానుమతి - (అర్ఘ్యము ఇచ్చి) ఓసీ దాసీ! కాస్త పూలు తీసుకురా! నేను ఇతరదేవతలను పూజించెదను. (భానుమతి పుష్పాలను తీసుకొనుటకై చేతిని చాచును. దుర్యోధనుడు పుష్పమును అందించును. ఆతని స్పర్శతో కంపించితురాలైన భానుమతిచేతుల నుండి పూలు క్రిందికి పడుతాయి.)

ఇక్కడ భానుమతి దుఃస్వప్నదర్శనశాంతికై దేవపూజచేయుచున్నది. కానీ, ఇది దుర్యోధనుడు చేసిన పరిహాసరూపమైన నర్మ ఆ పూజలో విఘ్నమును కల్గించి బీజమునే ఉద్ఘాటము చేయుచున్నది. ఈ పరిహాసము ప్రతిముఖాంగమైన నర్మమే అగును. ॥ 5 ॥

६. अथ नर्मद्युतिः -

— धृतिस्तज्जा द्युतिर्मता।। ३३ ।।

१. यथा रत्नावल्याम् -

सुसङ्गता - सहि! अदिणिट्ठुरा दाणिं सि तुमम् जा एवं पि भट्टिणा हत्थावलम्बिदा कोवं ण मुञ्चसि। (सखि! अतिनिष्ठुरेदानीमसि त्वं यैवमपि भर्त्रा हस्तावलम्बिता कोपं न मुञ्चसि।)

सागरिका - (सभ्रूभङ्गमीषद्विहस्य) सुसङ्गदे! दाणिं पि ण विरमसि। **(सुसङ्गते इदानीमपि न विरमसि।)** इत्यनेनानुरागबीजो ऽटनान्वयेन धृतिर्नर्मजा द्युतिरिति दर्शितमिति।

७. अथ प्रगमनम् - **उत्तरा वाक्प्रगमनम् —**

१. यथा रत्नावल्याम् -

विदूषकः - भो वअस्स! दिट्ठिआ वड्ढसे? **(भो वयस्य! दिष्ट्या वर्धसे।)**

राजा - (सकौतुकम्) वयस्य! किमेतत्?

विदूषकः - भोः! एदं क्खु तं जं मए भणिदं तुमं एव्व आलिहिदो को अण्णो कुसुमाउहव्ववदेसेण णिण्हवीअदि। **(भोः! एतत्खलु तद्यन्मया भणितं त्वमेवालिखितम्। कोऽन्यः कुसुमायुधव्यपदेशेन निह्नूयते।)** इत्यादिना।

ధైర్యస్థితి **నర్మద్యుతి** అని పిలువబడుతుంది. నర్మద్యుతి అంతర్గతంగా పాత్రలలో ధైర్యగుణము ప్రసరిస్తుంది. ఉదాహరణకు - రత్నావళీనాటికలో రత్నావళీ యొక్క ఈ మాటల ధృతిద్వారా అనురాగబీజము ఉద్ఘాటితము అగుచున్నది. ఇక్కడ పరిహాసముచే ఉత్పన్నమైన ద్యుతి కనిపించుచున్నది.

సుసంగత - సఖీ! నీవు పెద్ద నిష్ఠురాలవైతివి. ప్రభువు చేత్తో పట్టుకున్నప్పుడు కూడా నీవు కోపాన్ని విడుచుటలేదు.

సాగరిక - (కనుబొమ్మలను వక్రీకరించి కొద్దిగా నవ్వుచూ) సుసంగతా! ఇప్పటికీ మౌనంగా ఉండవా? ॥ 6 ॥

ఎక్కడైతే పాత్రలలో పరస్పర ఉత్తర-ప్రత్యుత్తరములు కనిపిస్తాయో (వాటివలన బీజానికి సహాయప్రతిపాదనము ఉంటుందో) అక్కడ ప్రగమనము అను పేరుగల ప్రతిముఖసంధి అగును.

ఉదాహరణకు రత్నావళీనాటికలో విదూషక-ఉదయనుల, సాగరిక-సుసంగతల యొక్క పరస్పర ఉత్తర-ప్రత్యుత్తరములు అనురాగబీజాన్ని ప్రకటించుచున్నది. అక్కడ ప్రగమనము కలదు. ప్రగమన ప్రకటన ఈ విదూషక-ఉదయనుల ఈ సంభాషణతో అగుచున్నది -

విదూషకుడు - మిత్రుడా! చాలా ఆనందకరమైన మాట. నీ యొక్క అభివృద్ధి అగుచున్నది.

రాజు - (కౌతుకముతో) మిత్రుడా! విషయమేమిటి?

परिच्युतस्तत्कुचकुम्भमध्यात् किं शोषमायासि मृणालहार!।
न सूक्ष्मतन्तोरपि तावकस्य तत्रावकाशो भवतः किमु स्यात्?।।

इत्यनेन राजविदूषकसागरिकासुसङ्गतानामन्योऽन्यवचनेनोत्तरोत्तरानुरागबीजो ाटनात् प्रगमनमिति।

८. अथ निरोधः -

— हितरोधो निरोधनम्।

१. यथा रत्नावल्याम्- राजा - धिङ्मूर्ख! -

प्राप्ता कथमपि दैवात् कण्ठमनीतैव सा प्रकटरागा।
रत्नावलीव कान्ता मम हस्ताद् भ्रंशिता भवता।।

इत्यनेन वत्सराजस्य सागरिकासमागमरूपहितस्य वासवदत्ताप्रवेशसूचकेन विदूषकवचसा निरोधान्निरोधनमिति।

విదూషకుడు - ఓయీ! ఈమె ఆమెయే. ఏదైతే నేను చెప్పియుంటినో ఈ చిత్రములో నీవే చిత్రితమై ఉన్నావు. కామదేవుని యొక్క పేరుతో, ఇంకా మరో ఏ వ్యక్తిని దాచి ఉంచారు?

రాజు - ఓ మృణాలహారమా! ఆమె వక్షస్థలమధ్యభాగము నుండి పడిపోయి ఎందుకు ఎండిపోవుచున్నావు? ఓయీ ఎక్కడైతే సూక్ష్మతంతువులకు కూడా నిలువ స్థలములేదో అక్కడ నీ యొక్క ఉనికియే ఎలా ఉండును?॥7॥

హితమును నిలుపగా నిరోధనము అగును. (ప్రాప్తవ్య వస్తువు యొక్క ప్రాప్తితో నాయకాదులను నిలుపగా దానిలో అవరోధము ఏర్పడినచో అక్కడ నిరోధనము అగును.)

ఉదాహరణకు రత్నావళీనాటికలో సాగరికాసమాగమము వత్సరాజుకు అభీష్టమైన హితము. కానీ వాసవదత్త యొక్క ప్రవేశసూచనను ఇచ్చి విదూషకుడు ఆ హితములో అవరోధము ఉత్పన్నము చేసెను. అందువలన ఇక్కడ నిరోధనము కలదు. దీని అభివ్యంజన ఉదయనుని క్రింది మాటలలో కలదు -

మూర్ఖుడా! నిన్ను ధిక్కరించుచున్నాను. ఏదోవిధంగా దైవకృపచే ప్రాప్తించిన అనురాగముతో కూడిన (ఎవరి ప్రేమ ప్రకటితమైనదో) ఆ ప్రియురాలు (సాగరిక)ను నేను కంఠముతో కూడా ఆలింగనము చేసుకొనలేకపోయితిని ఎందువలననగా ఎట్లైతే దైవకారణంగా ప్రాప్తించిన ఉజ్జ్వలమైన రత్నావళీని (రత్నమాలను) మెడలో ధరించుటకు మునుపే పోగొట్టబడుచున్నదో అట్లే నీవు దానిని చేతులతో పోగొట్టితివి. ॥ 8 ॥

९. अथ पर्युपासनम् -

पर्युपास्तिरनुनयः —

२. यथा रत्नावल्याम् - राजा -

प्रसीदेति ब्रूयामिदमसति कोपे न घटते
करिष्याम्येवं नो पुनरिति भवेदभ्युपगमः।
न मे दोषोऽस्तीति त्वमिदमपि हि ज्ञास्यसि मृषा
किमेतस्मिन् वक्तुं क्षममिति न वेद्मि प्रियतमे।।

इत्यनेन चित्रगतयोर्नायकयोर्दर्शनात् कुपिताया वासवदत्ताया अनुनयं नायकयोरनुरागो टनान्वयेन पर्युपासनमिति।

(నాయకాదుల ద్వారా ఎవరినైనా) అనునయ-వినయ-పర్యుపాస్తములు చేసినచో అది పర్యాపాసనము అనబడును. (ప్రాప్తవ్యము యొక్క నిరోధము జరుగగా నాయకాదులు ఆ అవరోధము యొక్క నివారణకై ఈ అంగాంతర్గతంగా అనునయము చేసెదరు.)

ఉదాహరణకు - రత్నావళీనాటికలో వత్సరాజ-సాగరికలను ఒక చిత్రములో చిత్రించబడటం చూచి వాసవదత్త క్రుద్ధురాలగును. రాజు ఆమెను అనునయించుటకు ఈ అనునయము వారిద్దరి ప్రేమను తెలియజేయుచూ దానికి (ఆ ప్రేమకు) సాహాయాన్ని అందించుచున్నది. అందువలన ఇది పర్యుపాసనము అగును. దీని అభివ్యంజన క్రింది ఉదయనుని మాటలలో ఉన్నది -

ఓ వాసవదత్తా! నీవు ఆనందంగా ఉండుము. ఇలా పలుకుట ఇందువలన సరిగా లేదు. ఏమిటనగా నీవు కోపంగా లేవు. నేను ఇలా మరళా చేయను. అని పలుకగా అపరాధమును అంగీకరించినట్లైనది. నా దోషము ఏమియూ లేదు. ఇలా పలుకగా నీవు దీనిని కూడా అపార్థము చేసుకొనెదవు. అందువలన ఓ ప్రియా! ఈ సందర్భములో ఏమి చెప్పాలో నాకు తెలియుటలేదు. ॥ 9 ॥

ఎక్కడైతే విశిష్టవాక్యముల ద్వారా బీజోద్ఘాటనము అగునో లేక ఎక్కడైతే వాక్యవిశేషరూపముచే బీజోద్ఘాటనము అగునో అక్కడ పుష్పము అను ప్రతిముఖసంధి అంగము అగును.

(ప్రథమాంకములో నిక్షిప్తమైన బీజము పల్లవించి ఈ అంగములో పుష్పించును. ఎట్లైతే వృక్షములో పుష్పములు ఉత్పన్నములై భావి ఫలమునకు సాహాయ్యమును చేయుచున్నవో అట్లు రూపకములో ఈ అంగము కూడా.)

ఉదాహరణకు - రత్నావళీనాటికలో ఉదయన-సాగరికల అనురాగము (ప్రేమ) పరస్పరదర్శనము మొదలగు వాటితో విశేషంగా ప్రకటితమగును (బయటపడును). ఈ పుష్పము యొక్క సూచన విదూషక-వత్సరాజుల క్రింది కథనోపకథనములలో ఇచ్చుచున్నారు -

(రాజు సాగరికను చేతితో స్పశించే అభినయము చేయును) విదూషకుడు - ఓయీ మిత్రుడా! నీవు అపూర్వమైన శ్రీని పొందినావు.

१०. अथ पुष्पम् - **— पुष्पं वाक्यं विशेषवत्।। ३४ ।।**

१. यथा रत्नावल्याम् - (राजा सागरिकां हस्ते गृहीत्वा स्पर्शं नाटयति)

विदूषकः - भो! एसा अपुव्वा सिरी तए समासादिदा। (भोः! एषाऽपूर्वा श्रीस्त्वया समासादिता।)

राजा - वयस्य सत्यम्।

श्रीरेषा पाणिरप्यस्याः पारिजातस्य पल्लवः।
कुतोऽन्यथा स्रवत्येष स्वेदच्छद्मामृतद्रवः।।

इत्यनेन नायकयोः साक्षादन्योऽन्यदर्शनादिना सविशेषानुरागो टनात् पुष्पम्।

११. अथोपन्यासः - **उपन्यासस्तु सोपायम् —**

१. यथा रत्नावल्याम् -

सुसङ्गता - भट्टा! अलं सङ्काए। मए वि भट्टिणो पसाएण कीलिदं एव्व। ता किं कण्णाभअणेण? अदो वि मे गरुओ पसाओ जं कीस तए अहं एत्थ आलिहिअ त्ति कुविआ मे पिअसही साअरिआ। ता पसादीअदु। **(भर्तः! अलं शङ्कया। मयापि भर्तुः प्रसादेन क्रीडितमेव। तत्किं कर्णाभरणेन? अतोऽपि मे गुरुः प्रसादो यत्कथं त्वयाहमत्रालिखितेति कुपिता मे प्रियसखी सागरिका तत्प्रसाद्यताम्।)**

इत्यनेन सुसङ्गतावचसा सागरिका मया लिखिता सागरिकया च त्वमिति सूचयता प्रसादोपन्यासेन बीजोद्भेदादुपन्यास इति।

రాజు - మిత్రుడా! సత్యము పలుకుచున్నావు. ఈమె నిజంగా లక్ష్మియే. మరియు ఈమె చేతులు కల్పవృక్షపు చిగురుటాకులు. లేనిచో ఈ (కరము) స్వేదమనే నెపముతో అమృతద్రవమును (ఎక్కడినుండి) స్రవింపగలదు.॥10॥

ఉపాయముతో కూడిన లేక హేతువును ప్రదర్శించెడి వాక్యమునకు ఉపన్యాసము అని పేరు. ఉదాహరణకు రత్నావళీనాటికలో సుసంగత ఈ విషయాన్ని తెలియజేసి చిత్రములో సాగరికను నేనే చిత్రించితిని. మరియు సాగరిక నీవా? అను ఈ వాక్యములో ప్రసన్నత (హేతువు) యొక్క ఉపన్యాసము చేసి బీజమును ఉద్భేదము చేయబడినది. అందువలన సుసంగత యొక్క ఈ మాటలో ఉపన్యాసము కలదు -

స్వామీ! సందేహించవలదు. నీ యొక్క సంతోషంతో నాకు కూడా ఆనందంగా ఉన్నది. ఈ కర్ణాభూషణముతో అవసరమేమి? దీని కన్నా ఎక్కువ సంతోషము నాకు ఏందులో ఉంటుంది - తమరు నా ఇష్టసఖి అయిన సాగరికను సంతోషపెట్టండి. ఎందువలననగా ఆమె నాతో ఈ కారణంగా కోపంగా ఉన్నది ఏమిటనగా నేను ఆమెను ఈ చిత్రములో చిత్రించితిని. ॥ 11 ॥

१२. अथ वज्रम् - **— वज्रं प्रत्यक्षनिष्ठुरम्।**

१. यथा रत्नावल्याम् - **वासवदत्ता** - (फलकं निर्दिश्य) अज्जउत्त! एसावि जा तुह समीवे एदं किं वसन्तअस्स विण्णाणम्। **(आर्यपुत्र! एषापि या तव समीपे एतत्किं वसन्तकस्य विज्ञानम्।)** पुनः अज्जउत्त! ममावि एदं चित्तकम्म पेक्खन्तीए सीसवेअणा समुप्पण्णा। **(आर्यपुत्र! ममाप्येतच्चित्रकर्म पश्यन्त्याः शीर्षवेदना समुत्पन्ना।)**

इत्यनेन वासवदत्तया वत्सराजस्य सागरिकानुरागोद्भेदनात् प्रत्यक्षनिष्ठुराभिधानं वज्रमिति।

१३. अथ वर्णसंहारः -

चातुर्वर्ण्योपगमनं वर्णसंहार इष्यते।। ३५ ।।

१. यथा वीरचरिते तृतीयेऽङ्के -

परिषदियमृषीणामेष वृद्धो युधाजित्, सह नृपतिरमात्यैर्लोमपाद । वृद्धः।
अयमविरतयज्ञो ब्रह्मवादी पुराणः, प्रभुरपि जनकानामद्रुहो याचकास्ते।।

इत्यनेन ऋषिक्षत्रियामात्यादीनां सङ्गतानां वर्णानां वचसा रामविजयाशंसिनः परशुरामदुर्नयस्याद्रोहया-च्चाद्वारेणोद्भेदनाद्वर्णसंहार इति।

ఎక్కడైతే నాయకాదుల పట్ల ఏ పాత్ర అయినా ప్రత్యక్షరూపంలో నిష్ఠురవచనాలను ప్రయోగించినచో అక్కడ (వజ్రముతో సమానమైన తీక్ష్ణము లేక మర్మభేదీయైన) వాక్యము వజ్రము అని పిలువబడును.

ఉదాహరణకు - రత్నావళీనాటికలో వాసవదత్త వారిద్దరి ప్రేమను తెలుసుకొని కోపగించుకొనుచూ క్రింది పరుషమాటలను వత్సరాజుతో పలుకును. ఇక్కడ వజ్రము అను ప్రతిముఖసంధి అంగము కలదు.

(చిత్రఫలకమును చూయించి) ఆర్యపుత్రా! ఇది (సాగరిక) నీ వద్ద ఎవరైతే (చిత్రతమై) కలరో ఆమె నీ మిత్రుడైన వసంతకుని (విదూషకుని) అద్భుతమేనా (పాండిత్యమేనా, విజ్ఞానమేనా) ? X X X

ఆర్యపుత్రా! నాకు కూడా ఈ చిత్రఫలకమును చూచి తలనొప్పి వచ్చినది. ॥ 12 ॥

ఎక్కడైతే నాలుగు వర్ణాలు (బ్రాహ్మణాది వర్ణాలు) ఒక్కచోట గుమిగూడినప్పుడు అక్కడ వర్ణసంహారము అగును.

ఉదాహరణకు మహావీరచరితనాటకపు తృతీయాంకములో ఋషి, క్షత్రియ, అమాత్యులు మొదలగు (నాలుగు) వర్ణాలు కలిసి మాటలద్వారా రామునిపై విజయాన్ని కోరుచున్న పరుశురాముని కోపాన్ని శాంతించమని ప్రార్థించుచున్నారు. అందువలన ఇక్కడ వర్ణసంహారము అను పేరు గల ప్రతిముఖసంధి అంగము కలదు. దీని సూచన ఆ అంకము యొక్క క్రింది పద్యముతో స్పష్టమగుచున్నది -

एतानि च त्रयोदश प्रतिमुखाङ्गानि मुखसन्ध्युपक्षिप्त-बिन्दुलक्षणावान्तरबीज-महाबीज-प्रयत्नानुगतानि विधेयानि।

एतेषां च मध्ये परिसर्पप्रशमवज्रोपन्यासपुष्पाणां प्राधान्यम्, इतरेषां यथासम्भवं प्रयोग इति।

ooo

३. अथ गर्भसन्धिमाह -

गर्भस्तु दृष्टनष्टस्य बीजस्यान्वेषणं मुहुः।
द्वादशाङ्गः पताका स्यान्न वा स्यात् प्राप्तिसम्भवः।। ३६ ।।

प्रतिमुखसन्धौ लक्ष्यालक्ष्यरूपतया स्तोकोद्भिन्नस्य बीजस्य सविशेषोद्भेदपूर्वकः सान्तरायो लाभः पुनर्विच्छेदः पुनः प्राप्तिः पुनर्विच्छेदः पुन ा तस्यैवान्वेषणं वारं वारं सोऽनिर्धारितैकान्तफलप्राप्त्याशात्मको गर्भसन्धिरिति। तत्र चौत्सर्गिकत्वेन प्राप्तायाः पताकाया अनियमं दर्शयति - **पताका स्यान्न वा** इत्यनेन।

प्राप्तिसम्भवस्तु स्यादेवेति दर्शयति - **स्यात् प्राप्तिसम्भवः** इति।

१. यथा रत्नावल्यां तृतीयेऽङ्के - वत्सराजस्य वासवदत्तालक्षणापायेन तद्वेषपरिग्रहसागरिकाभिसरणोपायेन च विदूषकवचसा सागरिकाप्राप्त्याशा प्रथमं पुनर्वासवदत्तया विच्छेदः, पुनः प्राप्तिः, पुनर्विच्छेदः, पुनरपाय-निवारणोपायान्वेषणम् **नास्ति देवीप्रसादनं मुक्त्वान्य उपायः** इत्यनेन दर्शितमिति।

ఇది ఋషుల సమాజము. ఇతడు వృద్ధుడైన యుధాజిత్తు. అమాత్యగణముతో పాటు రాజు మరియు వృద్ధుడైన లోమపాదుడు మరియు ఇతడు నిరంతరము యజ్ఞమును నిర్వహించువాడు. ప్రసిద్ధుడైన ఆత్మజ్ఞానీ జనకుల రాజు (రాజైన జనకుడు) కూడా ద్రోహరహితంగా తమరిని ప్రార్థించుచున్నారు.

ప్రతిముఖసంధి యొక్క ఈ పదమూడు అంగాలు ముఖసంధిద్వారా వేయబడిన బిందువనే రెండవబీజము, మహాబీజము మరియు ప్రయత్నముతో పాటు వర్ణించవలయును. వీటిలో నుండి పరిసర్పము, ప్రశమము, వజ్రము, ఉపన్యాసము మరియు పుష్పము ప్రధానములైనవి. మిగిలిన అంగాల ప్రయోగము యథాసంభవముగా ఉండవచ్చును. ॥ 13 ॥

ఇకపై గర్భసంధిని చెప్పుచున్నారు -

ఎప్పుడైతే బీజాన్ని దర్శించిన తర్వాత మరళా నష్టము కాగా దాని యొక్క అన్వేషణ మాటిమాటికి చేయబడుతుందో అప్పుడు గర్భసంధి యగును. ఈ గర్భసంధి 12 అంగములు కలది యగును. దీనిలో అయితే - పతాకా (అర్థప్రకృతి) - ప్రాప్తిసంభము (అవస్థ) ల మిశ్రణము లభించును. కానీ, పతాకా ఉండటము తప్పనిసరి (అనివార్యము) కాదు. అది ఉండవచ్చును, ఉండకపోవచ్చును. కానీ, ప్రాప్తిసంభవము ఉండుట చాలా అవసరము.

ఏ బీజము ప్రతిముఖసంధిలో అది చాలా కొద్దిగా అంకురించుటవలన అప్పుడప్పుడూ ప్రకాశ-అప్రకాశములుగా (లక్ష్యాలక్ష్యరూపములో) చూడబడినదో ఆ బీజము ఇక్కడ (గర్భసంధిలో) విశేషంగా కనిపించును. కానీ, ఫలలాభము

गर्भसन्धेः द्वादशाङ्गानि -

स च द्वादशाङ्गो भवति। तान्युद्दिशति -

अभूताहरणं मार्गो रूपोदाहरणे क्रमः।
संग्रहश्चानुमानं च तोटकाधिबले तथा।। ३७ ।।
उद्वेगसम्भ्रमाक्षेपाः लक्षणं च प्रणीयते।

విఘ్నరహితము కాదు. ఇందులో అప్పుడప్పుడూ విచ్ఛేదము (విఘ్నము) అగును. మరళా దాని ప్రాప్తి సంభవించును. మరళా వియోగము (విచ్ఛేదము) ఉండును. ఈవిధంగా మాటిమాటికి దాని అన్వేషణ చేయబడుతుంది. ఇక్కడ ప్రాప్తి యొక్క సంభావన ఉండును. కానీ, ఫలము యొక్క ఐకాంతికనిశ్చయము ఉండదు. ఇది గర్భసంధి యొక్క ప్రత్యేకత. ఇక్కడ పతాకా ఉండటము తప్పనిసరి కాదు.

దీనికి నిదర్శనము - పతాకా ఉండటము లేక ఉండకపోవడము (పతాకా స్యాన్న వా). దీనిద్వారా చేయబడెను. ప్రాప్తిసంభవము తప్పని సరిగా ఉండాలి. దీని సూచన స్యాత్ ద్వారా చేయబడును. ఉదాహరణకు - రత్నావళీ యొక్క మూడవ అంకములో వత్సరాజు యొక్క ఫలప్రాప్తిలో వాసవదత్తద్వారా విఘ్నము కలుగును. కానీ, సాగరిక యొక్క అభిసరణోపాయముతో విదూషకుని మాటలు విని రాజునకు ప్రాప్తి యొక్క ఆశ కలుగుతుంది. ముందుగా వాసవదత్త దానిలో విఘ్నమును చేయును. మరళా ప్రాప్తి సంభవించును. మరళా విచ్ఛేదము కలుగును. మరళా విఘ్ననివారణోపాయము యొక్క మరియు ఫలము హేతువు యొక్క అన్వేషణ జరుపబడుతుంది. ఈ అన్వేషణ ఉదయనుని ఈ మాటలలో తెలియుచున్నది -

మిత్రుడా! ఇప్పుడు వాసవదత్తను అనునయించటం తప్ప మరో ఉపాయం లేదు.

ఈ గర్భసంధికి 12 అంగములు కలవు.

1. అభూతాహరణం, 2. మార్గః, 3. రూపమ్, 4. ఉదాహరణమ్, 5. క్రమః, 6. సంగ్రహః, 7. అనుమానం, 8.తోటకమ్, 9. అధిబలమ్, 10. ఉద్వేగః, 11. సమ్భ్రమః, 12. ఆక్షేపః అని 12 అంగముల లక్షణములు ముందు చెప్పబడుచున్నవి.

१. यथोद्देशं (अभूताहरणं) लक्षणमाह -

अभूताहरणं छद्म—

१. यथा रत्नावल्याम् - साधु रे अमच्च! वसन्तअ! साधु। अदिसइदो तुए अमच्चो जोगन्धराअणो इमाए सन्धिविग्गहचिन्ताए। **(साधु रे अमात्य! वसन्तक! साधु। अतिशयितस्त्वयामात्यो यौगन्धरायणोऽनया सन्धिविग्रहचिन्तया।)** इत्यादिना प्रवेशकेन गृहीतवासवदत्तावेषायाः सागरिकाया वत्सराजाभिसरणं छद्म विदूषकसुसङ्गताक्लृप्तकाञ्चनमालानुवादद्वारेण दर्शितमित्यभूताहरणम्।

२. अथ मार्गः - **—मार्गस्तत्त्वार्थकीर्तनम्।। ३८ ।।**

१. यथा रत्नावल्याम् -

विदूषकः - दिट्ठिआ वड्ढसि समीहिदब्भाधिकाए कज्जसिद्धीए।
(दिष्ट्या वर्धसे समीहिताभ्यधिकया कार्यसिद्ध्या।)

राजा - वयस्य! कुशलं प्रियायाः?

ఎక్కడైతే కపటము (ఛద్మ) ఉంటుందో అక్కడ అభూతాహరణము అగును. ఎక్కడైతే కపటము (మోసము) తో పొందాలనే ప్రయత్నము జరుగుతుందో అక్కడ అభూతాహరణము అగును. ఉదాహరణకు - రత్నావళీనాటికలో వాసవదత్త యొక్క వేషాన్ని ధరించి సాగరిక వత్సరాజు సమీపానికి అభిసరించును (బయలుదేరును). కపటపు సూచన ప్రవేశకము ద్వారా విదూషకుడు మరియు కాంచనమాలగా మారిన సుసంగతల యొక్క సంభాషణ క్రింద ఇవ్వబడినది -

ఓ అమాత్యుడా! వసంతుకుడా నీవు మిక్కిలి కుశలుడవు. ఈ సంధివిగ్రహము యొక్క ఆలోచనతో నీవు అమాత్యుడైన యౌగంధరాయణుని కూడా గెలిచితివి. ॥ 1 ॥

ఎక్కడైతే నిశ్చితత్త్వము యొక్క కీర్తించబడుతుందో అక్కడ మార్గము అగును. (ఇక్కడ నాయకాదుల పట్ల ఏదైనా ఒక శుభసూచకపాత్రద్వారా ఫలప్రాప్తి మార్గము యొక్క సూచన చేయబడుతుంది. ఉదాహరణకు రత్నావళీనాటికలో వాసవదత్త యొక్క వేషములో సాగరిక బయలుదేరే సూచన ఇచ్చి విదూషకుడు సాగరికాసమాగమము యొక్క నిశ్చయము రాజునకు తెలియపరుచును. ఈవిధంగా తత్త్వార్థనివేదన కారణముచే క్రింది మాటలలో మార్గము అను పేరుగల గర్భాంగము కలదు -

విదూషకుడు - చాలా ఆనందించవలసిన విషయము. నీ యొక్క కార్యసిద్ధి కోరినవిధంగా పూర్తయగుట వలన నీ అభివృద్ధి యగుచున్నది.

రాజు - మిత్రుడా! ప్రియురాలు కుశలమే కదా!

विदूषकः - अहरेण सअं ज्रेव्व पेक्खिअ जाणिहिसि।(अचिरेण स्वयमेव प्रेक्ष्य ज्ञास्यसि।)

राजा - दर्शनमपि भविष्यति?

विदूषकः - (सगर्वम्) कीस ण भविस्सदि जस्स दे उवहसिदविहप्फदिबुद्धिविहवो अहं अमच्चो।

(कथं न भविष्यति? यस्य त उपहसितबृहस्पतिबुद्धिविभवोऽहममात्यः।)

राजा - तथापि कथमिति श्रोतुमिच्छामि।

विदूषकः - (कर्णे कथयति) एव्वम्। (एवम्)

इत्यनेन यथा विदूषकेण सागरिकासमागमः सूचितः। तथैव र्नि ातरूपो राज्ञे निवेदित इति तत्त्वार्थकथनान्मार्ग इति।

३. अथ रूपम् - **रूपं वितर्कवद्वाक्यम्–**

१. यथा रत्नावल्याम् -

राजा - अहो! किमपि कामिजनस्य स्वगृहिणीसमागमपरिभावनोऽभिनवं जनं प्रति पक्षपातस्तथाहि–

విదూషకుడు - త్వరలోనే స్వయంగానే చూచి అన్ని మాటలు తెలుసుకొనెదవు.

రాజు - దర్శనము కూడా లభించునా?

విదూషకుడు - (గర్వముతో) ఎవరైతే బృహస్పతి యొక్క బుద్ధిని కూడా తుచ్ఛంగా భావించి నవ్వెనో నా లాంటి అతడు నీకు మంత్రి ఉండగా, (దర్శనము కూడా) ఎందుకు లభించదు?

రాజు - కొద్దిగా ఏ పద్ధతితో ఇది జరుగును? దీనిని వినాలనుకొనుచున్నాను.

విదూషకుడు - (చెవిలో చెప్పును) ఇలా. ॥ 2 ॥

ఎక్కడైతే ప్రాప్తి యొక్క ప్రతీక్షచేసేసమయంలో నాయకాదుల తర్క-వితర్కములతో కూడిన వాక్యముల ప్రయోగము చేసినప్పుడు దానిని రూపము అని అంటారు. (ప్రాప్తి యొక్క ప్రతీక్షలో అప్పుడప్పుడు ఇది కూడా భయము పుట్టించును. ఏమిటనగా ఎక్కడైనా ఎటువంటి విఘ్నము ఏర్పడకూడదు. ఈ రెండురకాల విచారసూచన రూపములో ఉండును.)

ఉదాహరణకు రత్నావళీలో ఈ వితర్కము కలదు. అది ఏమిటనగా - వాసవదత్తా ఎక్కడ కూడా ఈ విషయాన్ని గమనించలేదు. రత్నావళీసమాగమము ప్రాప్త్యాశానుగుణ్యము చేతనే మరియు దేవీశంకకు వితర్కము వలన ఇక్కడ రూపము అను గర్భసంధి అంగము కలదు. క్రిందిమాటలలో ఈ వితర్కరూపము కలదు -

రాజు - తన భార్య యొక్క సమాగమముతో ప్రభావితుడైన కామియైన వ్యక్తి కొత్త ప్రియురాలు పట్ల మరోవిధంగానే పక్షపాతము ఉండును. ఉదాహరణకు - ఒకవేళ (దాగి) సంకేతస్థలములో బయలుదేరుటకు వచ్చిన ప్రియురాలు

प्रणयविशदां दृष्टिं वक्त्रे ददाति न शङ्किता
घटयति घनं कण्ठाश्लेषे रसान्न पयोधरौ।
वदति बहुशो गच्छामीति प्रयत्नधृताऽप्यहो
रमयतितरां सङ्केतस्था तथापि हि कामिनी।।

कथं चिरयति वसन्तकः? किं नु खलु विदितः स्यादयं वृत्तान्तो देव्याः? इत्यनेन रत्नावलीसमागम-प्राप्त्याशानुगुण्येनैव देवीशङ्काया । वितर्काद्रूपमिति।

४. अथोदाहरणम् -

—सोत्कर्षं स्यादुदाहृतिः।

१. यथा रत्नावल्याम् -

विदूषकः - (सहर्षम्) ही ही भोः, कोसम्बीरज्जलाहेणावि ण तादिसो वअस्सस्स परितोसो असि यादिसो मम सआसादो पिअवअणं सुणिअ भविस्सदि त्ति तक्केमि। **(ही ही भोः कौशाम्बीराज्यलाभेनापि न तादृशो वयस्यस्य परितोष आसीत् यादृशो मम सकाशात्प्रियवचनं श्रुत्वा भविष्यतीति तर्कयामि।)**

इत्यनेन रत्नावलीप्राप्तिवार्तापि कौशाम्बीराज्यलाभादतिरिच्यत इत्युत्कर्षाभिधानादुदाहृतिरिति।

శంకితురాలు అగుటవలన నాయకుని ముఖము వైపు ప్రేమతో నిండిన చూపుతో చూడలేకపోవుచున్నది. కంఠముతో ఆలింగనము చేయునప్పుడు ప్రేమతో స్తనములను గట్టిగా వక్షముతో ఆనించుటలేదు. మరియు ప్రయత్నపూర్వకంగా అడ్డగించినప్పటికీ కూడా మాటిమాటికీ నేను వెళ్ళుచున్నాను అని పలుకుచూ వెళ్ళాలనే భయము చూపుచున్నది. అయినప్పటికీ ఆమె ప్రియునకు మిక్కిలి సుఖాన్నే అందించుచున్నది. ఇది మిక్కిలి ఆశ్చర్యము. ॥ 3 ॥

ఉత్కర్షతో /ఉన్నతితో కూడిన వాక్యమునకు ఉదాహృతిగా పిలువబడుతుంది. ఉదాహరణకు రత్నావళీనాటికలో విదూషకుడు రత్నావళిప్రాప్తిని కౌశాంబీరాజ్యలాభము కన్నా చెప్పెను. క్రింది వాక్యము సోత్కర్షతో ఉండుట వలన ఉదాహృతికి సూచకమగుచున్నది -

విదూషకుడు - (నవ్వుచూ) అవును అవును నా దగ్గర ప్రియమాటలు విని ఎంతగా ఆనందించెదవో అంతగా కౌశాంబీరాజ్యన్ని పొంది కూడా ఆనందించలేవు. ॥ 4 ॥

ఎక్కడైతే ఆప్తి (ఇష్టవస్తువు యొక్క ప్రాప్తి) యొక్క విచారము చేయబడుతుందో అక్కడ ఆ వస్తువు లభించును. అక్కడే **క్రమము** అను పేరుగల గర్భసంధి అంగము ఉండును.

ఉదాహరణకు రత్నావళిలో క్రింది మాటలలో వత్సరాజు సాగరిక యొక్క సమాగమమునే కోరుచున్నాడు. భ్రమిల్లిన సాగరిక (సాగరిక వేషంలో వాసవదత్త) వచ్చును. అందువలన ఇక్కడ క్రమము కలదు.

५. अथ क्रमः - **क्रमः सञ्चिन्त्यमानाप्तिः —**

१. यथा रत्नावल्याम् -

राजा - उपनतप्रियासमागमोत्सवस्यापि मे किमिदमत्यर्थमुत्ताम्यति चेतः, अथवा -

तीव्रः स्मरसन्तापो न तथादौ बाधते यथासन्ने।
तपति प्रावृषि सुतरामभ्यर्णजलागमो दिवसः।।

विदूषकः - (आकर्ण्य) भोदि सागरिए! एसो पिअवअस्सो तुमं ज्ञेव उद्दिसिअ उक्कण्ठाणिब्भरं मन्तेदि। ता निवेदेमि से तुहागमणम्। **(भवति सागरिके! एष प्रियवयस्यस्त्वामेवोद्दिश्योत्कण्ठानिर्भरं मन्त्रयति तन्निवेदयामि तस्मै तवागमनम्)** इत्यनेन वत्सराजस्य सागरिकासमागममभिलषत एव भ्रान्तसागरिकाप्राप्तिरिति क्रमः।

अथ क्रमान्तरं मतभेदेन -

— भावज्ञानमथापरे।। ३९ ।।

రాజు - ప్రియురాలి సమాగమము యొక్క ఉత్సవము దగ్గరకు రాగా నా హృదయములో ఇంత ఎక్కువగా అలజడిగా ఎందుకు అగుచున్నది. లేక కామదేవుని యొక్క తీవ్రమైన బాధారంభంలో అంత ఎక్కువగా బాధించదు. ఎంతైతే ఇష్టవస్తువును పొందే సమయం దగ్గర పడగా (నిజముగా) మేఘాలు వర్షించడానికి ముందు రోజు బాగా తాపాన్ని గురిచేస్తాయి కదా!

విదూషకుడు - (విని) ఓ సాగరికా! ఈ ప్రియుడు (ప్రియవస్తువు) నిన్నే ఉద్దేశించి చాలా ఉత్కంఠితమైన పద్ధతిలో ఆలోచించుచున్నాడు. అందువలన నేను నీ రాక సూచనను ఇతనికి ఇస్తాను. ॥ 5.1 ॥

క్రమము యొక్క నిర్వచనము ఇతరుల అభిప్రాయమునకు భిన్నముగా ఉన్నది. వారు (ఆ ఇతరులు) భావము యొక్క జ్ఞానమును క్రమముగా భావించుచున్నారు. (ఈ అభిప్రాయానుసారం ఎక్కడైతే వేరే పాత్రల ద్వారా నాయకాదుల భావాల జ్ఞానము కలుగునో అక్కడ క్రమము అగును.)

ఉదాహరణకు - రత్నావళీనాటికలో వాసవదత్త (ఎవరైతే సాగరికస్థానములో స్వయముగా సంకేతస్థలములోకి వచ్చునో) క్రింది పద్యములో వత్సరాజైన ఉదయనుని రత్నావళీసంబంధించిన అనురాగభావాన్ని తెలుసుకుంటుంది.

రాజు - (దగ్గరకు వెళ్ళి) ప్రియా! సాగరికా! నీ ముఖము చంద్రబింబమే. నీ రెండు కన్నులు కమలములే. నీ రెండు అరచేతులు పద్మసమములు. నీ యొక్క రెండు తొడలు అరటిబోదల సమానములు. మరియు నీ రెండు చేతులు తామరతూడులతో సమానము. ఈ విధంగా నీ సకలావయవములు నాకు ఆహ్లాదాన్ని ఇచ్చేవిగా ఉన్నవి. ఆహ్లాదాన్ని కలిగించే సకలావయవములు కలదానా! రమ్ము రమ్ము నిస్సంకోచముగా మరియు త్వరగా వచ్చి నన్ను ఆలింగనము చేసుకొని కామతాపముతో పీడితమైన నా అంగములను శాంతింపజేయుము. XXX ఈ బింబాధరములో కూడా అదే రుచి కలదు. ॥ 5.2 ॥

१. यथा रत्नावल्याम् - **राजा** - (उपसृत्य) प्रिये सागरिके! -

शीतांशुर्मुखमुत्पले तव दृशौ पद्मानुकारौ करौ
रम्भागर्भनिभं तवोरुयुगलं बाहू मृणालोपमौ।
इत्याह्लादकराखिलाङ्गि! रभसान्निःशङ्कमालिङ्ग्य मा-
मङ्गानि त्वमनङ्गतापविधुराण्येह्येहि निर्वापय।।

इत्यादिना **इह तदप्यस्त्येव बिम्बाधरे** इत्यन्तेन वासवदत्तया वत्सराजभावस्य ज्ञातत्वात् क्रमान्तरमिति.

६. अथ सङ्ग्रहः -

सङ्ग्रहः सामदानोक्तिः —

१. यथा रत्नावल्याम् - **राजा** - साधु वयस्य! साधु इदं ते पारितोषिकं कटकं ददामि।

इत्याभ्यां सामदानाभ्यां विदूषकस्य सागरिकासमागमकारिणः सङ्ग्रहात् सङ्ग्रह इति ।

७. अथानुमानम् -

— अभ्यूहो लिङ्गतोऽनुमा।

ఎక్కడైతే నాయకాదులకు అనుకూలమైన ఆచరణచేసే పాత్రలను సామోపాయంతో గానీ, దానోపాయముతో గానీ ప్రసన్నము చేసుకున్నచో అక్కడ సామ-దానముల ఉక్తి సంగ్రహముగా పిలువబడును.

ఉదాహరణకు - రత్నావళీనాటికలో రాజు ఉదయనుడు సాగరికసమాగమమును చేయించెడి విదూషకుణ్ణి సామదానాలతో వశము (ప్రసన్నము) చేసుకునును. కనుక ఇక్కడ సంగ్రహము కలదు.

రాజు - మిత్రుడా! చాలా మంచిది. నేను నీకు ఈ కంకణమును బహుమానంగా ఇచ్చుచున్నాను. ॥ 6 ॥

ఎక్కడైతే ఏ కారణాల ఆధారంగానైనా నాయకాదుల ద్వారా తర్కము చేయబడినచో అక్కడ **అనుమానము** అను గర్భసంధి యొక్క అంగము అగును. ఉదాహరణకు - ధూమము (పొగ) పర్వతములో ఉన్న అగ్ని యొక్క ఉనికికి అనుమాపక లింగము అగుచున్నది. యత్ర యత్ర ధూమః తత్ర తత్ర అగ్నిః అను వ్యాప్తి యొక్క ఆధారంగా ఆ పర్వతములో అగ్ని యొక్క ఉనికిని స్పష్టము చేయుచున్నది. పర్వతో2యం వహ్నిమాన్ ధూమాత్ అని.

ఇదే విధంగా ఎక్కడైతే ఏ కారణాలచేతనైనా ఏ విషయమైనా తర్కపద్ధతిపై ఆధారపడియుండునో అక్కడ అనుమానము అను పేరుగల గర్భసంధి అంగము అగును.

ఉదాహరణకు - రత్నావళీనాటికలో సాగరికను ప్రేమించుటవలన రాజు మిక్కిలి ప్రేమతో స్ఖలితుడయ్యెను. అందుచేత ఈ విషయాన్ని తెలుసుకొని వాసవదత్త ఇక బ్రతుకలేదు. ఈ ప్రకారంగా మిక్కిలి ప్రేమస్ఖాలిత్యకారణంతో వాసవదత్తామరణము యొక్క తర్కము అనుమానము అగును. దీని సూచన క్రింది పద్యములో కలదు -

१. यथा रत्नावल्याम् - राजा - धिङ् मूर्ख! त्वत्कृत एवायमापतितोऽस्माकमनर्थः। कुतः -

समारूढा प्रीतिः प्रणयबहुमानात् प्रतिदिनं
व्यलीकं वीक्ष्येदं कृतमकृतपूर्वं खलु मया।
प्रिया मुञ्चत्यद्य स्फुटमसहना जीवितमसौ
प्रकृष्टस्य प्रेम्णः स्खलितमविषह्यं हि भवति।।

विदूषकः - भो! वअस्स! वासवदत्ता किं करिस्सदि त्ति ण जाणामि सागरिआ उण दुक्करं जीविस्सदि त्ति तक्केमि। (भो वयस्य! वासवदत्ता किं करिष्यतीति न जानामि सागरिका पुनर्दुष्करं जीविष्यतीति तर्कयामि।)

इत्यत्र प्रकृष्टप्रेमस्खलनेन सागरिकानुरागजन्येन वासवदत्ताया मरणाभ्यूहनमनुमानमिति।

८. अथाधिबलम् - **अधिबलमभिसन्धिः—**

१. यथा रत्नावल्याम् -

काञ्चनमाला - भट्टिणि! इअं सा चित्तसालिआ। ता वसन्तअस्स सण्णं करेमि।

(भर्त्रि! इयं सा चित्रशालिका तद्वसन्तकस्य संज्ञां करोमि।) (छोटिकां ददाति।)

इत्यादिना वासवदत्ताकाञ्चनमालाभ्यां सागरिकासुसङ्गतावेषाभ्यां राजविदूषकयोरभिसन्धीयमानत्वादधिबलमिति।

రాజు - ధిక్కారము మూర్ఖుడా! నీవే ఈ మొత్తం విషయాన్ని (అర్థాన్ని-సమస్యను) మా తలపై రుద్దావు. ఎందువలననగా (మా ఇద్దరియొక్క) ప్రేమ ప్రతిరోజూ గౌరవించుకోవటం చేత పెరిగిపోయినది. ఇప్పటివరకూ నా చేత ఎప్పుడూ చేయని ఈ అపరాధమును చేయటం చూసి ఈ ప్రియురాలు వాసవదత్త దీనిని సహించలేక ఈరోజు నిజముగానే ప్రాణములను త్యాగము చేయబోవును. మిక్కిలిగా ప్రేమలో కూరుకుపోవటం మరోవ్యక్తికి అసహనీయమే అగును కదా!

విదూషకుడు - ఓ మిత్రుడా! వాసవదత్త ఏమి చేయును? ఇది అయితే నాకు తెలియదు. అవును, సాగరిక అతికష్టముతో బ్రతికి ఉండగలదు. ఇంతమాత్రమైతే నేను అనుమానించగలను. (ఇక్కడ రాజ-విదూషకుల సంభాషణలో అనుమానము లభించుచున్నది.) ॥ 7 ॥

ఏ పాత్రల ద్వారా ఎక్కడైతే నాయకాదుల అభిప్రాయాన్ని తెలుసుకోబడినదో అక్కడ **అధిబలము** అను పేరుగల గర్భసంధి అంగము అగును. ఉదాహరణకు - రత్నావళీనాటికలో వాసవదత్త-కాంచనమాలలు సాగరికబయలు దేరినదే విషయం తెలుసుకొని సాగరిక-సుసంగతల వేషం వేసుకొని సంకేతస్థలమునకు (చిత్రశాలకు) వెళ్ళుచున్నారు. ఇక్కడ ఆ ఇద్దరు రాజ-విదూషకులతో కలిసి వారి అభిప్రాయమును తెలుసుకుంటారు. అందువలన అధిబలము

९. अथ तोटकम्–

– संरब्धं तोटकं वचः।। ४० ।।

१. यथा रत्नावल्याम् -

वासवदत्ता - (उपसृत्य) अज्ञउत्त! जुत्तमिणं सरिसमिणम्। (पुनः सरोषम्) अज्ञउत्त! उट्ठेहि किं अज्ञवि आहिजाईए सेवादुक्खमणुभवीअदि, कंचणमाले! एदेण ज्ञेव पासेण बंधिअ आणेहि एणं दुट्ठबह्मणं। एदं पि दुट्ठकण्णअं अग्गदो करेहि। **(आर्यपुत्र! युक्तमिदं सदृशमिदम्। आर्यपुत्र! उत्तिष्ठ किमद्याप्याभिजात्या सेवादुःखमनुभूयते, काञ्चनमाले! एतेनैव पाशेन बद्ध्वाऽनयैनं दुष्टब्राह्मणम्। एतामपि दुष्टकन्यकामग्रतः कुरु।)**

इत्यनेन वासवदत्तासंरब्धवचसा सागरिकासमागमान्तरायभूतेनाऽनियतप्राप्तिकारणं तोटकमुक्तम्।

అగును. కాంచనమాల యొక్క ఈ మాటతో దీనిసూచన ఇవ్వబడినది - మహారాణీ! ఇది ఆ చిత్రశాలయే. అయితే నేను వసంతకుణ్ణి సూచించెదను (అని చిటికెతో సంకేతపరుచును) ॥ 8.1 ॥

ఏ పాత్రల ద్వారా ఎక్కడైతే నాయకాదుల అభిప్రాయాన్ని తెలుసుకోబడినదో అక్కడ **అధిబలము** అను పేరుగల గర్భసంధి అంగము అగును.

ఉదాహరణకు - రత్నావళీనాటికలో వాసవదత్త-కాంచనమాలలు సాగరికబయలుదేరినదే విషయం తెలుసుకొని సాగరిక-సుసంగతల వేషం వేసుకొని సంకేతస్థలమునకు (చిత్రశాలకు) వెళ్ళుచున్నారు. ఇక్కడ ఆ ఇద్దరు రాజ-విదూషకులతో కలిసి వారి అభిప్రాయమును తెలుసుకుంటారు. అందువలన అధిబలము అగును. కాంచనమాల యొక్క ఈ మాటతో దీనిసూచన ఇవ్వబడినది - మహారాణీ! ఇది ఆ చిత్రశాలయే. అయితే నేను వసంతకుణ్ణి సూచించెదను (అని చిటికెతో సంకేతపరుచును) ॥ 8.2 ॥

కోపముతో కూడిన మాటలకు **తోటకము** అని పిలువబడును. దానిని రత్నావళీనాటికలో సాగరికా సమాగమములో అవరోధాన్ని కల్పించుచూ వాసవదత్త కోపముగా ఉదయనుని ఇష్టప్రాప్తిని అనిశ్చితము చేయును. అందువలన ఇది తోటకము అగును. వాసవదత్త యొక్క ఈ మాటలలో తోటకము కలదు -

వాసవదత్త - (ముందుకు వెళ్ళి) ఆర్యపుత్రుడా! ఇది సరియైనది. తమరికి సదృశంగా (తగిన విధంగానే) ఉన్నది. (మరళా రోషంతో) ఆర్యపుత్రుడా! లెమ్ము. ఇప్పుడు కూడా కులీనత సేవాదఃఖము యొక్క అనుభవాన్ని కలిగించుచున్నది. కాంచనమాలా! ఈ పాశముతో ఈ దుష్టబ్రాహ్మణుని (వసంతకుణ్ణి) కట్టి తీసుకురమ్ము! ఈ దుష్ట యువతిని కూడను ముందుంచుము.

२. यथा च वेणीसंहारे -

प्रयत्नपरिबोधितः स्तुतिभिरद्य शेषे निशाम् । इत्यादिना,

धृतायुधो यावदहं तावदन्यैः किमायुधैः

इत्यन्तेनान्योऽन्यं कर्णाश्वत्थाम्नोः संरब्धवचसा सेनाभेदकारिणा पाण्डवविजयप्राप्त्याशान्वितं तोटकमिति।

ग्रन्थान्तरे तु (अधिबलम्) -

तोटकस्यान्यथाभावं ब्रुवतेऽधिबलं बुधाः।

१. यथा रत्नावल्याम् - **राजा** - देवि! एवमपि प्रत्यक्षदृष्टव्यलीकः किं विज्ञापयामि -

आताम्रतामपनयामि विलक्ष एव, लाक्षाकृतां चरणयोस्तव देवि! मूर्ध्ना।
कोपोपरागजनितां तु मुखेन्दुबिम्बे! हर्तुं क्षमो यदि परं करुणा मयि स्यात्।।

(ग्रन्थान्तरे तोटकम्)-

संरब्धवचनं यत्तु तोटकं तदुदाहृतम्।। ४१ ।।

వేణీసంహారములో కర్ణుడు మరియు అశ్వత్థామల పరస్పరక్రోధవచనముల కారణముగా కౌరవుల సేనలో భేదాభిప్రాయాలు ఏర్పడతాయి. దీనితో పాండవవిజయము యొక్క ప్రాప్త్యాశకు సహాయము ఏర్పడును. అందువలన ఇది తోటకము. ఇది అశ్వత్థాముని - ఈ రోజు స్తుతుల ప్రయత్నాలతో మేలుకొల్పబడిన నీవు రాత్రికి నిద్రించెదవు అను మాట మొదలుకొని ఎప్పటి వరకు నేను ఆయుధమును ధరించియున్నానో అప్పటి వరకూ ఇతర ఆయుధాలతో పనియేమి? అను వచనముల వరకు లభించుచున్నది. ॥ 9.1 ॥

ఇతరనాట్యశాస్త్రపు గ్రంథములలో అధిబల-తోటకములు రెండింటి యొక్క లక్షణములు భిన్నములుగా తెలుపబడినవి. ఈ పండితులు అభిప్రాయానుసారం తోటకానికి వ్యతిరేకమైనదే అధిబలము. దశరూపకకారుని మతానుసారం కృద్ధవచనము తోటకము. అందువలన కృద్ధవచనమునకు వ్యతిరేకమైనవి వినీత-దీనవచనములు అధిబలము అగును. ఇతరనాట్యశాస్త్రకారులు దీనవచనములను అధిబలముగా తలచుచున్నారు. ఉదాహరణకు రత్నావళీనాటికలో రాజు గారి ఈ మాటలలో - దేవీ ఈవిధంగా నా అపరాధాన్ని ప్రత్యక్షంగా చూచిన తర్వాత నేను ఏమని ప్రార్థించగలను? ఓ దేవీ సిగ్గుతో నేను నా శిరస్సుతో నీ రెండుపాదాల యొక్క అంటని ఆ ఎర్రందనమును తొలగించుచున్నాను. (తూడుచుచున్నాను.) కానీ, లేనిచో ఎప్పుడైతే నీ యొక్క విశేషదయ నా పట్ల కలుగుతుందో అప్పుడే క్రోధమనే గ్రహణము నుండి పుట్టిన పూర్ణ ముఖచంద్రుని ఎర్రందనమును తొలగించగలను.

ఈ ఇతరనాట్యశాస్త్రకారుల అభిప్రాయముచే సంరబ్ధ (ఉద్విగ్న) వచనము తోటకము అగును.

१. यथा रत्नावल्याम् - राजा - प्रिये वासवदत्ते! प्रसीद प्रसीद।

वासवदत्ता - (अश्रूणि धारयन्ती) अज्जउत्त! मा एवं भण। अण्णसङ्कन्ताइं खु एदाइ अक्खराइं त्ति।

(आर्यपुत्र! मैवं भण। अन्यसंक्रान्तानि खल्वेतान्यक्षराणीति।)

२. यथा च वेणीसंहारे -

राजा - अये! अये! सुन्दरक! कच्चित्कुशलमङ्गराजस्य?

पुरुषः - कुसलं सरीरमेत्तकेण। (कुशलं शरीरमात्रकेण।)

राजा - किं तस्य किरीटिना हता धौरेयाः, क्षतः सारथिः, भग्नो वा रथः?

पुरुषः - देव! ण भग्गो रहो भग्गो से मणोरहो। (देव! न भग्नो रथः। भग्नोऽस्य मनोरथः।)

राजा - (ससंभ्रमम्) कथम्?

इत्येवमादिना संरब्धवचसा तोटकमिति।

१०. अथोद्वेगः -

उद्वेगोऽरिकृता भीतिः —

ఉదాహరణకు - రత్నావళీనాటికలో -

రాజు - ప్రియా వాసవదత్తా! ప్రసన్నురాలవగుము! ప్రసన్నురాలవగుము!

వాసవదత్త - (కన్నీటితో) ఆర్యపుత్రుడా! ఇలా పలుకవద్దు. ఈ పదాలు ఇప్పుడు ఇతరులకొరకే అయినాయి.

వేణీసంహారనాటకములో -

రాజు - ఓరీ సుందరకుడా! అంగరాజైతే కుశలమే కదా?

పురుషుడు - వారి శరీరం మాత్రం కుశలమే!

రాజు - వారి గుర్రములు అర్జునునిచే చంపబడినవా ఏమి? సారథి గాయాల పాలైనాడా? లేక రథము ముక్కలైనదా?

పురుషుడు - దేవా! వారి రథము కాదు, మనోరథము విరగ్గొట్టబడినది.

రాజు - (ఉద్విగ్నుడై) ఎట్లా? ॥ 9.2 ॥

శత్రువుల ద్వారా చేయబడిన భయము ఉద్వేగముగా పిలువబడుతుంది. ఉదాహరణకు రత్నావళీనాటికలో వాసవదత్త సాగరికకు అపకారము చేయునట్టిది. అందువలన ఆమెకు శత్రువు. ఎప్పుడైతే ఆమె సాగరికను పట్టుకుని తీసుకువెళ్తుందో అప్పుడు సాగరికకు భయము కలుగును. కనుక ఇది ఉద్వేగము అను పేరుగల గర్భసంధి అంగము. సాగరిక యొక్క ఈ క్రింది మాటలలో దీని సంకేతము కలదు -

ఏ పుణ్యమూ చేయకపోవుటవలన కోరికతో చావను కూడా చావలేను.

१. यथा रत्नावल्याम् -

सागरिका - (आत्मगतम्) कहं अकिदपुण्णेहिं अत्तणो इच्छाए मरिउं पि ण पारीअदि। (कथमकृतपुण्यैरात्मन इच्छया मर्तुमपि न पार्यते। इत्यनेन वासवदत्तातः सागरिकाया भयमित्युद्वेगः। यो हि यस्यापकारी स तस्यारिः।

२. यथा च वेणीसंहारे -

सूतः - (श्रुत्वा सभयम्) कथमासन्न एवासौ कौरवराजपुत्रमहावनोत्पातमारुतो मारुतिरनुपलब्धसंज्ञ I महाराजः? भवतु। दूरमपहरामि स्यन्दनम्। कदाचिदनयमनार्यो दुःशासन इवास्मिन्नप्यनार्यमाचरिष्यति। इत्यरिकृता भीतिरुद्वेगः।

११. अथ सम्भ्रमः - **— शङ्का-त्रासौ च सम्भ्रमः।**

१. यथा रत्नावल्याम् -

विदूषकः - (पश्यन्) का उण एसा? (ससंभ्रमम्) कधं देवी वासवदत्ता अत्ताणं वावादेदि?

(का पुनरेषा? कथं देवी वासवदत्तात्मानं व्यापादयति?)

राजा - (ससंभ्रममुपसर्पन्) क्वासौ? क्वासौ?

इत्यनेन वासवदत्ताबुद्धिगृहीतायाः सागरिकाया मरणशङ्कया संभ्रम इति।

వేణీసంహారనాటకంలో సూతుని క్రింది మాటలు ఆమె భయాన్ని తెలియజేయుచున్నవి - (విని భయంతో) ఇది కౌరవరాజకుమారుల వనమునకై భయంకరమైన ప్రళయం వలె భీమసేనుడు సమీపమునకే వచ్చియున్నాడు. మరియు మహారాజు స్పృహలేకుండా (వివశుడై, ఆందోళనగా) ఉన్నారు. సరే! రథమును దూరంగా తీసుకువెళ్ళెదను. బహుశా ఇతడు దుశ్శాసనుని వలె వీరితో కూడా అనుచితవ్యవహారము చేసియుండెను. ॥ 10 ॥

ఎప్పుడైతే పాత్రలలో అనుమానము (శంక) మరియు భయము సంచరిస్తుందో అక్కడ సంభ్రమము అగును. ఉదాహరణకు - రత్నావళీనాటికలో వాసవదత్త యొక్క బుద్ధితో గ్రహించబడిన సాగరిక చావుపై గల ఆశంక క్రింది మాటలలో తెలుస్తుంది. అందువలన ఇక్కడ సంభ్రమము కలదు.

విదూషకుడు - (చూచి) ఈమె ఎవరు? (ఆందోళనగా) మహారాణి వాసవదత్త తనంతట తానుగా చావబోవుచున్నదా? (ఆత్మహత్య చేసుకొనుచున్నదా?)

రాజు - (ఆందోళనగా ముందుకు సాగుచూ) ఆమె ఎక్కడా? ఆమె ఎక్కడా?

२. यथा च वेणीसंहारे - (नेपथ्ये कलकलः)

अश्वत्थामा - (ससंभ्रमम्) मातुल! मातुल! कष्टम्। एष भ्रातुः प्रतिज्ञाभङ्गभीरुः किरीटी समं शरवर्षैर्दुर्योधन- राधेयावभिद्रवति। सर्वथा पीतं शोणितं दुःशासनस्य भीमेन। इति शङ्का।

तथा (प्रविश्य सम्भ्रान्तः सप्रहारः)

सूतः - त्रायतां त्रायतां कुमारः। इति त्रासः।

इत्येताभ्यां त्रासशङ्काभ्यां दुःशासनद्रोणवधसूचकाभ्यां पाण्डवविजयप्राप्त्याशान्वितः संभ्रम इति।

१२. अथाक्षेपः -

गर्भबीजसमुद्भेदादाक्षेपः परिकीर्तितः।। ४२ ।।

१. यथा रत्नावल्याम् -

